ఈనాడు కడప

బుధవారం 3 జనవరి 2018 16 పేజీలు

జలసిరికి హారతి.. జన్మభూమి ప్రగతి!

- నేడు జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటన
- గండికోట-చిత్రావతి ఎత్తిపోతల పథకం జాతికి అంకితం
- పులివెందులలో జన్మభూమి కార్యక్రమం, బహిరంగ సభ



కడప-ఈనాడు : కడప కంచుకోటలో జలసిరికి హారతి పట్టేందుకు ప్రభుత్వం సమాయత్తమైంది. తొలిసారిగా 'పులిగడ్డ'పై బృహత్తర ప్రాజెక్టును జాతికి అంకితం చేసేందుకు రంగం సిద్ధమైంది.. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా ఈ కార్యక్రమం సాగనుంది. కడప జిల్లా ఒక్క రోజు పర్యటనలో భాగంగా చంద్రబాబు బుధవారం వస్తున్నారు. పులివెందుల, లింగాల ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు ఆయన హాజరు కానున్నారు. 3వ తేదీ బుధవారం

- మిగతా 7లో



పీబీసీఆర్‌లోకి చేరుతున్న కృష్ణా జలాలు.. సీఎం జలహారతి ఇచ్చేదిక్కడే



పులివెందులలో వేదిక సిద్ధం

- 'ఉక్కు' భరోసా కోసం ఎదురు చూపులు
- వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లకు నిరీక్షణ
- గిట్టుబాటు ధరల కోసం విన్నవిస్తున్న రైతులు
- పలు పథకాల పూర్తికి జనం విన్నపాలు

కరుణించండి సీఎం గారూ! కడప ఆకాంక్షలివి..

చీనీ, అరటి, దానిమ్మ, శనగ, టమోటా, వేరుసెనగ.. ఏ పంట అయినా రైతు నుంచి వ్యాపారి చేతుల్లోకి వెళ్లగానే ధరలకు రెక్కలు వస్తున్నాయి. ఆరుగాలం శ్రమించి చెమటోడ్చి పండించిన రైతు అప్పుల పాలవుతుండగా.. చేతిలో చిల్లిగవ్వ లేకుండానే అన్నదాత ఉత్పత్తులను కొనుగోలు చేసే వ్యాపారి లక్షల ఆదాయం పొందుతున్నాడు. రైతుకు గిట్టుబాటు ధర, మద్దతు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అభివృద్ధి పథకాలు అర్ధంతరంగా ఆగాయి. బుధవారం జిల్లా పర్యటనకు వస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కరుణించి భరోసా ఇవ్వాలని జిల్లా ప్రజలు ఆశిస్తున్నారు.

లింగాల, న్యూస్‌టుడే : జిల్లాలో 4.534 హెక్టార్లలో బొప్పాయి, 172 హెక్టార్లలో దానిమ్మ, 4.153 హెక్టార్లలో నిమ్మ, 20 వేల హెక్టార్లలో అరటి, మరో 22 వేల హెక్టార్లలో చీనీ పంట, మరో 32 వేల హెక్టార్లలో మామిడి, 3 వేల హెక్టార్లలో టమోటా పంట సాగులో ఉంది. శనగ, ధనియాలు, పొద్దుతిరుగుడు, మొక్కజొన్న, జొన్న, వేరుసెనగ తదితర పంటలను 50 వేల హెక్టార్లలో సాగు చేస్తున్నారు. అయినా గిట్టుబాటు ధర రావడం లేదు. అన్ని పండ్ల ఉత్పత్తులకు శీతల గిడ్డంగులు ఏర్పాటు చేసి, మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని రైతులు విన్నవిస్తున్నారు.

● కడప గడ్డలో అపార ఖనిజ వనరులున్నాయి. ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేస్తే

- మిగతా 7లో



అసంపూర్తిగా సర్వరాయసాగర్ రివిట్‌మెంట్



పంపిణీకి సిద్ధంగా 14,042 బియ్యం పత్రాలు

మీ సేవలో మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన విభజన కార్డుదారులు 16,200 మంది

ప్రొద్దుటూరు, న్యూస్‌టుడే : ప్రభుత్వ పథకాల లబ్ధికి బియ్యం పత్రాలే ఆధారమైన ప్రస్తుత పరిస్థితుల్లో వాటి కోసం దరఖాస్తు చేసుకున్నవారు నెలలుగా ఎదురుచూస్తున్నారు. నిత్యావసరాలతోపాటు, విద్యార్థుల ఉపకార వేతనాలు, గృహాల మంజూరు, వైద్యం తదితర వాటన్నింటికీ ఈ పత్రమే ఆధారంగా యంత్రాంగం పరిగణిస్తోంది. ఈ నేపథ్యంలో జిల్లాలో ప్రారంభమైన జన్మభూమి కార్యక్రమంలో 14,042 బియ్యం పత్రాలు పంపిణీ చేయాలని అధికారులు సంకల్పించారు. కొత్త బియ్యం పత్రాలు ఇవ్వాలంటూ ఇది వరకే రెవెన్యూ అధికారులకు పేదలు చేసిన దరఖాస్తులకు ప్రస్తుతం మోక్షం లభించనుంది. దరఖాస్తు, పరిశీలన ప్రక్రియ ఏడాది నుంచే జరుగుతోంది. జిల్లా నలుమూలల నుంచి వేల దరఖాస్తులు స్థానిక రెవెన్యూ కార్యాలయాల నుంచి జిల్లా ఉన్నతాధికారులకు చేరాయి. జిల్లా అధికారులు అందిన దరఖాస్తులను పరిశీలించి అంతర్జాలం ద్వారా కమిషనర్ కార్యాలయానికి పంపించారు. ఈ మేరకు అధికార పార్టీ నాయకులు కూడా ఆయా ప్రాంతాల్లో పత్రాల కోసం దరఖాస్తు చేసుకొన్నవారికి వారికి మంజూరు చేయించి జన్మభూమి కార్యక్రమంలో ఇప్పించాలని ఎదురు చూస్తున్నారు.

● జిల్లా వ్యాప్తంగా 10 నియోజకవర్గాల నుంచి మొత్తం 40,062 దరఖాస్తులు అందాయి. వాటిని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ రాజశేఖర్ పరిశీలించి ఇందులో 32,369 దరఖాస్తుదారులను అర్హులుగా తేల్చి జేసీ లాగిన్‌కు పంపించారు. మిగిలిన

- మిగతా 7లో

మేరా భావి భారత జవాన్



సైనిక నియామక ర్యాలీలో పాల్గొనేందుకు వచ్చిన యువతరంతో కడప నగరం కిటకిటలాడుతోంది.. మంగళవారం అర్ధరాత్రి నుంచే ఎంపికలు మొదలవనుండగా ఏడు రోజుల పాటు వివిధ జిల్లాల యువత ఇందులో పాల్గొననున్నారు. మొదటిరోజు అనంతపురం, ప్రకాశం జిల్లాలకు చెందిన యువత మంగళవారం రాత్రికి నగర పాలిక ఉర్దూ పాఠశాలకు చేరుకున్నారు. అక్కడ గేటు వద్ద పడిగాపుల చిత్రాలే ఇవి

- వివరాలు 7, 16వ పేజీల్లో..




అనిశా వలలో రెవెన్యూ చేప

పట్టాదారు పాసుపుస్తకం కోసం రూ.4 వేల లంచం అడిగిన వీఆర్వో

పెద్దముడియం తహసీల్దార్ కార్యాలయంలో అనిశాకు చిక్కిన వైనం

పెద్దముడియం (జమ్మలమడుగు), న్యూస్‌టుడే : పట్టాదారు పాసుపుస్తకం కోసం ఆ రైతు కాళ్లరిగేలా తిరిగినా ఫలితం లేకపోయింది.. అడిగినంత ఇవ్వకుంటే పాసుపుస్తకం చేతికి రాదని తెగేసి చెప్పడంతో సదరు రైతుకు ఏమి చేయాలో పాలుపోలేదు. దీంతో ఆయన అవినీతి నిరోధకశాఖ అధికారులను ఆశ్రయించారు. ఆ రైతు సమస్యను విన్న అనిశా అధికారులు మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలోనే వల పన్ని లంచం డిమాండ్‌చేసిన ఆ ఉద్యోగిని పట్టుకున్నారు. ఈ సంఘటన మంగళవారం పెద్దముడియంలో చోటుచేసుకుంది. అనిశా డీఎస్పీ నాగరాజు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. . పెద్దముడియం, సుద్దపల్లె, గుండ్లకుంట వీఆర్వోగా ఎన్. చంద్రమోహన్ పనిచేస్తున్నారు. సుద్దపల్లె గ్రామానికి చెందిన

- మిగతా 7లో



స్వాధీనం చేసుకున్న నగదు



అనిశా అధికారులకు చిక్కిన వీఆర్వో ఎన్.చంద్రమోహన్

ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు పూర్తి

పులివెందుల, న్యూస్‌టుడే: నియోజకవర్గ పర్యటనలో భాగంగా స్థానిక ధ్యాన్‌చంద్ క్రీడామైదానంలో నిర్వహించే 'జన్మభూమి- మాఊరు' కార్యక్రమానికి బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విచ్చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇందుకు కావాల్సిన ఏర్పాట్లను మంగళవారమే తెదేపా శ్రేణులు, అధికార యంత్రాంగం పూర్తి చేశారు. వివిధ ప్రాంతాల నుంచి కదిలివచ్చే సుమారు 35 వేల మంది ప్రజానీకం కూర్చునేందుకు కావాల్సిన కుర్చీలు, ఎండ పడకుండా షామియానా, కావాల్సిన వసతులను ఏర్పాటుచేశారు. మహిళలకు ప్రత్యేక గ్యాలరీ ఏర్పాటుచేశారు. సభా ప్రాంగణంలోకి వృద్ధులు సైతం సులువుగా చేరుకునేలా విశాలంగా బారికేడ్లు ఏర్పాటుచేశారు. అలాగే రైతులు పండించిన ఉద్యాన పంటల దిగుబడిని ప్రదర్శించేందుకు, స్వయం సహాయ సంఘాలు తయారుచేసిన వస్తువులను ప్రదర్శించేందుకు ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటుచేశారు. వైద్యశిబిరానికి కూడా ప్రత్యేకస్టాల్‌ను ఏర్పాటుచేశారు. ముఖ్యమంత్రి సభా వేదికను ఆకర్షణీయంగా రూపొందించారు. జిల్లా పరిధిలోని తెదేపా కీలక నేతలు 40 మంది కూర్చొనేలా వేదికను రూపుదిద్దారు. వేదిక ముంగిట ఆకర్షణీయంగా నిలిచేలా అందమైన ముగ్గు వేశారు. ప్రజల, అపరిచితుల కదిలికలను గుర్తు పట్టేందుకు సభా ప్రాంగణంలో నేఘానేత్రాలను ఏర్పాటుచేశారు. 500 మీటర్లు పొడవు, 600 మీటర్ల వెడల్పు ఉన్న మైదానంలో ఏమీ జరిగినా గుర్తుపట్టేలా నిఘానేత్రాలను ఏర్పాటుచేశారు.


ప్రజలు కూర్చునేందుకు ఏర్పాటుచేసిన కుర్చీలు


ముఖ్యమంత్రి సభా ప్రాంగణంలో నిఘానేత్రం

ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి

మరో కోనసీమగా పులివెందుల ప్రాంతాన్ని మారుద్దాం ★ శాసనమండలి మాజీ ఉపాధ్యక్షుడు సతీష్‌రెడ్డి

పులివెందుల, న్యూస్‌టుడే: పులివెందులలో బుధవారం చేపట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి పర్యటనను విజయవంతం చేసేందుకు బాధ్యతగా పనిచేయాలని శాసనమండలి మాజీ ఉపాధ్యక్షుడు సతీష్‌రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మభూమి- మాఊరు కార్యక్రమానికి విచ్చేస్తున్న సందర్భంగా స్థానిక ధ్యాన్‌చంద్ క్రీడామైదానంలో చేపట్టిన ఏర్పాట్లను మంగళవారం ఎస్పీ బాబూజీ, సతీష్‌రెడ్డి వేర్వేరుగా పరిశీలించారు. ఈ సందర్భంగా సతీష్‌రెడ్డి మాట్లాడుతూ వివిధ మండలాల నుంచి తరలివచ్చే ప్రజలు క్షేమంగా సబావేదిక వద్దకు చేరేలా చర్యలు చేపట్టాలన్నారు. భోజనాలు కూడా ఏర్పాటుచేయాలని సూచించారు. ఎస్పీ బాబూజీ మాట్లాడుతూ బందోబస్తీ పక్కాగా ఉండాలన్నారు. సభా ప్రాంగణంలో ఎక్కడెక్కడ బందోబస్తు ఉండాలో ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ తెదేపా నాయకత్వ శిక్షణ శిబిరం డైరెక్టర్ రాంగోపాల్‌రెడ్డి, మార్కెట్‌యార్డు ఛైర్మన్ తూగుట్ల రాఘవరెడ్డి, ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి అభివృద్ధి మండలి కమిటీ ఛైర్మన్ నంద్యాల హేమాద్రిరెడ్డి, తెదేపా పట్టణ అధ్యక్షుడు మహబూబ్‌బాషా, తెదేపా సీనియర్ నాయకులు ప్రసాద్‌రెడ్డి, అన్నారెడ్డి శ్రీనివాసులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఏర్పాట్లపై తెదేపా శ్రేణులకు సలహాలు ఇస్తున్న శాసనమండలి మాజీ ఉపాధ్యక్షుడు సతీష్‌రెడ్డి.. బందోబస్తుపై పోలీసు సిబ్బందితో చర్చిస్తున్న ఎస్పీ బాబూజీ

గండికోట-పీబీఆర్ ఎత్తిపోతల పథకం

నేడు జాతికి అంకితం

లింగాల, న్యూస్‌టుడే: గండికోట-పీబీఆర్ ఎత్తిపోతల పథకాన్ని జాతికి అంకితం చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బుధవారం పార్నపల్లెకు వస్తుండడంతో నియోజకవర్గంలో పండగ వాతావరణం నెలకొంది. వైఎస్సార్ హయాంలో పురుడుపోసుకున్న ఈ పథకం 85 శాతం పూర్తయిన తర్వాత నాలుగేళ్ల కిందట పనులు ఆగిపోయాయి. శాసన మండలి మాజీ ఉపాధ్యక్షుడు సతీష్‌రెడ్డి చొరవతో పనులన్నింటినీ పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధంచేశారు. గండికోట జలాశయం నుంచి 7.50 టీఎంసీలను 5 ఎత్తిపోతల పథకాల ద్వారా పెంచికల బసిరెడ్డి జలాశయం (పీబీఆర్)లోకి తోడుతారు. పీబీఆర్ నుంచి కుడికాల్వ ద్వారా బిందు సేద్యం, గ్రావిటీ మార్గం ద్వారా 60 వేల ఎకరాల ఆయకట్టు తడపడం ఈ పథకం ప్రధాన ఉద్దేశం. గండికోట నుంచి పీబీఆర్‌లోకి నీటిని తోడడానికి కొండాపురం, తిమ్మాపురం, గడ్డంవారిపల్లె, యల్లనూరు, గొడ్డుమర్రి వద్ద ఎత్తిపోతల పథకాలను ఏర్పాటుచేశారు. తిమ్మాపురం, యల్లనూరు, గడ్డంవారిపల్లె, ఎత్తిపోతల పథకాలను 0.3 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించారు. గొడ్డుమర్రి ఆనకట్టను 0.08 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించారు.


ఈ ఎత్తిపోతల పథకం ద్వారానే పులివెందులకు కృష్ణమ్మ నీరు అందేది

2 వేల క్యూసెక్కుల తోడివేత

కొండాపురం నుంచి పీబీఆర్ వరకు 5 ఎత్తిపోతల పథకాల ద్వారా రోజుకు 2 వేల క్యూసెక్కుల మేర కృష్ణాజలాలను తోడాలన్నది లక్ష్యం. ఈ పథకం కోసం రూ.1350 కోట్లు వెచ్చించారు. ఒక్కో ఎత్తిపోతల పథకంలో నాలుగు మోటార్లు ఉంటాయి. గత సీజనులో ఒక మోటారు ద్వారా గండికోట ద్వారా పీబీఆర్‌లోకి కృష్ణాజలాలను తోడి చెరువులను నింపి, కుడికాల్వకు సాగునీటిని అందించారు. ఈ సీజనులో మరో మూడు మోటార్లను వినియోగంలోకి తెచ్చారు. మొత్త నాలుగు మోటార్ల ద్వారా నీటిని తోడి చెరువులు, కుంటలు నింపి అసంపూర్తిగా ఉన్న ఎత్తిపోతల పథకం పనులన్నీ పూర్తి చేసి కుడికాల్వ చివరి ఆయకట్టుకు సాగునీరు తీసుకెళ్లాలన్నది లక్ష్యం. పీబీఆర్‌లోకి నవంబరు నుంచి మోటార్ల ద్వారా గండికోట నుంచి రోజుకు వెయ్యి నుంచి 1200 క్యూసెక్కులు కృష్ణాజలాలను తోడారు. ప్రస్తుతం పీబీఆర్‌లో 4.815 టీఎంసీల నీరు నిల్వ ఉంది. పీబీఆర్ జలాశయం పనులు పూర్తయిన తర్వాత తొలిసారి జలాశయంలో 4 టీఎంసీలకు పైగా జలాలను నిల్వ చేయడం ఇదే తొలిసారి. అలాగే గండికోట నుంచి ఎత్తిపోతల పథకాల ద్వారా 3 టీఎంసీలకు పైగా కృష్ణాజలాలను తోడడం కూడా తొలిసారి కావడం గమనార్హం.


పీబీఆర్‌కు జలకళ

ముఖ్యమంత్రి చేతుల మీదుగా..

గండికోట-పీబీఆర్ ఎత్తిపోతల పథకాన్ని పార్నపల్లె వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బుధవారం ప్రారంభించనున్నారు. కృష్ణాజలాలకు జలహారతి ఇచ్చిన అనంతరం పైలాన్‌ను ఆవిష్కరిస్తారు. ఇందుకోసం అధికార యంత్రాంగం పనులన్నింటినీ పూర్తిచేసింది.

ఆనందంగా ఉంది : పెంచికల బసిరెడ్డి జలాశయం (పీబీఆర్) పనులు దక్కించుకొని నిర్ణీత సమయంలో పూర్తిచేశాం. పులిగడ్డ మీద కృష్ణాజలాలను అందించడానికి అసంపూర్తిగా నిలిచిన గండికోట-పీబీఆర్ ఎత్తిపోతల పథకం పనులు పూర్తిచేసే మహా భాగ్యం నాకే దక్కడం, ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభింపచేయడం ఆనందంగా ఉంది.

- సతీష్‌రెడ్డి, శాసనమండలి మాజీ ఉపాధ్యక్షుడు.

8500 మందికి దివ్యదర్శనం

వేముల, న్యూస్‌టుడే: జిల్లాలో ఇప్పటి వరకు 37 మండలాల్లోని 8500 మంది పేద భక్తులకు ప్రముఖ దేవాలయాల్లో ఉచితంగా దివ్యదర్శన సౌలభ్యం కల్పించామని జిల్లా దేవాదాయశాఖ సహాయ కమిషనర్ శంకరబాలాజీ తెలిపారు. తితిదే, దేవాదాయశాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లోని అన్ని కులాలకు చెందిన పేద భక్తులకు ఉచిత దివ్యదర్శనం పేరిట దర్శన భాగ్యం కల్పిస్తోంది. ఇందులో భాగంగానే మండలంలోని 200 మంది భక్తులు నాలుగు బస్సుల్లో మంగళవారం ఉదయం నల్లచెరువుపల్లె సమీపంలోని భైరవేశ్వరాలయం నుంచి యాత్రకు బయలుదేరారు. ఈ యాత్రను జెండా ఊపి ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 45 మండలాల్లోని 8500 మంది భక్తులకు ఉచిత దర్శనం కల్పించామన్నారు. మిగిలిన ఎనిమిది మండలాల్లోని 1600 మందికి మార్చి లోపు దర్శన భాగ్యం కల్పిస్తామని తెలిపారు. మహానంది, శ్రీశైలం, విజయవాడ, త్రిపురాంతకం, పెద్దకాకాని, శింగరాయకొండ, తిరుమల, తిరుచానూరు పుణ్యక్షేత్రాలకు తీసుకెళ్లి ఉచితంగా వీఐపీ దర్శనాన్ని కల్పిస్తున్నామన్నారు. యాత్ర నాలుగు రోజుల పాటు కొనసాగుతోందన్నారు. వీరికి ఉచిత భోజన సౌకర్యంతో పాటు వసతిని కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆలయకమిటీ ఛైర్మన్ ఓబుళరెడ్డి, ఈవో రమణ, సిబ్బంది, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించిన కడప జట్టు

కడప క్రీడలు, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి మొదటి జూనియర్ టెన్నిస్ క్రికెట్ పోటీల్లో కడప జట్టు అత్యుత్తమ ప్రతిభ చూపి రెండోస్థానం సాధించిందని రాష్ట్ర టెన్నిస్ క్రికెట్ సంఘం కార్యదర్శి ప్రతాప్ తెలిపారు. డిసెంబరు 31, జనవరి 2 తేదీలలో నెల్లూరు జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి టెన్నిస్ పోటీల్లో 13 జిల్లాల క్రీడాకారులు పాల్గొన్న టెన్నిస్ పోటీల్లో కడప జిల్లా జట్టు మంచి ప్రతిభ కనబరిచి రన్నరప్‌గా నిలిచిందన్నారు. అలాగే జిల్లా జట్టు తరపున అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన జిల్లా క్రీడాకారులు హరికృష్ణ, సాయికుమార్, సిద్దారెడ్డిలు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. ఈ జాతీయస్థాయి టెన్నిస్ పోటీలు ఈ నెల 12 నుంచి 15 వరకు తెలంగాణలో జరగనున్న జాతీయ టెన్నిస్ క్రికెట్ పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను సంఘం సభ్యులు అభినందించారు. కార్యక్రమంలో జిల్లా టెన్నిస్ సంఘం అధ్యక్షులు భానుప్రకాష్, ఉపాధ్యక్షులు ఎంఎస్.గాంధీ, కార్యదర్శి ప్రతాప్, సురేష్, రేవంత్, శ్రీను పాల్గొన్నారు.


రిమ్స్‌లో ఏం చేసినా అడిగేవారెవరు?


కడప రిమ్స్, న్యూస్‌టుడే: రిమ్స్ వైద్య విజ్ఞాన సంస్థలో సిబ్బంది ఏం చేసినా అడిగే నాథుడే లేడు. దీంతో కొందరు సిబ్బంది ఇష్టారాజ్యం అయిపోయింది. జిల్లాలో వైద్యానికి గుండెకాయలా ఉన్న ఆ ఆసుపత్రికి ప్రస్తుతం రోగులు విపరీతంగా వస్తున్నారు. ఈ సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుని మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరించడం సర్వసాధారణంగా మారింది. రిమ్స్ ఉన్నతాధికారులు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో నిర్లక్ష్యం చేసే ఆ కొందరి సంఖ్య మరింత పెరిగి రోగులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తూ ప్రాణాల మీదకు తెస్తోంది. రిమ్స్‌లో చేసే పరీక్షల్లో ఏమాత్రం చిన్న పొరబాటు జరిగినా పెద్ద ఇబ్బందులు తలెత్తుతాయి. మంగళవారం రిమ్స్‌లో జరిగిన సంఘటనే ఇందుకు నిదర్శనం. రిమ్స్‌లోని నవజాత శిశువుల విభాగం మందు ఓ రక్త పరీక్షల విభాగం ఉంది. నవజాత శిశువులకు ఇక్కడ ప్రత్యేక రక్త పరీక్షలు చేస్తారు. ఈ విభాగంలో సిబ్బంది ఇష్టారాజ్యంగా పరీక్షలు జరుగుతాయని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సిబ్బంది విధుల్లోనే నిద్రపోతారు, నిద్రమత్తులోనే రక్త పరీక్షలు చేస్తారు. సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూనే రక్త పరీక్షలు చేస్తారు. ఫలితాల్లో తేడాలు వస్తే వారికి ఏం సంబంధం లేదు. అందుకే రిమ్స్ రక్తపరీక్షల్లో ఒక పరీక్షకు రెండు ఫలితాలు వస్తున్నాయి. అధికారుల పర్యవేక్షణ లేకపోవడం ఒక కారణమైతే రిమ్స్‌లో ఇప్పటి వరకు తప్పులు చేసిన వారిలో ఒక్కరిపై కూడా ఇప్పటి వరకు చర్యలు తీసుకోకపోవడమే మరో కారణమని రోగులు, వైద్యులు అంటున్నారు.

నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు

రిమ్స్‌లో సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు.. విధుల్లో ఉన్నప్పుడు ఎవరూ నిద్రపోకూడదు. రక్తం తీసే సమయంలో, రక్త పరీక్షలు చేసే సమయంలో ఎవరూ చరవాణుల్లో సంభాషించకూడదు. అలాంటి వారిపై చర్యలు తీసుకుంటాం.

- డాక్టర్ శశిధర్, రిమ్స్ డైరెక్టర్


నవజాత శిశు విభాగం రక్త పరీక్షల విభాగంలోనే మధ్యాహ్న సమయంలో నిద్రపోతున్న సిబ్బంది


రిమ్స్ నవజాత శిశు విభాగంలో చరవాణిలో మాట్లాడుతూ రక్త పరీక్షలు చేస్తున్న దృశ్యం

జిల్లాలో దేవాదాయశాఖకు

18,700 ఎకరాల మాన్యాలు

సహాయ కమిషనరు శంకరబాలాజీ

పులివెందుల గ్రామీణ, న్యూస్‌టుడే: జిల్లాలోని 51 మండలాల్లో 2400 దేవాలయాలకు సంబంధించి 18,700 ఎకరాల మాన్యాలు ఉన్నట్టు దేవాదాయశాఖ సహాయ కమిషనరు శంకరబాలాజీ పేర్కొన్నారు. మంగళవారం అచ్చువెల్లి, వేంపల్లె మండలంలోని ముతుకూరు గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాదాయశాఖ భూములు ఆక్రమణలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్టు పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను 22 ఎ1 సి చట్టంలో చేర్చామని, వీటిపై రిజిస్ట్రేషన్ లావాదేవీలు నిర్వహించకుండా నిషిద్ధ భూముల జాబితాలో ఉంచామన్నారు. ఏదైనా భూమి రైతులకు చెంది నిషిద్ధ భూముల జాబితాలో ఉంటే తగు ఆధారాలతో ఈనెల 11 వరకు జరిగే జన్మభూమి సభల్లో అర్జీలు పెట్టుకోవాలని తెలిపారు. ఈ వివరాలను రాష్ట్ర కమిషనరుకు పంపి జాబితా నుంచి వివరాలను తొలగించి నిరభ్యంతరపత్రం ఇస్తామని వివరించారు. అర్హులైన వారు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

పోటీలో నిలుస్తాం.. ర్యాంకు సాధిస్తాం

సమాయత్తమవుతున్న జిల్లా యంత్రాంగం

'స్వచ్ఛ సర్వేక్షణ్-18' ర్యాంకు సాధనకు పురపాలక సంఘాల పోటీ

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: జిల్లాలోని నగరాలు, పట్టణాలన్నీ దేశవ్యాప్తంగా నిర్వహించే 'స్వచ్ఛ సర్వేక్షణ్-18' పోటీలో ర్యాంకుల సాధనకు పోటీపడేందుకు సన్నద్ధమవుతున్నాయి. ఇప్పటికే ఒక కార్పొరేషన్, ఎనిమిది మున్సిపాలిటీల్లో దీనిపై పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. ఇటీవల గాంధీజయంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన స్వచ్ఛ భారత్ పోటీలో పలు పట్టణాలు ర్యాంకులు సాధించాయి. త్వరలో దేశవ్యాప్తంగా నిర్వహించే ఈ పోటీలో ఎలాగైనా ఉత్తమ ర్యాంకు సొంతం చేసుకునేందుకు జిల్లా యంత్రాంగం నిమగ్నమైంది. ఇందులో ప్రజల సహకారం ఎంతో కీలకం కావడంతో పురపాలక అధికారులు పెద్దఎత్తున అవగాహన కల్పించేందుకు కార్యాచరణను రూపొందించారు. పట్టణాల్లో పరిశుభ్రమైన పరిస్థితులు కల్పించి ఆరోగ్యకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేసేందుకు నిర్వహిస్తున్న స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో 'స్వచ్ఛ సర్వేక్షణ్-18'కు శ్రీకారం చుట్టారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 4,041 పట్టణాలు, నగరాలకు ర్యాంకులు ఇవ్వనున్నారు. పురపాలక సంఘాలతోపాటు కార్పొరేషన్లు, నగర పంచాయతీలను పరిగణనలోకి తీసుకుంటారు. 2018, జనవరి 15 తర్వాత నుంచి ఈ ఎంపిక ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశం ఉంది.

జిల్లాలో పరిస్థితి ఇదీ... : జిల్లాలో కడప నగరపాలకసంస్థతో పాటు జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, పులివెందుల, రాజంపేట, రాయచోటి, మైదుకూరు, ఎర్రగుంట్ల, బద్వేలు వంటి పురపాలక, నగరపంచాయతీలున్నాయి. వీటిలో మొత్తం 1750 మంది కార్మికులు పనిచేస్తున్నారు. పారిశుధ్య నిర్వహణ, మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించి ప్రస్తుత పరిస్థితుల్లో మార్పు తెచ్చేలా పురపాలిక అధికారులు సిద్ధమవుతున్నారు. 'జియోస్టాట్ ఇంటర్నేషనల్ కంపెనీ' అనే స్వచ్ఛందసంస్థ ప్రతినిధులు మున్సిపాలిటీల్లో పర్యటించి డాక్యుమెంటరీ తయారీలో నిమగ్నమయ్యారు. ఈ సంస్థ ప్రతినిధులు తమకు కేటాయించిన నగరాలు, పట్టణాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించనున్నారు. పురపాలకసంఘ అధికారులు, సిబ్బందితోపాటు డ్వాక్రా సంఘాలు, స్వయం సహాయ బృందాలు వీరికి తోడ్పాటును అందిస్తాయి. నిర్ణయించిన గడువు తేదీ వరకు తమ కార్యకలాపాలు నిర్వహిస్తారు.



స్వచ్ఛ సర్వేక్షణ్-18కు సంబంధించిన ప్రచార పత్రిక

ర్యాంకులు ఇలా కేటాయిస్తారు..

వివిధ రకాలుగా 119 అంశాల్లో మొత్తం 4000 మార్కులు ఉంటాయి. నిబంధనల మేరకు పరిశీలనాంశాలపై నివేదిక అందజేస్తారు. జనవరి మూడో వారంలో దిల్లీ నుంచి ప్రత్యేక బృందాలు వచ్చి నివేదిక ఆధారంగా క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తారు. నివేదికలో పొందుపరచిన అంశాలకు వాస్తవ పరిస్థితులకు తేడా ఉంటే మైనస్ మార్కులు కూడా ఉన్నాయి.


వీధిలో చెత్తాచెదారాన్ని తొలగిస్తున్న పారిశుద్ధ్య కార్మికురాలు..


ఇళ్ల నుంచి చెత్తను సేకరిస్తూ..

ముఖ్యమైన అంశాలు..

చెత్త సేకరణ, తరలింపు: నివాస ప్రాంతాల నుంచి చెత్త ఎంత వస్తోంది? వ్యాపార ప్రాంతాల నుంచి ఎంత సేకరిస్తున్నారు? చెత్త తరలించే వాహనానికి జీపీఎస్ అమర్చారా, లేదా? డ్రైవర్లు సక్రమంగా ఉన్నారా? రోడ్లపై చెత్త వేస్తే అపరాధ రుసుం విధిస్తున్నారా..? తదితరాలకు 13 పాయింట్లు కేటాయించారు.

వర్గీకరణ : దీనిలో తడి, పొడి చెత్త సేకరణ, పొడిచెత్త వర్గీకరణ తదితర ఎనిమిది రకాల అంశాలకు పాయింట్లు లెక్కిస్తారు.

పారిశుద్ధ్య నిర్వహణ : ఇందులో కమ్యూనిటీ, పబ్లిక్ మరుగుదొడ్ల నిర్వహణ, వీటికి నీటి సరఫరా ఏర్పాట్లు, పెట్రోలుబంకుల్లో వసతులు సక్రమంగా ఉన్నాయా? అనే అంశాలకు 11 పాయింట్లు కేటాయించారు.

ప్రజల ఆలోచనలో మార్పు : ఇందులో హోటళ్లు, పాఠశాలలు, ఆసుపత్రుల్లో సంఘాలు, పాఠశాలల్లో స్వచ్ఛ కమిటీల ఏర్పాటు వంటి ఏడు పాయింట్లు ఉంటాయి.

సామర్థ్యం పెంపు : ఎంతమంది సిబ్బంది ఇతర ప్రాంతాల్లో నిర్వహించే కార్యశాలల్లో పాల్గొంటున్నారనే నాలుగు అంశాలను పరిగణనలోకి తీసుకుంటారు.

వినూత్న పద్ధతుల్లో పనులు: ప్రజలకు కరపత్రాల ద్వారా అవగాహన, ప్రజల ప్రతిస్పందన, స్వచ్ఛ యాప్ వినియోగం, పురసేవ వినియోగం తదితర అంశాలన్నీ కలిపి 4000 మార్కులకు లెక్కిస్తారు. వీటిలో ఎక్కువ మార్కులు సాధించిన వారికి మొదటిర్యాంకును ప్రకటిస్తారు.

ర్యాంకు వల్ల ఏమిటీ ఉపయోగం? : మెరుగైన ర్యాంకు వస్తే కేంద్రం నుంచి అదనపు నిధులైతే కేటాయించరు. అభివృద్ధిలో మనం ఎక్కడ ఉన్నామో తెలుస్తుంది. ఏయే అంశాల్లో ఇంకా మెరుగుపడాలో ఆయా పురపాలికలు తెలుసుకునే అవకాశం ఉంటుంది.

పురయాప్ : పురపాలికల్లో సత్వర సేవలు పొందేందుకు పురయాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచిస్తున్నారు. అన్ని రకాల పన్నుల చెల్లింపులు, గృహనిర్మాణ అనుమతులు పొందడం, వీధి దీపాలు, తాగునీరు, పారిశుద్ధ్య సంబంధ సమస్యలపై ఈ యాప్ ద్వారా ఫిర్యాదులు చేయవచ్చు.

తప్పుడు సమాచారం ఇస్తే మైనస్ మార్కులు : మున్సిపాలిటీల్లో ప్రజాసేవలు మరింత నాణ్యంగా ఉండేందుకు వెయిటేజీ మార్కులు కొన్నింటిని ఈసారి పోటీల్లో ఉంచారు. వినూత్న మార్పులు, ఘన వ్యర్థాల నిర్వహణకు ప్రాధాన్యమిచ్చారు. క్షేత్రస్థాయిలో, రికార్డుల్లో జరిగే తప్పులకు, తప్పుడు సమాచారం ఇచ్చినా 33 శాతం వరకు మైనస్ మార్కులు ఉంటాయి.

ర్యాంకు సాధించేందుకు కృషి చేస్తున్నాం

స్వచ్ఛ సర్వేక్షణ్-18లో మెరుగైన ర్యాంకు పొందేందుకు కృషిచేస్తున్నాం. వీటి గురించి ప్రతి రోజూ సమీక్ష జరుపుతున్నాం. ఇప్పటికే కళాశాలలు, పింఛనర్ల హోం, వ్యాపారవర్గాలతో సమావేశమై అవగాహన కల్పించాం. వారి సహకారంతో జమ్మలమడుగు పట్టణాన్ని అందంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నాం. పురసేవ యాప్‌కు సైతం మంచి స్పందన లభిస్తోంది.

-లక్ష్మీరాజ్యం, కమిషనర్, జమ్మలమడుగు

ప్రజలు బాగా స్పందించాలి

స్వచ్ఛ సర్వేక్షణ్-18లో ర్యాంకు పొందాలంటే ప్రజల పాత్రే ఎక్కువగా ఉంటుంది. పురసేవ యాప్‌ను ప్రజలు ఎంత ఎక్కువగా వినియోగిస్తే అంతగా మార్కులు దక్కే అవకాశం ఉంటుంది. ప్రజలకు ఎక్కువగా అవగాహన కలిగేలా వీధుల్లోనూ బోర్డులు ఏర్పాటుచేస్తే ఫలితం బాగా ఉంటుంది.

- మహబూబ్ బాషా, జియోస్టాట్ ఇంటర్నేషనల్ సంస్థ రీసెర్చ్ అసోసియేట్.

రిమ్స్‌లో జూడాల నిరసన


రిమ్స్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైద్యుల సంఘం రిమ్స్ కార్యదర్శి డాక్టర్ వెంకటశివ, రిమ్స్ జూనియర్ వైద్యులు

రవీంద్రనగర్, (కడప రిమ్స్), న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న నేషనల్ మెడికల్ కమిషన్ బిల్లుకు వ్యతిరేకంగా మంగళవారం జూనియర్ డాక్టర్ల సంఘం ఆధ్వర్యంలో రిమ్స్‌లో ర్యాలీలు నిరసన కార్యక్రమాలు నిర్వహించినట్లు ఏపీ జూడా సంఘం రిమ్స్ అధ్యక్షులు డాక్టర్ భార్గవ్ తెలిపారు. వైద్య వ్యవస్థలో మార్పులు తెచ్చేందుకు ఎంసీఐని రద్దు చేసి నేషనల్ మెడికల్ కమిషన్ తెచ్చేందుకు బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టబోతోంది. ఇందులో నాలుగు ప్రమాదకర అంశాలు ఉన్నాయని అన్నారు. నేషనల్ కమిషన్ విధానంలో వైద్య రంగానికి సంబంధం లేని రాజకీయ నేపథ్యం కల్గిన వ్యక్తులు కార్యవర్గంలో ఉండటం అభ్యంతరకరమన్నారు. వైద్య వ్యవస్థను రాజకీయాలకు దూరంగా ఉంచడమే మా లక్ష్యం అన్నారు. ఆయుష్ వైద్యులు అల్లోపతి వైద్యం చేయడానికి బ్రిడ్జ్ కోర్సు ప్రవేశపెట్టడం. దీని వల్ల ఎంబీబీఎస్ చదివిన కష్టానికీ, ప్రతిభకు విలువ లేకుండా పోతుంది. వైద్యులు ప్రాక్టీస్ చేయడానికి ముందుగా లికెన్సియేట్ పరీక్ష రాయడం వల్ల అయిదున్నర సంవత్సరం రాసిన అన్ని పరీక్షలను హేళన చేయడం అవుతుందన్నారు. ప్రైవేట్ వైద్య కళాశాలలో ప్రవేశాల మీద, ఫీజుల మీద, నాణ్యత మీద ప్రభుత్వానికి నియంత్రణ ఉండదు. దీనికి జూడాలు వ్యతిరేకమని సవరణలు చేసే వరకూ పోరాలు చేస్తామని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైద్యుల సంఘం రిమ్స్ కార్యదర్శి డాక్టర్ వెంకటశివ, ఐఎంఏ కడప అధ్యక్షులు డాక్టర్ నాగేంద్ర ప్రసాద్, కార్యదర్శి డాక్టర్ వినయ్, పూర్వ అధ్యక్షులు డాక్టర్ జనార్ధన్ పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్ అంపైరింగ్ పరీక్ష వేదిక మార్పు

దేవునికడప (కడప క్రీడలు), న్యూస్‌టుడే: జిల్లా బ్యాడ్మింటన్ సంఘం ఆధ్వర్యంలో జనవరి 7న జరగాల్సిన జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ అంపైరింగ్ పరీక్ష వేదికను మార్పు చేసినట్లు జిల్లా బ్యాడ్మింటన్ కార్యదర్శి జిలానిబాష ప్రకటనలో తెలిపారు. కడపలో నగరంలోని డీఎస్ఏ ఇండోర్, ఔట్‌డోర్ స్టేడియాల్లో జనవరి 3 నుంచి 9వ తేదీ వరకు ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ జరుగుతున్నందున పరీక్ష వేదికను ప్రొద్దుటూరు పట్టణంలోని జార్జిక్లబ్ మైదానానికి మార్చినట్లు తెలిపారు. ఈ పరీక్ష ఆదివారం ఉదయం 9 గంటలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 40 సంవత్సరాలు లోపు వయస్సు ఉండి బ్యాడ్మింటన్ క్రీడపై అవగాహన కలిగి ఉన్నవారు ఈ పరీక్షకు అర్హులన్నారు. ఇందులో రాత పరీక్ష, ప్రాక్టికల్స్ విభాగాలలో పరీక్ష ఉంటుందన్నారు. ఇందులో ప్రతిభ ఆధారంగా ఎంపికచేయనున్నట్లు తెలిపారు. ఎంపికైన అంపైర్లు జిల్లాలో జరుగే బ్యాడ్మింటన్ పోటీలలో అంపైర్లుగా వ్యవహరించవచ్చునని. అలాగే జులై నెలలో జరిగే రాష్ట్రస్థాయి అంపైరింగ్ పరీక్షకు అర్హులని తెలిపారు. పూర్తి వివరాలకు 9440107080 సంప్రదించాలని తెలిపారు.

శిక్ష కాలంలో క్రమశిక్షణతో మెలగాలి

ఆలంఖాన్‌పల్లె, (కడప నేరవార్తలు), న్యూస్‌టుడే: ఖైదీలు శిక్ష కాలంలో క్రమశిక్షణతో మెలగాలని జిల్లా న్యాయసేవా అధికార సంస్థ కార్యదర్శి యుయు.ప్రసాద్ అన్నారు. కేంద్ర కారాగారంలో మంగళవారం జైలు అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఖైదీలకు ఉచిత న్యాయ సహాయం అందచేస్తామన్నారు. పారాలీగల్ వాలంటీర్ల విధులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకుని రావాలన్నారు. కార్యక్రమంలో జైలు అధికారి లక్ష్మీనర్సయ్య, డిప్యూటీ పర్యవేక్షకులు వెంకటరాజు, గోపినాయక్‌లున్నారు.


జైల్లో నిర్వహించిన జైలు అదాలత్‌లో మాట్లాడుతున్న జిల్లా న్యాయసేవా అధికార సంస్థ కార్యదర్శి యుయు.ప్రసాద్

ఉద్యోగుల ప్రజావాణి వాయిదా

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: కలెక్టరేట్‌లో బుధవారం నిర్వహించాల్సిన ఉద్యోగుల గ్రీవెన్స్ సెల్‌ను వాయిదా వేసినట్లు సంయుక్త కలెక్టర్-2 శివారెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమం ఈ నెల 11వ తేదీ వరకు ఉన్న నేపథ్యంలో వాయిదా వేశామని తిరిగి ఈ నెల 24వ తేదీన నిర్వహిస్తామన్నారు. ఈ విషయాన్ని ఉద్యోగులు గుర్తించాలని పేర్కొన్నారు.

రైల్వేకోడూరు

వాయుపుత్రునికి పౌర్ణమి పూజలు

రాజంపేట, న్యూస్‌టుడే : పట్టణంలోని ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం స్వామివారికి పౌర్ణమి పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పౌర్ణమిని పురస్కరించుకుని దేవాదాయశాఖ ఆధ్వర్యంలో ఉదయం స్వామివారికి శతకలశాభిషేకాలు జరిపించారు. అనంతరం పంచామృతాభిషేకం నిర్వహించారు. పుష్పమాలికలతో అందంగా అలంకరించారు.

సీఎం సహాయనిధి పంపిణీ

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి నియోజకవర్గానికి చెందిన పోలమనేని బుల్లెయ్య అనే వ్యక్తికి రూ.2,40,000, మద్దిన సుబ్బరామయ్యకు రూ. 30,000 మంజూరైనట్లు తెదేపా నియోజకవర్గ బాధ్యుడు కస్తూరి విశ్వనాథనాయుడు పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.

సమస్యల పరిష్కార వేదిక జన్మభూమి

ప్రజల శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయం

అర్హులకే సంక్షేమ పథకాలు


ఓబులవారిపల్లె: పేదలకు చంద్రన్న కానుకను పంపిణీ చేస్తున్న తెదేపా నియోజకవర్గ బాధ్యుడు కస్తూరి, ఎంపీపీ, అధికారులు


చిట్వేలి: సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర మాంసాభివృద్ధి సంస్థ అధ్యక్షుడు ప్రకాష్‌నాయుడు


రైల్వేకోడూరు గ్రామీణ: మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ బత్యాల

రైల్వేకోడూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం జన్మభూమి మా ఊరు కార్యక్రమం ఏర్పాటు చేసిందని తెదేపా నియోజకవర్గ ఇన్‌చార్జి కస్తూరి విశ్వనాథనాయుడు తెలిపారు. మండలంలోని తిమ్మిశెట్టిపల్లె, వీవీకండ్రిగ పంచాయతిల్లో మంగళవారం జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి బత్యాల చంగల్రాయులు మాట్లాడుతూ.. మీ గ్రామానికి అన్నిశాఖల అధికారులు వచ్చారని మీ సమస్యలు ఏవైనా ఉంటే ఇక్కడే పరిష్కరించుకోవాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పేద ప్రజల కోసం పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని అవి పూర్తిస్థాయిలో మీకు అందుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించి గ్రామాలను అభివృద్ధి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దారు చెంచ్రాయుడు, ఎంపీడీవో శ్రీనివాసులు, ఎంపీపీ అనసూయమ్మ, ఓబులవారిపల్లె ఎంపీపీ వెంకటేశ్వరరాజు, డిప్యూటి తహసీల్దారు మోహన్‌కృష్ణ, ఆర్ఐ సుశీల్‌కుమార్, వీవీకండ్రిగ సర్పంచి శ్రీరామ్‌గణేష్, అధికారులు పాల్గొన్నారు.

ఎన్‌ఆర్‌పురం(పెనగలూరు): ప్రజాసమస్యల పరిష్కారానికి జన్మభూమి మా ఊరు వేదికని మండల ప్రత్యేకాధికారి కె.విజయ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఎన్‌ఆర్‌పురం, సిద్దవరం పంచాయతీల్లో సర్పంచులు ఆవుల వసంత, ఉమామహేశ్వరి అధ్యక్షతన జన్మభూమి మా ఊరు గ్రామసభలు నిర్వహించారు. అధికారులు శాఖలవారీగా జరుగుతున్న అభివృద్ధి పథకాల గురించి ప్రజలకు వివరించారు. చంద్రన్న సంక్రాంతి సరకులు పంపిణీ చేశారు. నూతనంగా మంజూరైన రేషన్ పత్రాలను లబ్ధిదారులకు అందించారు. వెలుగు తరపున విద్యార్థులకు ఉపకార వేతనాలు, డ్వాక్రా సంఘాలకు పావల వడ్డీ మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేకాధికారి భాస్కర్, తహసీల్దార్ సుబ్రమణ్యంరెడ్డి, ఎంపీడీవో ప్రతాప్, ఎంపీపీ ఇర్షాద్ బేగం, మండల కో-ఆప్షన్ సభ్యుడు షామీర్‌బాషా, జన్మభూమి కమిటీ సభ్యుడు బాలకృష్ణ, ఆవుల నారాయణ, సిద్దవరం వెంకటేశ్వరరెడ్డి, మండలస్థాయి అధికారులు, కార్యదర్శులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

ఓబులవారిపల్లె: ప్రజల శ్రేయస్సు కోరుతూ గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించే ప్రభుత్వం తెదేపా మాత్రమే అని తెదేపా నియోజకవర్గ బాధ్యుడు కస్తూరి విశ్వనాథనాయుడు పేర్కొన్నారు. మండల పరిధిలోని గద్దలరేవుపల్లెలో మంగళవారం ఐదోవిడత జన్మభూమి మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. దాదాపు అన్నివర్గాల వారికి రాయితీ రుణాలు, డ్వాక్రా సంఘాలకు రూ.10 వేలు ఇచ్చారన్నారు. అనంతరం లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు, సంక్రాంతి కానుకగా ఆరురకాల సరకులను ఉచితంగా పంపిణీ చేశారు.

మండల ప్రత్యేకాధికారి రవీంద్రనాథ్‌రెడ్డి బృందం బి.పి.రాచపల్లె గ్రామంలో జన్మభూమి మాఊరు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ వెంకటేశ్వరరాజు, జడ్పీటీసీ సభ్యుడు రమణ, సర్పంచి విజయ్‌భాస్కర్‌రాజు, తహసీల్దార్ నరసింహులు, ఎంపీడీవో వెంకటసుబ్బయ్య, ఎంఈవో పద్మజ, ఆర్ఐ బాషా, ఏవో శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

చిట్వేలి: గ్రామాల్లోని సమస్యల పరిష్కార వేదికే జన్మభూమి కార్యక్రమమని రాష్ట్ర మాంసాభివృద్ధి సంస్థ అధ్యక్షుడు ప్రకాష్‌నాయుడు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని తిమ్మాయపాళెం గ్రామంలో జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. తెదేపా నియోజకవర్గ బాధ్యుడు కస్తూరి విశ్వనాథనాయుడు మాట్లాడుతూ.. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి ముఖ్యమంత్రి అనుక్షణం కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకుడు కట్టా బాలాజీ, మండల అధ్యక్షుడు కేకే చౌదరి, తహసీల్దార్ ప్రభాకర్, సర్పంచి పెద్దనాగయ్య, ఆర్ఐ రామ్మోహన్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు రవికుమార్‌రాజు పాల్గొన్నారు.

రాజుకుంటలో: జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో దూర ప్రాంతాల్లో ఉన్న స్థానికులు వచ్చి పాల్గొనాలని ముఖ్యమంత్రి ఉద్దేశమని, మండల జన్మభూమి ప్రత్యేకాధికారి ఆర్‌డబ్లుఎస్ డీఈ శివరుద్రగౌడ్ అన్నారు. మంగళవారం మండలంలోని రాజుకుంట గ్రామంలో జన్మభూమి కార్యక్రమాన్ని ఎంపీడీవో మస్తాన్‌వల్లీ, సర్పంచి నరసయ్యలతో కలసి ప్రారంభించారు. కార్యక్రమంలో గుత్తి నరసింహా, నాగార్జున, ఏవో సుధాకర్, ఉద్యానవనశాఖ రామకృష్ణ, వెలుగు ఏపీఎం మధన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

కొమ్మనవారిపల్లె(పుల్లంపేట): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు సత్ఫలితాన్ని ఇస్తున్నాయని మాజీ ఎమ్మెల్సీ బత్యాల చంగల్రాయుడు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని దొండ్లోపల్లె, కొమ్మనవారిపల్లెల్లో జరిగిన జన్మభూమి మా ఊరు గ్రామసభలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. తొలిరోజు సమస్యలపై అర్జీలు అందించడం తగ్గుముఖం పట్టాయన్నారు. ప్రతి పేదవానికి పథకాలు చేరవేయాలనే సీఎం ఆశయం ఫలించిందన్నారు. తొలుత ప్రార్థన గీతాలాపనతో ప్రారంభమై సీఎం సందేశం, ప్రతిజ్ఞ చదివి వినిపించారు. దొండ్లోపల్లె యువత క్రీడా మైదానం కావాలని దానికి ఆర్థిక సహాయం కావాలని మాజీ ఎమ్మెల్సీ బత్యాల దృష్టికి తీసుకొని పోగా సుముఖం వ్యక్తం చేశారని యువత తెలిపారు. సంక్షేమ పథకాలపై ఆయాశాఖాధికారులు అవగాహన కల్పించారు. సమస్యలపై ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి సుబ్రమణ్యం, తహసీల్దారు గౌరీశంకరరావు, ఎంపీడీవో ఎస్ఎండీహుస్సేన్, ఎంఈవో రంగనాధయ్య, వైద్యాధికారులు దేవంద్రరెడ్డి, దివ్య, సుధీప్, ఏపీఎం వెంకటరమణ, ఏపీవో చంద్రకళ, వసతిగృహ అధికారులు తిరుపతిరెడ్డి, సంపూర్ణ, ఏఈ ట్రాన్స్‌కో చంద్రశేఖర్, ఏఈ బాబు, వెంకటరెడ్డి, ఈవోపీఆర్డీ నాగార్జునరావు, ఆర్ఐ మురళీకృష్ణ, కార్యదర్శులు అరుణ, విఆర్వో ఉదయ్, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, సీఆర్పీ రాకేష్, అంగన్వాడీ, ఆరోగ్య పాల్గొన్నారు.

రోడ్లపై మురుగునీరు వదిలితే కేసు

ఎన్‌ఆర్‌పురం(పెనగలూరు), న్యూస్‌టుడే: ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా రోడ్లపైకి మురుగునీరు వదిలినా, ఇళ్ల మధ్య చెత్త కుప్పలు వేసినా కేసులు నమోదు చేస్తామని హెడ్ కానిస్టేబుల్ శివబాబునాయక్ తెలిపారు. మంగళవారం ఎన్‌ఆర్‌పురం దళితవాడలో ఇళ్లలోంచి వదిలే మురుగు నీరుతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఆయనకు చెప్పారు. మురుగు నీరన్నీ మా ఇళ్ళ వద్ద నిలబడి తీవ్రమైన దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. గతంలో ఈవోపీఆర్డీ, పంచాయతీ కార్యదర్శి చెప్పినా లెక్కచేయకుండా మురుగు నీరు రోడ్లపైకి వదులుతున్నారని ఆ నీళ్లు మా ఇళ్ళవద్దకు వద్దకు వస్తున్నాయని చెప్పారు. చర్యలు తీసుకోవాలని పోలీసు వారికి విన్నవించారు. ఇకపై రోడ్డుపై మురుగునీరు వదలవివద్దని అక్కడ పలువురికి హెడ్ కానిస్టేబుల్ చెప్పి వారి వివరాలు రాసుకున్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగే విధంగా, నిబంధనలకు విరుద్దంగా వదిలితే కేసు నమోదు చేసి కోర్టుకు పంపుతామని హెచ్చరించారు.

టెలిఫోన్ బిల్లుల చెల్లింపులో కష్టాలు..!


చిట్వేలి, న్యూస్‌టుడే: మండల వ్యాప్తంగా దాదాపుగా వాడుకలో ఉన్నాయి. వీటిలో ఎక్కువశాతం అంతర్జాల సౌకర్యాన్ని వినియోగించుకుంటున్నాయి. మండలంలో టెలిఫోన్ బిల్లుల చెల్లింపు సౌకర్యం లేకపోవడంతో కోడూరు, రాజంపేటకు వెళ్లి బిల్లులను చెల్లించవలసిన పరిస్థితి. గతంలో చిట్వేలిలోని తపాలశాఖ కార్యాలయంలో చెల్లింపు సౌకర్యం ఉండేది. మూడు నెలలుగా వారు బిల్లులు చెల్లింపునకు అంగీకరించకపోవడంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ప్రతినెలా కోడూరు, రాజంపేటలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయాల్లో బిల్లుల చెల్లింపు చేయడం కష్టంగా మారుతోంది. చిట్వేలిలోనే బిఎస్ఎన్ఎల్ వారు బిల్లులు చెలింపు కోసం ఏర్పాట్లు చేయాలని, లేకుంటే పూర్వం మాదిరిగా తపాలశాఖకార్యాలయంలో బిల్లులు చెల్లింపులకు అనుమతులివ్వాలని వినియోగదారులు కోరుతున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే టెలిఫోన్ సౌకర్యం వదులుకునేందుకు వినియోగదారులు ఏర్పాట్లు చేసుకుంటామని అంటున్నారు.

రైల్వేకోడూరులో మార్కెట్ ధరలు

(నిన్నటివి)



రకాలు	కిలో (రూ॥)
బెండకాయలు	30
మటిక్కాయలు	30
వంకాయలు	20
బీట్‌రూట్	40
బంగాళదుంప	25
కాకర	30
టమోటాలు	10
పచ్చిమిరప	30
క్యాలీఫ్లవర్	30
అల్లం	60
చిక్కుడు	40
క్యారెట్	80
ఎర్రగడ్డలు	50
క్యాబేజీ	40
మునక్కాయలు	140
బీన్స్	60
దొండ	40
ముల్లంగి	30



మాంసం ధరలు

	కిలో (రూ)
మటన్	480
చికెన్	140
చికెన్ (స్కిన్‌లెస్)	180
100 గుడ్లు	565
డజను గుడ్లు	62
చేపలు	130

తెరపై ఈనాడు

శ్రీ లక్ష్మీ ప్యారడైజ్ : హలో
శ్రీ కృష్ణా :2 కంట్రీస్
లవ : ఇఈ **సిద్ధేశ్వర :** ఎంసీఏ **ఎస్ఆర్ :** ఒక్కక్షణం

కడప ఘనతను చాటిచెబుదాం


మాట్లాడుతున్న గుజ్జుల ఈశ్వరయ్య

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: కడప అంటే కక్షలు, కార్పణ్యాలే కాదని.. తేజోవంతమైన సాంస్కృతిక వైభవానికి ఇది పురిటిగడ్డని చాటిచెప్పాలని సీపీఐ జిల్లా ప్రధానకార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య పేర్కొన్నారు. పట్టణంలోని ఎన్జీవో కార్యాలయంలో మంగళవారం ప్రాంతీయ కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ.. మార్చినెల 23 నుంచి 26వ తేదీ వరకు సీపీఐ 26వ రాష్ట్ర మహాసభలను కడపలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కడప ఘనతను చాటిచెప్పే విధంగా కార్యక్రమాలను రూపొందిస్తున్నామన్నారు. ఎందరో కవులు, కళాకారులు, సాహితీవేత్తలకు పుట్టినిల్లుగా విరాజిల్లుతున్న కడప గడపలో మహాసభలను నిర్వహించుకోవడం అదృష్టమని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాసంఘాలు హాజరై కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి నాగసుబ్బారెడ్డి, సీపీఐ కార్యవర్గ సభ్యుడు కృష్ణచైతన్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయకార్యదర్శి రాజశేఖర్, డీహెచ్‌పీఎస్ నాయకుడు చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

మనసుంటే.. ఇల్లే నందనవనంకాదా..

మేడలపై వ్యవసాయం చేసుకునే రోజులు వస్తాయంటున్నారు. కాంక్రీటు ప్రపంచంలో మొక్కకు జానెడు జాగా కూడా లేకుండాపోతోంది. ఒక చెట్టు మన జీవితకాలంలో రూ.5.3 లక్షల విలువచేసే ఆక్సిజన్‌ను అందిస్తుంది. రూ.10.5 లక్షల విలువున్న చల్లదనాన్ని ఇస్తుంది. రూ.5.5 లక్షల విలువచేసే గూడును, నీడను అందిస్తుందని వృక్షశాస్త్ర గణాంకాలు చెబుతున్నాయి. ఇవిగాక పూలు, పండ్లు, కూరగాయలు ఇలా మనకు అవసరమైన అనేక ఫలాలను అందిస్తుంది. చెట్లను, పంటలను రైతులే ప్రేమించాలన్న నిబంధనలేమీ లేవు. ప్రతిఒక్కరు మొక్కలను పెంచి సంరక్షించుకోవాల్సిన బాధ్యత ఉంది. ఓ ఉద్యోగి తన ఇంటిపై వరి పండిస్తే అది విశేషమవుతుంది. మరోవ్యక్తి చెట్టును కొట్టకుండా దానిచుట్టూ ఇల్లు కట్టుకుంటే ఆసక్తి కలిగిస్తుంది. ఇంకొకరు చెట్టుపైనే చిన్నపాటి ఇల్లులాంటి నిర్మాణం చేపడితే అది వింతగా కనపడుతుంది. ఇలా ప్రతి విషయంలోను చెట్లు, మొక్కలు మనకు ఆహ్లాదాన్ని, సంతోషాన్ని పంచుతుంటాయి. కానీ మనిషే వాటిపట్ల క్రూరంగా ప్రవర్తిస్తుంటాడు. వ్యవసాయం, అడవుల పెంపకం చేపట్టకపోయినా.. కనీసం పెరటిమొక్కలను పెంచుకున్నా ఇల్లు, మనసు ఆహ్లాదంగా మారుతుంది.

- రైల్వేకోడూరు, న్యూస్‌టుడే


ముంగిలికి అందం.. పూలవనం


బీరపాదు అల్లుకుంటే పైకప్పు అవసరం లేదు

రైల్వేకోడూరు

రుచికరమైన భోజనాన్నే అందించాలి.

దొండ్లోపల్లె(పుల్లంపేట), న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు రుచికరమైన భోజనాన్ని అందించాలని తహసీల్దారు గౌరీశంకరరావు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని దొండ్లోపల్లె ప్రాథమిక పాఠశాలలో అమలులవుతున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ. . మెనూ ప్రకారమే వడ్డించేలా చూడాలన్నారు.

పుస్తకం.. అజ్ఞాన సంహారకం


పుస్తకాలు, పత్రికలు చదువుకుంటున్న పాఠకులు


సమాచారాన్ని చరవాణిలో చిత్రీకరించుకుంటున్న విద్యార్థి


విలువైన అనేక పుస్తకాలు ఇలా శిథిలావస్థకు చేరుతున్నాయి

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: 2018ని 'తెలుగు భాషా పరిరక్షణ' సంవత్సరంగా పరిగణిస్తున్నాం. పుస్తకాలు మంచి స్నేహితులతో సమానం. వాటిద్వారా మనలోకి విజ్ఞానం వచ్చి అజ్ఞానం బయటకు పోతుంది. మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో పుస్తకాలు ప్రధాన పాత్ర పోషిస్తాయి.

- ఈనెల 1న విజయవాడలో జరిగిన పుస్తక మహోత్సవ ప్రారంభ కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు చెప్పిన మాటలివి.

◆ పుస్తకం ఓ మంచి నేస్తం. మనకు తెలియని, అంతుపట్టని ఎన్నో విషయాలను, సమస్యలను పుస్తకం విశదీకరిస్తుంది. ప్రపంచం యావత్తును తన కడుపున దాచుకుని చదివేవారికి విజ్ఞానామృతాన్ని పంచిపెడుతుంది. దోగాడే శిశువు పుస్తకాన్ని పట్టుకుంటే సరస్వతీకటాక్షం సిద్ధిస్తుందని సంతసిస్తాం. భాషా పరిరక్షణ, విజ్ఞాన విస్తరణలో పుస్తకాలు, వాటిని భద్రపరుస్తున్న గ్రంథాలయాలకు ప్రభుత్వం ప్రోత్సాహించాల్సి ఉంది. అయితే క్షేత్రస్థాయిలో మాత్రం పుస్తక భాండాగారాలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నాయి.

ఇవీ సమస్యలు: మన జిల్లాలో మొత్తం 56 గ్రంథాలయాలు ఉండగా రైల్వేకోడూరు నియోజకవర్గంలో ఆరు ఉన్నాయి. ఇందులో రైల్వేకోడూరు, వైకోట ప్రాంతాల్లో పంచాయతీ భవనాల్లో గ్రంథాలయాలు నడుస్తున్నాయి. చిట్వేలి, ఓబులవారిపల్లె మండలాల్లో సొంత భవనాలు నిర్మాణదశలో ఉన్నాయి. గ్రామపంచాయతీలు వసూలుచేసే పన్నుల్లో నుంచి 8 శాతం గ్రంథాలయ సెస్సు రూపంలో కేటాయించాల్సి ఉంది. ప్రభుత్వం కేటాయించే నిధులతో పుస్తకాలను ఏర్పాటుచేయగా, గ్రంథాలయాల అభివృద్ధికి మాత్రం పంచాయతీలపైనే ఆధారపడాల్సి ఉంది. ఎక్కడా తాగునీరు, మరుగుదొడ్ల వసతులు ఉండవు. పాఠకులకు సరిపడా కుర్చీలు, బల్లలుకూడా కరవే. విలువైన పుస్తకాలను భద్రపరచడానికి తగినన్ని అరలు, పెట్టెలు, బీరువాలు లేవు. కొన్నిచోట్ల భవనాలు వర్షాలకు ఉరవడంతో పుస్తకాలు పాడైపోతున్నాయి. ఇలాంటి తరుణంలో గ్రంథాలయాలను సాంస్కృతికశాఖకు అనుసంధానం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. దాంతోపాటు ప్రస్తుతం ఉన్న గ్రంథాలయాలను 'ఈ-లైబ్రరీ'లుగా మారిస్తే మంచిదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గ్రంథాలయాలను అభివృద్ధి చేయగలిగితే పుస్తకానికి, అందులోని అమ్మ భాషకు పట్టం కట్టవచ్చని పలువురు చెబుతున్నారు.

వసతులు కల్పించాలి:



గ్రంథాలయంలో అనేక పుస్తకాలు, పత్రికలు లభిస్తాయి. బయట దొరకని పుస్తకాలు కూడా ఇక్కడ ఉంటాయి. అన్నీ డబ్బులుపెట్టి కొనలేం కాబట్టి ఇక్కడికివచ్చి చదువుకుంటాం. ఇక్కడ తాగునీరు, మరుగుదొడ్లు లేవు. దాంతోపాటు ప్రశాంత వాతావరణంలో గ్రంథాలయాలు ఉంటే బాగుంటుంది. పట్టణాల నడిబొడ్డున ప్రశాంతత లభించదు. ఈ-లైబ్రరీలుగా మారిస్తే మరింతమందిని ఆకర్షించవచ్చు. ఎక్కువ సమాచారం అందుబాటులోకి వస్తుంది.

- తులసి వెంకటేష్, పాఠకుడు, రైల్వేకోడూరు

పౌరసేవలను జతచేయవచ్చు



మీసేవ, అంతర్జాల సేవలను ప్రైవేటీకరించే బదులు వాటిని గ్రంథాలయాలకు అనుసంధానం చేస్తూ ఇక్కడే ఏర్పాటు చేయడం ద్వారా పౌరసేవలను మరింత తక్కువ ధరకు అందించవచ్చు. ఎక్కువమంది ఇక్కడికి వచ్చే అవకాశం ఉంటుంది. సాంస్కృతికశాఖలో గ్రంథాలయాలను విలీనం చేస్తారని చెబుతున్నారు. వసతులు, నిధులను కల్పిస్తూ అభివృద్ధి చేస్తే పుస్తకానికి ఆదరణ పెరుగుతుంది. భాషాభిమానులు, సాహిత్యాభిలాషులకు గ్రంథాలయాలు ఎంతో ఉపకరిస్తాయి.

- మధు, గ్రంథాలయ అధికారి, రైల్వేకోడూరు

భాషపై మక్కువచూపాలి



ఉపరాష్ట్రపతి చెప్పినట్లు ప్రతిఒక్కరు అమ్మ భాష పరిరక్షణకు చేయూతనివ్వాలి. ప్రభుత్వ పాఠశాలల్లో తెలుగు నేర్పుతారన్న కారణంగా అనేకమంది ఆంగ్లమాధ్యమాలవైపు వెళుతున్నారు. పోటీ ప్రపంచంలో ఆంగ్లం తప్పనిసరే. కానీ అదే సమయంలో ప్రస్తుత తరం విద్యార్థులు తెలుగును నేర్చుకోలేకపోతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో తెలుగు, ఆంగ్లమాధ్యమాలు రెండూ ఉన్నాయి. కానీ తల్లిదండ్రులు ఆదరించడంలేదు. ఉపాధ్యాయులు, ప్రైవేటు యాజమాన్యాలు కూడా తెలుగుభాష పరిరక్షణకు కృషిచేయాలి. పుస్తకాలు, తెలుగుభాష పరిరక్షణకోసమే ఏటా గ్రంథాలయాల వారోత్సవాలను నిర్వహిస్తున్నారు.

- పోతురాజు రామయ్య, ఎంఈవో, రైల్వేకోడూరు

సేవా భావంతోనే అభివృద్ధి

చిట్వేలి: కడప జిల్లాలోనే చిట్వేలి వంటి మారుమూల ప్రాంతంలో సేవాభావంతో పాఠశాల స్థాపించడం అభినందనీయమని రాష్ట్ర మాంసం ఉత్పత్తుల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ చంద్రదండు ప్రకాష్‌నాయుడు అన్నారు. మంగళవారం చిట్వేలిలోని సాయివికాస్ విద్యాసంస్థలను సందర్శించిన ఆయనను తిరుమల విశ్వనాథం, కరస్పాండెంట్ రెడ్డెయ్యనాయుడు సన్మానించారు. ప్రకాష్‌నాయుడు మాట్లాడుతూ పేదవిద్యార్థులు ఉన్నత విద్య అభ్యసించేలా సేవాభావంతో విద్యాసంస్థలను విస్తరించడం అభినందనీయమని చెప్పారు.

క్రీడలతో ఉల్లాసం.. ఉత్సాహం..

పుల్లంపేట, న్యూస్‌టుడే: క్రీడలతో విద్యార్థుల్లో ఉల్లాసం, ఉత్సాహం పెరుగుతుందని ఎస్‌బీవీడీ సభా జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రేణుకాప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక క్రీడా ప్రాంగణంలో 36వ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకొని విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థులు ఉల్లాసంగా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. ఈనెల 5న 36 వార్షికోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యతో పాటు క్రీడల్లో ప్రతిభ చూపాలన్నారు. క్రీడలతో విద్యార్థుల్లో చురుకుతనం, నాయకత్వం, సేవాబావం, సమయస్ఫూర్తి తదితర సద్గుణాలు అలవడతాయని చెప్పారు. కార్యక్రమంలో అధ్యాపకులు మురళీమోహన్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, పీడీ చంద్రమోహన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధి దాతలతోనే సాధ్యం

అనంతసముద్రం(పుల్లంపేట), న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి దాతలతోనే సాధ్యమని ఎ.పుత్తనవారిపల్లె ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామచంద్ర పేర్కొన్నారు. మంగళవారం స్థానిక పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా బోధన చేస్తున్నామన్నారు. పాఠశాలలో ఇచ్చిన ఇంటి పనిని సక్రమంగా చేయిస్తే వారిని సక్రమ మార్గంలో పెట్టిన వారిమైతామని చెప్పారు. ప్రైవేటు పాఠశాలలకు పంపి వేలాది రూపాయలు వృథా చేసుకోరాదని తెలిపారు. వచ్చే సంవత్సరం ఆంగ్లమాధ్యంగా మార్పు చేస్తున్నామన్నారు.

గుండెపోటుతో చేనేత కార్మికుడి మృతి


గుండెపోటుతో బస్సు సీటులోనే మృతి చెందిన కార్మికుడు నాగయ్య

పుల్లంపేట, న్యూస్‌టుడే: గంటముందు వెళ్లొస్తా ఇళ్లు జాగ్రత్త అని వెళ్లిన భర్త మరణవార్త విన్న ఆ బార్య రోధన వర్ణనాతీతం. పండుగ చేరువైంది ఇంటిలో ఉన్న కొద్దిపాటి చీరలను అమ్ముకొని వస్తానని చెప్పి వెళ్లిన గంటకే వ్యక్తి మృతి చెందిన సంఘటన పుల్లంపేటలో చోటు చేసుకొంది. స్థానికులు తెలిపిన సమాచారం మేరకు.. మండల కేంద్రమైన పుల్లంపేట జెండామాను సమీపంలో నాగయ్య దంపతులు నివాసముంటున్నారు. రాయచోటి చుట్టుపక్కల ప్రాంతాల్లో చీరలు అమ్ముకొని జీవిత కాలం గుడుపుతున్నారు. వ్యాపారం రీత్యా మంగళవారం తెల్లవారుజామున పెద్దఓరంపాడులో బస్సు ఎక్కి పుల్లంలేటలో దిగి అక్కడి నుంచి రాజంపేటకు బయలుదేరాడు. రాజంపేటలో అందరూ దిగిపోగా ఈయన మాత్రం నిద్రపోతున్నాడని కండక్టర్ లేపబోయాడు తగలగానే పక్కకు వాలిపోయాడు. బస్సు డ్రైవర్, కండక్టర్ ఆటోవాళ్లకు సమాచారం అందించగా వారు పుల్లంపేటని గుర్తించి బంధువులకు సమాచారం అందించారు. ఈ వార్త విన్న జెండామాను వీధి శోకసముద్రంలో మునిగిపోయింది.

జగన్ సీఎం కావడం తథ్యం

పుల్లంపేట, న్యూస్‌టుడే: వైకాపా వ్యవస్థాకుడు జగన్మోహన్‌రెడ్డి సీఎం కావడం తథ్యమని రాష్ట్ర అభివ ఆయనకే సాధ్యమని మాజీ ఎంపీపీ వెంకటసుబ్బారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక వైకాపా కార్యాలయంలో కాల నిర్ణయ పట్టికలను విడుదల చేశారు. ఆయన మాటడుతూ.. జగన్మోహన్‌రెడ్డి తలపెట్టిన ప్రజాసంకల్ప పాదయాత్రకు అడుగడుగున నీరాజనం పలుకుతున్నారన్నారు. తెదేపా పాలనపై సమస్యలను వెల్లువగా అందిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో వైకాపా యువత, కార్యకర్తలు పాల్గొన్నారు.

40 సంవత్సరాల నిరీక్షణకు తెర


సీసీరోడ్డు పనులకు భూమిపూజ చేస్తున్న మాజీ ఎమ్మెల్సీ బత్యాల.

అనంతరాజుపేట(రైల్వేకోడూరు గ్రామీణ), న్యూస్‌టుడే: మండలంలోని అనంతరాజుపేట నుంచి అరుందతివాడకు సీసీరోడ్డు కావాలని 40 సంవత్సరాలుగా ప్రజలు పోరాడుతున్నారు. దీనికి మంగళవారం తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిది బత్యాల చంగల్రాయులు రూ.10 లక్షలతో సీసీరోడ్డు పనులకు భూమిపూజ చేశారు. ఆయన మాట్లాడుతూ.. తెదేపా పరిపాలనలో పల్లెలు పట్టణాలుగా తీర్చిదిద్దబడతాయన్నారు. ప్రతి గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని చెప్పారు. నియోజకవర్గంలోని ప్రతి దళితవాడకు రోడ్డుసౌకర్యం, బడి, గుడి ఉండేటట్టు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రజలు ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానన్నారు. కార్యక్రమంలో సర్పంచి సుంకేసుల పెంచలమ్మ, ఎంపీటీసీ సభ్యుడు చిన్నా, ఏపీ ఎస్సీసెల్ మాజీ డైరెక్టర్ అన్నపూర్ణమ్మ, కోడూరు ఉపసర్పంచి హేమరాజ్, పోతురాజు నవీన్, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఈనాడు-ఈటీవీ ఆంధ్రప్రదేశ్ నిర్వహిస్తున్న ముత్యాల ముగ్గుల పోటీలో జనవరి 1 విజేతలు

1. డి.శ్రీలత, కావలి; 2. పి.శ్రీవాణి, షాద్‌నగర్; 3. ఎస్.శ్రావణి, నెల్లూరు; 4. డి.లక్ష్మి సరస్వతి, నంద్యాల; 5. బి.పద్మావతి, తిరుపతి; 6. వై.జ్యోతిర్మయి, జగ్గయ్యపేట; 7. పి.సుధారాణి, గూడూరు; 8. ఎ.పద్మ, కావలి; 9. డి.అభినయ, ఒంగోలు; 10. కె.రజని కుమారి, ఒంగోలు. విజేతల వివరాలు ఈనాడు డాట్ నెట్‌లో చూడవచ్చును.

ఓట్ల కోసం రాజకీయం చేయను

అభివృద్ధినే నమ్ముకున్నా.. ● జన్మభూమి గ్రామసభలో మంత్రి ఆదినారాయణరెడ్డి



విద్యార్థులకు కంచాలను అందజేస్తున్న మంత్రి ఆది

దేవగుడి(జమ్మలమడుగు), న్యూస్‌టుడే: 'ఓట్ల కోసం నేను ఏనాడూ రాజకీయం చేయలేదు. అలా చేయడం నాకు ఇష్టం ఉండదు. అభివృద్ధినే నమ్ముకున్నా.. ఇచ్చిన హామీలను అమలుచేసిన తర్వాతే ఓట్లు అడిగేందుకు వస్తా. అభివృద్ధి చేయకుంటే నాకు ఓట్లు కూడా వేయ వద్ద'ని మంత్రి ఆదినారాయణరెడ్డి ప్రజలతో చెప్పారు. ఐదో విడత జన్మభూమి-మా ఊరు గ్రామసభలు మంగళవారం నుంచి ప్రారంభమయ్యాయి. మొదటి రోజు జమ్మలమడుగు మండలంలోని దేవగుడి, గొరిగనూరు గ్రామాల్లో జరిగాయి. ఉదయం దేవగుడి గ్రామంలోని తలకంటీశ్వరీదేవి ఆలయం ఆవరణలో జన్మభూమి గ్రామసభను ఏర్పాటు చేశారు. దీనికి ముఖ్య అతిథిగా మంత్రి ఆదినారాయణరెడ్డి హాజరై మాట్లాడారు. ప్రభుత్వం పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇంతవరకు పల్లెల నుంచి పట్టణాలకు ప్రజలు తరలిపోయేవారని, ఇక నుంచి అలా జరగదని, పల్లెల్లోనూ పట్టణ వాతావరణం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. మన రాష్ట్రాభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ కింద రూ.35 వేల కోట్లు మంజూరైనట్లు చెప్పారు. ఈ నిధులతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వివరించారు. జన్మభూమి గ్రామసభను గ్రామస్థులు చక్కగా ఉపయోగించుకోవాలని కోరారు. మండలస్థాయి అధికారులంతా తమ గ్రామాలకు వచ్చినపుడు గతంలో ఏయే సమస్యలు పరిష్కారమయ్యాయి, ఇంకా ఏమి చేయాల్సి ఉందో అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని చెప్పారు. అలాకాకుండా ఏమీ మాట్లాడకుండా మౌనంగా ఉంటే మనకే నష్టమని హెచ్చరించారు. దేవగుడి గ్రామం ప్రతిష్ఠ పెంచేలా గ్రామస్థులు నడచుకోవాలని సూచించారు. మొక్కలు పెంచే బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకుని పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. సాంఘిక సంక్షేమశాఖ డీడీ సరస్వతి విద్యార్థులు, సంక్షేమ పథకాల గురించి వివరించారు. పంచాయతీరాజ్, వెలుగు, ఐసీడీఎస్, పశువైద్యశాఖ, రెవెన్యూ, గృహనిర్మాణం, వ్యవసాయశాఖ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు తాము చేపట్టిన అభివృద్ధి పనుల గురించి వివరించారు. సభ అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లులకు బాలామృతం, గొరిగనూరు గ్రామంలో విద్యార్థులకు కంచాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.





ఎంపీడీవోను నిలదీస్తున్న ఎంపీపీ రవి, ఇతర గ్రామస్థులు.. రోడ్డుపై బైఠాయించిన జనం

జన్మభూమి అధికారులను అడ్డుకున్న గిడ్డంగివారిపల్లె జనం

రుణమాఫీ, ఫసల్ బీమా పరిహారం అందలేదని ఆక్రోశం ● జన్మభూమి గ్రామసభ బహిష్కరణ

వేంపల్లె, న్యూస్‌టుడే: మండలంలోని గిడ్డంగివారిపల్లెలో జన్మభూమి - మా ఊరు గ్రామసభ నిర్వహణ కోసం వచ్చిన అధికారులను మంగళవారం గ్రామస్థులు అడ్డుకున్నారు. మూడో విడత రుణమాఫీ, ఫసల్ బీమా పరిహారం పక్కా ఇళ్లకు బిల్లులు, మరుగుదొడ్ల నిర్మాణాలకు సంబంధించిన బిల్లులు అందడంలేదంటూ గ్రామస్థులు ఊరి బయట అధికారులను అడ్డుకున్నారు. ఆనక రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. అధికారులు నచ్చజెప్పినా వినకుండా జన్మభూమి గ్రామ సభను బహిష్కరించి వెళ్లిపోయారు. చివరికి సభకు వచ్చిన కొంతమందితోనే అధికారులు తూతూమంత్రంగా గ్రామసభను నిర్వహించుకొని వెళ్లారు. గిడ్డంగివారిపల్లెలో తొలి రోజున గ్రామసభల నిర్వహణ కోసం ఎంపీడీవో వెంకటరమణయ్య నేతృత్వంలోని అధికారుల బృందం వెళ్లింది. గ్రామస్థులు ఊరి బయటే పాఠశాల వద్ద అధికారులను అడ్డుకున్నారు. రైతులు, ప్రజల సమస్యలను పరిష్కరించని జన్మభూమి తమకు అక్కరలేదని వారు రోడ్డుపై బైఠాయించారు. వీరికి గ్రామానికి చెందిన వేంపల్లె మండలాధ్యక్షుడు రవికుమార్‌రెడ్డి మద్దతు పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం మూడో విడత రుణమాఫీ పరిహారాన్ని డిసెంబరు 10లోగా రైతుల ఖాతాల్లో జమ చేస్తామని ప్రకటించిందని, 50 రోజులు దాటినా ఇంకా రుణమాఫీ మొత్తం రైతుల ఖాతాల్లో జమ కాలేదన్నారు. చిన్న చిన్న బ్యాంకుల పరిధిలో కొందరికే రుణమాఫీ అందిందని, స్టేట్ బ్యాంకు పరిధిలోని రైతులకు ఒక్క పైసా రుణమాఫీ జమ కాలేదని పేర్కొన్నారు. అంతే కాకుండా పక్కా గృహాలు నిర్మించుకున్న లబ్ధిదారులకు బిల్లులు సకాలంలో రావడం లేదని తెలిపారు. వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకున్న వారికి, ఉపాధి హామీ కూలీలకు కూడా బిల్లులు రాలేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ గ్రామంలో అధికశాతం రైతులు అరటిని సాగుచేస్తున్నారని, సరైన రహదారులు లేక అరటి ఉత్పత్తులను అమ్ముకునేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వీటన్నింటినీ పరిష్కరించిన తర్వాతే గ్రామసభ నిర్వహించాలని కోరారు. ఈ విషయమై ఎంపీడీవో వెంకటరమణయ్య జోక్యం చేసుకొని ఎంపీపీ రవి, గ్రామస్థులతోనూ మాట్లాడారు. రుణమాఫీ, ఫసల్ బీమా పరిహారం గురించి కలెక్టర్‌తో మాట్లాడి సమస్య పరిష్కరించేందుకు కృషిచేస్తామన్నారు. అయినప్పటికీ నాయకులు, గ్రామస్థులు అధికారుల మాట వినలేదు. గంటన్నర తర్వాత తాము జన్మభూమి కార్యక్రమాన్ని బహిష్కరిస్తున్నామంటూ వారు వెళ్లిపోయారు. తర్వాత అధికారులు వచ్చిన కొందరు గ్రామస్థులతో తూతూ మంత్రంగా గ్రామసభ నిర్వహించి వెనుదిరిగి వచ్చారు. ఈవోఆర్డీ శేఖర్‌నాయక్, ఉద్యానవనశాఖాధికారి లక్షుమయ్య, పశువైద్యాధికారి రాధిక, తదితరులు పాల్గొన్నారు. రైతుల కడగండ్లను ప్రభుత్వం తీర్చనందునే జన్మభూమి గ్రామసభను బహిష్కరించామని మండలాధ్యక్షుడు రవికుమార్‌రెడ్డి చెప్పారు.

రాములోరి కల్యాణం.. చూసిన కనులదే భాగ్యం



పరిణయ ఘట్టాన్ని తిలకిస్తున్న భక్తులు.. కల్యాణ వేదికపై కొలువైన సీతారాములు

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే : ఏకశిలానగరిలో కొలువైన కోదండ రామాలయంలో మంగళవారం జానకీరాముల పరిణయ ఘట్టాన్ని వేడుకగా నిర్వహించారు. ఆలయ ఉప కార్యనిర్వాహణాధికారి ఎం.లక్ష్మణ్‌నాయక్ ఆధ్వర్యంలో వేదపండితుల మంత్రోచ్ఛారణలు, మంగళ వాయిద్యాల నడుమ రామయ్య కల్యాణం నయనానందకరంగా సాగింది. సీతారాములను పట్టువస్త్రాలు, ఆభరణాలు, పుష్పమాలికలతో శోభాయమానంగా, సుందరంగా అలంకరించారు. కోదండరాముడు సీతమ్మను మనువాడే ఘట్టాన్ని నేత్రపర్వంగా నిర్వహించారు. వచ్చిన భక్తులందరికీ తీర్థప్రసాదాలను అందజేశారు.

గండికోట ప్రాజెక్టు నుంచి సీబీఆర్‌కు నీటి తరలింపు



తిమ్మాపురం చెరువు నుంచి సీబీఆర్‌కు వెళ్తున్న కృష్ణాజలాలు

కొండాపురం, న్యూస్‌టుడే: గండికోట జలాశయం నుంచి గండికోట ఎత్తిపోతల పథకం (ఎల్-1) ద్వారా 1500 క్యూసెక్కుల చొప్పున నీటిని పంపింగ్ చేస్తున్నట్లు జలవనరుల శాఖ ఎస్సీ మధుసూధన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ గండికోట ఎత్తిపోతల పథకం (ఎల్-1) ద్వారా నీటిని తరలించే భారీ యంత్రాల ద్వారా 1500 క్యూసెక్కుల నీటిని సీబీఆర్‌కు పంపింగ్ చేస్తున్నట్లు తెలిపారు. అలాగే అవుకు జలాశయం నుంచి గండికోట ప్రాజెక్టునకు 1100 క్యూసెక్కుల చొప్పున కృష్ణాజలాలు వచ్చి చేరుతున్నాయి. దీంతో జలాశయంలో 7.8 టీఎంసీల నీరు ఉండగా, ప్రాజెక్టులో నీటిమట్టం 205.97 మీటర్లు ఉంది. గండికోట జలాశయం నుంచి జీఎన్‌ఎస్‌ఎస్ ప్రధాన కాల్వ ద్వారా సర్వరాయసాగర్‌కు 200 క్యూసెక్కుల నీటిని పంపుతున్నట్లు ఎస్సీ వివరించారు.



పీఆర్టీయూ దైనందినిని ఆవిష్కరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, పక్కన పీఆర్టీయూ నాయకులు

పీఆర్టీయూ దైనందినిని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి

రామాంజనేయపురం (కడప విద్య), న్యూస్‌టుడే : ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ (పీఆర్టీయూ) ఆంధ్రప్రదేశ్ దైనందినిని రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కడప జిల్లాకు చెందిన పీఆర్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు శ్రీనివాసరాజు మాట్లాడుతూ.. దైనందినిని ఆవిష్కరణ సందర్భంగా ముఖ్యమంత్రి దృష్టికి సీపీఎస్ రద్దు, పీఆర్సీ బకాయిలు, పీఆర్సీ నూతన కమిషన్, రూ.398 ఉపాధ్యాయుల సమస్య, 2008 డీఎస్సీ హామీపత్ర ఉపాధ్యాయుల సమస్యలు, సీసీఈ విధానంలోని లోపాలు, ఆదర్శ పాఠశాలల సమస్యలు, పండిత, వ్యాయామ ఉపాధ్యాయుల పదోన్నతులు తదితర సమస్యలను తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు ఉపాధ్యాయ సమస్యలు త్వరలో పరిష్కారం కావాలని పీఆర్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మిట్టాకృష్ణయ్య, ఏబీ రామకృష్ణమరాజు ఆకాంక్షించారు.

ఉద్యోగానికి కటకట.. నిరుద్యోగులతో కిటకిట

'భారత సైన్యంతో వివిధ విభాగాల్లో పనిచేయడానికి అవసరమైన సైనికుల నియామకానికి ఎంపిక పరీక్షలు కడపలో మంగళవారం అర్ధరాత్రి నుంచి ప్రారంభం అయ్యాయి.. దీని కోసం మొదటిరోజు ప్రకాశం, అనంతపురం జిల్లాల నుంచి వేలాదిగా నిరుద్యోగ యువత హాజరయ్యారు. సరిపడ రవాణా సౌకర్యాల్లేకపోయినా కడప నగరానికి చేరుకున్న వారు వసతి సౌకర్యం లేక చలిలోనే గజగజ వణుకుతూ కటిక నేలపైనే నిద్రలేమితో గడపాల్సి వచ్చింది. పీజీ, ఎంసీఏ, ఎంబీఏ, ఇంజినీరింగ్ తదితర ఉన్నత విద్య పూర్తి చేసిన వారే ఇందులో ఎక్కువగా ఉండడం గమనార్హం. నిరుద్యోగంతో అలమటిస్తున్న యువతరం కనీసం సైనిక నియామక ర్యాలీలో అయినా ఎంపికైతే కుటుంబానికి అండగా ఉండవచ్చని ఈ ఎంపికలకు హాజరైనట్లు 'న్యూస్‌టుడే'తో తెలిపారు. రెండు జిల్లాల నుంచి వచ్చిన యువతను మొదట నగరపాలిక ఉర్దూ పాఠశాలకు పంపించారు. మునిసిపల్ మైదానంలో అర్ధరాత్రి నుంచి ఎంపికలు నిర్వహించనున్నారు. అర్ధరాత్రి చీకట్లోనే చలికి వణుకుతూ చరవాణి టార్చి లైట్ల వెలుతురులోనే తమకు కేటాయించిన బాండ్లను పూరిస్తూ అభ్యర్థులు కన్పించారు. చలిలో వారు పడిన ఇబ్బందులకు తార్కాణం ఈ చిత్రాలు.

- న్యూస్‌టుడే, ఏడురోడ్లు, చిత్రాలు: శ్రీనివాస్ పట్నాయక్



గజగజ : అర్ధరాత్రి రోడ్డుపైనే పడిగాపులు



నేలపాన్పు : ఆరుబయటే నిద్ర



జాతర కాదు నిరుద్యోగుల యాతన : కడప ఉర్దూ పాఠశాల వద్ద యువత నిరీక్షణ

జలసిరికి హారతి.. జన్మభూమి ప్రగతి!

(మొదటిపేజీ తరువాయి) ఉదయం 10 గంటలకు సీఎం అమరావతి నుంచి బయలు దేరి 11.10 గంటలకు ప్రత్యేక విమానంలో కడప విమానాశ్రయానికి చేరుకొంటారు. 11.15 గంటలకు హెలికాప్టర్ ద్వారా బయలుదేరి 11.40 గంటలకు లింగాల మండలం పార్నపల్లి హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు. అక్కడ నుంచి బయలుదేరి 12 గంటలకు గండికోట-చిత్రావతి ఎత్తిపోతల పథకం డెలివరీ పాయింట్ వద్దకు వస్తారు. ఇక్కడ జలసిరికి హారతి చేపట్టిన పైలాన్ ఆవిష్కరిస్తారు. సాగునీటి సంఘాల ప్రజాప్రతినిధులతో మమేకం అవుతారు. ఇక్కడ ఫొటో ఎగ్జిబిషన్‌ను అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. మధ్యాహ్నం 1 గంట నుంచి 1.30 గంటల వరకు సమయం రిజర్వులో ఉంది. 1.30 గంటలకు డెలివరీ పాయింట్ నుంచి తిరిగి బయలుదేరుతారు. పార్నపల్లి నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి 1.55 గంటలకు పులివెందుల హెలిప్యాడ్ వద్దకు రానున్నారు. 2 గంటలకు పులివెందుల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలోని క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో పాల్గొంటారు. అక్కడే బహిరంగసభలో చంద్రబాబు ప్రసంగిస్తారు. అనంతరం 4.30 గంటలకు సభాస్థలి నుంచి బయలుదేరి హెలికాప్టర్ ద్వారా కడప విమానాశ్రయానికి చేరుకుంటారు. 5.15 గంటలకు కడప విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో గన్నవరానికి వెనుదిరుగుతారు.

ఏర్పాట్లు పూర్తి : పులివెందుల, లింగాలలో జరిగే చంద్రబాబు పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. రెండుచోట్ల హెలిప్యాడ్‌లు ఏర్పాటు చేశారు. పార్నపల్లి వద్ద సభాప్రాంగణం సిద్ధం చేశారు. డెలివరీ పాయింట్ వద్ద జలసిరికి హారతి ఇచ్చేందుకు, నీటిసంఘాల సభ్యులతో మమేకమయ్యేందుకు అవసరమైన వేదికలు సిద్ధం చేశారు. కుర్చీలు, బారికేడ్లను నెలకొల్పారు. ఇక్కడి నుంచే ఆయన రూ.1350 కోట్లతో నిర్మించిన గండికోట-చిత్రావతి ఎత్తిపోతల పథకాన్ని జాతికి అంకితమివ్వనున్నారు. ప్రస్తుతం చిత్రావతిలో 4.815 టీఎంసీల కృష్ణాజలాలు ఉండగా.. గండికోటలో 7 టీఎంసీల మేర నీరు నిల్వ ఉంది. మొత్తంగా జిల్లాలో 33 టీఎంసీల మేర నీరు ఉంది. పులివెందుల పట్టణంలో జన్మభూమి కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో 30 వేల మంది జనాభాకు సరిపడా షామియానాలు వేశారు. పంట దిగుబడులు, మహిళల చేతివృత్తుల ప్రదర్శన స్టాళ్లు ఏర్పాటు చేశారు. ఇక్కడ బహిరంగసభలో సీఎం ప్రసంగిస్తారు.

తమ్ముళ్లలో ఉత్సాహం : తెదేపా అధినేత చంద్రబాబు కడప జిల్లా పర్యటనకు వస్తుండటంతో తెలుగు తమ్ముళ్లలో ఆనందోత్సాహాలు వెల్లివిరుస్తున్నాయి. పులివెందుల పట్టణమంతా పసుపుజెండాలు, ఫ్లెక్సీలతో నింపేశారు. ఎటుచూసినా చంద్రబాబు, లోకేష్ ఫ్లెక్సీలు, కటౌట్లు కనిపిస్తున్నాయి. భారీ ర్యాలీలు చేపట్టేందుకు తెదేపా వర్గాలు సిద్ధమవుతున్నాయి. రానున్న ఎన్నికల నేపథ్యంలో ప్రతిపక్ష నేత నియోజకవర్గంలో కార్యక్రమం విజయవంతానికి పార్టీ వర్గాలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని పనిచేస్తున్నాయి.

పటిష్ఠ బందోబస్తు : సీఎం పులివెందుల పర్యటన నేపథ్యంలో పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. డాగ్‌స్క్వాడ్, బాంబ్‌స్క్వాడ్ తనిఖీలు నిర్వహించారు. హెలిప్యాడ్, సభావేదిక వద్ద అదనపు సిబ్బందిని ఏర్పాటు చేశారు. కడప జిల్లా ఎస్పీ బాబూజీ భద్రతా ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ఏర్పాట్లపైపై కలెక్టర్ బాబూరావు మంగళవారం అధికారులు, నాయకులతో ప్రత్యేకంగా సమీక్షించారు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, మార్కెటింగ్ మంత్రి ఆదినారాయణరెడ్డి, జిల్లా ముఖ్యనేతలు హాజరుకానున్నారు.

కరుణించండి సీఎం గారూ! కడప ఆకాంక్షలివి..

(మొదటిపేజీ తరువాయి) జిల్లా అభివృద్ధి చెంది నిరుద్యోగ సమస్య తీరనుంది. ఉక్కు పరిశ్రమ విషయం పరిశీలిస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. దీనిపై గట్టి హామీ ఇవ్వాలని ఆకాంక్షిస్తున్నారు.

● లింగాల, పులివెందుల, వేముల మండలాల పరిధిలో 59,400 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు ఇవ్వడానికి చేపట్టిన కుడికాల్వ ఎత్తిపోతల పథకం పనులు పూర్తికాకపోవడంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. 23 ఎత్తిపోతల పథకాల్లో 11 పూర్తికాగా.. 12 అసంపూర్తిగా నిలిచిపోయాయి. ఆ పనులన్నీ సత్వరం పూర్తిచేసి చివరి ఆయకట్టు వరకు సాగునీరు ఇవ్వాలని రైతులు కోరుతున్నారు. ● పులివెందుల బ్రాంచి కాల్వ, కుడికాల్వ పరిధిలో డీప్ కట్ పనులు పూర్తి చేయకపోవడంతో కాల్వ చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందడం లేదు. ● పులివెందులలోని పశు పరిశోధన కేంద్రం (ఏపీ కార్ల్)లో ప్రస్తుతం పరిశోధనలు జరగడం లేదు. రూ.386 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ పరిశోధన కేంద్రంలో పరిశోధనలు జరిగేలా చూడాల్సి ఉంది.● జిల్లాలో 70 పీహెచ్‌సీలున్నాయి. మొత్తం 23 ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో వైద్యుల కొరత ఉంది. ● జిల్లాలో 9 వేల మంది రైతులు కొత్త వ్యవసాయ కనెక్షన్ల కోసం డబ్బు చెల్లించి విద్యుత్తు కనెక్షన్ల కోసం ఎదురు చూస్తున్నారు. కనెక్షన్లు మంజూరు చేస్తే సాగుతో లబ్ధి పొందుతారు. ● సోమశిల వెనుక జలాల్లో బోటు షికారు కార్యరూపం దాల్చలేదు. సత్వరం ప్రారంభించాలని జిల్లావాసులు కోరుతున్నారు. ● సోమశిల ముంపు గ్రామాల వాసులకు పూర్తి స్థాయిలో పరిహారం అందలేదు. పొలాలకు, గృహాలకు పరిహారం పూర్తి స్థాయిలో అందలేదు. ● జీఎన్‌ఎస్‌ఎస్ రెండో దశ పనుల్లో కదలిక లేదు. 1.25 లక్షల ఎకరాలకు సాగునీరిచ్చే 7 ప్యాకేజీ పనుల్లో కదలిక లేదు. ● కడప నగర శివారులో మహిళా డెయిరీ ఏర్పాటు కలగానే మిగిలిపోయింది. ● వీరపునాయనిపల్లె వద్ద రూ.294 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న సర్వరాయసాగర్ పనులు అసంపూర్తిగా నిలిచిపోవడంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. ఈ జలాయశయం పనులు పూర్తయితే వీరపునాయనిపల్లె, యర్రగుంట్ల, కమలాపురం మండలాల పరిధిలోని 25 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుంది. ● ప్రొద్దుటూరు పరిధిలో కుందూనదిపై 2.93 టీఎంసీల సామర్థ్యంతో 2008లో జలాశయ నిర్మాణానికి వేసిన శిలాఫలకం నేడు వెక్కిరిస్తోంది. ● 75 వేల ఎకరాల ఆయకట్టును తడిపే మైలవరం జలాశయం ఆధునికీకరణ పనులు చేపట్టాలని పుడమిపుత్రులు కోరుతున్నారు. ● శ్రీశైలం కుడికాల్వ పనులు మధ్యలో నిలిచిపోయాయి. పూర్తయితే మైలవరం, పెద్దముడియం మండలాల పరిధిలో ఆయకట్టు విస్తీర్ణం పెరుగుతుంది. ● వెలిగల్లు, ఝరికోన, శ్రీనివాసపురం జలాశయాలకు సాగునీటి కాల్వలు ఏర్పాటు చేయకపోవడంతో ఆయకట్టుకు సాగునీరందడం లేదు. ●కమలాపురంలో రైల్వే పైవంతెన నిర్మాణం తీరని కలగా మిగిలిపోయింది. గేటు పడితే మరో మార్గంలో వెళ్లడానికి మరో మార్గం లేదు. ● గాలేరు - నగరి ప్రధాన కాల్వ నుంచి మైలవరం మండలం లింగాపురం వద్ద మళ్లింపు కాల్వ పనులు చేపట్టాలి. ఈ పనులు పూర్తయితే మైలవరం జలాశయంలోకి నేరుగా జలాలు చేరుతాయి.

పంపిణీకి సిద్ధంగా 14,042 బియ్యం పత్రాలు

(మొదటిపేజీ తరువాయి) వాటిలో చాలా వరకు ఒకరు, ఇద్దరు వ్యక్తులు కలిసి బియ్యం పత్రం కోసం దరఖాస్తు చేయించుకున్నవి చాలా ఎక్కువగా ఉన్నాయని ఉన్నతాధికారులు గుర్తించారు. గతంలో జిల్లా వ్యాప్తంగా చేపట్టిన ప్రజా సాధికారిత సర్వేలో నమోదైన కుటుంబాల వివరాలు, వ్యక్తుల పేర్లను అనుసరించి 32,369 మందిని అర్హులుగా తేల్చారు. ఇది వరకే జిల్లా వ్యాప్తంగా 7.61 లక్షల బియ్యం పత్రాలున్నాయి. గత ఏడాది జనవరిలో జన్మభూమి కార్యక్రమంలో 57,583 బియ్యం పత్రాలు పంపిణీ చేశారు. ప్రస్తుత జన్మభూమి కార్యక్రమంలో జిల్లాలో 14,042 బియ్యం పత్రాలను మాత్రమే పంపిణీ చేయనున్నారు. 2127 దరఖాస్తులను తిరస్కరించారు. 16,200 మంది (స్ప్లిట్ కార్డులు : అంటే తల్లిదండ్రులు, అన్నదమ్ముల విడిపోయిన కుటుంబాలు, కొత్తగా పెళ్లైన వారు, పక్కా గృహాల కోసం దరఖాస్తు చేసుకునేవారు) మళ్లీ మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. అనంతరం తహసీల్దారు లాగిన్‌కు పంపిస్తే వాటిని తహసీల్దార్లు పరిశీలించి జాయింట్ కలెక్టరు లాగిన్‌కు పంపాల్సి ఉంటుంది. చివరగా జేసీ బియ్యం పత్రాలు మంజూరు చేయనున్నారు.

బియ్యం పత్రాల మంజూరు వివరాలు

జమ్మలమడుగు డివిజన్ : చాపాడు 60, దువ్వూరు 85, జమ్మలమడుగు 82, కొండాపురం 55, లింగాల 36, ముద్దనూరు 39, మైలవరం 92, పెద్దముడియం 33, ప్రొద్దుటూరు 1974, పులివెందుల 594, రాజుపాళెం 74, మైదుకూరు 410, సింహాద్రిపురం 38, తొండూరు 21, వేంపల్లె 128, వేముల 48. **కడప డివిజన్ :** చక్రాయపేట 92, చెన్నూరు 215, చిన్నమండెం 119, సీకే దిన్నె 171, కడప 3335, గాలివీడు 65, కమలాపురం 218, ఖాజీపేట 74, లక్కిరెడ్డిపల్లె 85, పెండ్లిమర్రి 86, రామాపురం 57, రాయచోటి 915, సంబేపల్లి 56, టి.సుండుపల్లి 119, వల్లూరు 35, వీరబల్లి 110, వీరపునాయనిపల్లె 49, ఎర్రగుంట్ల 52. **రాజంపేట డివిజన్ :** అట్లూరు 87, బి.కోడూరు 62, బి.మఠం 105, చిట్వేలి 366, గోపవరం 182, కలసపాడు 128, కోడూరు 602, నందలూరు 166, ఓబులవారిపల్లె 420, పెనగలూరు 418, పోరుమామిళ్ల 384, పుల్లంపేట 248, రాజంపేట 590, కాశినాయన 109, సిద్ధవటం 168, ఒంటిమిట్ట 138.

● అర్హులైనవారు జన్మభూమి కార్యక్రమంలో మండల నోడల్ అధికారులకు వారి దరఖాస్తుతోపాటు కుటుంబ సభ్యుల ఫొటో, ఆధార్ నకలు, కరెంటు బిల్లు, ఎన్నికల గుర్తింపు కార్డు ఇవ్వాల్సి ఉంటుంది.

వంద పత్రాల మంజూరుకు అనుమతి.. ప్రతి నోడల్ అధికారికి ఒక్కో మండలానికి వంద బియ్యం పత్రాలను ఇవ్వడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. దరఖాస్తును స్వీకరించిన అధికారులు అర్హులను గుర్తించి పత్రాలను మంజూరు చేయవచ్చని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఇది వరకు దరఖాస్తు చేసుకోని లబ్ధిదారులకు ఇదో అవకాశమని సంబంధిత అధికారులు తెలిపారు.

నిబంధనల ప్రకారం ఇస్తాం

ప్రజా సాధికార సర్వే ఆధారంగా బియ్యం పత్రాలు ఇవ్వాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఆధార్ పత్రం ఆధారంగా ఇవ్వాలని కూడా చెప్పారు. నిజమైన అర్హులైన వారికి బియ్యం పత్రాలను తప్పకుండా ఇస్తాం. **-బాబూరావు నాయుడు, జిల్లా కలెక్టరు, కడప.**

అనిశా వలలో రెవెన్యూ చేప

(మొదటిపేజీ తరువాయి) రైతు రంగస్వామి తన తల్లి పేరు మీద ఉన్న పట్టాదారు పాసుపుస్తకాన్ని తన పేరు మీదుగా మార్చాలని దరఖాస్తు చేసుకున్నారు. రంగస్వామి పేరుతో పాస్‌పుస్తకం రావాలంటే రూ.4 వేల లంచం ఇవ్వాలని వీఆర్వో చంద్రమోహన్ తెగేసి చెప్పారు. దీంతో బాధిత రైతు అనిశా అధికారులను సంప్రదించారు. మంగళవారం పెద్దముడియం తహసీల్దార్ కార్యాలయంలోనే అనిశా డీఎస్పీ నాగరాజు ఆధ్వర్యంలో ఆశాఖ అధికారులు దాడిచేసి వీఆర్వో చంద్రమోహన్‌ను 'రెడ్ హ్యాండెడ్'గా పట్టుకున్నారు. వీఆర్వోపై కేసు నమోదు చేసి విచారణ చేపడతామని అనిశా డీఎస్పీ నాగరాజు చెప్పారు.

తటాక నిర్మాణానికి 12 సూత్రాలు

దేశంలోనే అరుదైన తటాకశాసనం జిల్లాలోనే

649 ఏళ్లకిందటనే శాస్త్రీయ అధ్యయనం

క్రీ.శ.1369 లోనే అనంతసాగరం చెరువు నిర్మాణం

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: వ్యక్తి శాశ్వతం కాదు. అతని మరణం తర్వాత ఆ వ్యక్తి చేసిన పనులే శాశ్వతం. తమ ఏలుబడిలోని ప్రజలు సుఖంగా ఉండాలని వారి సంక్షేమం కోసం శ్రమించిన పలువురు రాజులు చేపట్టిన పనులు ఇప్పటికి ప్రజలకు ఉపయోగపడుతున్నాయి. రాజులేకపోయినా, రాజ్యాలు అంతరించి శతాబ్దాలు గడిచినా నాటి సంక్షేమ ఫలాలు చిరస్మరణీయంగా నిలిచి పోయాయి. జిల్లాలో నీటి నిల్వలు కోసం పులువురు రాజులు దూరదృష్టికి ఆలోచించారు. పలుచెరువులు, కుంటలు తవ్వారు. జల సంరక్షణకు వారుచేసిన కృషి అద్భుతం, అజరామం. జనరంజకంగా పాలించినందునే శతాబ్దాలు గడిచినా పథకాలు జిల్లాలో నేటికి జనహృదయాల్లో శాశ్వతంగా ఉండిపోయారని చెప్పవచ్చు. తమ రాజవంశాలు అంతరించినా తాము చేపట్టిన పనులు భావితరాలకు అందించాలని, తలంచినందునే అదిసాధ్యమైంది.. జిల్లాలో 649 సంవత్సరాల కిందటే నీటి నిల్వలకోసం శాస్త్రీయ అధ్యయనం చేయడం అభినందనీయం. ఇది ఉదయగిరి పాలకుల దూరదృష్టికి తార్కాణం. తటాకాలు (చెరువులు) నిర్మాణానికి 12 సుత్రాలను పాటించారు. వాటిని తు.చ. తప్పక ఆచరించారు. అందువల్లే పాతకాలం చెరువులు, కుంటలు ఇప్పటికీ జిల్లాలో చెక్కుచెదరలేదని చెప్పవచ్చు. ఉదయగిరి పాలకులు జిల్లాలోని పాతకాలం నాటిచెరువులన్నీ అదే ప్రాతిపదికన నిర్మాణం చేపట్టేవారు. ప్రస్తుతం చెరువుల స్థితి అస్తవ్యస్తంగా ఉంది. చాలా చెరువులకు నీరిందించే కాలువలు ఆక్రమణకు గురవుతున్నాయి. రాజు నిర్మించిన చెర్వులు నేటికి జిల్లాలో చెక్కుచెదరకపోవడం విశేషం.



రాయచోటి సమీపంలోని వినాయకత్ ఖాన్ చెర్వు

దేశంలోనే అరుదైన తటాక శాసనం

తటాక నిర్మాణంపై విస్తృతంగా చర్చించి దానికి కావాల్సిన నిబంధలను పొంది పరిచిన శాసనంలో జిల్లాలో తప్పా దేశంలో ఎక్కడా కనిపించదు. పోరుమామిళ్లలోని అనంతసాగర చెర్వు ను క్రీ.శ 1369 లో ఉదయగిరి రాజ్య పాలకుడు నిర్మించాడు. అక్కడ చెర్వు నిర్మాణానికి 12సూత్రాలు, ఆరుదోషాలను పొందుపరుస్తూ శాసనంలో ఉటంకిచడం వారి దార్శని కత్వానికి నిదర్శనం.

పోరుమామిళ్లలోని అనంతసాగరమనే చెరువు నిర్మాణంలో వందబండ్లు, వెయ్యిమంది కూలీలు పని చేసి రెండేళ్లలో చెరువును పూర్తిచేశారు. ధనం, ధాన్యాన్ని ఆ చెరువుకు అధికంగా వ్యయంచేశారు.

చెర్వు కొలతలు

చెర్వుకట్ట పొడువు, అయిదువేల రేఖా దండాలు, వెడల్పు ఎనిమిదిరేఖాదండాలు, ఎత్తు ఏడు రేఖాఖండాలు. భూముల నీటిపారుదలకు నాలుగు వైపులా జలగతులు (తూములు)లున్నట్లు శాసనంలో పొందు పరిచారు.

తటాక నిర్మాణానికి 12 సూత్రాలివే..

1. ప్రజాశ్రేయస్సుకోరే సమర్థుడైనరాజు
2. జలవిద్యలో పాండిత్యం గల బ్రాహ్మణుడు,
3. గట్టినేల
4. కనీసం మూడుమాడల పొడవు (24మైళ్లు) తియ్యని నీరుగల నది.
5. చెరువు నిర్మాణప్రాంతంలో ఇరువైపులా రెండు గుట్టలు(సహజరక్షణకు)
6. ఆరెండు గుట్టలమధ్య రాళ్లతో కట్టిన ఆనకట్ట
7. చెరువు రెండువైపులా పండ్లతోటలుండని భూమి
8. అందుబాటులో కొండరాళ్లు సమృద్ధిగా లభించే గని
9. చెరువు కింద సాగుకు ఉపయోగపడే సారవంతమైన భూమి
10. విశాలమైన చెరువు లోతట్టుభూమి.
11. చెరువు నిర్మాణంలో నైపుణ్యమైన కూలీలు, మేస్త్రీలు,
12. స్వయం సంపూర్ణ వ్యవస్థలను శాసనంలో పొందు పరిచారు.

నాటి రాజులను నేటిపాలకులు ఆదర్శంగాతీసుకోవాలి. నీటినిల్వల కోసం కృషిచేయాలి. పనులకోసం కాకుండా ప్రజల శ్రేయస్సుకు పాటుపడితే పాలకులు ప్రజల్లో పదికాలల పాటు ఉండిపోతారడంలో అతిశయోక్తి కాదు.

మామిడి తోరణం.. పచ్చందాల సోయగం

అబ్బా.. ఎంత చూడముచ్చటగా ఉందే. ఎంత పచ్చదనం.. కనుచూపుమేర పరుచుకున్న తోటలు కోస్తా ప్రాంతాన్ని తలపిస్తున్నాయి కదూ.. ఇది మన జిల్లాలోనే నండి .. సంబేపల్లె మండలంలోని నారాయణరెడ్డిగారిపల్లె పంచాయతీ కైలాసపురానికి సమీపంలో ఉన్న తిరుమలరాయుని గుట్టచుట్టూ ఎటు చూసినా మామిడి తోటలు పచ్చగా కన్పిస్తున్నాయి. గుట్టకు వచ్చే భక్తులు కాసేపు అటు చూసి సేద తీరుతున్నారు. సుమారు వందల ఎకరాల్లో ఈ పంట సాగులో ఉంది. ఇలాంటి ప్రదేశం ఇక్కడ ఉండడంతో చాలామంది భక్తులు అక్కడి వెళ్లి కాసేపు సరదాగా కాలం గడిపేస్తున్నారు. ఆహా.. ప్రకృతి రమణీయం అంటే ఇదేనేమో కాబోలు..

- సంబేపల్లె, న్యూస్‌టుడే

తిరుమలరాయుని గుట్టచుట్టూ ఎటుచూసినా పచ్చగా మామిడి తోటలు





దాతల సహకారంతో మాసాపేట పాఠశాలలో డిజిటల్ తరగతి గదిని సమకూర్చిన అధికారులు



ఉపాధ్యాయులు, విద్యార్థులకు శ్వాసకోశ వ్యాధుల నివారణకు ఉపకరించే వైట్‌బోర్డులు అందచేస్తున్న పోలీసులు



కస్తూర్బా పాఠశాలలో పచ్చదనం పెంచేందుకు పిచ్చిమొక్కలు తొలగిస్తున్న పోలీసు అధికారులు, విద్యార్థులు

సమాజ రక్షక.. విద్యా వీచిక

దేశ ప్రగతికి మూలం విద్యాభివృద్ధి. విద్య లేనిదే వెలుగు లేదు. జీవితాల్లో వెలుగులు నింపే విద్య వసతుల లేమితో నిర్వీర్యమైతే దేశమే అంధకారంలోకి వెళ్లక తప్పదు. మరో వైపు భావి భారత సారథులుగా నిలిచే యువత భవితను మలుచుకోలేక జీవితం బుగ్గిపాలు చేసుకుంటోంది. జన్మనిచ్చిన తల్లికన్నా..విద్యనిచ్చిన గురువు మిన్న. వరమిచ్చే దేవుడు ఉన్న కోవెలకన్నా.. జ్ఞానాన్ని పంచే విద్యానిలయమే మిన్న ఈ సత్యాలను గుర్తెరిగితే ఎవరికైనా విద్యాభివృద్ధికి చేయూత ఇవ్వాలన్న తపన రాకతప్పదు. ఎప్పుడు లాఠీలు ఆడిస్తూ..సొమ్ములు వసూలు..కేసుల పరిష్కారంలో తలమునకలయ్యే పోలీసు వ్యవస్థ మరో అడుగు ముందుకేసింది. సమాజంలో రుగ్మతలు, అసాంఘిక కార్యకలాపాలు, యువతను పెడదోవ పట్టించే వ్యవహారాలు రూపుమాపేందుకు 'చేయూత' ద్వారా విద్యా కోవెలలకు.. అవసరమైన మౌలిక వసతుల సమకూర్చేందుకు శ్రీకారం చుట్టింది. జిల్లాలో ఏ ఠాణా అధికారిని తీసుకున్నా తనకు ఉన్నంత పరిధిలో విద్యాలయాల అభివృద్ధిలో భాగస్వాములు అవుతున్నారు. రాష్ట్ర స్థాయి అధికారులు తీసుకొన్న చొరవ దిగువ శ్రేణి అధికారుల్లో స్ఫూర్తినిస్తోంది. ఇప్పటికే జిల్లాలో రూ.కోటి పైబడి నిధులు స్వచ్ఛందంగా విద్యాలయాల అభివృద్ధికి ఖర్చు చేయడం పోలీసులలో వచ్చిన సేవాభావం చూసిన జనం ఔరా! అంటున్నారు.

- రాయచోటి, న్యూస్‌టుడే

- కోవెలలు... పోలీసుల సేవా నిలయాలు
- పభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన
- ఆధునిక బోధన పద్ధతులకు సమకూరిన పరికరాలు
- ప్రహరీలు, క్రీడా మైదానాలు రూపకల్పన
- ఐజీ దత్తత..దిగువశ్రేణి అధికారుల చేయూత
- ఉన్నత పాఠశాలల అభివృద్ధే లక్ష్యంగా సేవకు శ్రీకారం



రాయచోటి బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన తాగునీటి కుళాయి

సుండుపల్లి కేజీబీవీ బాలికల పాఠశాలకు సమకూరుతున్న మరుగుదొడ్లు



మౌలిక వసతుల కల్పన

ప్రభుత్వ చదువులు మెరుగు పరిచేందుకు నిధుల కొరతతో పాఠశాలలో సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి. ప్రభుత్వ బలహీనతను సొమ్ము చేసుకొనే కార్పొరేట్ పాఠశాలల్లో చదువులు మరింత ప్రియమయ్యాయి. పేద, బడుగు, బలహీన, కూలీల వర్గాల పిల్లలకు ఫీజుల మోత భరించలేక ప్రభుత్వ పాఠశాలల్లోనే అరకొర వసతుల మధ్య చదువులు కొనసా..గిస్తున్నారు. రాష్ట్ర విభజన తర్వాత ప్రభుత్వం దాతల సహకారం కోరుతోంది. విద్యాలయాలు, గ్రామాల దత్తత పేరుతో ఉన్నతాధికారులు, నేతలు, స్వచ్ఛంద సంస్థలు, ఎన్‌ఆర్‌ఐలు స్వచ్ఛందంగా సేవ చేసేందుకు ముందుకొస్తున్నారు. జిల్లాలో తొలి సారిగా ఎస్పీ బాబూజీ అట్టాడ విద్యాభివృద్ధిలో భాగస్వాములమైతే యువతను సన్మార్గంలో నడిపించడంతో పాటు ఉపాధి లభించే అవకాశాలు మెండుగా ఉంటాయని భావించారు. జిల్లాలోని ఠాణాల అధికారులకు దిశ నిర్దేశం చేయడంతో పోలీసు సేవ ఊపందుకుంది. పాఠశాలల్లో మరుగుదొడ్లు, వంట గదులు, ప్రహరీలు, క్రీడా మైదానాలు, ఆధునిక బోధన పరికరాలు, తాగునీటి వసతులు, డిజిటల్ తరగతుల కల్పనకు శ్రీకారం చుట్టారు. ప్రభుత్వం రూ.లక్షలు ఖర్చు చేసినా ఏళ్ల తరబడి పూర్తికాని పనులను దాతల చేయూతతో రోజుల్లోనే పూర్తి చేస్తున్నారు. రాయచోటి, రాజంపేట, కోడూరు, కమలాపురం, పులివెందుల, బద్వేలు, మైదుకూరు పోలీసు సర్కిళ్ల పరిధిలో గత ఆరు నెలలుగా రూ.కోటి మేర నిధులు సమకూర్చి అభివృద్ధి పనులు కొనసాగిస్తున్నారు.

ఐజీ చొరవతో అభివృద్ధి

రాయలసీమ స్థాయిలో పోలీసు వ్యవస్థను నడిపిస్తున్న ఐజీ ఇక్బాల్ మాతృభూమి రుణం తీర్చుకోవాలన్న బలమైన కోరికను ప్రజలలోకి తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. కడప జిల్లాతో ఆయనకు సుదీర్ఘ పరిచయమే ఉంది. అన్నింటికి మూలం విద్యే కావడంతో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు జిల్లాల ఎస్పీల ద్వారా దిగువశ్రేణి అధికారులు పాఠశాలలను దత్తత తీసుకోవాలని పిలుపునిచ్చారు. గత ఆరు నెలల కిందట రాయచోటి పర్యటనకు వచ్చిన ఐజీ, జిల్లా ఎస్పీ బాబూజీలు రాయచోటి పట్టణంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించారు. అక్కడి విద్యార్థుల దుస్థితి, విద్యాలయాలలో మౌలిక వసతుల లేమిని చూసి చలించారు. ఎంత ఖర్చైనా ఫర్వాలేదని పట్టణంలోని మాసాపేట, కొత్తపల్లి, కొత్తపేట, మార్కెట్ ప్రాంతాల్లోని జడ్పీ ఉన్నత పాఠశాలలను అభివృద్ధి పరిచేందుకు సీఐ, ఎస్సైలకు బాధ్యతలు అప్పగించారు. వీరిని చూసిన గ్రామీణ ప్రాంత పోలీసు అధికారులు పాఠశాలలు, గురుకుల, ఆదర్శ పాఠశాలల్లో వసతులు కల్పించేందుకు నడుం బిగించారు. సుండుపల్లి పోలీసు స్టేషన్ పరిధిలోనే రూ.30 లక్షలు పైబడి వ్యయం చేసి కస్తూర్బా, ఇతర పాఠశాలలకు వసతులు కల్పించిన ఘనత గ్రామీణ పోలీసులకు దక్కింది. చిన్నమండెం, వీరబల్లి, లక్కిరెడ్డిపల్లె పోలీసులు సమస్యలు గుర్తించి చక్కబెట్టేందుకు సాహసం చేస్తూ అభివృద్ధి పనులు కొనసాగిస్తుండడం ఆదర్శనీయం.

కార్పొరేట్ విద్యను అందించాలన్నదే లక్ష్యం



ప్రభుత్వ పాఠశాలల్లో చదువులంటే తల్లిదండ్రులు చులకనగా చూసే రోజులు పోవాలి. ఉన్నత విద్యను అభ్యసించిన ఉపాధ్యాయులతో బోధన కొనసాగిస్తున్నా సరైన వసతులు లేక ఇబ్బందులు ఎదుర్కొనే వాళ్లం. విద్యా వ్యవస్థలోని సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు పోలీసు అధికారులు ముందుకు రావడం విద్యార్థులు వరంగా భావించాలి. ఎంతో ఖరీదైన పనులు కూడా దాతల సహకారంతో పూర్తి చేయించి మా పాఠశాలల ప్రగతికి తోడ్పాటు అందించారు. ప్రభుత్వ ధనం రూ.30 లక్షలు వ్యయం చేసినా ఇన్ని వసతులు సమకూరేవి కావు.

-మడితాటి నరసింహారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు, జడ్పీ ఉన్నత పాఠశాల మాసాపేట

ఉన్నతాధికారుల ఆశయం నెరవేరుతోంది



మా ఉన్నతాధికారులు ఇచ్చిన ఆదేశం మాలోస్ఫూర్తినింపుతోంది. అన్నింటికి మూలం విద్య. అక్షర పునాది వేసే పాఠశాలలకు వసతులు లేకపోతే విద్యాభివృద్ధి ముందుకు సాగదు. మా పరిధిలో ఆర్థిక చేయూత ఇచ్చే దాతల సహకారం తీసుకొంటున్నాం. ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తున్నాం. రూ.లక్షల విలువైన పనులన్ని ఎస్సైలు రమేష్‌బాబు, మహమ్మద్‌రఫీ, మైనుద్దీన్‌లతో కలిసి చక్కదిద్దాం.

-డి.మహేశ్వర్‌రెడ్డి, పట్టణ సీఐ, రాయచోటి

గ్రామీణ విద్యకు సమస్యలు అడ్డు కాకూడదనే



చదువుతోనే ప్రతి ఒక్కరు ఉన్నత లక్ష్యాలకు చేరుకోగలం. గ్రామీణ విద్యను బలోపేతం చేసేందుకు దాతల సహకారం అవసరం. మా ఉన్నతాధికారులు ఇచ్చి పిలుపు మాలో మార్పు తీసుకొచ్చింది. ప్రతి పోలీసు స్టేషన్‌కు మండల స్థాయి ఠాణా అధికారి(ఎస్సైలు) ఒకరు ఉంటారు. వారి ఆధ్వర్యంలోనే పాఠశాలల్లో సమస్యలు గుర్తించాం. ఇప్పటికి రాయచోటి గ్రామీణ పరిధిలో సుమారు రూ.40 లక్షల మేరకు విలువైన పనులు దాతల సహకారంతో చేపట్టి పూర్తి చేస్తున్నాం.

-బి.నరసింహరాజు, సీఐ, రాయచోటి గ్రామీణ



మాసాపేట ఉన్నత పాఠశాల ఆట స్థలంలో బావులను తలపించే గుంతలు పూడ్చే పనులు(నాడు)



చక్కగా రూపుదిద్దుకున్న మాసాపేట ఉన్నత పాఠశాల ఆటస్థలం(నేడు)

సందేశ సాహితీమణి.. దుర్గాభవాని




దుర్గా భవాని

సందేశాత్మక రచనలకు ప్రాధాన్యం

రామేశ్వరం (ప్రొద్దుటూరు గ్రామీణ), న్యూస్‌టుడే: సర్కారు బడిలో పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పడంతోపాటు సాహిత్య రంగంలో సందేశాత్మక రచనలతో రాణిస్తూ ప్రశంసలు అందుకుంటున్నారు విభిన్న ప్రతిభాశాలి కోటా దుర్గా భవాని. ఆమె కలం నుంచి జాలువారిన, సృజనాత్మకంగా విరచితమైన కథలు, ఆటవెలది పద్యం, వచన కవిత్వానికి ఎన్నో ప్రశంసలు అందుకున్నారు. సాహితీ పురస్కారాలను స్వీకరించారు. సామాజిక చైతన్యం, ఆకాంక్ష కోసం ఆకాశవాణిలో వివిధ అంశాలపై చక్కటి కథలను విన్పించారు. రెండు సాహిత్య పుస్తకాలను ముద్రించారు. 9వ తరగతి చదువుతున్నప్పుడే రచనలపై మక్కువపెంచుకున్నారు. నాటి నుంచి సాహిత్యం, ఆధ్యాత్మికంగా రచనలు చేశారు. ప్రస్తుతం దువ్వూరు మండలంలోని ఇడమడక గ్రామంలోని మండల పరిషత్తు ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా దుర్గాభవాని పనిచేస్తున్నారు. గత 14 ఏళ్ల నుంచి సాహిత్యపరంగా రచనలు అందిస్తున్నారు.

దుర్గా భవాని విరచితమైన సాహిత్య పుస్తకాలు



తాత..తండ్రి నుంచి ప్రేరణ

దుర్గా భవాని సొంత ఊరు..ప్రకాశం జిల్లాలోని పొదిలి. పాఠశాల దశలోనే సాహిత్యంపై మక్కువపెంచుకున్నారు. నెల్లూరులో కవిగా గుర్తింపుపొందిన కోట పెద్దకృష్ణయ్య. ఆమెకు తాత. తండ్రి కోట సుబ్రహ్మణ్యం. కేంద్ర తెలుగు సాహిత్య అకాడమి నుంచి పురస్కారం అందుకున్నారు. ఈవిధంగా సాహిత్యరంగానికి ఆమె కుటుంబ సభ్యులు విశేషంగా సేవలు అందించారు. దీంతో చదువుకోనే రోజుల్లోనే దుర్గా భవాని.. సామాజిక రుగ్మతలు, పరిష్కారం దిశగా తన అక్షరమాలలతో కథలు, కవిత్వాలు రాసేందుకు ప్రేరణపొందారు.

బాల్యంలోనే పెళ్లి చేసినా..

16వ ఏట దొరగల్లు లక్ష్మీనాథతో దుర్గా భవానికి పెళ్లి చేశారు. దీంతో సాహిత్యంపై ఉన్న ఆసక్తి ఎంతమాత్రం తగ్గలేదు. వివాహం జరిగిన 8 ఏళ్ల తర్వాత బీఏ, బీఈడీ చేశారు. 1998లో రాజుపాళెం మండలంలోని అయ్యవారిపల్లెలోని ఎంపీపీ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా బాధ్యతలు చేపట్టాలరు. ఎంఏ (చరిత్ర), ఆంగ్లంలో పీజీ పూర్తి చేశారు. పేదరికం, కుటుంబ పరిస్థితులు దృష్ట్యా చదువులో ఒడిదొడుకులు ఎదుర్కొన్న భర్త సాయంతో ఆత్మవిశ్వాసం కోల్పోకుండా ప్రతిభ చాటుకున్నారు. నెల్లూరులోని శ్రీహిత పక్షపత్రికలో నాలో నేను.. కథ 1982లో తర్వాత ఓ కన్య కథ అనే పేరుతో దుర్గాభవాని రచనలు తొలి సారిగా ప్రచురితమైంది.

రెండు పుస్తకాలు ప్రచురణ

'కవితా కుసుమాలు' అనే వచన కవిత సంపుటిపై పుస్తకాన్ని రచించారు. దీనిని సొంత ఖర్చుతో ముద్రించి గత ఏడాదిలో పుస్తకాన్ని ఆవిష్కరించారు. స్థానిక పద్మశాలీయ కల్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాదురెడ్డి, ప్రముఖ రచయితలు పాల్గొని ఆమె సాహిత్య సేవలను ప్రశంసించారు.

జనవరి 7 మరో పుసక్తం ఆవిష్కరణ

'ఆత్మావలోకనం' అనే పద్య కావ్యం దుర్గా భవాని రచించారు. దీనిని 2018 జనవరి 7న సాయిబాబా ఆలయం (వైఎంఆర్‌కాలనీ)లో పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. దీనిలో ఆధ్యాత్మిక చింతన, ప్రాపంచిక వైషమ్యాలు, ఇతర అంశాలను జోడించారు.

* 2017 డిసెంబరులో నెలవంక.. నెమలిక అనే పక్షపత్రిక (నెల్లూరు)లో గోలి వెంకట్రామయ్య స్మారక పురస్కారానికి దుర్గా భవాని ఎంపికయ్యారు. హిజ్రాల మానసిక సంఘర్షణ, ఆవేదన వ్యక్తపరిచి వారిని సామాజిక సేవాపరంగా మరలించేందుకు సందేశాత్మక కథ ప్రచురితమైంది. 2016-17లో గోదావరి, కృష్ణ పుష్కరాలు సందర్భంగా తెలుగు రక్షణ వేదికపై కవితా పురస్కారాలు అందుకున్నారు. 2017లో తిరుపతిలో గురజాడ ఫౌండేషన్ (అమెరికా) ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గురజాడ మనువరాలు జి.అరుణ చేతులుమీదుగా కవితా పురస్కారంతో సన్మానం చేశారు. వేమన కళాపీఠం, వండర్‌బుక్ ఆఫ్ రికార్డు సంస్థ ఏర్పాటు చేసిన సాహిత్య వేదికలో సన్మానం, ప్రశంస పత్రాలు అందుకున్నారు. 2016లో గండికోట వారోత్సవాలు, సాహితీ మిత్రమండలి ఏర్పాటు చేసిన ఉగాది పురస్కారాలు స్వీకరించారు.

* 2016లో జిల్లా ఉత్తమ ఉపాధ్యారాయులిగా అవార్డును దుర్గాభవాని అందుకున్నారు. సాహిత్యపరంగా సేవలను గుర్తించి సత్కారాలు చేసిన వివిధ సంస్థలకు కొదవలేదు.



గండికోట వారోత్సవాలు కార్యక్రమంలో పురస్కారం స్వీకరిస్తున్న దుర్గా భవాని



ఆస్ట్రేలియా బౌలర్‌తో ఉన్న హరిశంకర రెడ్డి

రైతుబిడ్డ.. క్రికెట్‌లో దిట్ట

రంజీ మ్యాచ్‌కు ఎంపికైన హరిశంకర్‌రెడ్డి

బోనమల(చిన్నమండెం), న్యూస్‌టుడే: అదో మారుమూల గ్రామం.. అలాంటి గ్రామంలో రైతు కుటుంబంలో జన్మించి.. చిన్ననాటి నుంచే క్రికెట్‌పై మక్కువ పెంచుకొని నేడు రంజీ 20 ట్వంటీ మ్యాచ్‌కు ఎంపికైన మారంరెడ్డి హరిశంకరరెడ్డి(22) యువతకు ఆదర్శం. మండల పరిధిలోని బోనమల గ్రామం నాగూరివాండ్లపల్లెకు చెందిన మారంరెడ్డి రామచంద్రారెడ్డి, లక్ష్మీదేవిలకు ఇద్దరు కుమారులు. రెండో కుమారుడైన హరిశంకరరెడ్డి డిగ్రీ వరకు చదివాడు. పాఠశాల స్థాయి నుంచే క్రికెట్‌పై ఇష్టం పెంచుకొని ఆడడం ప్రారంభించాడు. మండలం, నియోజకవర్గం అనే తేడా లేకుండా ఎక్కడ పోటీలున్నా వెళ్లి ఆడేవాడు. ఫాస్ట్ బౌలింగ్ విభాగంలో మంచి ప్రావీణ్యం సంపాదించాడు. నేడు ఈ నెల 24నుంచి విజయనగరంలో జరిగే 20ట్వంటీ రంజీ పోటీలకు బౌలింగ్‌కు ఎంపికయ్యాడు. ఇంటి దగ్గర లేకుండా కడపలో ఉంటూ నిత్యం శిక్షణ తీసుకొని ఈ స్థాయికి ఎదిగాడు.

అండర్-19 మ్యాచ్‌లో రాణింపు

ఇంత వరకు అండర్-19 రాష్ట్ర మ్యాచ్‌లకు, ఆంధ్రా జట్టు తరపున ఆడి తన బౌలింగ్‌తో అద్భుత ప్రదర్శన చేశాడు. 2016 నుంచి వరుసగా మ్యాచ్‌లు ఆడాడు. రాజస్థాన్‌పై టెస్ట్ మ్యాచ్ ఆడి 27 పరుగులిచ్చి ఐదు వికెట్లు పడగొట్టాడు. గోవాపై 75 పరుగులు ఇచ్చి ఐదు వికెట్లు తీశాడు. ఈనాడు తరపున 2016లో తిరుపతిలో నిర్వహించిన పోటీల్లో పాల్గొని అత్యధిక వికెట్లు తీసి పురస్కారం అందుకున్నాడు. ఈ ఏడాది అండర్-23 కింద ఆంధ్ర జట్టు తరపున నాలుగు మ్యాచ్‌లు ఆడి 24 వికెట్లు తీశాడు. ఇలా వరుసగా 130 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్ చేస్తున్న హరిశంకర్‌రెడ్డిని రంజీ మ్యాచ్‌కు ఎంపికయ్యాడు. తన కుమారుడు ఎంపికవడంతో తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

జాతీయజట్టులో స్థానమే లక్ష్యం

రంజీ మ్యాచ్‌కు ఎంపిక కావడం పట్ల సంతోషంగా ఉంది. నిత్యం శిక్షణ తీసుకుంటూ ఉండడంతోనే ఈ స్థాయికి చేరుకున్నా. భవిష్యత్తులో జాతీయజట్టులో స్థానమే లక్ష్యంగా పెట్టుకొని ముందుకు వెళ్తున్నా. క్రికెట్ అకాడమీలో మంచి శిక్షణ ఇస్తున్నారు. ఈ నెల 24 నుంచి విజయనగరంలో ఆడే జట్టులో ఆడేందుకు శిక్షణ పొందుతున్నా.

-ఎం.హరిశంకర రెడ్డి, రంజీజట్టు సభ్యుడు



అరె..ఒంటేనా..!

ఈ చిత్రం చూశారా.. అరె.. అచ్చం ఒంటెను తలపిస్తోంది కదూ. ఈ దృశ్యం కడప-తాడిపత్రి ప్రధాన రహదారిలో వల్లూరు మండలం గోటూరు పొలాల వద్ద రోడ్డు పక్కన కన్పిస్తోంది. ఇక్కడ విరిగిన విద్యుత్తు స్తంభం ఉండేది. దానిపక్కన ఓ చిన్న చెట్టు ఉంది. ముందుగా స్తంభానికి అల్లుకున్న తీగలు, తరువాత చెట్టుకు అల్లుకోవడంతో ఒంటెలా కనపడుతోంది. దారిన వెళ్లే రైతులు, వాహనదారులు చూసి కొంత సేపు ఆగి అచ్చం ఒంటెలా ఉందే అని చూసి వెళ్తున్నారు.

-కమలాపురం, వల్లూరు, న్యూస్‌టుడే

ఒంటెలా అల్లుకున్న మొక్కలు →



హాయ్! బుజ్జీ!!



అనగనగా ఓ ఊరుంది... అక్కడంతా బోలెడు వజ్రాలు.... ఎన్నంటే టన్నులకు టన్నులు... ఏ గోడ చూసినా వజ్రాలే... ఏ గుంజ చూసినా అవే... అయితే వాటిని ఎవ్వరూ తియ్యరు... అస్సలు పట్టించుకోరు... ఎందుకో? ఏంటో?

తళుకుల్ బెళుకుల్... ఊరంతా వజ్రాల్!

ఎక్కడైనా వజ్రాలు దొరుకుతాయంటే అంతా వెళ్లి గబగబా ఏరేసుకుందాం అనుకుంటాం. అయితే ఓ చిన్న టౌనుంది. ఎక్కడంటే జర్మనీలో. చూస్తే మామూలు టౌనుల్లానే ఉంటుంది ఇదీనూ. ఇక్కడ బోలెడన్ని వజ్రాలుంటాయి. ఎన్నంటే ఏకంగా 72,000 టన్నుల వరకూనట. అయినా చిత్రంగా వాటిని ఎవ్వరూ పట్టించుకోరు.

■ ఈ ఊరి పేరు నోర్డ్‌లింగన్. వజ్రాల్ని పొదుముకున్న టౌననీ దీన్ని పిలుస్తారు. ఇక్కడుండే గోడలు, దుమ్ము... ఇలా అన్ని చోట్లా వజ్రాలు నిక్షిప్తమై ఉంటాయి. కావాలని ఎవరూ వీటినిలా నిక్షిప్తం చెయ్యలేదు.

■ తొమ్మిదో శతాబ్దానికి ముందు నుంచే ఇక్కడ నివాసాలు ఉన్నాయి. అయితే అందుకు పూర్వం ఇక్కడ ఒక అగ్నిపర్వత బిలం ఉండేది. 15 మిలియన్ సంవత్సరాల క్రితం ఇక్కడో గ్రహ శకలం వచ్చి భూమిని బోలెడు ఒత్తిడితో ఢీకొంది.

■ దీంతో అక్కడ రసాయన సమ్మేళనాలు జరిగి చాలానే ఖనిజాలు పుట్టాయి. వీటిల్లో వజ్రాలూ ఉన్నాయి. అయితే అవి మైక్రోస్కోప్‌లో పెట్టి చూస్తే గాని కనిపించనంత బుల్లి బుల్లి రేణువుల్లా ఉంటాయి. ఇక్కడి దుమ్ముల్లో కలిసిపోయి ఉంటాయి.

■ కనీసం కంటికి కనిపిస్తే వాటిని మనం ఆభరణాల్లోనో, మరో విధంగానో వాడుకుంటాం. కానీ రేణువుల్లా కంటికి కనిపించకుండా ఉండే వాటిని ఏం చేసుకుంటాం. అందుకే వాటికి మార్కెట్ విలువా అంతంత మాత్రమే.

■ అందుకే వీటిని ఇక్కడ ఎవ్వరూ పట్టించుకోరన్నమాట. అయితే రెండో ప్రపంచ యుద్ధం సమయంలో జర్మనీలో భీకర వాతావరణం ఉండేది. ఎప్పుడూ యుద్ధాలు జరుగుతుండేవి. ఈ ఊరిని రక్షించుకునేందుకు ఇక్కడి వారు ఆ పక్క పక్కన దొరికే ఇసుక, మట్టిని ఉపయోగించి గోడలు కట్టుకున్నారు. దానితోనే ఇక్కడ కొన్ని ఇళ్లు కూడా కట్టుకున్నారు.

■ సూర్యరశ్మి ఎప్పుడైనా ఏటవాలుగా ఆ గోడలపై పడితే వజ్రాలు ధగధగమని మెరుస్తూ మనకు కనిపిస్తాయి తప్ప ఒట్టిగా అయితే అవి కనే కనిపించవు.

■ ఇక్కడి అగ్ని పర్వత బిలం దాదాపుగా 25 కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉండేదట. దీంతో ఆ చోటంతా ఇలా చిన్న రేణువుల్లాంటి వజ్రాలు నిక్షిప్తమయ్యాయట.

■ ఈ వివరాలన్నీ తెలిపేలా ఇక్కడ ఒక మ్యూజియం కూడా ఉంది. పేరు రైస్ క్రేటర్ మ్యూజియం. ఆ అగ్ని పర్వతం పేరు మీదే దీనికీ పేరు పెట్టారు.

■ దీంతో ఈ చిత్రమైన ఊరుని, మ్యూజియంని చూడటానికి ఇక్కడికి ఏటా బోలెడు మంది పర్యాటకులు వస్తుంటారు. తమాషాగా ఉన్న ఈ వివరాలన్నీ వినడానికైతే భలేగా ఉన్నాయి కదూ!



■ వజ్రాలు చిన్న చిన్న రాళ్లలా కాకుండా ఇలా రేణువుల్లా ఎందుకు మారిపోయాయబ్బా? అని ఎవ్వరికైనా సందేహం కలుగుతుంది కదూ! అంతకు ముందు ఇక్కడ గ్రహశకలం పడటం వల్ల పుట్టిన ఒత్తిడికే ఇవిలా రేణువుల్లా మారిపోయాయని కొన్ని పరిశోధనలు చెబుతున్నాయి.

నేర్చుకుందాం!

ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్చారణ తెలుసుకుంటే సరి.

Bomb - బామ్

Climb - క్లైమ్

ఆణిముత్యం

శక్తి అనేది డబ్బులో లేదు, మంచితనం, పవిత్రతల్లో ఉంటుంది

\- స్వామి వివేకానంద

చిటపట చినుకులు!

కథ

పిల్లగాలి తెమ్మెరొకటి రాలడానికి సిద్ధంగా ఉన్న వాన చినుకుతో కబుర్లకు దిగింది. మబ్బులోని ఆ చినుకు దిగాలుగా ఉంది. కారణమడిగిన గాలితో 'ఎక్కడ రాలతానో, నా బతుకేంకానుందో' అంది దిగులుగా. 'చక్కగా మట్టిలోనో, చెరువులోనో పడతావంతేగా' అంది గాలి.

'అంటే పురుగులు, క్రిములు ఉండే మట్టిలోకో, నాచు నిండిన చెరువులోకో పడి పతనం కావాలా నేను?' అంది చినుకు ఏడుపు ముఖంతో.

'పోనీ ఏ వేడి పదార్థంపైనో పడి ఆవిరవుదువుగానీలే' అంది గాలి ఓదార్పుగా. 'అంటే పుట్టి క్షణం గడవకముందే బతుకు కడతేరిపోతుందా?' అంది చినుకు గాభరాగా.



'ఏమో! ముత్యపు చిప్పలో పడే అదృష్టం పొందుతావేమో దిగులెందుకు' అంది గాలి.

'అంటే నింగిలో స్వేచ్ఛగా విహరించిన నన్ను చిప్పలోను, తర్వాత నగలో పొదిగి బంధీగా పడి ఉండమనా?' అంది చినుకు ఉక్రోషంగా. దాని దిగులును పోగొట్టే ఆఖరి ప్రయత్నంగా గాలి 'పోనీ తళతళమంటూ స్వచ్ఛంగా తామరాకు మీద నిల్చుందువులే' అంది.

'ఛీ.. నిలిచి ఉన్న ఆకునైనా తాకలేని బతుకూ ఓ బతుకేనా?' అంది చినుకు చీదరింపుగా.

సంతోషమే లేని ఆ చినుకు ధోరణికి గాలి నిట్టూర్చింది. పక్కకు చూసింది. ఎంతో కుతూహలంతో నేలను తాకాలని తహతహలాడుతోంది ఓ చినుకు. దాని ముఖమంతా ఉత్సాహం పరుచుకుని ఉంది. ఆశ్చర్యంతో దాన్ని పలకరించింది గాలి.

'నీకు మట్టిలో కలిసిపోతానని భయం లేదా?' అడిగింది.

'ఎందుకూ! అప్పుడు నేను మట్టిలో ఖనిజ లవణాల్ని కరిగించుకుంటాను. చెట్లు నన్ను పీల్చుకోగానే వాటిని అందించగలను. ఎంత మంచి అవకాశం' అంది చినుకు కులాసాగా.

'మరి ఏ వేడి వస్తువుపైనో పడి వెంటనే ఆవిరైపోతే' అంది గాలి.

'మరీ మంచిది. మళ్లీ నింగిలోకి ప్రయాణం. మబ్బు తునకలో భాగంగా స్వేచ్ఛా విహారం' అంది చినుకు తేలిగ్గా.

'ముత్యపు చిప్పలో పడి ముత్యమైపోతావేమో, నింగికెగిరే అవకాశం లేకుండా' అంది గాలి జాలిగా.

'ఆహా! ఎంత భాగ్యం. అప్పుడే కదా. జన్మకు సార్థకత. శాశ్వతత్వం' అంది చినుకు మురిసిపోతూ.

'తామరాకుపై నిలుస్తావనిపిస్తోంది నాకు' అంది గాలి చివరిగా.


'ఎంత చల్లని మాట చెప్పావ్. స్వచ్ఛతను కోల్పోని సంతోషపు బతుకు అప్పుడు' అంది చినుకు చలాకీగా.

ఆ ఆలోచనా ధోరణికి ముగ్ధురాలైంది గాలి. 'ఒకే మబ్బులో పుట్టిన రెండు చినుకులకీ ఎంత తేడా ఉంది? ఆనందమో, విచారమో... మన బతుకు తీరు తేల్చేది మన ఆలోచన విధానమే కదా' అనుకుంది గాలి.

- గుడిపూడి రాధికారాణి


నీడేది?

మొదటి బొమ్మ నీడను పట్టుకోండి



సబ్జెక్ట్ ల్యాబ్ గణితం

బొమ్మలు, అంకెలు, గుర్తుల్ని బట్టి లెక్క చేయగలరా?



కలర్‌టీవీని కనిపెట్టిందెవరు?

స్కూల్ సవాల్

1. కలర్‌టీవీని కనిపెట్టిందెవరు?
2. ప్రపంచంలో అతి పెద్ద ఎడారి?
3. డైనమోని కనిపెట్టిందెవరు?



- డీఎస్ రాజేష్, పదో తరగతి, ఎస్‌కేఆర్ఐఎమ్ స్కూల్, గోరంట్ల, అనంతపురం జిల్లా

జవాబులు: **స్కూల్ సవాల్:** 1. జాన్ లోగీ బైర్డ్ 2. సహారా ఎడారి 3. మైకేల్ ఫారడే **నీడేది:** 2 **సబ్జెక్ట్ ల్యాబ్- గణితం:** 22 (నీలం గ్లాసు-8, పసుపు గ్లాసు-20, ఎర్ర గ్లాసు-10)

మానవ సంబంధాలు మాయం

జిల్లాలో పెరిగిపోతున్న హత్యలు

అవగాహనతోనే నేరాల కట్టడి

మానవత్వం మంటగలుస్తోంది.. మనషిన్న వాడు మాయమైపోతున్నాడు.. తల్లికి బిడ్డ.. బిడ్డకు తల్లి.. భార్యకు భర్త.. భర్తకు భార్య.. అన్నకు తమ్ముడు తమ్ముడికి అన్న.. కొడుకుకు తండ్రి.. తండ్రికి కొడుకు ఇలా రక్తసంబంధాలు కూడా రక్తసిక్తమవుతున్నాయి... మద్యం మత్తులో మనిషి విచక్షణ కోల్పోతుండగా అక్రమ సంబంధాలతో కట్టుకున్న వాన్నే కడతేర్చడానికి కొందరు మహిళలు సిద్ధమయ్యారు. స్థూలంగా ఇలాంటి హత్యలతో 2017 చేదు జ్ఞాపకాలను మాయని మచ్చగా మిగిల్చి వెళ్లింది.. కొత్త ఏడాది ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత పోలీసు శాఖపై ఉంది.

- ఎస్‌బీఐ కాలనీ, (కడప నేరవార్తలు), న్యూస్‌టుడే



కొడుకును హత్య చేసిన తల్లి..



కడప శ్రీరాంనగర్‌లో భార్యను హత్యచేసిన భర్త

అనాథలవుతున్న చిన్నారులు

రక్తం పంచుకుని పుట్టిన వారిని.. ఏడడుగులు నడిచి అగ్నిసాక్షిగా పెళ్లి చేసుకున్న భార్యను హత్యలు చేస్తున్నారు. ఇలాంటి హత్యలు జిల్లాలో రోజు రోజుకు పెరిగిపోతున్నాయి. ప్రజల్లో మానవ సంబంధాలు ఏమవుతున్నాయనే భయం వస్తోంది. జిల్లాలో మానవ సంబంధాలు రోజు రోజుకు మంట కలుస్తున్నాయి అనడానికి పైన జరిగిన హత్యలే ప్రత్యక్ష ఉదాహరణ. ప్రజలు కేవలం డబ్బులకు ఇస్తున్న ప్రాధాన్యం మరి దేనికి ఇవ్వడం లేదు. పైగా తాగిన మైకంలో రక్తసంబంధాలను మరచిపోతున్నారు. కన్నతల్లిని.. కట్టుకున్న భార్యను కూడా హత్య చేస్తున్నారు. మూడు ముళ్లు వేశారనే ఒకే ఒక బంధంతో తల్లిదండ్రులను, అన్నదమ్ములను వదిలేసి వచ్చిన భార్యలపై ప్రతాపం చూపించి వారిని కడతేరుస్తున్నారు. రక్తసంబంధాలను మరచి హత్యలు చేసుకుంటు పోతే మనకు జంతువులకు తేడా ఏముంది. కొంతమంది చిన్న చిన్న కారణాలను సాకుగా చూపించి హత్యలు చేస్తున్నారు. హత్యల ముందు మానవ సంబంధాలు బలాదూర్ అవుతున్నాయి. వీరి ఉన్మాద చర్యల వల్ల అమాయకులైన చిన్నారులు అనాథలుగా మారుతున్నారు.

గడిచిన ఐదేళ్ల కాలంలో జిల్లాలో జరిగిన మానవ సంబంధాల హత్యలు..

ఏడాది	హత్యలు
2013	19
2014	26
2015	20
2016	28
2017	25
	(డిసెంబరు 25 వరకు)



పోరుమామిళ్లలో భార్యను హత్య చేసిన భర్త

రక్త సంబంధాల చిరునామా ఎక్కడ...?

ప్రస్తుత రోజుల్లో ఎవరు రక్తసంబంధాల గురించి పట్టించుకోవడం లేదు. రక్తసంబంధాల విలువలు తెలియాలంటే ఉమ్మడి కుటుంబాలుండాలి. కానీ ప్రస్తుత రోజుల్లో ఉమ్మడి కుటుంబాలు చూద్దామన్నా ఎక్కడా కనిపించడం లేదు. దీంతో తన, మన అనే బేధాభిప్రాయాలు కనుమరుగయ్యాయి. వేర్వేరుగా జీవించడానికి ఎక్కువ మంది ఇష్టపడతారు. అలాంటప్పుడు కుటుంబంలో ఏదైనా సమస్య వస్తే పరిష్కరించేందుకు పెద్దలుండరు. దీంతో ఒకరిపై ఒకరు పగలు పెంచుకుని హత్యలు చేసే స్థాయికి వెళ్తున్నారు. జీవితకాలం పాటు కష్టసుఖాల్లో పాలు పంచుకుంటామని ప్రతిజ్ఞ చేసే దంపతులు చివరకు బద్ధ శత్రువులవుతారు. ఇలాంటి సమయంలో ఉమ్మడి కుటుంబాలు ఉండటం ఎంతో మంచిది. ఉమ్మడి కుటుంబ వ్యవస్థపై నేటి తరం వారికి అవగాహన కల్పించాల్సిన బాధ్యత నేటి సమాజంపై ఉంది.

కొన్ని ఉదాహరణలివి..

- కడప జిల్లా పోరుమామిళ్లలో భార్య ఎండ్రకాయ కూర వండలేదనే కోపంతో అప్పటికే మద్యం మత్తులో ఉన్న భర్త అతి కిరాతకంగా భార్యను హత్య చేశాడు.
- రాజంపేటలో భర్త శివ (30)ను అతడి భార్య ప్రియుడితో కలసి హత్య చేసింది.
- సిద్దవటంలో భార్య ఆదిలక్ష్మిని భర్త హోంగార్డు రాజశేఖర్ హత్య చేశాడు.
- కడప మరియపురానికి ఓ వ్యక్తి కట్టుకున్న భార్య, కొడుకుకు మత్తు మందు ఇచ్చి హత్య చేసి కొండల్లో ఖననం చేశారు.
- లింగాలలో మద్యం మత్తులో భార్య వెంకట కృష్ణమ్మ, బిడ్డను భర్తే హత్య చేశాడు.
- బి.కోడూరు మండలంలో భార్య లక్ష్మీప్రసన్న, చిన్నారులు సాయిశ్రీ, జాషువాలను తండ్రి దారుణంగా హత్య చేశాడు.

నివారణ చర్యలు

జిల్లాలో మానవ సంబంధాల హత్యలను తగ్గించాలంటే తొలుత మాదక ద్రవ్యాలు, మద్యం అలవాటు మానుకోవాలి. మద్యం మత్తులోనే ఇలాంటి హత్యలు చేస్తుంటారు. తాగిన మైకంలో వారు ఏమి చేస్తున్నారో వారికే అర్థం కాని పరిస్థితి ఉంటుంది. కొంతమంది భార్యలపై అనుమానం పెంచుకుంటున్నారు. ఇదే పెద్ద జబ్బు. అనుమానం ఉన్న వారిని ఒకసారి మానసిక వైద్యుల వద్దకు తీసుకెళ్లాలి. వారిలో ఉన్న అనుమానం అనే పెనుభూతాన్ని బయటికి పంపించాలి. ప్రేమ వివాహాలను ప్రోత్సహించాలి.

ఎక్కువ హత్యలు అనుమానంతోనే..



జిల్లాలో ఇటీవల కాలంలో భార్య భర్తను, భర్త భార్యను, మరికొంతమంది పిల్లలు తల్లిదండ్రులను హత్యలు చేస్తున్నారు. వీటిలో సగానికి పైగా అనుమానం వలనే జరుగుతున్నాయి. పెళ్లి కాకమునుపు వేరే వారిని ప్రేమించడం, పెళ్లి అయిన తరువాత ప్రియున్ని మరచిపోలేక భర్తను చంపుతున్నారు. అలానే భార్యలపై అనుమానం పెంచుకుని భర్తలు హత్యలు చేస్తున్నారు. చిన్న చిన్న కారణాలను మనస్సులో పెట్టుకుని దారుణాలకు పాల్పడుతున్నారు. హత్యలన్నీ ఎక్కువగా మద్యం మత్తులో జరుగుతున్నాయి. ఒత్తిడిని జయిస్తే ఎలాంటి హత్యలు జరగవు.

-వెంకటరాముడు, మానసిక వైద్యులు, కడప

మానవ విలువ తెలియజేయాలి



నేటి తరం వారికి విలువల గురించి తెలియచేయాలి. చాలా మంది మానవ సంబంధాలు, రక్త సంబంధాల గురించి పెద్దగా తెలియదు. ప్రస్తుత పాఠ్యాంశాల్లో మానవ విలువ గురించి ముద్రించాలి. ప్రతి ఒక్కరిలో స్వార్థం పెరిగిపోయింది. చివరకు ప్రజలు ఎలా తయారయ్యారంటే డబ్బుల కోసం రక్త సంబంధాలను సైతం పనంగా పెట్టే విధంగా ఉన్నారు. ఏదైనా సమస్య వస్తే నలుగురితో చర్చించుకుని పరిష్కరించుకోవాలి. అలాంటి సమయంలో ఇంట్లో పెద్దలుండాలి. సమస్య వస్తే వారు పరిష్కరిస్తారు. ఇప్పుడున్న యువత కోపాలకు గురై పచ్చని జీవితాల్లో నిప్పులు పోసుకుంటున్నారు. ఉమ్మడి కుటుంబాలను ప్రోత్సహించాలి.

- వాసుదేవన్, మహిళ ఠాణా డీఎస్పీ, కడప

సర్దుకు పోయే గుణం ఉండాలి



ప్రతి ఒక్కరిలో సర్దుకుపోయే గుణం ఉండాలి. అప్పుడే సంసారం ముందుకు సాగుతుంది. ముఖ్యంగా చాలా మంది భర్తలు, భార్యలను అనుమానిస్తుంటారు. అనుమానం పెనుభూతమవుతుంది. దీంతో హత్యలు చేస్తారు. భార్యభర్తల మధ్య ఏ దాపరికం ఉండరాదు. కొన్ని సందర్భాల్లో మానవ సంబంధాలను మరచి హత్యలు చేస్తుంటారు.

-ఆదినారాయణ, విశ్రాంత డిపో మేనేజరు, కడప

రక్తసంబంధం గొప్పది



ఏదైనా సమస్య వస్తే పోలీసు స్టేషన్లకు వెళ్లాలి లేదా ఇంట్లో పెద్దలతో చెప్పి చర్చించుకోవాలి అంతే కానీ మనస్పర్థలతో హత్యలు చేసుకోవడమనేది దారుణం. ప్రతి ఒక్క సమస్యకు పరిష్కారం ఉంది. కాని చాలా మంది కోపానికి గురై చిన్న విషయాన్ని పెద్ద రాద్ధాంతం చేస్తారు. ఆవేశంలో ఉన్నప్పుడు మనల్ని మనమే మరచిపోతాం. రక్త సంబంధాలు చాలా గొప్పవి. సమాజంలో విలువలు కనిపించడం లేదు.

-చెన్నారెడ్డి, కడప

రుణలక్ష్యాన్ని పూర్తి చేయాలి

మైనార్టీ కార్పొరేషన్ జిల్లా క్షేత్రాధికారి హేమచంద్ర



రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: జిల్లాలో మైనార్టీ కార్పొరేషన్ కింద రుణలక్ష్యాన్ని పూర్తిచేస్తామని మైనార్టీ కార్పొరేషన్ క్షేత్రాధికారి హేమచంద్ర పేర్కొన్నారు. మంగళవారం 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ 2017-18 ఆర్థిక సంవత్సరంలో 1,732 మందికి రూ.17.32 కోట్ల రుణాలు ఇవ్వాల్సి ఉండగా ఇప్పటికి 1,002 మందికి రుణాలు పూర్తి చేశామన్నారు. రూ.2.35 కోట్ల రాయితీ వచ్చిందన్నారు. మిగతా వారి వివరాలు అందిస్తే పూర్తి చేస్తామన్నారు. మైనారీ కార్పొరేషన్ ద్వారా జిల్లాలో 10 కుట్టు శిక్షణ కేంద్రాలతో 738 శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఒక్క అభ్యర్థికి మూడు నెలలు శిక్షణ ఇస్తున్నామన్నారు. రూ.11 వేలు వ్యయం చేస్తున్నట్లు చెప్పారు. కుట్టు శిక్షణ నిర్వాహకులు విజయవాడలో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ నేతృత్వంలో కమిటీ ఎంపిక చేస్తుందన్నారు. న్యాయవిద్య పూర్తిచేసుకొని న్యాయవాదిగా నమోదు చేసుకున్న అభ్యర్థులకు పుస్తకాలు, ఫర్నీచర్‌కు రూ.50 వేలు ఇస్తున్నారు. డీఎడ్, బీఎడ్ పూర్తి చేసిన క్రైస్తవ విద్యార్థులకు విజయవాడలో దరఖాస్తు చేసుకుంటే రాష్ట్రంలో ఎక్కడైనా ఉచిత శిక్షణ తీసుకోవచ్చని పేర్కొన్నారు. శిక్షణ కేంద్రాల నిర్వహకులవద్ద శిక్షణకు అయ్యే మొత్తాన్ని రాతపూర్వకంగా ఇస్తే నేరుగా ఇస్తామని వివరించారు డ్రైవింగ్ లోశిక్షణ ఇప్పిస్తున్నామని చెప్పారు. కర్నూలు ఆర్టీసీ వాహన చోదకుల నుంచి శిక్షణ ఇప్పిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో ప్రీమెటిక్, పోస్టుమెట్రిక్‌కు చెందిన 33,500 విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం ఉపకార వేతనాలు ఇస్తామన్నారు. ఒకటి నుంచి ఆరో తరగతి విద్యార్థులకు విద్యా సంవత్సరానికి రూ.వెయ్యి, ఏడో తరగతి నుంచి పదో తరగతి వరకు రూ.5,000, ఇంటర్మీడియట్ విద్యార్థులకు రూ.7,000 వంతున చెల్లించనున్నట్లు పేర్కొన్నారు. అర్హులు మైనార్టీ కార్పొరేషన్ నుంచే అందే ఫలాలను అందుకోవాలన్నారు.

కడప జోన్‌కు 317 కొత్త బస్సులు

- 33 డిపోల్లో.. మూడు డిపోల్లోనే లాభాలు
- కడప ఆర్టీసీ జోన్ ఈడీ రామారావు వెల్లడి



ప్రకాష్‌నగర్ (కడప), న్యూస్‌టుడే: కడప ఆర్టీసీ జోన్ (కడప, కర్నూలు, అనంతపురం జిల్లాలు)కు సంబంధించి 317 కొత్త బస్సులు డిసెంబరు ఆఖరుకంతా వచ్చాయని కడప ఆర్టీసీ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు రామారావు అన్నారు. మూడు జిల్లాలో 33 డిపోల్లో కేవలం మూడు డిపోలు మాత్రమే లాభాల్లో ఉన్నాయని, మిగిలిన 30 డిపోలు నష్టాల్లో ఉన్నట్లు చెప్పారు. మంగళవారం ఆయన కడపలోని తన ఛాంబరులో 'న్యూస్‌టుడే'తో మాట్లాడారు. గత ఏడాది 50 శాతం మేరకు నష్టాలను తగ్గించామన్నారు. ఏడు శాతం ప్రయాణికుల నిష్పత్తి పెరిగిందన్నారు. కడప, కర్నూలు, నంద్యాల డిపోలు మాత్రమే లాభాల్లో ఉన్నాయని మిగిలిన 30 డిపోల్లో ఖర్చు రూ.37 అయితే, ఆదాయం రూ.32 మాత్రమే వస్తోందన్నారు. దీంతో ఆయా డిపోలు నష్టాల్లో ఉన్నాయని చెప్పారు. కొత్త ఏడాదిలో ఎలాంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు మూడు జిల్లాల వ్యాప్తంగా ఆర్టీసీ డ్రైవర్లందరికీ ఆయా జిల్లాల ప్రధాన కేంద్రాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. దీని వలన సంస్థకు మూడు కోట్ల రూపాయలు ఖర్చు అవుతోందని తెలిపారు. ప్రతి డ్రైవరు, కండక్టరు స్టేజీ వద్ద రెండు, మూడు నిమిషాల పాటు ఆపి అరిచి ప్రయాణికులను ఎక్కించుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. నష్టాల్లో ఉన్న డిపోలను కూడా లాభాల్లోకి తీసుకొచ్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు.

■ కడప జిల్లాకు 14 ఎక్స్‌ప్రెస్‌లు, 26 అల్ట్రాడీలక్స్‌లు, 41 సూపర్‌లగ్జరీలు, అనంతపురం జిల్లాకు 56 ఎక్స్‌ప్రెస్‌లు, ఐదు అల్ట్రాడీలక్స్, 33 సూపర్‌లగ్జరీ, కర్నూలు జిల్లాకు 50 ఎక్స్‌ప్రెస్‌లు, 15 అల్ట్రాడీలక్స్, 77 సూపర్ లగ్జరీ బస్సులిచ్చారు. ప్రయాణికులకు మెరుగైన బస్సు సౌకర్యాన్ని కల్పిస్తామన్నారు. సంక్రాంతి దృష్ట్యా మూడు జిల్లాలో అదనపు బస్సు సర్వీసులను నడుపుతున్నామని చెప్పారు.

కడప జిల్లాపై సీఎం వివక్ష..: కాంగ్రెస్

ఎన్‌జీవో కాలనీ, (కడప గ్రామీణ), న్యూస్‌టుడే: కడప జిల్లా పైన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వివక్ష చూపుతున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నజీర్‌అహ్మద్ అన్నారు. మంగళవారం ఇందిరాభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రి అంటే అన్ని జిల్లాలకనే విషయం మరిచిపోకూడదన్నారు. రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ నియోజక వర్గాలను సమానంగా చూసుకోవాల్సిన ముఖ్యమంత్రి కడప జిల్లాను మరిచిపోవడం దారుణమన్నారు. జిల్లాకు ఉక్కు పరిశ్రమ, ఉర్దూ విశ్వవిద్యాలయం, ఫుడ్ పార్క్, టెక్స్‌టైల్ పార్కు, ఖనిజాధారిత పరిశ్రమల అభివృద్ధి, కొత్త సిమెంటు పరిశ్రమలు తీసుకొస్తానని ముఖ్యమంత్రి చెప్పారని ఇవేమి తీసుకరాలేకపోయారన్నారు. యునాని వైద్య కళాశాల, విశ్వవిద్యాలయం, యునాని రీసెర్చి సెంటర్లు, మౌలానా ఆజాద్ యూనివర్శిటికి కడపలో స్థలాలు కేటాయించినా వాటిపై ఎలాంటి పురోగతి లేదన్నారు. చిత్తశుద్ధి ఉంటే ఉక్కు పరిశ్రమ, అసెంబ్లీలో ప్రకటించిన వాటిపై స్పష్టత ఇవ్వాలన్నారు. సమావేశంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి సత్తార్, సంయుక్త కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి కమల్ ప్రభాస్, పార్టీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు సుజాతరెడ్డి, జిల్లా కార్యదర్శి నాగరాజు, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శేషావలి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షుడు నజీర్‌అహ్మద్ చిత్రంలో పార్టీ నాయకులు పలువురు

ఇద్దరూ కలిసి పోటీ చేసినా ఓడించలేరు

వీరశివాపై వైకాపా నాయకుల విమర్శ

కడప సంక్షేమం, న్యూస్‌టుడే: కమలాపురం నియోజకవర్గం నుంచి వీర శివారెడ్డి మరో నాయకుడితో కలిసి పోటీ చేసినా వైకాపా అభ్యర్థి ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డిని ఓడించలేరని వైకాపా నాయకులు మంగళవారం ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రతాపరెడ్డి, నగర కమిటీ అధ్యక్షుడు పులి.సునిల్‌కుమార్, నగర యువ నాయకులు ఆదిత్య తదితరులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. తెదేపా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వైకాపా ఎమ్మెల్యేలకు నియోజకవర్గ అభివృద్ధి నిధులు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం పైసా కూడా ఇవ్వకపోయినా లోక్‌సభ సభ్యుడి నిధులతో ప్రజా సమస్యలను ఎమ్మెల్యే పరిష్కరిస్తున్నారని చెప్పారు.

★ కమలాపురం నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం ద్వారా ఎన్ని నిధులు తెచ్చారో చెప్పాలన్నారు. ప్రభుత్వం కేటాయించిన నిధులను నీరు చెట్టు పేరుతో స్వాహా చేసిన వైనం నియోజకవర్గం ప్రజలందరికీ తెలుసని చెప్పారు. గతంలో రవీంద్రనాథ్‌రెడ్డి సహకారంతో ఎమ్మెల్యేగా గెలిచానన్న విషయాన్ని వీర శివ మరచిపోరాదన్నారు. తెదేపా అధ్యక్షుడు చేసిన తరహాలోనే అందరూ మొక్కుబడి పాదయాత్రలు చేస్తున్నారని నాయకులు భావిస్తే ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకోకతప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో చెన్నూరు మండల వైకాపా నాయకులు పుల్లయ్య యాదవ్, ఎస్సీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

విశ్వవిద్యాలయ ఖో-ఖో పురుషుల జట్టు ఎంపిక

యోవేవి (కడప), న్యూస్‌టుడే: దక్షిణ మండల అంతర విశ్వవిద్యాలయ ఖో-ఖో పోటీల్లో పాల్గొనేందుకు యోగి వేమన విశ్వవిద్యాలయంలో ఖోఖో జట్టు క్రీడాకారులను ఎంపిక చేస్తున్నట్లు యోవేవి క్రీడా బోర్డు కార్యదర్శి డాక్టర్ కె.రామసుబ్బారెడ్డి ప్రకటనలో తెలిపారు. జనవరి ఆరో తేదీన ఉదయం తొమ్మిది గంటలకు విశ్వవిద్యాలయ క్రీడా మైదానంలో ఎంపిక జరుగుతుందన్నారు. ఎంపికలో పాల్గొనే క్రీడాకారులు తమ నిజ ధ్రువీకరణ పత్రాలు, విద్యార్హత పత్రాలతో హాజరు కావాలని రామసుబ్బారెడ్డి తెలిపారు. ఈ ఎంపిక కేవలం పురుషులకు మాత్రమే అని తెలిపారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఏ నక్షత్రంవారు ఏయే వ్యాపారాలు చేస్తే లాభదాయకం...?, మానసిక ప్రశాంతతకు వాస్తురీత్యా ఏం చేయాలి?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: ఆదిత్య 369 (బాలకృష్ణ, మోహిని).

మధ్యాహ్నం

12-00: తెలుగు 'రుచి': మసాలా వంటలు 'చింతకాయ చికెన్', 'గ్రీన్ మసాలా ఫిష్', కారం కారంగా "పొటాటో ఎగ్‌ఆమ్లెట్', చెఫ్స్ స్పెషల్ 'ఆవకాయ మటన్' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 06-00: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్), 06-30: తేనెమనసులు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఢీ 10: సూపర్ డాన్సుల సుప్రీమ్ షో...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం

12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 మహాతల్లి రిపీట్
01:15 ఫ్రూట్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 క్రాక్ కిడ్స్ రిపీట్

సాయంత్రం

04:30 నా షో నా ఇష్టం రిపీట్
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి 07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 అల్లరే అల్లరి
08:30 సరదాగా కాసేపు
09:00 పటాస్
10:00 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు
10:15 పిట్టగోడ
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస: సాఫ్ట్ స్కిల్స్ ఎవరికి ఎంత అవసరం - పార్ట్2 (ఉ. 6:00, రా. 11:30)
★ యోగమంత్ర (ఉ. 7:00, సా. 6:00, రా. 10:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 6:30, రా. 10:00)
★ అమృతం: సూపర్ ఎగ్స్ (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ (ఉ. 8:30, మ. 1:00, రా. 8:30)
★ కౌంట్ యువర్ కేలరీస్ (మ. 1:30)
★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్: స్త్రీలలో మూత్రనాళ సమస్యలా? ఎటువంటి జాగ్రత్తలు అవసరం? (ఉ. 9:30)
★ జీవనరేఖ చైల్డ్‌కేర్: మీ పిల్లలు ఆడుకునే బొమ్మలు - తీసుకోవాల్సిన జాగ్రత్తలు (మ. 2:00, రా. 7:00)
★ అంతరంగం: మీ పిల్లల ఫోన్లను చెక్ చేయాలనుకుంటున్నారా? మరి వారిని ఎలా మ్యానేజ్ చేయాలి? (ఉ. 10:00)
★ సుఖజీవనం (మ. 2:30, రా. 9:30)
★ ఆరోగ్యమస్తు: 1. రక్తంలో పూడికలు ఏర్పడడానికి కారణాలు, 2. మనం హోటళ్ళో తినగా మిగిలిన ఆహారాన్ని ప్యాక్ చేసి ఇంటికి తీసుకొని వెళ్లడం మంచిదేనా?, 3. శరీరంలో వాపుల వెనుక దాగున్న వాస్తవాలు (ఉ. 10:30)
★ ఆరోగ్యమస్తు: 1. చెడు అలవాట్లు - కీళ్ల నొప్పులు, 2. నొప్పి నివారణ మాత్రలు - వాస్తవాలు, 3. చెవిలో శబ్దాలు (మ. 3:00, రా. 9:00)
★ డా. ఈటీవీ: మధుమేహం (ఉ. 11:00)
★ డా. ఈటీవీ: ENT (ఉ. 11:15)
★ డా. ఈటీవీ: క్యాన్సర్ కేర్ (మ. 3:30, రా. 7:30)
★ డా. ఈటీవీ: దంత సంరక్షణ (మ. 3:45, రా. 7:45)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలిషాపింగ్, 7-00: సన్‌రైజ్ సినిమా: గృహప్రవేశం (మోహన్‌బాబు, జయసుధ) 10-00: మార్నింగ్ షో: విచిత్ర వివాహం (గుమ్మడి, భానుమతి) మధ్యాహ్నం: 1-00: మాట్నీ: రాజేంద్రుడు–గజేంద్రుడు (రాజేంద్రప్రసాద్, సౌందర్య) సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: మొగుడుగారు (వినోద్‌కుమార్, రోజా) రాత్రి: 7-00: ఫస్ట్ షో: అదృష్టవంతులు (ఏఎన్నార్, జయలలిత) 10-00: సెకండ్ షో: మంచుపల్లకీ (చిరంజీవి, సుహాసిని).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - స్ప్రౌట్స్ చపాతీ చాట్ & గోధుమగడ్డి పుట్టగొడుగుల ఉప్మా, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలిచెనా బొరుగుల ఉప్మా & పచ్చిమిర్చి మొక్కజొన్న మఫిన్స్, ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - అవలక్కి ఎర్రియప్ప, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - రాగి అండ్ ఓట్స్ ఇడ్లీ, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - అల్లం స్మూతీ, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - ఉసిరి కొబ్బరికాయ అన్నం & గుమ్మడికాయ దప్పలం, మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మసాలా ఎనగై, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - టూటీ ఫ్రూటీ కేక్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - వెజిటబుల్ జ్యూస్ పిప్పి తో రోటి, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - వేరుశెనగ బఠానీల ఛాట్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పారిస్ క్యూసైన్) - కొలంబి పాపిటో టెట్రాలో & శాలి బోటి, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) పచ్చి కందుల చికెన్ కర్రీ, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ - చాకో చిప్ కుకీస్ & పొటాటో స్ట్రిప్స్, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - పెరుగు మిర్చి మటన్ బిర్యానీ & కాజు మటన్ ఫ్రై, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్" - మసాలా బఠానీ, మ.2.45, రా.10.30: ఎట్‌హోమ్ - స్ట్రాబెర్రీ జెల్లీ & స్పైసీ మింట్ యోగర్ట్, మ.3.30: షాహీ దక్కని - తుటక్ & తల్వా మూర్గ్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 °, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 °, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ అయ్యప్పస్వామి ఆలయం, గొల్లపూడి, విజయవాడ, 05-00 ఘంటారావం, 05-30 వాణిజ్య కార్యక్రమం, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 °, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్).

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 °, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 °, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం 03-30 తీర్థయాత్ర: శ్రీ అయ్యప్పస్వామి ఆలయం, కామారెడ్డి, కామారెడ్డి జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 వాణిజ్య కార్యక్రమం, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీసంగతి, 08-00 ఈటీవీ 360 °, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 03-01-2018

SVBC — **ఉదయం:** 05-30 తిరుప్పావై - గోదాస్తుతి, 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (సహస్ర కలశాభిషేకం), 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయే - వినాయకుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ శ్రీపద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 శ్రీకృష్ణ ఆలయదర్శిని, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, **సాయంత్రం:** 04-30 విలువలు - విజ్ఞానం (ప్రణయకాల ఉత్సవం - తిరుమల), 05-00 లైవ్ ప్రణయకాల ఉత్సవం - తిరుమల, 06-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల, 06-30 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + ఖడ్గమాలస్తోత్రం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు + భక్తిచైతన్యం, 08-30 మల్లికార్జున సుప్రభాతం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - ప్రసన్న సుబ్రహ్మణ్యస్వామి దేవస్థానం, 09-30 శివమహాపురాణం - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీరామ రసవాహిని - సాటులూరి గోపాల కృష్ణమాచార్యులు.

భక్తి TV — **ఉదయం:** 06-00 శ్రీలలితాసహస్రం, 06-30 హనుమాన్‌చాలీసా, 07-00 అర్చన, 07-30 శ్రీకనకధారాస్తోత్రం, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 జ్యోతి స్వరూపా అయ్యప్ప, 09-00 సంపూర్ణ మహాభారతం, 11-00 ధర్మ సందేహాలు, **సాయంత్రం:** 4-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీకనకధారస్తోత్రం, 5-30 హనుమాన్‌చాలీసా, 6-00 శ్రీలలితాసహస్రం, 7-00 భక్తివిశేషాలు, 7-30 అమృతకలశం, 8-00 అయ్యప్ప పడిపూజ, 08-30 శ్రీమద్భగవద్గీత, 9-00 దుర్గాసప్తశతి, 9-30 మహాభారత పాత్రలు, 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తివిశేషాలు, 11-00 గోదామృతం.

ZEE తెలుగు — **ఉదయం:** 07-00 టెలీషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: సైనికుడు, 11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 రారండోయ్ వేడుకచేద్దాం, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 కళ్యాణ వైభోగం రిపీట్, **సాయంత్రం:** 04-00 బిగ్‌సెలబ్రిటి ఛాలెంజ్ ఇంటర్‌నేషనల్ రీరన్, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 ఎవరే నువ్వు మోహిని, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్),11-00 రారండోయ్ వేడుకచేద్దాం (రిపీట్).

maa — **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 అగ్నిసాక్షి (రిపీట్), 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం, 02-30 సినిమా: **అతడు**, **సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్ర బంధం, 10-00 నీలికలువలు, 10-30 దసర వచ్చిందయ్య (రిపీట్).

GEMINI — **ఉదయం:** 06-00 టెలీషాపింగ్, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం (రిపీట్), 08-30 సినిమా: పెళ్లిచేసుకుందాం, 11-30 నాగిని 2 (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 శిరిడి సాయి, 03-00 సినిమా: ఆర్య, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జైజై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 జూలకటక- డబుల్ డోస్, 10-30 సినిమా: నేనున్నాను.

HBO — **ఉదయం:** 06-00 మ్యూనిక్, 08-47 ది ఎకౌంటెంట్, 11-00 ట్రాన్స్‌ఫార్మర్స్: డార్క్ ఆఫ్ ది మూన్, **మధ్యాహ్నం:** 01-47 టవర్ ఆఫ్ డెత్, 03-25 బీతోవెన్, **సాయంత్రం:** 05-01 ఐరన్ మ్యాన్, **రాత్రి:** 07-12 ది టుక్సెడో.

రాగి పంటలో సస్యరక్షణ


అగ్గి తెగులు

ఈ సీజన్‌లో రైతులు సాగు చేసిన రాగి పంటను పురుగులు, తెగుళ్లు ఆశించి నష్టపరుస్తున్నాయి. నివారణకు ఊటుకూరు ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ ఎ.వీరయ్య, వి.శిల్పకళ సూచనలు.

గులాబి రంగు పురుగు: ఇది సజ్జ, కొర్ర పంటలను కూడా ఆశిస్తుంది. బాగా ఎదిగిన లార్వాలు లేత గులాబిరంగులో ఉంటాయి. లార్వాలు కాండాన్ని తొలిచి సొరంగాలు చేసి లోపలి భాగాలను తినడంతో మొవ్వు ఎండిపోతుంది. పంటను కంకి దశలో ఆశిస్తే అవి తెల్ల కంకులుగా మారుతాయి. లార్వా పురుగులు ఒక మొక్క నుంచి ఇంకొక మొక్కకు పాకి నష్టపరుస్తాయి. దీని నివారణకు, పురుగు ఆశించిన మొక్కలను గుర్తించి ఏరివేయాలి. అవసరాన్ని బట్టి ఒకటి, రెండు శాతం మొక్కల్లో పురుగు ఆశించినప్పుడు క్లోరోపైరిఫాస్ 2.5 మి.లీ, లీటరు నీటికి చొప్పునకలిపి పిచికారి చేయాలి.

అగ్గి తెగులు: ఈ తెగులు నారుమడిలోను, తరువాత నాటిన పంటను ఆశిస్తుంది. ఎదిగిన మొక్కల ఆకులు కణుపులు, వెన్నులపైన దారపు కండె ఆకారంలో మచ్చలు ఏర్పడతాయి. ఈ మచ్చల చుట్టూ ఎరుపు గోధుమరంగు అంచులు ఉంటాయి. కణుపులపై తెగులు ఆశిస్తే కణుపులు విరుగుతాయి. వెన్నుపై ఆశిస్తే గింజలు తాలుగా మారుతాయి. దీని నివారణకు పంట పొలాల్లో కలుపు మొక్కలు లేకుండా చూడాలి. ముందు జాగ్రత్త చర్యగా విత్తనశుద్ధి చేసి విత్తుకోవాలి. ఈ తెగులును తట్టుకునే రత్నగిరి, శ్రీచైతన్య, భారతి రకాలను ఎంపిక చేసుకోవాలి. మొక్కలపై అక్కడక్కడా మచ్చలు కనిపించినప్పుడు లీటరు నీటికి 1 గ్రాము కార్బెండిజిమ్ చొప్పున కలిపి పిచికారి చేయాలి. నత్రజని ఎరువులను సిఫారసుకు మించి వాడరాదు. నారు నాటే ముందు బ్లైటాక్స్ లేదా మాంకోజెబ్ 3 గ్రా., లీటరు నీటికి చొప్పున కలిపిన ద్రావణంలో నారును ముంచి శుద్ధి చేసి నాటడం ద్వారా పంటను మొదటి దశల్లో ఆశించే తెగుళ్ల నుంచి కాపాడుకోవచ్చు. వెదజల్లి విత్తే పద్ధతిలో .3 గ్రా. థైరమ్ లేదా కాప్టాన్ కిలో విత్తనానికి కలిపి విత్తనశుద్ధి చేయాలి.

– న్యూస్‌టుడే, ఒంటిమిట్ట

వ్యాధి సోకిన జీవాలకు చికిత్స



జీవాలకు వ్యాధి సోకినప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. లేకపోతే ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉంది. సన్న జీవాలకు వ్యాధిని తట్టుకునే శక్తి తక్కువ. అందుకే వ్యాధి సోకినట్లు అనుమానం వచ్చిన వెంటనే చికిత్స ప్రారంభించటం మంచిది. ఎంత త్వరగా చికిత్స ప్రారంభిస్తే అంత త్వరగా కోలుకునే అవకాశం ఉంటుంది.

★ వ్యాధి సోకిన జీవాలను మంద నుండి వేరుచేసి ప్రత్యేకంగా చికిత్స చేయాలి. మందతో పంపించటం వల్ల వ్యాధి తీవ్రత ఎక్కువవుతుంది. వ్యాధి ముదిరితే చికిత్స కష్టంగా మారుతుంది.
★ వ్యాధి సోకినప్పుడు యాంటిబయాటిక్ ఇంజక్షన్లు వైద్యుల సలహా ప్రకారం వాడాలి.
★ జ్వరం తగ్గటానికి పారాసిటమాల్ ఇంజక్షన్లు, నొప్పులు, వాపులు తగ్గటానికి తగిన మందులు వాడాలి.
★ నీరసం, ఆకలిలేమి తగ్గటానికి, మేత మేయటానికి బీ-కాంప్లెక్స్, లివర్‌కు సంబంధించిన ఇంజక్షన్లు వాడితే ప్రయోజనం ఉంటుంది.
★ డీహైడ్రేషన్ తగ్గటానికి డెక్ట్రోజ్ సెలైన్ రక్తనాళాల్లోకి ఎక్కించాలి.
★ నోటిపుండ్లను 1 శాతం పొటాషియం పర్మాంగనేటు ద్రావణంతో శుభ్రం చేసి, జింక్ ఆక్సైడ్ ఆయింట్‌మెంట్ పూయాలి. ముఖంపైన, కాళ్లపైన పుండ్లకు ఈగ, దోమలు వాలకుండా వేపనూనె వంటివి వాడాలి.
★ జీవాలు వ్యాధులకు గురయినప్పుడు మేత మేయక నీరసంతో చనిపోతుంటాయి. ఈ జీవాల సంరక్షణపై ప్రత్యేకదృష్టి సారించకపోతే ఇబ్బందులు తలెత్తుతాయి. రాగి, జొన్న జావ లేదా అరటిపళ్లు తినిపించాలి. అందులో చిటికెడు ఉప్పు, కొద్దిగా బెల్లం కలిపి ఇవ్వాలి. నమిలేందుకు వేపాకు లేత కొమ్మలు అందుబాటులో ఉంచాలి. విరేచనాలతో బాధపడుతూ, మరీ నీరసంగా ఉన్న జీవాలకు కొబ్బరి నీళ్లు తాగించాలి.
★ యాంటిబయాటిక్ మందుల్ని విచక్షణారహితంగా వాడకూడదు. ఈ మందుల వాడకం ప్రారంభిస్తే 3-5 రోజులపాటు వరుసగా వాడాలి. అలాకాకుండా మధ్యలో మందులు మార్చకూడదు.
★ పొటాషియం పర్మాంగనేటు ద్రావణాన్ని చిక్కగా తయారుచేసి వాడితేనే ప్రయోజనం ఉంటుందన్నది అపోహ మాత్రమే. ఎక్కువ మోతాదులో వాడితే దుష్ఫలితాలు ఉంటాయి.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే: కొన్నేళ్లుగా ఉద్యోగాల కోసం పోరాడుతున్న 1998 డీఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్థులకు ఉద్యోగాలు ఇచ్చేందుకు ముఖ్యమంత్రి శాసనమండలి సభ్యులతో కమిటీని ఏర్పాటు చేయడం శుభపరిణామమని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాగేశ్వర్రావు. మురళీధర్ అన్నారు. ఈ మేరకు మంగళవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్రపటానికి క్వాలిఫైడ్ నిరుద్యోగులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులరెడ్డికి వినతిపత్రం అందించారు. సుమారు 20 ఏళ్ల పోరాటానికి ముఖ్యమంతి చంద్రబాబు సానుకూలంగా స్పందించడం అభినందనీయమని ఈ విచారణ వేగవంతం చేసి తమకు న్యాయం చేయాలని కోరారు.

ఆర్థిక ఇబ్బందులతో రైతు ఆత్మహత్య


రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడిన రైతు

రామకృష్ణ నగర్ (కడప నేరవార్తలు), న్యూస్‌టుడే: ఆర్థిక ఇబ్బందులతో రైతు రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన వీఎన్.పల్లె మండలంలో చోటుచేసుకుంది. రైల్వే ఎస్సై రారాజు అందించిన మేరకు.. వీఎన్.పల్లె మండలం కదిరేపల్లె గ్రామానికి చెందిన చింతలపల్లి గంగిరెడ్డి (37)కి కొన్నేళ్ల క్రితం వివాహమైంది. భార్యా, ఇద్దరు పిల్లలున్నారు. ఇటీవల కాలంలో గంగిరెడ్డి 15 ఎకరాల్లో అరటి తోట సాగు చేశాడు. అరటి తోట సాగులో భాగంగా ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాడు. ఈ నేపథ్యంలో జీవితంపై విరక్తి చెందిన మంగళవారం జేఎంజే కళాశాల వద్ద ఉన్న రైల్వేట్రాక్‌పై ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

బూచుపల్లె (తొండూరు), న్యూస్‌టుడే: పంటలు పండించినా సరైన దిగుబడులు రాలేదని, అప్పులు తీరే మార్గం కన్పించడంలేదనే వ్యధతో బూచుపల్లెకు చెందిన సాంబశివుడు (38) అనే రైతు మంగళవారం ఆత్మహత్య చేసుకున్నారు. మండల పరిధిలోని బూచుపల్లె గ్రామానికి చెందిన సాంబశివుడు తనకున్న మూడు ఎకరాల భూమిలో పంటలు వేశారు. అయితే సరైన దిగుబడులు రాలేదు. అప్పులు తీరలేదు. దీంతో తీవ్ర కలతచెందిన ఆయన మధ్యాహ్నం వేళ.. ఇంట్లో ఎవరూ లేని సమయంలో సీలింగ్ పంకాకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. ఈయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. పెద్ద దిక్కును కోల్పోయి, కుటుంబ సభ్యులు కుమిలిపోతున్నారు.


ఆత్మహత్య చేసుకున్న సాంబశివుడు

కని 'పించను' లేదా?

- పండుటాకులపై కనికరం లేని అధికారులు
- పించన్ల కోసం తప్పని పడిగాపులు
- అందరిదీ ఒకదారి.. వారిది మరోదారి


ఈ ఎదురు చూపులు ఎన్నాళ్లో..

అశోక్‌నగర్ (కడప), న్యూస్‌టుడే: ఈ చిత్రం చూశారా.. ఈమె పేరు లక్ష్మీదేవి, మేకలదొడ్డిలో నివాసం. ఈమెకు ప్రతినెలా పాత మున్సిపల్ కార్యాలయ ఆవరణలోని నీటి పంపు కేంద్రంలో పింఛను అందిస్తారు. కానీ మూడు నెలలుగా ఆమె అనారోగ్యం పాలైంది. దీంతో పింఛను తీసుకోలేదు. కాస్త కుదుటపడ్డాక ఎలాగోలా వాకర్ సాయంతో పింఛను తీసుకునేందుకు ఒకటో తేదీ ఉదయాన్నే వచ్చింది. అందరూ వచ్చారు కానీ పింఛను ఇచ్చే సారు రాలేదు. సాయంత్రం వరకు వేచి చూసినా ఫలితం శూన్యం. మరుసటి రోజు రెండో తేదీ వచ్చింది. కానీ ఆ రోజు కూడా ఆయనగారు రాలేదు. అక్కడ పింఛన్లు పంపిణీ చేస్తున్న నలుగురు ఉద్యోగులను అడిగితే మాకెట్టా తెలుస్తుంది. ఆయన వచ్చినప్పుడే తీసుకోండంటూ ఉచిత సలహా ఇచ్చారు. ఇక చేసేది ఏమీ లేక అక్కడే ఉన్న అరుగుపై కూర్చుంది. రెండు రోజుల నుంచి వస్తున్నానయ్యా.. ఆరోగ్యం సరిగాలేకపోతే ఇన్నాళ్లు రాలేదు. ఇప్పుడు వచ్చా. కాసింత మందులు మాకులకు వస్తుందని కానీ రెండు రోజులుగా ఆయన రావడం లేదంటూ కన్నీటి పర్యంతమైంది. ఇది ఆమె ఒక్కరి సమస్యే కాదు. 23, 25, 26, 27 డివిజన్ల పరిధిలోని వృద్ధులు, వికలాంగులు, మానసిక వికలాంగుల సమస్య.

★ నగరంలోని పాత మున్సిపల్ కార్యాలయ ఆవరణలోని పంపుహౌస్ వద్ద సుమారు ఏడు డివిజన్లకు సంబంధించి వృద్ధులు, వికలాంగులు, మానసిక వికలాంగుల పింఛన్లు పంపిణీ చేస్తుండటం ఆనవాయితీగా వస్తోంది. అయితే నగర వ్యాప్తంగా పింఛన్ల పంపిణీలో అక్రమాలు జరిగాయని కలెక్టర్ బాబూరావు సుమారు 30 మంది ఉద్యోగులను సస్పెండ్ చేయగా మరో ముగ్గురు పొరుగు సేవల ఉద్యోగులను విధుల నుంచి తొలగించారు. ఈ నేపథ్యంలో నగరంలోని అన్ని డివిజన్లలో జనవరి ఒకటో తేదీ నుంచి పింఛన్ల పంపిణీ జరుగుతోంది. అయితే పాత మున్సిపల్ కార్యాలయంలో కూడా పింఛన్ల పంపిణీ జరుగుతుండగా మూడు డివిజన్లకు సంబంధించిన పింఛన్ల పంపిణీ గత రెండు రోజులుగా జరగడంలేదు. మిగిలిన నాలుగు డివిజన్ల పరిధిలోని పంపిణీ జరుగుతోంది. అయితే మిగిలిన వారు ఎందుకు రావడం లేదని వృద్ధులు సంబంధిత పింఛను పంపిణీ దారులను ప్రశ్నిస్తే గదురుకోవడం.. చీదరించుకోవడం మినహా సమాధానాలు చెప్పడంలేదు. దీంతో 23, 25, 27 డివిజన్లకు సంబంధించిన పంపిణీదారులు రాకపోవడంతో మానసిక వికలాంగులు, వృద్ధులు అక్కడే ఉన్న చెట్లకింద పడిగాపులు కాయాల్సి వస్తోంది. వాస్తవానికి ఆకులవీధిలోని కొంతప్రాంతం, మాసాపేట, పాలెం పాపయ్యవీధి, మేకలదొడ్డి, రాజారెడ్డివీధి, గౌస్‌నగర్ తదితర ప్రాంతాల నుంచి వృద్ధులు, వికలాంగులు, మానసిక వికలాంగులు వచ్చి పింఛన్లు తీసుకెళ్తుంటారు. అయితే ఇక్కడికి వచ్చి పింఛన్లు అందించాల్సిన కొంతమంది ఉద్యోగులు విధులకు డుమ్మాకొట్టడంతో వీరుపడుతున్న అగచాట్లు అంతా ఇంతా కాదు. నగరపాలక సంస్థ అధికారులు స్పందించి పింఛన్ల పంపిణీపై ఆరా తీయాల్సిన అవసరం ఉంది. లేకపోతే వృద్ధులు, వికలాంగులకు తిప్పలు తప్పవు.


పింఛను కోసం పడిగాపులు కాస్తున్న వృద్ధులు


రెండు రోజులుగా ఈ వికలాంగుడి కష్టాలు ఇన్నిన్నికావు

సమాధానం చెప్పే వారే లేరు


- ప్రమీల, మాసాపేట



రెండు రోజుల నుంచి తిరుగుతున్నాం. పట్టించుకునేవారు లేరు.. సమాధానం చెప్పే వారు లేరు. ఆటో ఖర్చులకు తోడు ఇంట్లో పని కూడా మానుకోవాల్సి వచ్చింది. అసలు మాకు ఎవరు పింఛను ఇస్తారో కూడా తెలియదు. అధికారులు ఎవరో ఒకర్ని ఏర్పాటు చేసి పింఛన్ల పంపిణీ చేయాలి.

ఒకటో తేదీ నుంచి పడిగాపులు

- ఖాసీం సాహెబ్, రాజారెడ్డివీధి



సోమవారం ఉదయం ఐదు గంటల నుంచి ఇక్కడే ఉన్నా.. ఎవ్వరూ రాలేదు. ఐదో తేదీ వరకు ఇస్తారని చెప్పారు. కానీ ఇప్పటికే రెండు రోజులు గడిచిపోయాయి. ఇక్కడ పంపిణీ చేసే ఉద్యోగులను అడిగితే మాకేం తెలుసు. మీరే కనుక్కోండంటూ సమాధానం చెబుతున్నారు. నేనంటే ఎలాగోలా వస్తా. ఈ మానసిక వికలాంగులు, వికలాంగుల పరిస్థితి ఏంటో నగరపాలక అధికారులే చెప్పాలి.

ముసలోళ్లపై కనికరం లేదాయే

- కరీముల్లా, 25వ డివిజన్



మా కళ్లెదుట అందరూ పింఛను తీసుకెళ్తున్నారు. మా ప్రాంతాలకు చెందిన ఉద్యోగి రావడం లేదు. దీంతో మాకు పింఛను అందలేదు. మా డివిజన్‌లో ఒక్కరికీ కూడా పింఛను ఇవ్వలేదు. ఏమైందో ఏమో తెలియదు కానీ వృద్ధులను మాత్రం ఆడుకుంటున్నారు. వాళ్లు వచ్చాక వేలిముద్రలు పడకపోతే మళ్లీ మళ్లీ రావాల్సి ఉంటుంది. అధికారులు అసలు పింఛన్ల పంపిణీ ఎలా జరుగుతున్నాయో చూస్తే బాగుంటుంది.

ఉపాధ్యాయుల భాగస్వామ్యం తగదు

శంకరాపురం (కడప విద్య), న్యూస్‌టుడే: ఉపాధ్యాయులను బోధనకు దూరం చేసే విధంగా జన్మభూమి కార్యక్రమంలో రోజువారీ ప్రణాళిక ఉపాధ్యాయులతో నిర్వహించడం తగదని ఫ్యాప్టో జిల్లా ఛైర్మన్ మల్లు రఘునాథరెడ్డి, సంయుక్త కార్యదర్శి విజయకుమార్ ప్రకటనలో పేర్కొన్నారు. ఉపాధ్యాయులను కేవలం బోధనకే పరిమితం చేయాలన్న విద్యాహక్కు చట్టాన్ని తుంగలో తొక్కుతూ జన్మభూమి సందర్భంగా ముఖ్యమంత్రి ప్రసంగాన్ని ప్రజలకు వినిపించడం, హాజరైన వారి వివరాలు నమోదు చేయడం, అర్జీలు తీసుకోవడం, ఉన్నతాధికారులకు ఎప్పటికప్పుడు నివేదికలు పంపడం వంటి కార్యక్రమాల వల్ల బోధన కుంటుపడుతుందని తెలిపారు. ప్రభుత్వం, అధికారులు జన్మభూమిలో ఉపాధ్యాయులను భాగస్వాములను చేయాలన్న నిర్ణయాన్ని మానుకుని ఇతర అధికారులతో ఆ కార్యక్రమాలు నిర్వహించుకోవాలని డిమాండ్ చేశారు.

180వ రోజుకు చేరుకున్న ఉక్కు దీక్షలు

బిల్టప్, (కడప) న్యూస్‌టుడే: కడపలో ఉక్కు పరిశ్రమ నిర్మించాలని డిమాండ్ చేస్తూ కోటిరెడ్డి కూడలిలో రాకపా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉక్కు దీక్షలు మంగళవారంతో 180వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలను రాయలసీమ మత్స్యకారుల సంఘం జిల్లా కార్యదర్శి చాపల సుబ్బరాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇన్ని రోజులుగా ఒక అంశంపై దీక్షలు చేస్తుంటే కలెక్టర్ స్పందించకపోవడం దారుణమని అన్నారు. రాజకీయ పార్టీల నాయకులు, ప్రభుత్వం ఈ అంశంపై ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. విభజన చట్టంలోని అంశాన్ని అమలు చేయడానికి ఏఏ అడ్డంకులు ఉన్నాయో ప్రజలకు తెలపాల్సిన బాధ్యత ప్రభుత్వాలకు ఉందన్నారు. కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయడం వల్ల ఆర్థికంగా, సామాజికంగా, ఉపాధి పరంగా, అభివృద్ధి సాధ్యమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం రాయలసీమ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో రాజు, తస్లీం, ఇరత రాకపా నాయకులు పాల్గొన్నారు.


దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న మత్స్యకారుల సంఘం నాయకులు సుబ్బరాయుడు

వృద్ధురాలి హత్య.. బంగారు ఆభరణాలు దోపిడీ

క్లూస్‌టీం, డాగ్ స్క్వాడ్‌లతో తనిఖీలు



ఇంట్లో మంచంపైన నిద్రిస్తు హత్యకు గురై మృతి చెందిన లక్ష్మమ్మ.. డాగ్‌స్క్వాడ్ బృందం తనిఖీలు నిర్వహిస్తున్న దృశ్యం

పడమటికోన (చిన్నమండెం), న్యూస్‌టుడే: మండలంలోని పడమటికోన గ్రామం తొగటపల్లెలో సోమవారం రాత్రి ఇంట్లోనే నిద్రిస్తున్న బోజనపు లక్ష్మమ్మ(70) హత్యకు గురైంది. ఈ సంఘటనలో లక్ష్మమ్మ ఒంటిపై ఉన్న బంగారు ఆభరణాలు దోపిడీకి గురయ్యాయి. రాత్రి 10 గంటల ప్రాంతంలో పక్క ఇంట్లో టీవీ చూసి వచ్చి పడుకొన్న లక్ష్మమ్మ మరుసటి రోజు ఉదయం 9 గంటల ప్రాంతంలో పక్కింటివారు వెళ్లి చూసే సరికి మంచంపై విగతజీవిగా పడిఉంది. దీంతో వారు వెంటనే కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. గ్రామస్థులు, పోలీసుల కథనం మేరకు.. బోజనపు లక్ష్మమ్మకు ఐదుగురు కొడుకులు, ఇద్దరు కుమార్తెలు. అందరికి పెళ్లిళ్లు అయిపోయాయి. జీవనోపాధి కోసం తిరుపతి, బెంగళూరు, రాయచోటి తదితర ప్రాంతాల్లో స్థిరపడ్డారు. లక్ష్మమ్మ భర్త నారాయణ ఏడేళ్ల కిందట మృతి చెందగా ఈమె ఒక్కటే ఉంటోంది. తమకున్న పొలాలను చూసుకుంటూ అప్పుడప్పుడు కొడుకులు, కూతుళ్ల దగ్గరకు వెళ్లి వస్తుండేది. ఈ తరుణంలో గత నెలలో తిరుపతిలో కుమారుడి దగ్గరున్న లక్ష్మమ్మ నాలుగు రోజుల కిందటే స్వగ్రామానికి వచ్చినట్లు కుటుంబసభ్యులు చెబుతున్నారు. సోమవారం రాత్రి పక్కింట్లో టీవీ చూస్తూ 10 గంటల సమయంలో తనకు నిద్ర వస్తోందని చెప్పి ఇంట్లో పడుకుంది. మంగళవారం ఉదయం 9 గంటల ప్రాంతంలో ఎదురింట్లో ఉండే వారు వెళ్లి చూసే సరికి మంచంపై చనిపోయి ఉంది. గుర్తు తెలియని దొంగలు వచ్చి లక్ష్మమ్మను హత్య చేసి ఉంటారని భావిస్తున్నారు. మృతురాలి మెడలోని బంగారు గొలుసు, చెవి కమ్మలు దోపిడీ చేశారు. చెవులకు, గొంతు దగ్గర రక్తపు మరకలు ఉన్నాయి. మెడకు ఉరి వేసి చంపి ఉంటారని అనుకుంటున్నారు. ఇంట్లో కూడా వెతికారని అంటున్నారు. ఎక్కడైనా నగదు పెట్టి ఉన్నా దోచుకెళ్లి ఉండవచ్చు. సమాచారం అందుకొన్న హెడ్‌కానిస్టేబుళ్లు ప్రసాద్, మస్తానయ్యలు మృతదేహాన్ని పరిశీలించారు. ఉన్నతాధికారులకు సమాచారమిచ్చి క్లూస్‌టీం రప్పించి వేలిముద్రలు సేకరించారు. డాగ్‌స్క్వాడ్ రప్పించడంతో మృతదేహం దగ్గర నుంచి వెనుక ద్వారం గుండా వెనుక పొలాల్లో ఉండే చెట్ల దగ్గర ఆగినట్లు చెబుతున్నారు. రాయచోటి గ్రామీణ సీఐ నరసింహరాజు మృతదేహాన్ని పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో విచారణ చేస్తున్నామన్నారు.

గ్రామంలో భయాందోళనలు

తొగటపల్లె గ్రామంలో ఉన్న వారంతా చేనేత కుటుంబాలు. వీరిలో చాలా మంది బతుకుదెరువు కోసం మదనపల్లె, బెంగళూరు తదితర ప్రాంతాల్లో ఉండిపోయారు. కొన్ని కుటుంబాలు మాత్రమే ఇక్కడ పూర్తి స్థాయిలో ఉన్నాయి. చాలా కుటుంబాల్లో వృద్ధులు మాత్రమే ఇళ్ల దగ్గర ఉన్నారు. ఈ హత్య జరగడంతో ఇళ్ల దగ్గరున్న వృద్ధులు, గ్రామస్థులు భయాందోళన చెందుతున్నారు.

BANK EXAMS

GENERAL AWARENESS

ప్రతిభ

Present CEO of NCDEX is ...?

Writer: Veeraswamy. A, Subject Expert



1. PCA framework initiated by RBI to monitor certain performance indicators of the banks. In this context, PCA stands for ....
   1) Prompt Corrective Action
   2) Punitive Corrective Action
   3) Punish Corrective Action
   4) Punctual Corrective Action
   5) Preference Coercive Action
2. Prompt Corrective Action is triggered by RBI when banks breach certain regulatory requirements like CRAR , ROA and NPA. In this context, CRAR, ROA and NPA stand for ....
   1) Capital to Risk (Weighted) Assets Ratio, Return On Assets and Non-Performing Assets
   2) Capital to Risk (Weighted) Assets Ratio, Rotation On Assets and Non-Performing Assets
   3) Capital to Risk (Weighted) Assets Ratio, Return On Assets and Notable-Performing Assets
   4) Capital to Random (Weighted) Assets Ratio, Return On Assets and Non-Performing Assets
   5) Capital to Risk (Weighted) Assets Ratio, Ruin Of Assets and Non-Performing Assets
3. On 20th December 2017, RBI puts Bank of India under Prompt Corrective Action. Who is the present MD & CEO of Bank of India?
   1) Rajanish Kumar
   2) Usha Ananthasubramanian
   3) Aditya Puri 4) M.K.Sharma
   5) Dinabandhu Mohapatra
4. The Non-Executive Chairman of Bank of India is ....
   1) Ravi Venkatesan 2) Ashwani Kumar
   3) T.C. Venkat Subramanian
   4) T C A Ranganathan 5) G. Padmanabhan
5. Which among the following bank so far not cover under Prompt Corrective Action by 20th December 2017?
   1) IDBI 2) UCO bank
   3) State Bank of India 4) Dena Bank
   5) Central Bank of India
6. On 22 December 2017, Loksabha was informed by Shiv Pratap Shukla that 'the amount lost on account of frauds during 2016-17 was Rs 16,789 crore' in banks and select financial institutions. In this context, who is Shiv Pratap Shukla?
   1) Chairman , SEBI
   2) Chairman,Economic Advisory Council to the Prime Minister
   3) Finance Secretary
   4) Deputy Governor, RBI
   5) Union Minister of State for Finance
7. By the end of September 2017, as government informed Loksabha, the Gross Non-performing Assets (NPAs) of banks crossed ....
   1) Rs 6.50 lakh crore 2) Rs 8.50 lakh crore
   3) Rs 9.50 lakh crore 4) Rs 5.50 lakh crore
   5) Rs 10.50 lakh crore
8. HDFC Bank's Artificial Intelligence (AI) - based chatbot is ....
   1) Inka 2) Laxmi100 3) Eva
   4) Trail 5) GoogBot
9. Shashi Arora stepped down as the CEO and Managing Director of .... after controversy over Aadhaar e-KYC
   1) India Post Payment Bank
   2) Vodafone M-Pesa 3) FINO PayTech
   4) Airtel Payments Bank
   5) Paytm Payment Bank
10. CCEA (Cabinet Committee on Economic Affairs) SCBTS scheme of Rs.1300 crore for Capacity Building in ....
    1) Leather Sector
    2) Information Technology
    3) Textile Sector 4) Jute Industry
    5) Coal Sector
11. Cabinet Committee of Economic Affairs (CCEA) headed by ....
    1) Finance Minister 2) Governor, RBI
    3) Prime minister of India
    4) Minister of State for Finance
    5) Minister of Corporate Affairs
12. SEBI raised the investment limit for FPIs in Central Government securities. The term FPI stands for ....
    1) First Portfolio Investors
    2) Front Portfolio Investors
    3) Foreign Position Investors
    4) Foreign Portfolio Investors
    5) Folio Portfolio Investors
13. World Bank committed $125 million loan to India for the STRIVE scheme. STRIVE stands for ....
    1) Skills Suggestion for Industrial Value Enhancement
    2) Skills Strengthening for Industrial Vote Enhancement
    3) Skills Strengthening for Industrial Value Enhancement
    4) Skills Strengthening for Initiation Value Enhancement
    5) Skills Store for Industrial Value Enhancement
14. Which Bank announced signing MOU with Sahaj e-Village for extending its banking service in remote areas through Business Correspondent Agent (BC) model?
    1) Karnataka Bank
    2) Kotak Mahindra Bank
    3) AU Small Finance Bank
    4) Bank of Baroda
    5) Equitas Small Finance Bank
15. RBI imposed a penalty of Rs. 5 crore on .... for non-compliance with its directions on 'Cheque Purchase or Discounting, Bill Discounting, and KYC' norms on 12th December 2017?
    1) SBI 2) Union Bank of India
    3) Syndicate Bank 4) Bank of India
    5) Kotak Mahindra Bank
16. HDFC Realty and HDFC Developers acquired by .... for Rs.357 crore
    1) UBER 2) Paytm 3) Quikr
    4) OLA 5) Amazon
17. Finance Minister on 7 December 2017 said that FDRI Bill protects the rights of depositors of the banks. In this context, FRDI Bill stands for ....
    1) Financial Resolution and Deposit Insurance Bill
    2) Financial Revolution and Deposit Insurance Bill
    3) Financial Resolution and Deposit Investigation Bill
    4) Fund Resolution and Deposit Insurance Bill
    5) Financial Reduction and Deposit Insurance Bill
18. Bhavantar Bhugtan Yojana (Price deficit financing scheme) launched by which state?
    1) Uttar Pradesh 2) Madhya Pradesh
    3) Bihar 4) Arunachal Pradesh 5) Goa
19. In Bhavantar Bhugtan Yojana, Madhya Pradesh Government would pay the farmers the difference between modal rate (the average prices in major mandis) and the MSP for the kharif crops if the latter prices could not be fetched by them. In this context, MSP stands for ....
    1) Minimum Slow Price
    2) Model Support Price
    3) Minimum Standard Price
    4) Minimum Support Price
    5) Maximum Support Price
20. National Investment and Infrastructure Fund (NIIF) inks pact worth .... with Abu Dhabi Investment Authority
    1) $2 billion 2) $1.5 billion 3) $3 billion
    4) $1 billion 5) $1 million
21. NIIF is a fund created by the Government of India for enhancing infrastructure financing in the country. Present CEO of NIIF is.......?
    1) Rajiv Dhar 2) Srinivas Jain
    3) Subramanayam Amara 4) Sujoy Bose
    5) Saurabh Jain
22. USA central bank raised the bench mark interest rate to 1.25 % - 1.5 % recently. Present chair person of the US Federal Reserve is.......
    1) Janet Yellen 2) Jim-Yong-Kim
    3) Christine Lagarde 4) Suma Chakrabarti
    5) Werner Hoyer
23. The deadline for linking Aadhaar with financial investments/ instruments extended till ....
    1) March 1, 2018 2) January 31, 2018
    3) December 31, 2018 4) April 30, 2018
    5) March 31, 2018
24. Which among the following became the first-ever broking arm of a bank to take membership of a commodity exchange by registering itself with NCDEX on 4 December 2017?
    1) HDFC Securities
    2) Kotak Mahindra Securities
    3) Axis Securities 4) ICICI Securities
    5) SBI Securities
25. National Commodity & Derivatives Exchange Limited (NCDEX) is an online multi commodity exchange. It was incorporated in ....
    1) 2000 2) 1999 3) 2010 4) 2003 5) 2012
26. Where is the headquarters of NCDEX?
    1) Delhi 2) Pune 3) Mumbai
    4) Kolkata 5) Hyderabad
27. Present CEO of NCDEX is ....
    1) Samir Shah 2) Sujay Bose
    3) T.S.Vijayan 4) Santosh Kumar Gangwar
    5) Arun Jaitley
28. Punch line of NCDEX is ....
    1) Pragati Ka Solid Exchange
    2) Experience The New
    3) The edge is Efficiency
    4) Stock of the Nation
    5) Reap The Opportunity
29. Government of India engaged which bank to enable online payments at 470 mandis integrated with national portal of electronic National Agriculture Market (e-NAM)?
    1) HDFC bank 2) ICICI bank
    3) United bank of India 4) Yes bank
    5) Bank of Baroda
30. World Bank and .... releases the Financial Sector Assessment (FSA) and Financial System Stability Assessment (FSSA) respectively.
    1) AIIB 2) ADB 3) IMF
    4) NDB 5) US Federal Bank
31. Union government on 30 October 2017 set up Alternative Mechanism panel, to consider and oversee mergers among the country's 21 state-run banks. The panel headed by ....
    1) Arun Jaitley 2) Urjith Patel
    3) P. Radhakrishnan 4) Shiv Pratap Shukla
    5) Rajiv Shukla
32. Which committee in 1991 recommended that the actual numbers of public sector banks need to be reduced?
    1) Y.V.Reddy 2) Raja Challiah
    3) M. Narasimham 4) Bimal Jalan
    5) Manmohan Singh
33. In 2014, which committee suggested that government either merge or privatize state-owned banks?
    1) Chidambaram 2) Rangarajan
    3) Usha Thorat 4) P.J.Nayak
    5) Syamala Gopinath
34. Which Bank merged with Kotak Mahindra Bank in 2014?
    1) ICICI Bank 2) Axis Bank
    3) ING Vysya 4) Indus Ind Bank
    5) Karnataka Bank Limited
35. In 2010, which Associate of SBI merged with SBI?
    1) State Bank of Hyderabad
    2) State Bank of Mysore
    3) State Bank of Patiala
    4) State Bank of Indore
    5) State Bank of Bikaner and Jaipur
36. State Bank of Saurashtra merged with which bank in 2008?
    1) Bank of Baroda 2) Bank of Saurashtra
    3) ICICI Bank 4) SBI
    5) Union Bank of India
37. RBI has discretionary powers to approve the voluntary amalgamation of two banking companies under the provisions of .... of the Banking Regulation Act, 1949.
    1) Section 32A 2) Section 14A
    3) Section 44A 4) Section 34A
    5) Section 4A

★ Bank of Madhura Limited merged with .... **A: 2**
1) HDFC bank 2) ICICI
3) Andhra Bank 4) Bank of Baroda 5) Axis Bank

★ Which Bank merged with Oriental Bank of Commerce in 2004? **A: 3**
1) Bank of Calcutta 2) Bank of Rajasthan
3) Global Trust Bank Limited 4) Bank of Upper Shimla
5) Bank of Maharashtra

Answers

1-1	11-3	21-4	31-1
2-1	12-4	22-1	32-3
3-5	13-3	23-5	33-4
4-5	14-3	24-3	34-3
5-3	15-3	25-4	35-4
6-5	16-3	26-3	36-4
7-2	17-1	27-1	37-3
8-3	18-2	28-1	
9-4	19-4	29-2	
10-3	20-4	30-3	

ఏపీ టెట్

ENGLISH METHODOLOGY

ప్రతిభ

Teaching is a continuous process. In the process of teaching and learning careful selection of a method or approach is significant. A good teacher always in search of a good method or approach for his/her successful teaching. In fact the selection of a right method or approach paves the way for efficient learning.

Oral fluency is the hall mark of...?

METHODS OF TEACHING ENGLISH APPROACHES, METHODS AND TECHNIQUES

'A language teaching method is a single set of procedures which teachers are to follow in the class room. Methods are usually based on a set of beliefs about the nature of language and learning.'

- DAVID NUNAN (2003)

There are variety of terms which are sometimes used interchangeably in the same sense. Method, approach and technique are the terms that have created a lot of confusion in the minds of teachers of language. It is worthwhile to define these terms before the discussion of different methods, approaches and techniques can be taken up.



Writer:
Sk. Rahamatulla
Subject Expert

METHOD

1. An overall procedure for an orderly presentation of language material.
2. Concerned with 'How to teach'?
3. Involves selection, grading, presentation and repetition of instructional material.
   Eg: GT Method, Direct Method, Bilingual Method.

APPROACH

1. Refers to the nature of language.
2. It is axiomatic
3. Needs no support to justify its effectiveness.
4. States a point of view or philosophy or an assumption.

Eg: Structural Approach, Communicative Approach

TECHNIQUE

1. Refers to a class room device, a trick or strategy to achieve the objective of teaching.
2. It is implementational.
   Eg: Using flash cards, Using substitution tables, Language games etc

METHODS OF TEACHING ENGLISH

GT- METHOD

★ This method was mainly advocated by the German scholars Johann Seidenstucker, Karl Plotz, HS OllenDorf and Johann Meidienger
★ Grammar is believed to be the starting point of instruction

Characteristic features:

★ Also known as Classical method/ Prussian method (USA).
★ Foreign phraseology can be learnt through translation.
★ Word-for word translation is the focus.
★ Vocabulary is taught through bilingual list.
★ Grammar is taught deductively (Rules first-Examples next).
★ Structures of English are learnt by comparing and contrasting with that of mother tongue.
★ Priority is given to accuracy and completeness of sentences.

Advantages:

★ Establishes a bond between foreign phraseology (new ideas) and mother tongue (old ideas). Proceeds from known to unknown.
★ Not required by the teacher to use sophisticated or extensive A.V.Aids.
★ Rapid expansion of vocabulary is possible.

Limitations:

✪ Literal translation (word for word translation) ruins the sense and sometimes becomes ridiculous.
✪ Natural order of language learning (LSRW) is not followed. The teacher takes up reading first followed by writing.
✪ No scope for the students to learn English quickly, the mother tongue influence becomes the hurdle.
✪ Oral practice is neglected.

DIRECT METHOD

'A language could best be taught By using it actively in the class room' -Franke

Characteristic features:

★ Establishes a direct bond between word, idea and experience.
★ Translation in every form is banished from the class room.
★ Attaing oral fluency (speech training) is the prime focus.
★ Vocabulary is taught by means of objects/ natural context.
★ Grammar is taught inductively (Examples first Rules-next)
★ Unit of teaching is a sentence.
★ Extensive use of AV aids.

Advantages:

★ Makes the pupils think in English.
★ Cramming of words is discouraged (memorisation).
★ An English atmosphere is created in the class room.

Limitations:

✪ Concentrates on oral aspect of language learning and ignores reading and writing.
✪ Laborious method as it needs lot of preparation by the teacher.
✪ Complete banishment of use of M.T is not possible.
✪ According to Thomson & Wyatt we cannot forbid the child to think in his mother tongue.
✪ Expensive method as it needs lot of AV Aids.

Bilingual method

★ Invented by Professor C.J. Dodson of Wales University.
★ Mother tongue is used to activate the target language by the teacher.
★ A mid way approach between GT- Method and Direct Method.

Characteristic Features:

★ Mother tongue equivalents of English words are told to the class.
★ Rules of grammar are not taught separately.
★ Word for word translation is not done by the teacher. When the meaning of a word is difficult to explain it is translated into mother tongue.
★ The use of mother tongue is made only at the initial stages. This practice is dropped as soon as students develop sufficient vocabulary of foreign language.
★ Sentence is the unit of teaching.

Advantages:

★ Less expensive than direct method.
★ Not necessary to use costly aids.
★ Easy for the language teacher to deal with a heterogeneous class.

Limitations:

✪ Careless handling of this method would end up as GT method.
✪ May be suitable for adult learners.
✪ Students are likely to develop an undesirable habit of language mix ups that may last long.

Dr. West's New Method

'Learning to read a language is by far The shortest road to speak and write it.'

- Dr.West

★ This method is also known as Reading method or Text Book method.
★ Dr. M.P.West, the former Director of Education and Principal of Training College in Bengal in Pre Independent India was the propounder of this method.
★ Dr.West says 'the bilingual child does not so much need to speak his second language (English) but rather to read it.'

Characteristic features:

★ A revolt against Direct method.
★ As there are more chances of hearing in correct English for the Indian students, this method therefore envisages emphasis on 'Reading skills'.
★ It gives due importance to Text Books and Readers.
★ Permits the use of mother tongue wherever necessary.
★ Dr.West laid emphasis on silent Reading.

Advantages:

★ Reading helps to make the writing easy.
★ It helps to increase the vocabulary of the students.
★ This method is economical in terms of time and money.

Limitations:

✪ Dr.West's notion that ability to read should be developed before developing the ability to speak does not seem sound because reading has some inner speech in it.
✪ Emphasis on reading rather than speech is against the Psychological principle that we always learn a new language by first speaking it.

TOTAL PHYSICAL RESPONSE

★ Total Physical Response is established by James Asher, an experimental Psychologist.
★ Listening comprehension plays a vital role in language learning.

Characteristic features:

★ Learners learn by doing things.
★ Imperative drills (command) make the learners to acquire the language.
★ This method believes in the fact that children develop Listening competence before they gain speech and expression.
★ This method believes in the Psychological principle advocated by Jean Piaget who holds that child acquires language through motor movement.
★ Grammar is taught inductively.

Advantages:

★ Practice in the target language makes young children speak. Adhering to instructions (following commands) paves the way to acquire the target language.
★ Learning is made permanent as it is experienced.
★ It is more enjoyable and less stressful.

Limitations:

✪ The whole of language cannot be taught through commands.
✪ It is difficult to teach Reading and writing skills through TPR.

MODEL QUESTIONS

1. Oral fluency is the hall mark of ....
1) GT method 2) Direct method
3) Bilingual method 4) Dr.West's method

2. 'Imperative drills in the class room'- is the chief tenet of ....
1) Direct method 2) Reading method
3) Prussian method 4) TPR

3. The learners cannot be confident in speech in the target language when the teacher seeks to adopt ....
1) GT method 2) Direct method
3) TPR 4) Bilingual method

4. To make students speak and write fluently and accurately in the target language is the basic idea of ....
1) Bilingual method 2) Direct method
3) GT method 4) Reading method

5. A reaction to GT method is ....
1) TPR 2) Bilingual method
3) Prussian method 4) Direct method

6. 'Learning to read a language is by far the shortest road to speak and write' applies to ....
1) Dr.West's New method 2) TPR
3) Direct method 4) GT method

7. The restricted use of M.T by the teacher is the principle of ....
1) GT method 2) Prussian method
3) Bilingual method 4) Reading method

8. Use of bilingual lists to teach vocabulary prevails in ....
1) Reform method
2) Prussian method
3) Text Book Method
4) Total Physical method

Answers

1-2 2-4 3-1 4-2 5-4 6-1 7-3 8-2

భావి సైనికుడవ్వాలంటే బస్సు టాపెక్కాల్సిందే

చెన్నూరు బస్టాండు, (కడప నేరవార్తలు), న్యూస్‌టుడే: కడప మున్సిపల్ మైదానంలో బుధవారం నుంచి వారం రోజుల పాటు ఆర్మీ ర్యాలీ జాతరగా మారనుంది. కొన్ని వేల మంది అభ్యర్థులు జిల్లాకు రానున్నారు. రాయలసీమ జిల్లాలతో పాటు నెల్లూరు, ప్రకాశం, గుంటూరు జిల్లాలకు చెందిన యువత ఈ ర్యాలీలో పాల్గొనేందుకు వస్తున్నారు. ఈ నేపథ్యంలో ఒక రోజు ముందే యువత కడపకు చేరుకున్నారు. అందులో భాగంగా ప్రకాశం, మార్కాపురం, గిద్దలూరు ప్రాంతాల నుంచి సుమారు 70 మంది యువత ఒకే బస్సులో మంగళవారం కడప పాత బస్టాండుకు చేరుకున్నారు. బస్సులో స్థలం సరిపడక పోవడంతో అంత దూరం నుంచి బస్సుటాప్‌పై కూర్చుని యువత కడపకు వచ్చారు. బస్సు టాప్ ప్రయాణం ఎంత ప్రమాదకరమో అందరికీ తెలిసిందే. ఆర్టీసీ వారు బస్సుటాపు ప్రయాణాన్ని నిషేధించారు. ఎంత మంది ఉన్నప్పటికీ బస్సులోపలే ప్రయాణించాలి. ప్రభుత్వ కొలువు కోసం నేటి యువత ఎంత పోటీ పడుతున్నారో అర్థమవుతోంది. పైగా నిరుద్యోగ సమస్య తాండవిస్తోంది. పైగా కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి ఉద్యోగం కావడంతో, జీవిత కాలం పాటు అన్ని రకాల వసతులుంటాయి. కావున యువత ఎక్కువ మంది పోటీ పడుతుంటారు. పైగా దేశ సేవ చేయాలనే లక్ష్యంతో ఉన్న వారు కూడా ఎక్కువగా ఆర్మీ ఉద్యోగానికి వస్తుంటారు. అన్నింటి కంటే ముఖ్యంగా ఆర్మీ ఉద్యోగాల్లో ఎక్కువగా ప్రకాశం జిల్లాకు చెందిన వారే ఎంపికవుతుంటారు.





బస్సు టాపుపై నుంచి కిందకు దిగి వస్తున్న అభ్యర్థులు... మైదానాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

పోలీసు బందోబస్తు : కడప మున్సిపల్ మైదానంలో బుధవారం నుంచి ప్రారంభం కానున్న ఆర్మీ ఎంపికల ప్రక్రియకు సంబంధించి బందోబస్తును మంగళవారం అర్బన్ సీఐ భాస్కర్‌రెడ్డి, ఎస్సైలు అమర్‌నాథ్‌రెడ్డి, రుషేంద్రబాబు, రాజరాజేశ్వరరెడ్డిలు పరిశీలించారు. మైదానం చుట్టూ పరిసర ప్రాంతాలను చూశారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. సుమారు వంద మంది పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని అర్బన్ సీఐ చెప్పారు.

అర్ధరాత్రి నుంచి సైనిక నియామక ర్యాలీ..

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: సైనిక నియామక ర్యాలీ మంగళవారం అర్ధరాత్రి నుంచే ప్రారంభంకానున్నాయి. సోల్జర్ టెక్నికల్, సోల్జర్ జనరల్ డ్యూటీ, సోల్జర్ ట్రేడ్స్‌మెన్ ఉద్యోగాలకు సంబంధించి ఈ ఎంపికలను చేపట్టనున్నారు. చెన్నై జోనల్ రిక్రూట్‌మెంట్ ఆఫీస్, గుంటూరు ఆర్మీ రిక్రూట్‌మెంట్ ఆఫీస్ వారి ఆధ్వర్యంలో ఈ సైనిక నియామక ర్యాలీ జరగనుంది. రాత్రి 12 గంటల నుంచే ఎంపికలు ప్రారంభం కానున్నాయి. కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు, నెల్లూరు, గుంటూరు, ప్రకాశం జిల్లాలకు చెందిన అభ్యర్థులు పోటీపడనున్నారు. వీరికి ఫిజికల్ ఫిట్‌నెస్ పరీక్షలను నిర్వహించనున్నారు. అభ్యర్థులకు ఇబ్బందులు లేకుండా మౌలిక వసతులు ఏర్పాటు చేశామని అధికారులు చెబుతున్నారు. అయితే రాత్రి వేళల్లో ఎంపికలు నిర్వహించడం.. అదీనూ అర్ధరాత్రి నుంచి ఎంపికలు ప్రారంభం కానుండడంతో చలికాలంలో అభ్యర్థులకు ఇబ్బందులు తప్పవనే వాదనలు వినవస్తున్నాయి. ఇదిలా ఉంటే ఒక్కో జిల్లా నుంచి 4 వేల నుంచి 5 వేల మంది అభ్యర్థులు రావచ్చునేది అధికారుల అంచనా. ఈ నెల 3 నుంచి 9వ తేదీ వరకు ఆర్మీ ఎంపికలు జరగనున్న నేపథ్యంలో మొత్తం మీద 30 వేల మందికి పైగా అభ్యర్థులు ఆర్మీ రిక్రూట్‌ర్యాలీలో పాల్గొంటారని అధికారులు చెబుతున్నారు. చెన్నై, గుంటూరుకు చెందిన ఆర్మీ అధికారులు సుమారు 100 మంది ఈ ఎంపికలకు సంబంధించి కడపకు విచ్చేశారు. రాత్రి 12 గంటల నుంచి అభ్యర్థులకు సంబంధించి ఎత్తు, బరువు, ఛాతి తదితర పరీక్షలను నిర్వహించనున్నారు. అలాగే బుధవారం తెల్లవారుజామున 4 గంటల నుంచి అభ్యర్థులకు సంబంధించి పరుగు పందెంను నిర్వహించనున్నారు. మంగళవారం సాయంత్రం ఆర్మీ అధికారులు జిల్లా అధికారులతో కడప మున్సిపల్ స్టేడియంలో సమావేశం అయ్యి ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీలో అభ్యర్థులు ఇబ్బందులు పడకుండా తగిన ఏర్పాట్లు చేయాలని కోరారు. జెసీ-2 శివారెడ్డి, స్టెప్ సీఈవో మమత, సీఐ భాస్కర్‌రెడ్డి ఈ సమావేశానికి హాజరయ్యారు. ఎంపికలు రాత్రి వేళల్లో జరగనున్న నేపథ్యంలో నిరంతర విద్యుత్తు ఉండాలని.. అభ్యర్థులకు ఇబ్బందులు లేకుండా తాగు నీరు, మరుగుదొడ్లు తదితరాలను ఉండాలని.. ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీలో ఎక్కువ మంది అభ్యర్థులు రావడంతో తొక్కిసలాటలు జరగకుండా పోలీసు వ్యవస్థ పనిచేయాలని ఆర్మీ అధికారులు సూచించారు.



బద్వేలు

ఎన్‌జీవో అధ్యక్షుడిగా వేంకటేశ్వర్లు



సాధు వేంకటేశ్వర్లు

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే: బద్వేలు ఎన్‌జీవో అధ్యక్షుడిగా పోరుమామిళ్ల పట్టణానికి చెందిన సాధు వేంకటేశ్వర్లును జిల్లా ఎన్‌జీవో అధ్యక్షుడు శివారెడ్డి ఎంపిక చేశారు. కడపలో నిర్వహించిన కార్యక్రమంలో ఈ ఎంపిక చేపట్టారు. తనపై నమ్మకంతో ఎంపిక చేసినందుకు జిల్లా ఎన్‌జీవో అధ్యక్షుడు శివారెడ్డి, బద్వేలు తాలూకా నాయకులు సాంబశివారెడ్డికి నూతనంగా ఎంపికైన సాధు వేంకటేశ్వర్లు కృతజ్ఞతలు తెలిపారు.

కొత్త బియ్యం పత్రాలకు అనుమతి

కలసపాడు: మండలంలో 100 కొత్త బియ్యం పత్రాలకు అనుమతులు వచ్చాయని ఉప తహసీల్దారు నాగవాహిణి తెలిపారు. ఈమేరకు నోడల్ అధికారి బి.మైథిలి ఉత్తర్వులు జారీ చేశారన్నారు. అర్హులైన చెంచులు, యానాదులు, సంచార జీవనం చేసేవారు అర్హులన్నారు. వీరు కుటుంబసభ్యుల చిత్రం, ఆధార్, ఎన్నికల గుర్తింపు లేదా విద్యుత్తుబిల్లు నకళ్లతో దరఖాస్తు చేసుకుంటే కొత్తబియ్యం పత్రాలు అందే అవకాశం ఉందని చెప్పారు.

సంక్రాంతికి 41,852 కిట్లు

బద్వేలు, న్యూస్‌టుడే: బద్వేలు పౌరసరఫరాల శాఖ గిడ్డంగి పరిధిలోని నాలుగు మండలాలకు సంక్రాంతి పండుగను పురస్కరించుకుని 41,852 చంద్రన్న కానుకల కిట్లు వచ్చాయి. మంగళవారం నుంచి చౌకదుకాణాల్లో వీటిని ఉచితంగా అందేజేస్తున్నారు. కందిపప్పు, శనగపప్పు, బెల్లం, గోధుమపిండి, పామోలిన్, నెయ్యి వస్తువులను కార్డుదారులకు చౌకదకాణం డీలర్లు కిట్లను అందజేస్తున్నారు. బద్వేలు మండలం 14,345, గోపవరం 14301, బ్రహ్మంగారిమఠం 10,577, బి కోడూరు మండలానికి 2629 సంక్రాంతి కానుక కిట్లు వచ్చాయి. ఆయా చౌకదకాణాలకు కార్డుదారులు వెళ్లి తీసుకోవాలని తహసీల్దారు మాధవ కృష్ణారెడ్డి తెలిపారు.

బి.కోడూరు.. అభివృద్ధికి దూరం

- పేరుకే మండల కేంద్రం
- సమస్యలతో సతమతం



ఈ చిత్రంలో కనిపిస్తున్నది బి.కోడూరు పంచాయతీలోని గుంతపల్లె వీధిరోడ్డు. ఇక్కడ అపరిశుభ్రత తాండవిస్తోంది. గ్రామంలో ఇది ప్రధాన రహదారి. సిమెంట్ రోడ్డు లేకపోవడంతో స్థానికులకు ఇబ్బందులు తప్పటంలేద.

ఈ చిత్రంలో కనిపిస్తున్నది మండల కేంద్రమైన బి.కోడూరులోని అంగన్వాడీ కేంద్రం భవనం. ఈ భవనాన్ని రూ.10 లక్షలతో నూతనంగా నిర్మించారు. గ్రామానికి దూరంగా ఉండటంతో చిన్నపిల్లలను తల్లిదండ్రులు ఈ కేంద్రానికి పంపించటానికి ఆసక్తి చూపటంలేదు.





ఈ చిత్రంలో కనిపిస్తున్నది బి.కోడూరు పంచాయతీలోని మరాటిపల్లె నుంచి బి.కోడూరు రహదారి. ఈదారికి ఇరువైపులా దట్టంగా తుమ్మచెట్లు మొలచి ఉన్నాయి. మట్టి రోడ్డు అవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు.

బి.కోడూరు (బద్వేలు గ్రామీణ), న్యూస్‌టుడే: జిల్లాలో బద్వేలు నియోజకవర్గం అన్ని విభాగాల్లోనూ వెనుకబడి ఉంది. ఇందులోనూ ఈ నియోజకవర్గంలో బి.కోడూరు మండలం మరింత అధ్వానంగా ఉంది. పాలకులు, అధికారుల నిర్లక్ష్యానికి బి. కోడూరు మేజర్ పంచాయతి నిదర్శనంగా నిలుస్తోంది. పంచాయతీలో అభివృద్ధి నామమాత్రంగా ఉంది. ఈ పంచాయతీలో బి.కోడూరుతోపాటు, గుంతపల్లె, రామసముద్రం, నల్లవాగుపల్లె, ఆనంవారిపల్లె, పాత ఆనంవారిపల్లె, మరాటిపల్లె, ఆక్కుపాళెం గ్రామాలున్నాయి. సుమారు 4500 జనాభా, 3700 మంది ఓటర్లున్నారు. బి.కోడూరులో అన్నిశాఖల ప్రభుత్వ కార్యాలయాలున్నా మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టిసారించటంలేదు. సకాలంలో అధికారులు విధులకు హాజరవరనే పేరుంది. ఈ పంచాయతీలోని గుంతపల్లె, ఆనంవారిపల్లె, మరాటిపల్లె, రామసముద్రం గ్రామాల్లో సిమెంట్ రోడ్లు వేయించాల్సి ఉంది. బి.కోడూరుకు ఉదయం 6, సాయంత్రం 3 గంటల మధ్యలో మాత్రమే బస్సు సౌకర్యం ఉంది. ప్రభుత్వ అధికారులు బద్వేలు- పోరుమామిళ్ల మార్గంలోని బి.కోడూరు క్రాస్ రోడ్డు వద్ద బస్సు దిగి అక్కడి నుంచి ఆటోల ద్వారా కార్యాలయాలకు హాజరవుతున్నారు. బి.కోడూరులో పది లక్షల రూపాయలతో అంగన్వాడీ కేంద్రం భవనాన్ని సుందరంగా నిర్మించారు. దీన్ని గ్రామానికి దూరంగా నిర్మించారు. దీనికితోడు వాహనాలు రాకపోకలు సాగించే ప్రధాన రహదారి పక్కన ఉండటంతో తల్లిదండ్రులు చిన్నపిల్లలను ఈకేంద్రానికి పంపించడానికి ఆసక్తి చూపటంలేదు. బి.కోడూరు క్రాస్ రోడ్డు నుంచి మండల కేంద్రం వరకు రెండు వరుసల రహదారి మంజూరైంది. ఈరోడ్డును నిర్మిస్తే అంగన్వాడీ కేంద్రం భవనం దారికి ఇంకా దగ్గరవుతుంది. ఈ పంచాయతీలో కొన్ని అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలు లేవు. బి.కోడూరు మండలంలో జూనియర్, డిగ్రీ కళాశాలలు లేవు. దీంతో బద్వేలు- పోరుమామిళ్లకు వెళ్లి విద్యార్థులు చదువుకుంటున్నారు. నియోజకవర్గంలో అన్ని మండలాలకు పదో తరగతి పరీక్ష కేంద్రాలున్నా ఇక్కడ మాత్రం ఏర్పాటు చేయలేదు. ఈ మండలానికి చెందిన విద్యార్థులు 164 మంది ఈ ఏడాది పదో తరగతి పరీక్షలు రాయనున్నారు. ఇక్కడ పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు. వేసవికాలం వచ్చిందంటే ఆక్కుపాళెం, ఆనంవారిపల్లె గ్రామాల్లో తాగునీటి సమస్య ఎక్కువగా ఉంటుంది. ఈ పంచాయతీలో సమస్యలపై సర్పంచి టి సుబ్బరత్నమ్మను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా ఎన్నికైనప్పటి నుంచి రూ.38 లక్షలతో సిమెంటు రోడ్లు వేయించామని, మరో రూ. 37 లక్షల నిధులు కూడా మంజూరైనట్లు చెప్పారు. వీధిదీపాలు వెలగని చోట సంక్రాంతి నాటికి ఏర్పాటు చేయిస్తామన్నారు. మండల కేంద్రమైన బి.కోడూరులో జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తే విద్యార్థులకు అనుకూలంగా ఉంటుందని, ఆమేరకు ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు.

ఈ చిత్రంలో కనిపిస్తున్నది బి.కోడూరు పంచాయతీలోని ఆనంవారిపల్లెలోని వెలగని విద్యుత్తు దీపం. ఈపంచాయతీ పరిధిలో కొన్ని దీపాలు మాత్రమే వెలుగుతున్నాయి. కొన్ని పాడైనా పట్టించుకునే వారు కరవయ్యారు.



సమస్యలను పరిష్కరించాలి

మండల కేంద్రమైన బి.కోడూరు పంచాయతీలో సమస్యలు ఎక్కువగా ఉన్నాయి. ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేసి మౌలిక సదుపాయాలు కల్పించాలి. ప్రభుత్వ అధికారులు వచ్చే సమయానికి మండల కేంద్రానికి బస్సు సౌకర్యం కల్పించాలి ఉదయం 5.30 గంటలకు బద్వేలు నుంచి బి.కోడూరు మీదుగా పోరుమామిళ్లకు బస్సు ఉంది. తిరిగి మధ్యాహ్నం 3 గంటలకు మాత్రమే ఉంది. మధ్యలో 10 గంటల సమయంలో బస్సును నడిపితే అనుకూలంగా ఉంటుంది.

- నరసింహారెడ్డి, ఆనంవారిపల్లె, బి.కోడూరు పంచాయతి

ఏబీ బర్దన్ జీవితం..ఆదర్శం



చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు, కార్యకర్తలు

బద్వేలు, న్యూస్‌టుడే: నేటి తరం కమ్యూనిస్టులకు ఏబీ బర్దన్ జీవితం ఆదర్శనీయమని సీపీఐ నాయకులు వీరశేఖర్, చంద్రశేఖర్ తెలిపారు. బద్వేలులో మంగళవారం ఏబీ బర్ధన్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలేసి ఘన నివాళి అర్పించారు. సీపీఐ జాతీయ కార్యదర్శిగా 14 ఏళ్లపాటు ఎనలేని సేవలందించారని కొనియాడారు. జకరయ్య, చంద్రమోహన్ రాజు, ప్రభాకర్, బాబు, రహంతుల్లా, శ్రీను పాల్గొన్నారు.

వసతి గృహ విద్యార్థుల ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థినులు

బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే: జిల్లా సాంఘిక సంక్షేమ ఉపసంచాలకుల ఉత్తర్వు మేరకు మండలంలో 5వ విడత జన్మభూమి కార్యక్రమం సందర్భంగా 'సంక్షేమం- సంతృప్తి- సంతోషం' అనే అంశంపై ఎస్సీ 1,2 బాలికల వసతి గృహం విద్యార్థులు ఉర్దూ పాఠశాల వరకు ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఏఎస్‌డబ్ల్యూవో పి. రామాంజులు, వసతి గృహ అధికారి లక్ష్మీదేవి పాల్గొన్నారు.


బద్వేలులో మార్కెట్ ధరలు

(నిన్నటివి)



రకాలు	కిలో (రూ॥)
టమోటాలు	10
పచ్చిమిరప	30
బెండకాయలు	24
కాకరకాయలు	32
మటిక్కాయలు	30
క్యాబేజీ	30
క్యారెట్	50
దొండకాయలు	30
చిక్కుడు	40
ఉర్లగడ్డ	30
బీరకాయలు	30
ఉల్లిపాయలు	50
వంకాయలు	24
బీట్‌రూట్	80
బంగాళదుంప	20
క్యాలీఫ్లవర్	50
అల్లం	50
కాకరకాయలు	32

మాంసం ధరలు



	కిలో (రూ)
మటన్	400
చికెన్	120
100 గుడ్లు	400
డజను గుడ్లు	52
చేపలు	100

తెరపై ఈనాడు

శేఖర్ : ఒక్క క్షణం
కేజీఎన్ : హలో
నౌషాద్ : ఎంసీఏ(మిడిల్ క్లాస్అబ్బాయి)
పోరుమామిళ్ళ : శ్రీదేశాయి : ఎంసీఏ,
వెంకటేశ్వరా : హలో

చంద్రన్న సంక్షేమ పథకాలపై అవగాహన సదస్సు



సమావేశంలో మాట్లాడుతున్న వేణుగోపాల్

బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే: బద్వేలు మండలంలోని అబ్బుసాహెబ్‌పేట గ్రామంలో మంగళవారం తెదేపా నాయకుడు కొలవలి వేణుగోపాల్ ఆధ్వర్యంలో చంద్రన్న సంక్షేమ పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదరికాన్ని రూపుమాపి ఆర్థిక సమానతను సాధించే దిశగా ఉన్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు జి పుష్పరాజు, కె శ్రీనివాసులు, తిరుమలకొండయ్య, కె లక్ష్మీనారాయణ, నాగయ్య, ప్రసాద్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

కాలమానిని ఆవిష్కరణ



కలసపాడు: కాలమాని ఆవిష్కరిస్తున్న నాయకులు



అట్లూరు: కాలమానిని ఆవిష్కరణ చేస్తున్న నాయకులు

కలసపాడు, న్యూస్‌టుడే : కలసపాడులోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం ఏపీటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు ఇ.బాలజోజి, తాత్కాలిక ప్రధానోపాధ్యాయురాలు ఎస్.సుమలత ఆ సంస్థ -2018 కాలమానిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం వేతన బకాయిలు, రెండు డీఏలు వెంటనే విడుదల చేయాలన్నారు. నూతన వేతన కమిటీని వేయాలని డిమాండు చేశారు. సీపీఎస్‌ను వెంటనే రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ జిల్లా కౌన్సిలర్లు కె.సి. రామారావు, వారణాసి రవి, మండల ప్రధాన కార్యదర్శి పి. కిరణ్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అట్లూరు: అట్లూరు విద్యాశాఖాధికారి కార్యాలయంలో ఎస్టీయూ కాలమానిని ఎంఈవో విలియం రాజు ఆధ్వర్యంలో నాయకులు మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మామిడి బాబు, మోహన్‌రెడ్డి, సాగర్, సీఆర్పీ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమితో ఒరిగేదేమీ లేదు



సమావేశంలో మాట్లాడుతున్న వీరశేఖర్

బద్వేలు, న్యూస్‌టుడే: ప్రచార ఆర్భాటం తప్ప జన్మభూమి వల్ల ప్రజలకు ఒరిగేదేమీ లేదని సీపీఐ ప్రాంతీయ కార్యదర్శి వీరశేఖర్ తెలిపారు. స్థానిక జేవీ భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత నాలుగు జన్మభూమి కార్యక్రమాల్లో ప్రజలకు ఏమి చేశారో వివరించాలని అధికారులను కోరారు. నియోజకవర్గమంతా పచ్చచొక్కాల భూకబ్జాలతో నిండిందని ఆరోపించారు. చెరువులు, కుంటలు సైతం వారి భూదాహానికి బలయ్యాయన్నారు. జన్మభూమి కార్యక్రమంలో వినతులు ఇచ్చినా ఫలితం లేదన్నారు. కబ్జాలను అడ్డుకోకపోగా ఆక్రమణదారులకు అధికారులు సలహాదారులుగా తయారయ్యారన్నారు. వారిపై ఎలాంటి చర్యలు చేపట్టారో ఎంత కబ్జా భూమిని స్వాధీనం చేసుకున్నారో, ఎంత మంది అర్హులకు పంచారో వివరించాలని కోరారు. సీపీఐ పట్టణ అధ్యక్షుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ తమ డిమాండ్లను పరిష్కరించాకే జన్మభూమి మాఊరు గ్రామసభలను పెట్టాలని లేకుంటే అడ్డుకుంటామన్నారు. నీరు చెట్టు పనుల్లో అవినీతి చోటుచేసుకుందన్నారు. సమావేశంలో జకరయ్య, చంద్రమోహన్‌రాజు, బాబు, పెంచలయ్య తదితరులు పాల్గొని ప్రసంగించారు.

బద్వేలు

పోలీసు సేవల కొరకు 100

ఘనంగా ర్యాలీ

పోరుమామిళ్ల: జన్మ భూమి - మా ఊరు కార్య క్రమంలో భాగంగా పోరుమామిళ్ల ఎస్సీ, ఎస్టీ వసతి గృహం పర్యవేక్షకులు బాలరాజు, ఆదినా రాయణ ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ నిర్వ హించారు. ఈ ర్యాలీని ఎంపీడీవో కార్యాలయం నుంచి గాంధీ విగ్రహం వరకు నిర్వహించారు. ఎమ్మెల్యే తిరువీధి జయరాములు ఈ ర్యాలీని ప్రారంభించారు. ప్రత్యేక అధికారి కృష్ణమూర్తి, ఎంపీడీవో రామకృ ష్ణయ్య, తహసీల్దారు శేషారామ్‌సింగ్, పోరుమా మిళ్ల వైద్యవిధాన పరిషత్తు అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రాజగోపాల్‌రెడ్డి, అన్నిశాఖల అధికా రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

మాజీ ఎమ్మెల్యే విజయమ్మ



కాశినాయన: ఇటుకులపాడులో మాట్లాడుతున్న ఎంఎల్ఎ తిరువీధి జయరాములు



అట్లూరు: మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి



గోపవరం: సంక్రాంతి చంద్రన్న కానుకను పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యేవిజయమ్మ తదితరులు



బద్వేలు గ్రామీణ: సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ బి పద్మావతి

బద్వేలు, న్యూస్‌టుడే: పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ తెలిపారు. బద్వేలు పురపాలికలో మంగళవారం పురపాలిక ఛైర్మన్ పార్థసారథి అధ్యక్షతన జరిగిన జన్మభూమి మాఊరు గ్రామ సభలో ఆమె మాట్లాడారు. పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ముఖ్యమంత్రి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని, వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హులైన పేదలందరికీ పక్కాగృహాలను ప్రభుత్వం ఇస్తోందన్నారు. బద్వేలు చెరువుకు బ్రహ్మంసాగర్ జలాశయం నుంచి నీటిని నింపి పంటలను ఎండిపోనివ్వకుండా చర్యలు తీసుకుంటామన్నారు. పురపాలిక ఛైర్మన్ పార్థసారధి మాట్లాడుతూ ప్రధాని ఆవాస్ యోజన పథకం కింద పక్కాగృహాలు మంజూరయ్యాయని అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. గ్రామసభలో కమిషనర్ శివరామిరెడ్డి, డీఈఈ సూర్యప్రకాష్, టీపీవో అజయ్, రాష్ట్ర మైనార్టీ ఆర్థిక సంస్థ డైరెక్టర్ మహబుబాషా, కౌన్సిలర్లు సంధ్య, విజయలక్ష్మి, నాయకులు శింగరయ్య, రమణ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

గోపవరం: పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వం నిర్వహిస్తున్న జన్మభూమి సభలను ప్రజలు సద్వినియోగం చేసుకుని సమస్యలు పరిష్కరించుకోవాలని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, మండల ప్రత్యేక అధికారి శైలజ, ఎంపీపీ గోపవరం శిరీష, ఎంపీడీవో ప్రభాకర్‌రెడ్డి, తహసీల్దారు నరసింహులు తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని గోపవరంలో జన్మభూమి - మా ఊరు సభను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మంజూరైన 23 నూతన బియ్యం పత్రాలు, పింఛన్లను పంపిణీ చేశారు. అన్నిశాఖల మండలస్థాయి అధికారులు, సర్పంచి లక్ష్మీదేవి, ప్రధానోపాధ్యాయురాలు సౌభాగ్యలక్ష్మీదేవి, నాయకులు రామానాయుడు, ప్రభాకర్‌రెడ్డి, రవీంద్రనాయుడు, బాల చెన్నయ్య, కేవీ సుబ్బారెడ్డి, పల్లెం యల్లారెడ్డి, భూమిరెడ్డిపల్లె రమణారెడ్డి, బిజివేముల రామచంద్రారెడ్డి, రామసుబ్బారెడ్డి, వీఆర్‌వో జగదీశ్వరరెడ్డి, పంచాయతీ కార్యదర్శి విజయ్‌కుమార్ స్థానికులు పాల్గొన్నారు.

ఎగువరామాపురం (కలసపాడు): ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే టి.జయరాములు, యోవేవి పాలకమండలి సభ్యురాలు ఎన్.డి. విజయజ్యోతి తెలిపారు. మంగళవారం ఎగువ రామాపురం, తంబళ్లపల్లెల్లో సర్పంచి ఎస్.మహబూబ్‌బాషా అధ్యక్షతన జన్మభూమి మాఊరు గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, విజయజ్యోతి సంక్రాంతి చంద్రన్న కానుకలు, కొత్త బియ్య పత్రాలు, చంద్రన్న బీమా ఉపకార వేతనాల పత్రాలు పంపిణీ చేశారు. 317 మందికి చంద్రన్న బీమా ఉపకారవేతనాలు, 24 మందికి కొత్త బియ్యం పత్రాలు పంపిణీ చేశారు. వైద్యాధికారి శ్రీనివాసరెడ్డి, పశువైద్యాధికారి సి.చెన్నారెడ్డి ఉచిత వైద్య, పశువైద్య శిబిరాలు ఏర్పాటుచేసి సేవలు అందించారు. రహదారులు, పింఛన్లు, నీటి సమస్య, మురుగు కాల్వలు, ప్రభుత్వ భూముల ఆక్రమణలు తదితర సమస్యలపై స్థానికులు ఏకరవు పెట్టారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శివప్రసాద్, ఎంపీడీవో బి.మైథిలి, తహసీల్దారు రాజేంద్ర, ఉప తహసీల్దారు నాగవాహిని, ఏపీఎం గంగార్జున, వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

అట్లూరు: అట్లూరు మండలంలో బియ్యం పత్రం లేక ఏళ్ల తరబడి ఎదురు చూస్తున్న పేదలు, వలస జీవులు, పొలాల్లో కాపలా ఉంటూ ఎలాంటి ఆధారం లేని వారికి వెంటనే మంజూరు చేస్తామని ప్రత్యేకాధికారి రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని కమలకూరులో జన్మభూమి కార్యక్రమం స్థానిక సర్పంచి సుబ్రహ్మణ్యంరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉన్నత పాఠశాల విద్యార్థులు, మండలాధికారులు, ఉపాధ్యాయులతో గ్రామంలో ర్యాలీ, మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దారు రాంభూపాల్‌రెడ్డి, ఎంపీడీవో రెడ్డయ్యనాయుడు, వ్యవసాయాధికారి చంద్రమోహన్, మండలాధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఎఎన్ఎం, తదితరులు పాల్గొన్నారు.

బద్వేలు గ్రామీణ: రాష్ట్రంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొంది నిరుపేదల సంతోషమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశయమని ఎంపీపీ బి. ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కొంగళవీడు గ్రామంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం కొత్తగా బియ్యం పత్రాలు మంజూరైన వారికి పంపిణీ చేశారు. స్థానిక సమస్యలపై అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. కోనసముద్రం చెరువు అలుగు నీరు కొంగళవీడు చెరువుకు సరఫరా చేయాలని రైతులు వినతిపత్రం అందజేశారు. మండల వైద్యాధికారి చంద్రహాసరెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రత్యేకాధికారి మురహరిరెడ్డి, ఎంపీడీవో వెంకటేష్, తహసీల్దారు మాధవ కృష్ణారెడ్డి, ఈవోపీఆర్డీ ఉపేంద్ర, ఎంఈవో కె రామచంద్రయ్య, ఇతర శాఖల అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

పోరుమామిళ్ల: పేదల అభ్యున్నతి కోసం తెదేపా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని ఎమ్మెల్యే తిరువీధి జయరాములు తెలిపారు. మండలంలోని సంచర్ల, పుల్లివీడు పంచాయతీల్లో మంగళవారం జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం చంద్రన్న కానుకలు, కొత్తగా మంజూరైన బియ్యం పత్రాలు, పింఛన్లు లబ్ధిదారులకు అందజేశారు. ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు చంద్రకళ ఆధ్వర్యంలో గర్భిణులకు సామూహిక సీమంతాలు చేశారు. టేకూరుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు శివకృష్ణ ఆధ్వర్యంలో వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. 95 మందికి వైద్యసేవలందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కృష్ణమూర్తి, ఎంపీడీవో రామకృష్ణయ్య, తహసీల్దారు శేషారామ్‌సింగ్, అధికారులు, గ్రామ సర్పంచులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కాశినాయన: పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, వారి జీవన పురోభివృద్ధి కోసం ముఖ్యమంత్రి అహర్నిశలు కష్టపడుతున్నారని ఎంఎల్ఎ తిరువీధి జయరాములు తెలిపారు. మంగళవారం అమగంపల్లె, ఇటుకులపాడు జన్మభూమి- మా ఊరు గ్రామసభల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులకు సంక్షేమ పథకాలు అందించాలని కోరారు. యోవేవి పాలక మండలి సభ్యురాలు విజయజ్యోతి మాట్లాడారు. అనంతరం బియ్యం పత్రాలు, డ్వాక్రా వడ్డీ మాఫీ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో రాజగోపాల్‌రెడ్డి, రాజీవ్ బాషా, గురుమూర్తి అన్నిశాఖల అదికారులు పాల్గొన్నారు.

బి.కోడూరు (బద్వేలు గ్రామీణ): ప్రజా సమస్యలను పరిష్కరించడానికే తెదేపా ప్రభుత్వం ప్రతి సంవత్సరం రెండుసార్లు జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహిస్తోందని బి.కోడూరు ఎంపీపీ బి పద్మావతి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని తుమ్మలపల్లె గ్రామంలో జన్మభూమి- మాఊరు కార్యక్రమం నిర్వహించారు. జన్మభూమి నియోజకవర్గ పరిశీలకురాలు విజయలక్ష్మి హాజరై పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీపీ మాట్లాడారు. అనంతరం స్థానికుల నుంచి అధికారులు వినతులు స్వీకరించారు. మండల వైద్యాధికారి ప్రశాంతి, విస్తరణాధికారి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో మల్లన్న, తహసీల్దారు దుగ్గిరెడ్డి, ఏవో చంద్రమోహన్‌రెడ్డి, వెలుగు ఏపీఎం సుజాత, తెదేపా మండలాధ్యక్షుడు టి రామసుబ్బారెడ్డి, ఇతర శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



కలసపాడు: ఎగువరామాపురంలో చంద్రన్న బీమా ఉపకార పత్రాలను పంపిణీ చేస్తున్న విజయజ్యోతి



అట్లూరు: అన్నప్రాసన కార్యక్రమంలో ఎంపీడీవో



బద్వేలు: గ్రామసభకు హాజరైన వారు



బద్వేలు గ్రామీణ: కొంగళవీడులో బియ్యం పత్రాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ బి ప్రతాప్‌రెడ్డి



గోపవరం: జన్మభూమి సభకు హాజరైన స్థానికులు



మొల్ల విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న హనుమంత రావు, పీఠం సభ్యులు

13న మొల్లమాంబ విగ్రహావిష్కరణ

గోపవరం, న్యూస్‌టుడే: కడప, గోపవరంలలో ఈనెల 13వతేదీన మొల్లమాంబ విగ్రహాన్ని కవులు, సాహితీవేత్తలతో కలిసి ఆవిష్కరించనున్నట్లు రాష్ట్రపతి అవార్డు గ్రహీత, విద్వాన్ గానుగపెంట హనుమంతరావు తెలిపారు. మంగళవారం స్థానిక మొల్ల విగ్రహం వద్ద పీఠం సభ్యులతో విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రం కడప, గోపవరం మొల్ల హరిత రెస్టారెంట్ వద్ద నెలకొల్పిన మొల్లమాంబ విగ్రహాలను ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా మొల్ల మినీ డాక్యుమెంటరీ లఘుచిత్రం రూపొందిస్తున్నామని, మార్చిలో మొల్ల జయంతి ఉత్సవాల నాటికి సిద్ధం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో పీఠం సభ్యులు ధర్మతేజ, సివి రావు, శివ, నాగేశ్వరరావు, శ్రీనివాసులు, భాస్కర్, కిరీటి చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు బేతాయపల్లెలో గ్రామ సభ

గోపవరం, న్యూస్‌టుడే: జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల పరిధిలోని బేతాయపల్లె పంచాయతీలో కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. స్థానికులు హాజరై తమ సమస్యలను పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

జమ్మలమడుగు

అత్యవసర సేవలకు 108

చంద్రన్న కానుకల పంపిణీ

జమ్మలమడుగు గ్రామీణ, న్యూస్‌టుడే: సంక్రాంతి పండుగకు సంబంధించిన చంద్రన్న కానుకలను మండల ప్రజలు ఆయా చౌక దుకాణాల్లో పొందవచ్చని పౌర సరఫరాల డిప్యూటీ తహసీల్దార్ తిరుపతయ్య తెలిపారు. మండలంలో 19,644 రేషన్‌కార్డులు, 35 చౌక దుకాణాలు ఉండగా ఇప్పటికే సంక్రాంతి కానుకకు సంబంధించి శనగపప్పు, కందిపప్పు, గోధుమపిండి, బెల్లం, పామాయిల్, నెయ్యి చౌక దుకాణాలలో ప్రజలకు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈనెల 14వ తేదీ వరకు వీటిని పంపిణీ చేస్తారన్నారు.

విద్యుత్తు ఉద్యోగులసంఘ కాలమానిని ఆవిష్కరణ



కాలమానినిని ఆవిష్కరిస్తున్న సుబ్బిరెడ్డి, నాయకులు

ఆర్టీపీపీ(ఎర్రగుంట్ల), న్యూస్‌టుడే: ఈ సంవత్సరానికి సంబంధించిన ఏ.పి. పవర్ ఎంప్లాయీస్ యూనియన్ కాలమానిని మంగళవారం ఆర్టీపీపీ కాలనీలోని కార్యాలయంలో సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.సుబ్బిరెడ్డి ఆవిష్కరించారు. 2018లో ఒప్పంద కార్మికులను 'పర్మినెంట్' చేయడం, ఉద్యోగుల వేతన సవరణ కోసం కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయడానికి కార్మికులు కావాలని ఆయన పిలుపునిచ్చారు. పోరాటాలు చేయకపోతే సమస్యలు పరిష్కారం కావని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు హరిఓబుళరెడ్డి, శేఖర్, గిరిబాబు, ప్రతాప్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పక్క నుంచి వెళ్తే... ప్రమాదమేనోయి..



మోరగుడి సమీపంలో రోడ్డుపక్కనే ఉన్న కంచె లేని నియంత్రిక



జమ్మలమడుగులోని మూడురోడ్ల కూడలి వద్ద ఇలా ప్రమాదకరంగా..

దొమ్మరనంద్యాల (జమ్మలమడుగు), న్యూస్‌టుడే: పట్టణ శివారు ప్రాంతాల్లో ఉన్న విద్యుత్తు నియంత్రికలు ప్రమాదకరంగా మారాయి. ఇవి ప్రధాన రహదారుల పక్కనే ఉన్నా విద్యుత్తుశాఖ అధికారులు కంచెలు ఏర్పాటు చేయకపోవడం గమనార్హం. మైలవరం మండలం దొమ్మరనంద్యాలలోని బీసీ వసతిగృహం లోపలే నియంత్రిక ఉంది. అడ్డుగా నాపరాయి బండలు ఉంచారే తప్ప పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయలేదు. విద్యార్థులకు ఏ క్షణమైనా దీని వల్ల ప్రమాదం సంభవించే అవకాశం ఉంది. మోరగుడి నుంచి మైలవరం వెళ్లే దారిలో పక్కనే ఉన్న మరో విద్యుత్తు నియంత్రిక భయపెడుతోంది. అలాగే పట్టణంలోని మూడు రోడ్ల కూడలి సమీపంలో ఉన్న నియంత్రికకు సైతం కంచె లేదు. విద్యుత్తుశాఖ అధికారులు స్పందించి నియంత్రికలకు కంచె ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తపడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



దొమ్మరనంద్యాల వసతిగృహంలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్తునియంత్రిక

ఎర్రగుంట్ల అభివృద్ధికి శాయశక్తులా కృషి

ఆ దిశగా అడుగులు పడుతున్నాయ్..

ఇంకా వేగం పెంచుతాం

'న్యూస్‌టుడే'తో పురపాలిక అధ్యక్షుడు ముసలయ్య

పురపాలిక సంఘాలకు పాలకవర్గాలు ఏర్పడి మూడున్నరేళ్లు గడిచాయి. పురపాలికలకు ఎన్నికలు జరిగాక ప్రజాపాలన కొలువుదీరింది. ప్రజల బాగోగులు చూడాల్సిన పాలకవర్గం నత్తతో పోటీ పడుతూ ముందుకు వెళుతోందని పురజనులు ఆరోపణలు గుప్పిస్తున్నారు. పట్టణాభివృద్ధి, స్వచ్ఛత, పచ్చదనం, మౌలిక వసతుల కల్పన, నిధుల వినియోగం...ఇలా అన్నింటా మంచి ఫలితాలు సాధించేందుకు పురపాలిక పాలకులు కృషిచేయాల్సి ఉంది. పరిపాలనలో తమ ముద్ర చూపేలా కార్యాచరణ ప్రణాళికలు అమలు చేస్తూ ముందుకు సాగాల్సి ఉంది. ఈ నేపథ్యంలో 'న్యూస్‌టుడే' నిర్వహించిన ముఖాముఖిలో పాలకులు సాధించిన విజయాలు, హామీల అమలు, చేసిన అభివృద్ధి పనులు, చేయాల్సిన పనులను పురపాలిక అధ్యక్షుడు హనుమనగుత్తి ముసలయ్య వివరించారు. పట్టణ రూపురేఖలు మారాల్సి ఉందనీ, సాధించాల్సింది, చేయాల్సింది చాలా ఉందని తెలిపారు. పట్టణ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేయనున్నట్లు ఆయన స్పష్టంచేశారు.

-ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే



ముఖాముఖి

ప్రశ్న: స్వచ్ఛపట్టణం, సుందరీకరణ వైపు అడుగులు పడడం లేదు. వీటి విషయంలో మీ కార్యాచరణ ఏమిటి?

జవాబు : చెత్తశుద్ధి నిరంతర ప్రక్రియగా కొనసాగుతోంది. స్వచ్ఛ పట్టణంగా ఎర్రగుంట్లను మార్చేందుకు మా వంతు కృషి చేస్తున్నాం. పురపాలిక జనాభాకు తగినట్లుగా సిబ్బంది లేరు. ట్రాక్టర్లు, ఆటోలు ఉదయం నుంచి సాయంత్రం వరకు చెత్త సేకరణలోనే ఉంటున్నాయి. దుకాణాల వద్ద చెత్త పడేయకుండా సాయంత్రం సమయంలో ఆటోల ద్వారా సేకరిస్తున్నారు. పట్టణ సుందరీకరణకు అన్ని చర్యలూ తీసుకుంటున్నాం.

ప్రశ్న : పార్టీలకు అతీతంగా అర్హులకు ప్రభుత్వ పథకాలు అందించేందుకు మీరు తీసుకుంటున్న చర్యలు ఏమిటి? పారదర్శకంగా ఉండేలా చూస్తున్నారా?

జవాబు : ఇంకా పింఛన్లు పొందని అర్హులకు కొత్తగా మంజూరుకు ప్రాధాన్యం ఇస్తున్నాం. పార్టీలకు అతీతంగా, కౌన్సిలర్లు సూచించిన ప్రజోపయోగ పనులు చేపట్టడమే కాకుండా అన్నివర్గాలకు సంక్షేమపథకాలను పారదర్శకంగానే అమలు చేస్తున్నాం. ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేర్చడానికి కృషిచేస్తున్నాం.

ప్రశ్న : వివిధ గ్రాంట్ల ద్వారా వస్తున్న నిధులు సద్వినియోగం అయ్యేలా మీరు తీసుకుంటున్న చొరవతో కార్యరూపం దాల్చిన ప్రజోపయోగ పనులు ఉన్నాయా? ఎంతవరకు అవి ఫలితాలను ఇచ్చాయి?

జవాబు : గుర్తించిన కీలకమైన పనులను సకాలంలో పూర్తిచేయడానికి చర్యలు తీసుకుంటున్నాం. ఎస్సీ, ఎస్టీ ఉపప్రణాళిక నిధులు సుమారు రూ. 2.5 కోట్లు రావడంతో 74 పనులకు సంబంధించి నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఇంకా ఎం.పి. నిధులు సుమారు రూ. 79 లక్షలు, ఆర్థిక శాఖ నిధులు సుమారు రూ. కోటి నిధులకు సంబంధించి సాంకేతిక అనుమతులు రావాల్సి ఉంది. డంపింగ్ యార్డు, పురపాలిక పరిపాలన నూతన భవన నిర్మాణం త్వరగా పూర్తిచేయడానికి కృషి చేస్తున్నాం. కాలనీల్లో నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నాం.

ప్రశ్న : మూడున్నరేళ్ల పాలనలో మీ ముద్ర ఉందని భావిస్తున్నారా? ప్రజల సమస్యలు, అవసరాలు తీర్చేలా కౌన్సిల్ సమర్థంగా పనిచేస్తోందని విశ్వసిస్తున్నారా?

జవాబు : అభివృద్ధి ఏ ఒక్కరి వల్లో సాధ్యం కాదు. సమష్టిగా పనిచేస్తూ పట్టణాన్ని ప్రగతిపథంలోకి తీసుకెళ్లడానికి కష్టపడుతున్నాం. కౌన్సిలర్ల సహకారంతో పట్టణాభివృద్ధికి, ప్రజలకు అవసరమైన పనులు చేపట్టడానికి చర్యలు తీసుకుంటున్నాం. ప్రస్తుతం కాలనీల్లో సిమెంటురోడ్లు, తాగునీటి గొట్టపుమార్గాలు, మురుగుకాల్వల నిర్మాణపనులు చాలా వేగంగా జరుగుతున్నాయి. పట్టణంలో ప్రధాన సమస్యగా ఉన్న మురుగుకాల్వల వ్యవస్థ పూర్తయితే అన్ని సమస్యలూ పూర్తయినట్లే. దీనికి సుమారు రూ. 40 కోట్ల అవసరం ఉంటుంది. మంత్రి ఆదినారాయణరెడ్డి దృష్టికి కూడా మురుగుకాల్వల నిర్మాణం విషయాన్ని తీసుకెళ్లాను. ఆయన సానుకూలంగా స్పందించారు.

ప్రశ్న : పట్టణంలో తాగునీటి సమస్య పరిస్థితి ఏమిటి? వేసవిలో తాగునీటి సమస్య లేకుండా ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

జవాబు : ప్రస్తుతం పట్టణంలో తాగునీటి సమస్య చాలా తగ్గింది. పెన్నా నుంచి సుమారు రూ. 3 కోట్లతో నిర్మించిన కొత్త గొట్టపుమార్గం ద్వారా నీటి సరఫరా బాగా జరుగుతోంది. కమలాపురం సమీపంలోని పుట్లంపల్లి నుంచి కూడా నీరు సరఫరా అవుతోంది. కేంద్రప్రభుత్వం 'నాన్ అమృత్' పథకం కింద సుమారు రూ. 65 కోట్లతో గండికోట నుంచి శుద్ధినీటిని అందించడానికి మంత్రి ఆదినారాయణరెడ్డి కృషిచేస్తున్నారు. వేసవిలో పురజనులకు నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నాం. పట్టణంలోని పాత గొట్టపుమార్గానికి అక్కడక్కడ లీకేజీలు ఏర్పడుతున్నాయి. నీటి వృధాను అరికట్టడానికి లీకేజీలు లేకుండా చూడాలని సిబ్బందికి సూచించాను.

నిరుద్యోగ భృతిపై స్పష్టమైన హామీ ఇవ్వాలి

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు కడప జిల్లా పర్యటనకు వస్తున్న సందర్భంగా నిరుద్యోగ భృతి, ఉక్కు పరిశ్రమ ఏర్పాటుపై స్పష్టమైన హామీ ఇవ్వాలని ఏపీ యానిమేటర్స్ సంఘ రాష్ట్ర కోశాధికారి ప్రభుదాస్, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన చట్టంలో ఉక్కు పరిశ్రమను నిర్మిస్తామని హామీ ఇచ్చినా ఇంతవరకు పట్టించుకోలేదని విమర్శించారు. బుధవారం పులివెందుల నియోజకవర్గంలో పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఉక్కు పరిశ్రమ ఏర్పాటు, నిరుద్యోగ భృతిపై ప్రకటన ఇవ్వాలన్నారు.

జమ్మలమడుగులో మార్కెట్ ధరలు (నిన్నటివి)



రకాలు	కిలో (రూ॥)
టమోటాలు	8
పచ్చిమిరప	25
బెండకాయలు	30
మటిక్కాయలు	35
వంకాయలు	20
బీట్‌రూట్	40
బంగాళదుంప	20
కాకర	30
దొండకాయలు	35
అల్లం	50
చిక్కుడు	40
క్యారెట్	60
ఎర్రగడ్డలు	50
క్యాబేజీ	30
బీరకాయలు	50
బీన్స్	60
ముల్లంగి	30

మాంసం ధరలు



	కిలో (రూ)
మటన్	400
చికెన్	200
100 గుడ్లు	380
డజను గుడ్లు	50
చేపలు	100

తెరపై ఈనాడు

సాయిరాం : హలో

టి.పి.ఆర్ : 2 కంట్రీస్

టి.ఎన్.ఆర్ : ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయ్)

ఎర్రగుంట్ల : హేమ: ఎం.సి.ఎ.

వెంకటేశ్వర: 2 కంట్రీస్

మిరప రైతులను ఆదుకోవాలి

మైలవరం, న్యూస్‌టుడే: అకాల వర్షం, తెగుళ్ల బెడదతో దెబ్బతిన్న మిరప రైతులను ఆదుకోవాలని ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి కోరారు. మంగళవారం మండల పరిధిలోని డి.జంగాలపల్లెలో మిరప పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యాన పంటగా మిరపను సాగుచేసిన రైతులకు అకాల వర్షం, వైరస్ తెగుళ్లతో పంట దెబ్బతిందని ఉద్యానశాఖ అధికారులు నివేదికలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రైతులను న్యాయం చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు గురివిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ ఉన్నత విద్య పథకాన్ని వినియోగించుకోండి

మైలవరం, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన మైలవరంలో బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ వసతిగృహ అధికారి సుజాత మాట్లాడుతూ ఎన్టీఆర్ ఉన్నత విద్య పథకాన్ని లబ్ధిదారులు చక్కగా వినియోగించుకోవాలని కోరారు. అర్హత కలిగిన బీసీ విద్యార్థులకు పోటీపరీక్షల పుస్తకాలు, శిక్షణ రుసుములు తదితరాలను అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైలవరం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పరమేశ్వరయ్య, వసతిగృహ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న సంక్షేమ విభాగ సిబ్బంది

బెట్టింగు వికటించి కర్రలతో పరస్పర దాడులు

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: శారీరక, మానసిక ఉల్లాసం కోసం ఆడాల్సిన క్రీడలు బెట్టింగులకు పరిపాటిగా మారుతున్నాయి. యువత ఆవేశానికి డబ్బు మమకారం తోడుకావడంతో దాడులు చేసుకుంటున్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ప్రతి రోజు వాలీబాల్ ఆటను పాఠశాల పూర్వ విద్యార్థులు, బయటి వ్యక్తులు ఆడుతుంటారు. సమయపాలన లేకుండా ఈ ఆట కొనసాగుతోంది. పాఠశాల ఆవరణలోనే ఐ.టి.ఐ, ప్రాథమిక పాఠశాల, ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాలలు ఉన్నాయి. మంగళవారం మధ్యాహ్నం డబ్బుల వద్ద ప్రారంభమైన చిన్న గొడవ తారస్థాయికి చేరింది. యువత రెండు వర్గాలుగా విడిపోయి బాహాబాహీ తలపడ్డారు. పరిస్థితి విషమించడంతో పరస్పరం కట్టెలతో దాడులు చేసుకున్నారు. పాఠశాల ఆవరణలో పశువులు మేతకు తీసుకొచ్చిన వారు అడ్డుపడినా గొడవ సద్దుమణగలేదు. ఈ గొడవలో కొందరికి గాయాలు కూడా తగినట్లు స్థానికులు చెబుతున్నారు. సంబంధితులను పోలీసుల అదుపులోకి తీసుకున్నారు.

జమ్మలమడుగు

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందించే సంక్షేమపథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పురపాలిక అధ్యక్షుడు హెచ్.ముసలయ్య పేర్కొన్నారు. స్థానిక జిల్లాపరిషత్తు బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పేదల అభ్యున్నతికి ప్రభుత్వం అనేక సంక్షేమపథకాలు అందిస్తోందన్నారు. అర్హులైన పేదలకు రేషన్‌కార్డులు, పింఛన్లు, ఇళ్ల స్థలాలు అందిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. అర్హత ఉన్న పేదలు సంక్షేమపథకాలు అందకపోతే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పురజనుల సమస్యలను పరిష్కరించడానికి ఎల్లప్పుడూ పాలకులు, అధికారులు అందుబాటులో ఉంటున్నారని ఆయన స్పష్టంచేశారు. పురపాలికలో అభివృద్ధి పనులు చాలా చురుగ్గా సాగుతున్నాయని, జనం కూడా సహకరించాలన్నారు. మాజీ ఎమ్మెల్యే పేర్ల శివారెడ్డి వీధిలో నీటి సమస్య తీవ్రంగా ఉందని మహిళలు పురపాలిక కమిషనరు విజయసింహారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. నీరు సక్రమంగా సరఫరా కాలేదని వారు ఆయనకు విన్నవించారు. కొత్త గొట్టపుమార్గం నిర్మాణపనులు జరుగుతున్నందున నీటి సమస్యలో అంతరాయం ఏర్పడిందని ఆయన వారికి తెలిపారు. సుందరయ్యనగర్ కాలనీవాసులను సమస్యలు వెంటాడుతున్నాయని కమిషనరుకు స్థానికులు తెలిపారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనరు పేర్కొన్నారు. పురపాలికలోని 1, 2, 3 వార్డులకు ఏర్పాటైన ఈ కార్యక్రమంలో పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పురుషోత్తం, ఉపేంద్రరావు, సరస్వతి, తహసీల్దారు బి.మహేశ్వరరెడ్డి పురపాలిక మేనేజరు ప్రసాదు, అన్ని శాఖలకు చెందిన అధికారులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

గ్రామ సభలను చక్కగా వినియోగించుకోవాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి

జమ్మలమడుగు గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి చేపట్టిన గ్రామ సభలను ప్రజలు వినియోగించుకోవాలని ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని గొరిగెనూరు ప్రాథమిక పాఠశాల ఆవరణలో నిర్వహించిన 5వ విడత జన్మభూమి - మా ఊరు కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నిర్వహించే గ్రామ సభల్లో మండల, గ్రామ స్థాయి అధికారులందరూ ప్రజలకు అందుబాటులో ఉండి తమ సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేవిధంగా ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమం చేపట్టిందన్నారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా ముఖ్యమంత్రి ఎన్నడూ లేనివిధంగా గృహనిర్మాణాలు, రైతుల రుణమాఫీ, డ్వాక్రా రుణాలు, చంద్రన్న బీమా, క్రిస్మస్, సంక్రాంతి చంద్రన్న కానుకల వంటి అనేక పథకాలను ప్రవేశపెడుతూ ప్రజల మన్ననలను పొందుతున్నారన్నారు. ప్రజలు గ్రామ సభలో తమ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన కోరారు. తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ 4వ విడతలో రేషన్‌కార్డుల కోసం పలువురు దరఖాస్తు చేసుకోగా.. సాంకేతిక లోపాల వల్ల ఇప్పటికీ రాలేదని, త్వరలోనే మంజూరు చేస్తామన్నారు. గ్రామ సభలో ఉచిత పశు, ఆరోగ్య వైద్య శిబిరాలు నిర్వహించారు. కార్యక్రమంలో గిరిధర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయసంస్థ ఛైర్మన్ జంబాపురం రమణారెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు జయసింహారెడ్డి, మండల, గ్రామ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

కొండసుంకేసుల (జమ్మలమడుగు) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జన్మభూమి-మా ఊరు గ్రామసభలను సద్వినియోగం చేసుకుని సంక్షేమ ఫలాలను పొందాలని ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి కోరారు. ఐదో విడత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా మంగళవారం పెద్దముడియం మండలం భూతమాపురం, కొండసుంకేసుల గ్రామాల్లో గ్రామసభలు జరిగాయి. కొండసుంకేసుల గ్రామంలో ఏర్పాటుచేసిన సభకు ఆయన హాజరై మాట్లాడారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికే చంద్రబాబు జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. గ్రామసభల్లో రేషన్, పింఛను, పక్కా ఇళ్ల మంజూరు తదితరాలను మంజూరుచేయనున్నట్టు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ ఆధ్వర్యంలో తల్లులకు పౌష్టికాహార పొట్లాలను అందజేశారు. భూతమాపురం గ్రామంలో ఏర్పాటుచేసిన గ్రామసభకు తెదేపా నేత గిరిధర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ జంబాపురం రమణారెడ్డి హాజరై మాట్లాడారు.

మైలవరం, న్యూస్‌టుడే: తెలుగుదేశం పార్టీ అభివృద్ధే ధ్యేయంగా జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తోందని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపడమే ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని కల్లుట్ల జన్మభూమి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై చొరవచూపి పరిష్కరించడమే ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని చెప్పారు. కమ్మవారిపల్లె రైతులు దాల్మియా కర్మగారం జరిపే బ్లాస్టింగ్ వల్ల తమ పంటలపై దుమ్ము, ధూళి చేరి దెబ్బతింటున్నట్టు ప్రజలు ఎమ్మెల్సీకి విన్నవించగా ఆయన స్పందించి తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయసంస్థ ఛైర్మన్ జంబాపురం రమణారెడ్డి, తహసీల్దార్ షేక్‌మొహిద్దీన్, తెదేపా మండలాధ్యక్షుడు గురివిరెడ్డి, మండల స్థాయి అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

మైలవరం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని బెస్తవేముల గ్రామంలో మంగళవారం జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా జడ్పీటీసీ సభ్యుడు భూపేష్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ చంద్రన్న బీమా, రేషన్‌కార్డులు, పింఛను, పక్కాగృహాలను పేదలకు అందించడం కోసమే జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి అనిత, ఎంపీడీవో నారాయణరెడ్డి, ఏపీఎం రమణ, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.



ఉపకార వేతన పత్రాలను పంపిణీ చేస్తున్న జడ్పీటీసీ సభ్యుడు భూపేష్

నోటు ఇస్తేనే ఓటు అనే ధోరణిని మానుకోవాలి



సీమంతం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఆదినారాయణరెడ్డి, అధికారులు

కలమల్ల(ఎర్రగంట్ల), న్యూస్‌టుడే: ఎన్నికల సమయంలో నోటు ఇస్తేనే ఓటు వేస్తామనే ఆలోచన మానుకోవాలని మార్కెటింగ్, గిడ్డంగులశాఖ మంత్రి సి.ఆదినారాయణరెడ్డి పేర్కొన్నారు. గ్రామంలో మంగళవారం సాయంత్రం జరిగిన 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమంలో ఆయన తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఆయన స్పష్టంచేశారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడానికి ముఖ్యమంత్రి నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. రాష్ట్రంలోని 28 వేల చౌకదుకాణాలను చంద్రన్నమాల్స్‌గా తీర్చిదిద్దుతున్నట్టు ఆయన పేర్కొన్నారు. సీమంతం కార్యక్రమంలో గర్భిణులకు పసుపు, కుంకుమ, చీర, పూలు, పండ్లు అందజేశారు. అనంతరం పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి నారాయణ, ప్రత్యేకాధికారి మధుసూధన్‌రెడ్డి, ఎంపీడీవో కె.శివకుమారి, డిప్యూటీ తహసీల్దారు అలీఖాన్, ఎంపీటీసీ సభ్యురాలు నాగమణి, ఇతర శాఖలకు చెందిన అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు

కొండాపురం, న్యూస్‌టుడే: వ్యక్తి వికాసంతోనే కుటుంబం వికసిస్తుందని, తద్వారా సమాజం బలపడి రాష్ట్రం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని ఎంపీడీవో అమర్‌నాథరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఐదో విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని బెడుదూరు, యనమలచింతల, బి.కొట్టాలపల్లె గ్రామ పంచాయతీల్లో ప్రారంభించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సభలో ఇచ్చిన ప్రతి దరఖాస్తుకు న్యాయం చేస్తామన్నారు. ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. బెడుదూరు, బి.కొట్టాలపల్లెల్లో జరిగిన కార్యక్రమాలకు ఎంపీడీవో అధ్యక్షత వహించగా, యనమలచింతల పంచాయతీలో తహసీల్దారు ప్రభాకర్‌రెడ్డి సభను నిర్వహించారు. యనమలచింతలలోని పాఠశాలలో ఉపాధ్యాయుల సంఖ్య తక్కువగా ఉందని గ్రామస్థులు సభ దృష్టికి తీసుకెళ్లారు. కొట్టాలపల్లెలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో రేషన్‌కార్డులు, పింఛన్లు, రుణమాఫీ, బీమా తదితర అంశాలపై కొందరు అధికారులతో వాగ్వాదానికి దిగారు. పలు సమస్యలపై మూడు గ్రామాల్లో అధికారులకు గ్రామస్థులు అర్జీలు ఇచ్చారు. కార్యక్రమ ప్రారంభానికి ముందు ర్యాలీ, జన్మభూమి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో ఓబులేసు, వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి, వెలుగు ఏపీఎం మంజునాథ, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

చెత్త తొలగింపునకు సహకరించండి



సంక్రాంతి కానుకను అందజేస్తున్న మున్సిపల్ ఛైర్‌పర్సన్ తులసమ్మ

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: పట్టణ ప్రజలు సహకరిస్తే స్వచ్ఛ జమ్మలమడుగు కల సాకారమవుతుందని మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాతిరెడ్డి తులసమ్మ చెప్పారు. ఇంట్లోని చెత్తను ఎక్కడపడితే అక్కడ పడేయకుండా పారిశుద్ధ్య కార్మికులకు అందజేసి సహకరించాలని కోరారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా ఇవ్వాలని సూచించారు. జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో భాగంగా మంగళవారం గ్రామసభలు జరిగాయి. స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఒకటి, రెండో వార్డులకు సంబంధించిన గ్రామసభలు నిర్వహించారు. కార్యక్రమానికి ఛైర్‌పర్సన్ విచ్చేసి మాట్లాడారు. వైస్ ఛైర్మన్ ముల్లాజానీ పట్టణంలో పలు చోట్ల రోడ్డు అస్తవ్యస్తంగా మారాయని కొత్త రోడ్లు వేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముందు పాఠశాలల విద్యార్థులతో ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. మొదటి రోజు ఐదుగురికి సంక్రాంతి కానుక, 14 మందికి రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లక్ష్మీరాజ్యం, తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి, రెండో వార్డు కౌన్సిలర్ రజియా బేగం తదితరులు పాల్గొన్నారు.

బ్యూటీషియన్ కోర్సులో ఉచిత శిక్షణ

బిల్టప్, (కడప) న్యూస్‌టుడే: కడప నగర శివారులోని సిండ్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ (సిండ్‌ఆర్‌సిటీ)లో మహిళలకు బ్యూటీషియన్ మేనేజ్‌మెంట్‌లో 30 రోజుల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు సంస్థ సంచాలకులు లీలా ప్రతాప్ ప్రకటనలో తెలిపారు. అలాగే సెల్ ఫోన్ సర్వీసింగ్‌లో పురుషులకు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల వారు దరఖాస్తు సమర్పించాలని సూచించారు.

తెరపై ఈనాడు

రవి - హలో, **ప్రతాప్** - 2 కంట్రీస్
రాజా (రహత్) - ప్రాజెక్ట్ **మురళి** - ఒక్క క్షణం,
సుధ -10, **తాహర్** - సప్తగిరి ఎల్ఎల్‌బి, **అమీర్** - టైగర్ జిందాహై, **రమేష్ :** ఎంసీఏ , **అప్సర** - రాజుగారి గది-2 **ఎస్ఆర్ సాయిబాబా** - ఎంసీఏ



కొత్తకొట్టాల వీధిలో తీగలు (అంతర చిత్రంలో) చెట్టు కొమ్మకు తాకుతున్న తీగలు

వారి నిర్లక్ష్యం.. వీరికి ప్రాణాంతకం



చిన్నచౌకు (కడప), న్యూస్‌టుడే: కడప మున్సిపల్ మైదానం సమీపంలో నున్న కొత్త కొట్టాలవీధిలో గత కొంత కాలం నుంచి విద్యుత్తు తీగలు చెట్టు కొమ్మలకు తాకుతూ ప్రమాదకరంగా ఉన్నాయి. వర్షం వచ్చినా.. పెద్ద గాలులు వీచినా చెట్టును తాకితే విద్యుదాఘాతం తప్పదు. స్థానికులు భయాందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులకు విన్నవించినప్పటికీ ఎవరూ పట్టించుకోవడం లేదు. వెంటనే మరమ్మతులు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

5న ఉద్యోగాలకు ఎంపికలు

బిల్టప్, (కడప) న్యూస్‌టుడే: జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ- ఎంప్లాయిమెంట్ జనరేషన్ మిషన్ ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ మహిళలకు రైజింగ్‌స్టార్ మొబైల్ సంస్థలో ఉద్యోగాలకు 5వ తేదీన ఎంపికలు నిర్వహిస్తున్నట్లు డీఆర్‌డీఏ పథక సంచాలకులు రామచంద్రారెడ్డి ప్రకటనలో తెలిపారు. కడపలోని టీటీడీసీలో ఈ ఎంపికలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ చదివిన మహిళలు, 19 నుంచి 26 సంవత్సరాల వయస్సులోపు వారు మాత్రమే అర్హులని చెప్పారు. శ్రీసిటిలోని రైజింగ్‌స్టార్ మొబైల్ సంస్థలు ఉద్యోగం చేయాల్సి ఉంటుందని, జిల్లాలోని నిరుద్యోగ మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

మార్కెట్ ధరలు



కడప రైతు బజారులో కూరగాయల ధరలు (నిన్నటివి).. చికెన్, గుడ్లు, మటన్, చేప ధరలు బయట మార్కెట్‌లో పలికిన ధరలు కూడా అదే రోజువి.
- న్యూస్‌టుడే, కడప వ్యవసాయం

కూరగాయలు	కిలోకు ధర రూపాయల్లో..
టమోటా	08
పచ్చిమిరప	20
వంకాయ	16
బెండ	20
బీర	20
కాకర	20
మటిక	20
చిక్కుడు	24
అలసంద	24
అనపకాయలు	24
ఉల్లిపాయలు	40
బంగాళదుంపలు	18
క్యాబేజి	18
క్యారెట్	66
బీన్సు	28
బీట్రూట్	30
కీర	18
దోస	20
దొండ	26
ముల్లంగి	16
అల్లం	48
కాలీఫ్లవర్	32

మాంసం ధరలు..

చికెన్ మామూలు	160
చికెన్ స్కిన్‌లెస్	180
గుడ్లు డజను	42
మటన్	480
చేప	80 నుంచి 140

తిలక్‌నగర్‌లో.... సమస్యల తిష్ట

మురుగు కాలువలు లేక వీధుల్లో దుర్గంధం

కనీస వసతులకు నోచుకోని వైనం

నిద్రావస్థలో నగరపాలక అధికారులు

కడప పురపాలిక నుంచి నగరపాలికగా మారిన తరువాత నగరవాసులు సంతోషపడ్డారు. ముఖ్యంగా శివారు కాలనీ ప్రజల సంతోషానికి అవధుల్లేవు. కనీస వసతులకు దూరంగా.. అనారోగ్యాలకు దగ్గరగా జీవించే శివారు ప్రాంతాల ప్రజలు ఇక అన్ని సమస్యలు తీరుతాయని అనుకున్నారు. కానీ వారి ఆశలు ఆవిరయ్యాయి. నగరపాలక అధికారులు పన్నులు వసూలు చేయడంలో చూపిన శ్రద్ధ, ప్రజల సమస్యల పరిష్కారంలో చూపకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నగర శివారులోని తిలక్‌నగర్ కాలనీ వాసులు సరిగ్గా ఇలాంటి సమస్యలనే ఎదుర్కొంటున్నారు. పన్నులు కడుతున్నా.. కనీస వసతులైన మురుగు కాలువలు, వీధి దీపాలు, సిమెంట్ రోడ్లు వేయకపోవడం దారుణమని స్థానికులు వాపోతున్నారు. చెత్త తరలించే వారు రాకపోవడంతో వీధి చివరన చెత్తన నిల్వ ఉంచి, తరువాత దహనం చేస్తున్నామని, నగరపాలకలో ఉండి ఇలాంటి పరిస్థితి వస్తుందని అనుకోలేని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.



మట్టిరోడ్లు, ఆపై ప్రమాధకరంగా మ్యాన్‌హోల్



మురుగుకాలువలు లేక వీధుల్లో ప్రవహిస్తున్న మురుగునీరు

కడప, (ఎస్బీఐ కాలనీ) న్యూస్‌టుడే: తిలక్‌నగర్‌లో సుమారు వెయ్యికి పైగా నివాసులు ఉన్నాయి. ఈ ప్రాంతంలో కొన్నేళ్ల క్రితం భూగర్భ మురుగు నీటి కోసం వీధులను ధ్వంసం చేశారు. అసలే మట్టిరోడ్డు, ఆపై దుమ్మూ ధూళితో స్థానికులు నానా అవస్థలు పడ్డారు. భూగర్భ మురుగునీటి వ్యవస్థ మార్గబిలాలను అస్తవ్యస్తంగా ఏర్పాటు చేశారు. రోడ్డు కంటే ఎత్తుగా ఉండడంతో ఎక్కువగా ప్రమాదాలు సంభవిస్తున్నాయి. కొన్ని మార్గబిలాలు ధ్వంసమయ్యాయి. మరికొన్ని పిల్లలకు ప్రమాదకరంగా మారాయి. అలాగే పాఠశాల సమీపంలో విద్యుత్తు నియంత్రిక అత్యంత ప్రమాదకరంగా ఉందని, పిల్లలను నిత్యం కంటికి రెప్పలా చూసుకోవాల్సి వస్తుందని తల్లిదండ్రులు చెబుతున్నారు. ఇన్ని సమస్యలున్నా.. నగరపాలక అధికారులు తొంగి కూడా చూడరని, అసలు నగరపాలక సంస్థలో ఉన్నామా? లేక అరణ్యంలో ఉన్నామా? అన్న అనుమానంగా ఉందని వాపోతున్నారు. ఇప్పటికైనా నగరపాలక అధికారులు తిలక్‌నగర్ కాలనీ సమస్యలు పరిష్కరించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

సమస్యల పరిష్కారానికి చొరవ చూపండి



తిలక్‌నగర్, అంబేడ్కర్ నగర్ కాలనీలను కలిపే ప్రాంతంలో ప్రమాదకరంగా విద్యుత్తు నియంత్రిక ఉంది. పిల్లలు విద్యుత్తు షాకుకు గురవుతున్నారు. ఆ ప్రాంతం నుంచి దానిని తొలగించాలి. అలాగే మురుగు కాలువలు, సిమెంట్ దారులు నిర్మించాలని అనేక మార్లు అధికారులను మొరపెట్టుకున్నాం. పట్టించుకునే నాథుడే లేడు. చెత్తవారు కానరారు, దోమలవ్యాప్తి అధికంగా ఉంది. అనారోగ్యాలకు గురవుతున్నాం. నగరపాలక అధికారులు స్థానిక సమస్యల పరిష్కారానికి చొరచూపితే బాగుంటుంది.

-జి.నాగేందర్, స్థానికులు

సమస్యల పరిష్కారానికి ప్రణాళికలు

తిలక్‌నగర్ కాలనీలో భూగర్భ మురుగునీటి వ్యవస్థ పనులు జరిగిన తరువాత సమస్యలు అధికమయ్యాయి. మురుగు కాలువలు, సిమెంట్‌రోడ్లు, దోమల నివారణకు ఇలా అనేక సమస్యల పరిస్కారానికి కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. ఏ సమస్యను ఎలా, ఎప్పుడు పరిష్కరించాలన్న దానిపై ప్రణాళికలు రూపొందిస్తున్నాం. త్వరలో ప్రజల స్థానిక సమస్యలు తీరుతాయి.

-నాగరాజు, నగరపాలక పారిశుద్ధ్య అధికారి



రోడ్డుకు మధ్యలో, ఇళ్లకు ఆనుకుని ప్రమాధకరంగా ఉన్న విద్యుత్తు నియంత్రిక

వానొస్తే నరకమే



తిలక్‌నగర్ కాలనీలో రోడ్లు సరిగా లేవు. మెటల్ రోడ్లు భూగర్భ మురుగునీటి వ్యవస్థ కోసం తవ్వేశారు. గుంతలమయంగా మారాయి. వానొస్తే కాలనీ వాసుల కష్టాలు అన్నీ ఇన్నీ కావు. మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తుంది. ఈ ప్రాంతంలో చిన్న చిన్న పనులు చేసుకుని జీవించే వారు ఎక్కువుగా ఉన్నారు. స్థానిక సమస్యల కారణంగా రోగాల బారిన పడుతున్నారు. అరకొరగా వచ్చే కూలీ డబ్బులతో కుటుంబం కడవడమే కష్టంగా ఉంటుంది. రోగాలబారిన పడినప్పుడు ప్రజల కష్టాలు దారుణం. కావున నగరపాలక అధికారులు కనీస మౌలిక వసతులు కల్పించి, ఆరోగ్యకర కాలనీగా మార్చాలి.

- రామరాజు, తిలక్‌నగర్ కాలనీ



కాలమానిని ఆవిష్కరిస్తున్న సీఈ వరదరాజు

కాలమానిని ఆవిష్కరణ

మారుతీనగర్ (కడప), న్యూస్‌టుడే: జలవనరులశాఖ సహాయ కార్యనిర్వాహక ఇంజినీర్ల సంఘం 2018 కాలమానిని జిల్లా జలవనరులశాఖ ముఖ్య ఇంజినీరు వరదరాజు, కన్‌స్ట్రక్షన్ సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజినీరు ఎన్ఆర్ఎస్. ప్రసాద్‌రెడ్డి ఆవిష్కరించారు. ఏపీఏఈఈఎస్ కడప జిల్లా అధ్యక్షుడు గురుమూర్తి, రమేష్, రాజేష్, సుబ్బారెడ్డి, తిరుమలయ్య, సుదర్శన్, అనిత, కల్పన, రాజేష్, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.



కాలమానిని ఆవిష్కరిస్తున్న పాలెం నారాయణ

ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు కృషి చేయాలి

కడప విద్య, న్యూస్‌టుడే: పేద, బలహీన వర్గాల పిల్లలు చదువుతున్న ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు ఉపాధ్యాయులందరూ కృషి చేయాలని మార్కెటింగ్ శాఖ మంత్రి ఆదినారాయణరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం దేవగుడిలోని స్వగృహంలో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) డైరీ, కాలమానిని మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మార్కెటింగ్ శాఖ మంత్రి ఆదినారాయణరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. ఉపాధ్యాయుల బదిలీలను పారదర్శకంగా చేపట్టడానికి కౌన్సెలింగ్ విధానాన్ని ప్రవేశపెట్టిందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగా లేకున్నా ఉద్యోగ, ఉపాధ్యాయులకు 43 శాతం ఫిట్‌మెంట్‌తో పదో పీఆర్సీని అమలు చేశామన్నారు. ప్రభుత్వ పాఠశాలల మౌలిక సదుపాయాలకు, భవనాల నిర్మాణానికి యాన్యుటీ గ్రాంట్ కింద రాష్ట్రంలోని పాఠశాలలకు రూ.300 కోట్లు నిధులను మంజూరు చేశామన్నారు. త్వరలో దాదాపు ఇరవై వేల మంది ఉపాధ్యాయ పోస్టుల ఖాళీల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ను విడుదల చేస్తున్నామన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్యామ్ సుందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గురయ్య, శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఆడిట్ కమిటి సభ్యుడు కృష్ణారెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్లు ఖాదర్‌బాషా, వెంకటరమణ, గౌరవాధ్యక్షుడు చెంచిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు రమణయ్య, మల్లికార్జునరెడ్డి, నాగరాజు, నరసింహారెడ్డి, జిల్లా కౌన్సిలర్లు ఈశ్వరరెడ్డి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



కాలమానిని ఆవిష్కరించిన మంత్రి ఆదినారాయణరెడ్డి, ఏపీటీఎఫ్ నాయకులు

విద్యాభివృద్ధికి కృషి చేయాలి

కడప విద్య, న్యూస్‌టుడే: కడప నగరంలోని మండల వనరుల కేంద్రంలో పీఆర్టీయూ జిల్లా శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన 2018 నూతన సంవత్సర కాలమానిని మండల విద్యాశాఖాధికారుల జిల్లా అధ్యక్షుడు, కడప మండల విద్యాశాఖాధికారి పాలెం నారాయణ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాలెం నారాయణ మాట్లాడుతూ.. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ముందుండి కృషి చేయాలన్నారు. ప్రభుత్వ విద్య అభివృద్ధికి ప్రతి ఒక్కరూ అన్ని విధాలా చొరవ చూపాలన్నారు. సర్కారు బడుల ప్రత్యేకతపై అన్ని పల్లెల్లో విస్తృత ప్రచారం చేయాలన్నారు. కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బండి విశ్వనాథ్‌రెడ్డి, మోపూరి వెంకటశివారెడ్డి, రాష్ట్ర సీపీఎస్ కన్వీనర్ గుజ్జల తిరుపాల్, నాయకులు శ్రీనివాసులు, రామ్మూర్తి, నరసింహులు, నరసారెడ్డి, రమణారెడ్డి, లక్ష్మికాంత్, సాహెబ్‌జాన్ తదితరులు పాల్గొన్నారు.

కడప

సమన్వయంతో పనిచేయండి

కడప సంక్షేమం, న్యూస్‌టుడే: వైకాపా అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డిని కడప నగరానికి చెందిన వైకాపా నాయకులు పాకా.సురేష్‌కుమార్ మంగళవారం వాయల్పాడు వద్ద పాదయాత్రలో కలిసి బీసీ అధ్యయన కమిటీ కార్యక్రమాలపై చర్చించారు. నాయకులందరితో సమన్వయంతో పనిచేసి పార్టీని బలోపేతం చేయాలని జగన్ ఆయన్ను ఆదేశించారు. పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవి ఇచ్చినందుకు పాకా జగన్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఆయన తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని చెప్పారు.

తెరవాలింది లేవండోయ్..

కొక్కొరోకో

కూడళ్లలో ఫ్లెక్సీలు.. నిబంధనలకు నీళ్లు

పట్టించుకోని అధికారులు.. పాలకులు

కడప నగరంలోని ప్రధాన కూడళ్లు ఫ్లెక్సీలతో నిండిపోతున్నాయి. జిల్లాలోనే అత్యంత రద్దీగా ఉండే ఏడురోడ్ల కూడలి చుట్టూ ఫ్లెక్సీలతో ప్రహరీ కట్టారు. నిత్యం వాహనాలతో కిక్కిరిసిపోయే ఇరుకిరుకు కూడలి ఎన్టీఆర్ కూడలి. ఈ కూడలిని ఫ్లెక్సీలు ఆక్రమించాయి. జిల్లా ప్రతిష్ఠకు ప్రతిరూపంగా భావించే కోటిరెడ్డి కూడలికి ఫ్లెక్సీల బాధ తప్పలేదు. వీఐపీలు, వీవీఐపీలు వచ్చి వెళ్లే రాష్ట్ర అతిథి గృహం ప్రహరీ వెంబడి ఫ్లెక్సీలున్నాయి.



కడపకు వన్నె తెచ్చిన కోటిరెడ్డి కూడలిని చుట్టూ కప్పేసిన ఫ్లెక్సీలు



తెర చాటు ప్రమాదాలకు అడ్డాగా ఏడురోడ్ల కూడలి

వైవీ.స్ట్రీట్ (కడప), న్యూస్‌టుడే : కోటిరెడ్డి కూడలిలోనే మురళి థియేటర్ వైపు వెళ్లే మార్గంలో రోడ్డు మధ్య ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఏడురోడ్ల కూడలిలో సిండకేట్ బ్యాంకును ఆనుకుని ఫ్లెక్సీలు ఏర్పాటయ్యాయి. కృష్ణా థియేటర్‌కు ఒకవైపు గల ప్రహరీ వెంట తెరలను ఏర్పాటు చేశారు. ఈ కూడళ్లన్నీ నగరంలో అత్యంత ప్రధానమైనవి. ఈ ప్రధాన కూడళ్లలో ఇంత విచ్చలవిడిగా ఏర్పాటు చేసుకుంటున్నా నగరపాలక అధికారులు చర్యలు తీసుకోకపోవటం గమనార్హం. ప్రతి పట్టణం లేక నగరాల్లోని ప్రధాన రహదారుల పక్కన, కూడళ్లలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయటాన్ని నిషేధించారు. స్థానిక సంస్థలకు రుసుములు చెల్లించినా ఇలాంటి ప్రాంతాల్లో వీటి ఏర్పాటుకు అనుమతి ఇవ్వకూడదు. కానీ కడపలో పరిస్థితులు వేరు. ఎలాంటి అనుమతులు లేకుండానే యథేచ్ఛగా ఇష్టం వచ్చిన చోట ప్రచార తెరలను కట్టేస్తున్నారు. కూడళ్లు, రద్దీ మార్గాల్లోనూ ఏర్పాటు చేయటం వల్ల ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవటం, వాహనచోదకుల దృష్టి మరలడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. నిత్యం వందల సంఖ్యలో కడుతున్న ఈ తెరల వల్ల పర్యావరణానికి హాని కలుగుతోంది. నగరంలో వెలుస్తున్న ఈ తెర పత్రాలను చూస్తే సమాజంలో ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఓ స్థాయిలో ఉన్న వారికి ఎలాంటి నిబంధనలు వర్తించవు అన్న భావన ప్రజల్లో వ్యక్తం అవుతోంది. కనుచూపు మేరలో ఎక్కడా పార్కింగ్ లేని పరిస్థితుల్లో మందుల దుకాణం ముందు ద్విచక్ర వాహనం ఆపితే నిర్దాక్షిణ్యంగా ట్రాఫిక్ పోలీసులు అపరాధ రుసుములు వసూలు చేస్తున్న సందర్భాలున్నాయి. రహదారి పక్కన పట్టకట్టుకుని పొట్టకూటికోసం కష్టపడే వారిమీద నగరపాలక అధికారులు లెక్కలేనన్ని సార్లు అధికారాన్ని ప్రదర్శించి ఉంటారు. నిబంధనలన్నీ సమాజంలోని అతి సామాన్యులకే అన్న రీతిలో వాటిని అమలు చేస్తున్నారు. ఈ ఫ్లెక్సీలను ఏర్పాటు చేసిన కోటిరెడ్డి కూడలికి ట్రాఫిక్ పోలీస్ ఠాణాకు 50 మీటర్ల దూరంలో ఉంది. 100 మీటర్ల దూరంలోనే నగరపాలక సంస్థ కూడా ఉంది.

● ఏడురోడ్ల కూడలికి 100 మీటర్ల దూరంలో వన్‌టౌన్ పోలీస్ ఠాణా ఉంది. ఎన్టీఆర్ కూడలికి 200 మీటర్ల దూరంలో జిల్లా ఎస్పీ కార్యాలయం ఉంది. ఈ కూడళ్ల మీదుగానే నిత్యం జిల్లాలోని అధికారులు రాకపోకలు సాగిస్తూ ఉంటారు. ఆ అధికారులందరికీ నిబంధనలు తెలుసు. కానీ కూడళ్లను ఫ్లెక్సీలతో నింపే దురాచారాన్ని ఆపటానికి మాత్రం ప్రయత్నం చేయరు! నగరంలో పేరెన్నికగన్న హోటళ్లను, వ్యాపార సంస్థలను, నాయకులను, ప్రైవేటు వైద్యశాలలు, కార్పొరేట్ విద్యాసంస్థలను నిబంధనల నుంచి మినహాయించారా అని జనం ప్రశ్నిస్తున్నారు.. కళ్లెదుట జరుగుతున్న నిబంధనల అతిక్రమణలను ప్రజలు, పత్రికలు, స్వచ్ఛంద సంస్థలు గుర్తు చేయాల్సిన పరిస్థితులు రావటం గమనార్హం.



రాష్ట్ర అతిథి గృహం ప్రహరీ వెంట నిత్యం వెలుస్తున్న ఫ్లెక్సీలు

అద్దె బస్సు ఢీ ఒకరికి గాయాలు

కడప నేరవార్తలు: కడప ఒకటో పట్టణఠాణా పరిధిలోని పాత బస్టాండులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలు తగిలాయి. కడపకు చెందిన వినోద్‌కుమార్ పాతబస్టాండులో నడుచుకుంటూ వెళ్తుండగా ఆర్టీసీ అదె బస్సు ఢీకొంది. ప్రమాదంలో అతని కాలికి తీవ్ర గాయాలయ్యాయి. బాధితుడిచ్చిన ఫిర్యాదు మేరకు డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఉక్కు పరిశ్రమపై ప్రకటన చేయాలి

బిల్టప్, (కడప) న్యూస్‌టుడే: కడప జిల్లా పర్యటనకు వస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కడపలో ఉక్కు పరిశ్రమపై ప్రకటన చేయాలని ఉక్కు సాధన ఐక్యవేదిక నాయకులు డాక్టర్ ఓబుల్ రెడ్డి, రామకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం కడపలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి రాయలసీమ వాసి కావున, ఇక్కడి పరిస్థితులు అన్నీ కూడా తెలుసునని, కడపలో ఉక్కు ఆవశ్యకతేమిటో కూడా తెలుసని, కావున స్పష్టమైన ప్రకటన చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం పరిశ్రమ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని కోరిన దరిమిలా ఇక్కడ కల్పించే వసతులు, వనరులు తెలియజేయాలని అన్నారు. సమావేశంలో జోగి రామిరెడ్డి, రాఘవ రెడ్డి, జగదీష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

కార్యదీక్షాపరుడు పాలెం

కడప విద్య, న్యూస్‌టుడే : మండల విద్యాశాఖాధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు పాలెం నారాయణను మంగళవారం కడప నగరంలోని ఎంఆర్‌సీ కార్యాలయంలో ఎస్టీయూ నగర శాఖ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఇలియాస్‌బాషా మాట్లాడుతూ.. కడప మండల విద్యాశాఖాధికారి పాలెం నారాయణ కార్యదక్షుడని అందిరితో కలిసే స్వభావం కల వ్యక్తి అని కొనియాడారు. మండల విద్యాశాఖాధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఆయన ఎన్నిక కావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎస్టీయూ నగర అధ్యక్షుడు మహబూబ్‌బాషా, ఆర్థిక కార్యదర్శి అబ్దుల్ వాజీద్, రాష్ట్ర నాయకులు సనావుల్లా, రమణారెడ్డి, జిల్లా నాయకులు హైదర్‌వలి, సాదిక్, అస్లాం, రెడ్డినాయక్, నూరుల్లా పాల్గొన్నారు.

కోటిరెడ్డి కళాశాలలో జన్మభూమి

మారుతీనగర్ (కడప): అయిదో విడత జన్మభూమి ప్రణాళికను కోటిరెడ్డి మహిళా కళాశాలలో మంగళవారం ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుబ్బలక్షుమ్మ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తలపెట్టిన జన్మభూమి-మాఊరు కార్యక్రమాల్లో ముఖ్యంగా గ్రామాభివృద్ధి కోసం సంక్షేమం, విద్య, మౌలిక సదుపాయాలు, ఆరోగ్యం, తాగునీరు తదితర అంశాలతో ప్రారంభించడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో జన్మభూమి కో-ఆర్డినేట్ విజయలక్ష్మి, ఎన్‌సీసీ అధికారి యుగవాణి, అధ్యాపకులు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాద శక్తులపై చర్యలేవీ?

బిల్టప్, (కడప) న్యూస్‌టుడే: సామాజిక ఉద్యమకారిణి, శాతవాహన విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ సుజాతపై భాజపా, ఆర్ఎస్ఎస్, ఏబీవీపీ మతోన్మాదులు దాడి చేశారని, తక్షణమే వారిపై చర్యలు తీసుకోవాలని అభావిస రాష్ట్ర సహాయక కార్యదర్శి సురేష్ డిమాండ్ చేశారు. మంగళవారం కడపలోని గాంధీ విగ్రహం వద్ద నిరసన చేశారు. తక్షణమే ప్రొఫెసర్‌పై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని, లేకపోతే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు అంకుశం, క్రాంతి పాల్గొన్నారు.

మీ సేవలను గుర్తించుకుంటాం

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: జిల్లా పోలీసుశాఖ సుదీర్ఘ కాలంగా సేవలందించిన మీ సేవలను ఎప్పటికీ గుర్తించుకుంటుందని ఆర్ఐ విజయకుమార్ అన్నారు. జిల్లా పోలీసు శాఖలో వివిధ విభాగాల్లో పని చేస్తున్న ముగ్గురు సిబ్బంది పదవీ విరమణ పొందారు. ఈ మేరకు ముగ్గురిని మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జ్ఞాపికలిచ్చిన సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్ఐ మాట్లాడుతూ.. అనునిత్యం ఎన్నో ఒడిదొడుకులు మధ్య విధులు నిర్వహించారు. మంచిగా సేవలందించారని కొనియాడారు. కార్యక్రమంలో పరిపాలనాధికారి రాజశేఖర్‌తో పాటు పలువురు ఉన్నారు.

జగన్‌కు సంపూర్ణ మద్దతు

కడప సంక్షేమం, న్యూస్‌టుడే: వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రకు కడప నగరానికి చెందిన ఆడిటర్ ఖాసింఖాన్ తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. మంగళవారం ఆయన చిత్తూరు జిల్లా వాయల్పాడులో జగన్ మోహన్‌రెడ్డిని కలిసి 2019 సార్వత్రిక ఎన్నికల్లో తాము వైకాపా గెలుపునకు కృషి చేస్తామని చెప్పారు. జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చూడాలన్నది తమ లక్ష్యమన్నారు. వైఎస్.రాజశేఖర్ రెడ్డి గతంలో తనకు హిందూపురం పార్లమెంటు స్థానాన్ని కేటాయించారని చెప్పారు. వైఎస్ కుటుంబీకులు తనకు ఇచ్చిన ప్రాధాన్యతకు తగిన సేవలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఎస్ఎఫ్.బాషా, గౌస్‌బాషా, అలీ ఖాన్, మన్సూర్, దౌలత్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

కిక్కిరిసిన ఆర్టీసీ బస్టాండు

చిన్నచౌకు (కడప), న్యూస్‌టుడే: కడప ఆర్టీసీ బస్టాండు మంగళవారం ప్రయాణికులతో కిక్కిరిసిపోయింది. కొత్త ఏడాది ఇంటి వద్ద తల్లిదండ్రులు, బంధువులతో సంతోషంగా ఉండాలనుకునే వారందరూ వచ్చారు. ఈ మేరకు వారందరూ తిరుగు ప్రయాణమయ్యారు. కర్నూలు, చిత్తూరు, నెల్లూరు, అనంతపురం తదితర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులతో ఆర్టీసీ బస్టాండు నిండిపోయింది. ఆర్టీసీ అధికారులు ప్రయాణికులకు కావాల్సిన బస్సు సర్వీసులన్నింటినీ ఏర్పాటు చేశారు.



ప్రయాణికులతో కిటకిటలాడుతున్న బస్టాండు

కమలాపురం

జోనల్‌స్థాయి క్రీడలు వాయిదా

కొండపేట(చెన్నూరు), న్యూస్‌టుడే : గ్రామంలోని ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు ఉమామహేశ్వరి ఆధ్వర్యంలో మంగళవారం బేస్ బాల్, సాఫ్ట్‌బాల్ జోనల్‌స్థాయి క్రీడలు నిర్వహించాల్సి ఉంది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వాటిని తాత్కాలికంగా నిలిపి వేశారు. జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా బాలబాలికలకు స్నేహపూర్వక క్రీడలు నిర్వహించారు. విజేతలైన వారికి త్వరలో బహుమతులు అందజేస్తామని ప్రధానోపాధ్యాయురాలు చెప్పారు.



బాలికల విజేత జట్టుతో ప్రధానోపాధ్యాయురాలు ఉమామహేశ్వరి

అనిమెలలో వైద్యశిబిరం

వీరపునాయునిపల్లె, న్యూస్‌టుడే : జన్మభూమి కార్యక్రమంలో భాగంగా వైద్యాధికారి కృష్ణచైతన్య ఆధ్వర్యంలో అనిమెల, తలపనూరు గ్రామాల్లో వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. శిబిరానికి హాజరైన 186 మందికి వైద్యసేవలు అందచేశారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

రహదారులు ఇలా... రాకపోకలు ఎలా?



మొయిళ్లచెరువులో రహదారిపైకి చేరిన వృథా నీరు..



అడవిచెర్లోపల్లెలో రహదారిపై ప్రవహిస్తున్న నీరు..



కొమ్మద్ది నుంచి బుసిరెడ్డిపల్లెకు వెళ్లే రహదారిపై మురుగు నీటి నిల్వ

వీరపునాయునిపల్లె, న్యూస్‌టుడే : మండల పరిధిలోని పలు గ్రామాల రహదారులు అధ్వానంగా మారాయి. ఏళ్లతరబడి మరమ్మతుకు నోచుకోలేదు. గుంతలుపడి కంకర తేలిన దారుల్లో రాకపోకలు సాగించాలంటే వాహనదారులు, పంట ఉత్పత్తులను ఇంటికి తరలించడానికి రైతులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో ఉపాధి హామీ పథకంలో పంట పొలాలకు వెళ్లే రహదారులను తాత్కాలికంగా మరమ్మతు చేయించారు. మరికొన్నింటిని అలానే వదలివేశారు. మరికొన్ని మార్గాలకు రూ.లక్షలు ఖర్చు చేసినా ప్రయోజనం లేదు. పంట ఉత్పత్తులు ఇంటికి చేర్చాలంటే అన్నదాతల అవస్థలు అన్నీఇన్నీ కాదు. ట్రాక్టర్లు, ఎద్దుల బండ్లు వెళ్లేందుకు అవకాశం లేకుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొయిళ్లచెరువు, అడవిచెర్లోపల్లె గ్రామాల్లో మురుగు, కుళాయిల నీటిని వీధుల్లోకి వదలుతున్నారు. ఆ నీరంతా రోడ్డుపైకి చేరి రహదారి గుంతలమయంగా మారింది. పాదచారులు బురదనీటిలోనే నడచి వెళ్లాల్సి వస్తోంది. వాహనాలు ఇరుక్కుపోతున్నాయి. వెంకటాపురం నుంచి పంటపొలాలకు వెళ్లాదారి కంపచెట్లతో నిండి ఉంది. రాకపోకలకు కష్టంగా మారింది. కొమ్మద్ది గ్రామంలో పంటపొలాల నుంచి వచ్చే నీరు రోడ్డుపై ప్రవహిస్తుండడంతో రహదారి గుంతలమయంగా మారింది. అధికారులు స్పందించి రహదారుల నిర్మాణం చేపట్టి సమస్య లేకుండా చూడాలని కోరుతున్నారు. సమస్యపై మండల అభివృద్ధి అధికారి వీరరాఘవరెడ్డిని వివరణకోరగా రహదారిపైకి నీరు వదలకుండా చర్యలు తీసుకుంటామని, పంచాయతీ నిధులతో పంటపొలాల రహదారులను మరమ్మతు చేయిస్తాం. ఆర్‌అండ్‌బీ రహదారుల మరమ్మతు విషయమై ఆశాఖ అధికారులకు నివేదిక పంపుతామన్నారు.

కాలమానిని ఆవిష్కరణ

పెండ్లిమర్రి : టిఎన్‌ఎస్‌ఎఫ్ నూతన కాలమానిని మంగళవారం పెండ్లిమర్రి జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ నాగన్న ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి మంచి ఫలితాలు సాధించి ఉన్నతశిఖరాలకు చేరుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యాకుడు రాజారావు, టిఎన్‌ఎస్‌ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబుల్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి సూర్యప్రకాశ్‌రెడ్డి, మండల కమిటీ అధ్యక్షుడు గంగాధర్‌రెడ్డి పాల్గొన్నారు.

వీరపునాయునిపల్లె : రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం కాలమాని, దైనందినిని మంగళవారం ఎంఈవో జాఫర్‌సాదిక్ ఆవిష్కరించారు. ఆ సంఘం మండలశాఖ అధ్యక్షుడు సావుద్దీన్, జనరల్ సెక్రటరీ ప్రతాప్‌రెడ్డి, జిల్లా బాధ్యులు శంకరరెడ్డి, గంగులయ్య, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కాలమానిని ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపల్ నాగన్న, టిఎన్‌ఎస్‌ఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఓబుల్‌రెడ్డి

బాధిత కుటుంబాలను ఆదుకుంటాం



బాధిత కుటుంబసభ్యులతో మాట్లాడుతున్న తెదేపా నియోజకవర్గ బాధ్యుడు పుత్తానరసింహారెడ్డి

పెండ్లిమర్రి, న్యూస్‌టుడే : మండల పరిధిలోని ఇందిరానగర్ వద్ద సోమవారం తెల్లవారజామున కారు ఢీకొన్న ప్రమాదంలో ఐదుగురు మృతిచెందిన విషయం విధితమే. బాధిత కుటుంబీకులను మంగళవారం సాయంత్రం తెదేపా నియోజకవర్గ బాధ్యుడు పుత్తా నరసింహారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి దృష్టికి తీసుకెళ్లి ఆర్థిక సాయం అందేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఒక్కో కుటుంబానికి రూ.5వేల చొప్పున సొంత నిధులు అందజేశారు. ప్రధాన రహదారిలో గ్రామం వద్ద వేగనిరోధకాలు ఏర్పాటు చేయించాలని కోరగా పుత్తా స్పందిస్తూ ఆర్‌అండ్‌బీ అధికారులతో మాట్లాడి వేయిస్తామన్నారు. తెదేపా మండల కన్వీనర్ గంగిరెడ్డి, నాయకులు శ్రీనివాసులురెడ్డి, వరదారెడ్డి, శ్రీనాథరెడ్డి, కిశోర్‌కుమార్‌రెడ్డి, విజయసారథిరెడ్డి, కేపీ నరసింహారెడ్డి, అన్నమయ్య, రఘునాథరెడ్డి, గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక



విద్యార్థిని వనజను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

చింతకొమ్మదిన్నె, న్యూస్‌టుడే : మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థిని వనజ జిల్లా స్థాయిలో జరిగిన వైజ్ఞానిక ప్రదర్శన(సైన్సుఫేర్)లో ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయికి ఎంపికైంది. మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎన్.వి. మురళిమోహన్, ఉపాధ్యాయులు వనజను అభినందించారు. వాటర్ లెవెల్ ఇండికేటింగ్ అలారమ్ అనే నమూనా తయారు చేసి అందరి నుంచి ప్రశంసలు అందుకుందన్నారు. నమూనా తయారు చేయడానికి విద్యార్థికి సహకరించిన సైన్సు ఉపాధ్యాయులు ఎం.రామచంద్రయ్య, బి.మురళిమోహన్, పి.వెంకటసుబ్బయ్య, ఎం.నాగిరెడ్డిని అభినందించారు. యూటీఫ్ జల్లా కార్యదర్శి పాలెం మహేష్‌బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కమలాపురంలో మార్కెట్ ధరలు

(నిన్నటివి)



రకాలు	కిలో (రూ॥)
మటిక	26
టమోటా	10
బీన్స్	40
దొండకాయలు	28
క్యారెట్	50
కాలీఫ్లవర్(ఒకటి)	12
కాకరకారయలు	30
పచ్చిమిర్చి	26
వంకాయలు	28
బెండకాయలు	26
ఉర్లగడ్డలు	26
చిక్కుడు	28
బీట్రూట్	40
అల్లం(పాతది)	60
అల్లం(కొత్తది)	50
ముల్లంగి	28
బీరకాయలు	32
అలసంద	28
ఎర్రగడ్డలు	50
మునగకాయలు (నాలుగు)	12
నిమ్మకాయలు (డజను)	10
అనప	30
కరివేపాకు(కట్ట)	10
కొత్తిమీర(కట్ట)	10

మాంసం ధరలు



	కిలో (రూ)
మటన్	440
చికెన్	160
చికెన్ స్కిన్‌లెస్	180
నాటుకోడి స్కిన్	350
గుడ్లు(డజను)	60
చేపలు	150

తెరపై ఈనాడు

కమలాపురం : ప్రదీప్ : ఎంసీఏ
చెన్నూరు : కృష్ణ : అదిరింది
కడపలో.. రవి - హలో, **ప్రతాప్ -** 2 కంట్రీస్, **రాజా (రహత్) -** ప్రాజెక్ట్, **మురళి -** ఒక్క క్షణం, **సుధ -** ఆక్సిజన్, **తాహర్ -** సప్తగిరి ఎల్ఎల్‌బి, **అమీర్ -** టైగర్ జిందాహై, **రమేష్ :** ఎంసీఏ, **అప్సర -** రాజుగారి గది-2, **ఎస్ఆర్ సాయిబాబా -** ఎంసీఏ

గోటూరు కాలనీకి సమకూరని వసతులు



విద్యుత్తు తీగలకు వేలాడదీసిన సీసాలు..



మురుగుపారక కంపు కొడుతున్న కాలువ

గోటూరు(వల్లూరు), న్యూస్‌టుడే : గోటూరు సమీపంలోని ఎస్సీకాలనీ వసతులకు దూరంగా ఉంది. కాలనీలో నివశిస్తున్న వారంతా కూలిపనులు చేసుకుని జీవనం సాగిస్తున్నారు. మురుగు, విద్యుత్తు సరఫరా వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. విద్యుత్తు తీగలు కిందికి వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్నాయి. నివాస గృహాలకు విద్యుత్తు కనెక్షన్ తీసుకునే విధానం ప్రమాదకరంగా ఉంది. స్తంభం వద్ద కొక్కీలు తగిలించి సర్వీసు తీసుకుంటున్నారు. తీగలు గాలికి కదలకుండా సీసాలలో ఇసుకను నింపి వేలాడతీశారు. సీసాలు గాలికి తెగి కింద వెళుతున్నవారి మీద పడితే ప్రమాదం ముంచుకొచ్చినట్లే. చిన్నగాలి వీచినా సరఫరాలో అంతరాయం ఉంటోంది. నెలనెలా బిల్లులు చెల్లిస్తున్నా విద్యుత్తుశాఖ అధికారులు నిర్లక్షంగా వ్యవహరిస్తున్నారని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. కాలనీలోని కాల్వల్లో పూడిక తీయడం మరిచారు. మురుగు నిల్వ ఉండి కంపుకొడుతున్నా పట్టించుకునేవారు లేరు. కాలనీలో సిమెంటు రహదారులు లేవు. వసతులు కల్పించాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా చర్యలు లేవని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై ఈవోపీఆర్డీ రామాంజులు, విద్యుత్తుశాఖ లైన్‌మెన్ జ్వాలాను వివరణకోరగా పరిశీలించి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

చంద్రన్న కానుకల పంపిణీ

కమలాపురం, న్యూస్‌టుడే : సంక్రాంతి పండుగను పేద, ధనిక అన్న తేడా లేకుండా ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని ప్రభుత్వం చంద్రన్న కానుకలు అందజేస్తోందని సర్పంచి రఘురామిరెడ్డి అన్నారు. మంగళవారం పందిళ్లపల్లె గ్రామంలో చంద్రన్న సంక్రాంతి కానుకలు అందజేశారు. తెదేపా నాయకులు రామ్మోహన్‌రెడ్డి, మహబూబ్‌బాషా, కె.చంద్రశేఖర్‌రెడ్డి, అన్వర్‌బాషా పాల్గొన్నారు.

నందిమండలం(పెండ్లిమర్రి) : సంక్రాంతి పండుగను ప్రజలు సంతోషంగా జరుపుకోవాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యమని, ఇందుకోసం చంద్రన్న సంక్రాంతి కానుకలు అందిస్తున్నారని డీలర్ల సంఘం మండల కమిటీ అధ్యక్షుడు పి.చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం నందిమండలం గ్రామంలోని 18వ చౌకదుకాణంలో బియ్యం కార్డుదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు.



చంద్రన్న కానుకలు అందజేస్తున్న సర్పంచి రఘురామిరెడ్డి

బ్యూటీషియన్ కోర్సులో ఉచిత శిక్షణ

బిల్టప్, (కడప) న్యూస్‌టుడే: కడప నగర శివారులోని సిండ్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ (సిండ్‌ఆర్‌సిటీ)లో మహిళలకు బ్యూటీషియన్ మేనేజ్‌మెంట్‌లో 30 రోజుల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు సంస్థ సంచాలకులు లీలా ప్రతాప్ ప్రకటనలో తెలిపారు. అలాగే సెల్‌ఫోన్ సర్వీసింగ్‌లో పురుషులకు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

మైదుకూరు

సీపీఎం మండల కార్యదర్శిగా గురివిరెడ్డి

బ్రహ్మంగారిమఠం(మైదుకూరు), న్యూస్‌టుడే : సీపీఎం బ్రహ్మంగారిమఠం మండల కార్యదర్శిగా గురివిరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పార్టీ మండల మహాసభ సందర్భంగా కమిటీ ఎన్నిక నిర్వహించినట్లు పార్టీ నాయకులు తెలిపారు. వరుసగా రెండోసారి గురివిరెడ్డిని ఎన్నుకున్నట్లు వెల్లడించారు. మరో 12 మందిని సభ్యులుగా నియమించినట్లు చెప్పారు.

నేడు రెండు గ్రామాల్లో గ్రామసభలు

దువ్వూరు, న్యూస్‌టుడే : మండల పరిధిలోని ఐ.బయనపల్లె, కృష్ణంపల్లె గ్రామాల్లో బుధవారం జన్మభూమి- మాఊరు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఎ.వి.రమణారెడ్డి తెలిపారు. ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని, ప్రజలు సద్వినియోగం చేసుకుని, సమస్యలను గ్రామసభ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

ప్రతి కుటుంబానికి మరుగుదొడ్డి



విద్యార్థులతో కలిసి ర్యాలీలో పాల్గొన్న అధ్యాపకులు

ఖాజీపేట, న్యూస్‌టుడే : ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్డిని నిర్మించుకుని స్వచ్ఛభారత్ సాకారానికి పాటుపడాలని ఆర్ఈఎస్ కళాశాల ప్రిన్సిపల్ మద్దిలేటిరెడ్డి పిలుపునిచ్చారు. కళాశాలకు చెందిన విద్యార్థులు మంగళవారం మరుగుదొడ్డి ఆవశ్యకత గురించి వివరిస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులు దరిచేరవని, ఆరోగ్యంగా ఉంటారని వివరించారు. అనంతరం అధ్యాపకులు, విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.

లక్ష్మీపేట విద్యార్థిని ప్రతిభ



కల్యాణిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

చాపాడు, న్యూస్‌టుడే : మండలంలోని లక్ష్మీపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి ఆంగ్లమాధ్యమం చదువుతున్న కల్యాణి వరుసగా ప్రతిభా పరీక్షల్లో సత్తా చాటినందుకు ఉపాధ్యాయులు అభినందించారు. డిసెంబరు 23న మేధా కళాశాల వారు నియోజకవర్గ స్థాయిలో పదోతరగతి వారికి ప్రతిభా పరీక్ష నిర్వహించగా 1500 మంది విద్యార్థుల్లో ద్వితీయస్థానం సాధించిందని ప్రశంసించారు. ప్రొద్దుటూరు డివిజన్ స్థాయిలో మ్యాథ్స్ ఫోరం వారు నిర్వహించిన గణిత పరీక్షలో విజేతగా నిలిచినట్లు చెప్పారు. మంగళవారం మేధా కళాశాల ప్రతినిధులు పాఠశాలకు వచ్చి కల్యాణికి నగదుబహుమతి అందించారు. ప్రధానోపాధ్యాయుడు నరహరి శర్మ, గణితశాస్త్ర ఉపాధ్యాయుడు శ్రీనివాసులు, అవార్డీ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కె.ఎల్.వి.రమణయ్య, సైన్సు ఉపాధ్యాయుడు శ్రీనివాసులురెడ్డి, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

రహదారిపై ప్రమాదాల పరుగులు

మైదుకూరు, న్యూస్‌టుడే : రహదారి ప్రమాదాలు భయపెడుతున్నాయి. కుటుంబాలను విషాదంలో నింపుతున్నాయి. ఒకరికి తోడు లేకుండా చేస్తే మరొకరికి పేగుబంధాన్ని తెంచుతున్నాయి. ప్రమాదాలు కుటుంబాలకే కాదు దేశ సామాజిక, ఆర్థిక వ్యవస్థకూ చేటు తెస్తున్నాయి. మానవ తప్పిదాల వల్లనే ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి. వ్యవస్థీకృత లోపాలు మరో కారణం. ప్రమాదాల నివారణకు పోలీసు యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకుంటున్నా ప్రయోజనం లేకుంది. వాహనదారులు, చోదకులు, ప్రజలు మేల్కొంటేనే ప్రమాదాలకు అడ్డుకట్ట వేయవచ్చు.



ఆటోలో చోదకుడి పక్కన కూర్చున్న ప్రయాణికులు



మైదుకూరులో ముగ్గురి మృతికి కారణమైన వాహనం

మద్యం మత్తుతో : మైదుకూరులో డిసెంబరు 31న రాత్రి జరిగిన టెంపో వ్యాను ప్రమాదంలో ముగ్గురు మృతి చెందగా మరో ముగ్గురు గాయపడ్డారు. చోదకుడు మద్యం తాగి వాహనం నడపడం వల్లనే ఈసంఘటన చోటు చేసుకున్నట్లు పోలీసులు చెబుతున్నారు. ప్రమాదంతో కుటుంబాలు పెద్దదిక్కును కోల్పోయాయి. కుటుంబ సభ్యులకు అంతులేని విషాదాన్ని మిగిల్చింది.

పోలీసులు హెచ్చరిస్తున్నా చోదకుల్లో రాని మార్పు

ప్రజల్లో చైతన్యం వస్తేనే ప్రయోజనం

రహదారి సరిగా లేక.. : మైదుకూరు-పోరుమామిళ్ల రహదారి పలుచోట్ల దెబ్బతింది. రాష్ట్ర రహదారి నుంచి జాతీయ రహదారిగా మార్పు చేసినా తాత్కాలిక మరమ్మతులు కరవయ్యాయి. మైదుకూరు మండలం వనిపెంట సమీపంలో దెబ్బతిన్న రహదారి వద్ద ఎడమ వైపున వెళ్లాల్సిన టాటా ఏష్ వాహనం కుడివైపు రావడంతో ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. డిసెంబరు 30న జరిగిన ఈ ప్రమాదంలో శెట్టివారిపల్లెకు చెందిన జయరామిరెడ్డి మృతి చెందాడు. ప్రమాదంతో రహదారికి మరమ్మతుల ఆవశ్యకతను తెలియజేస్తోంది.

నిద్రలేమి : డిసెంబరు 23న దువ్వూరు మండలం ఇడమడక వద్ద కల్వర్టును ఢీకొన్న ప్రమాదంలో మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ఇద్దరు మృతి చెందారు. మరో నలుగురు గాయపడ్డారు. తీర్థయాత్రలకు బయలుదేరి వారం రోజులు విశ్రాంతి లేని ప్రయాణం చేశారు. అలసిసొలసి చేసిన ప్రయాణంలో చోదకుడు నిద్రలోకి జారుకోవడంతోనే ప్రమాదం జరిగింది. చోదకుడు వసీంఅక్రం, పక్కనే కూర్చున్న విజయ్ సీటు బెల్టు ధరించడంతో స్వల్పగాయాలతో బయటపడ్డారు. మధ్యసీటులో కూర్చున్న ఇద్దరు మృతి చెందారు.

◆ డిసెంబరు 26న చాపాడు మండలం విశ్వనాథపురం వద్ద జరిగిన ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడు ఒకరు మృతి చెందగా మరొకరు గాయపడ్డారు. డిసెంబరు 24న ఖాజీపేట మండలం ఆంజనేయకొట్టాలు వద్ద జరిగిన ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన మిని బస్సు బోల్తా పడటంతో ముగ్గురు గాయపడ్డారు. నవంబరు 14న కేసీకాలువ బంగ్లా సమీపంలో జరిగిన ప్రమాదంలో చాపాడు మండలం మొర్రాయిపల్లెకు చెందిన ద్విచక్ర వాహనదారుడు మృతి చెందాడు.

◆ డిసెంబరు 15న ప్రొద్దుటూరు నుంచి ఇటుకలు తీసుకొస్తున్న ట్రాక్టరు మైదుకూరు సమీపంలోని పుల్లయ్యస్వామి సత్రం వద్ద బోల్తాపడింది. ముందు వెళ్తున్న వాహనాన్ని అధిగమించే ప్రయత్నంలో ప్రమాదం జరిగింది. చోదకుడికి తీవ్రగాయాలయ్యాయి.

నిబంధనల అమలేది? : చోదకుడితోపాటు ముగ్గురు ప్రయాణించాల్సిన ఆటోలో పది మంది ప్రయాణికులను ఎక్కిస్తున్నారు. స్టీరింగ్ తిప్పలేని విధంగా ఇరువైపులా ఇద్దరిని కూర్చోబెట్టుకున్నారు. పోలీసుల హెచ్చరికలను బేఖాతరు చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలకు బస్సులు లేని కారణంగా ప్రయాణికులకు ఆటోలే దిక్కయ్యాయి. ఆటోదారులు చెప్పిన విధంగానే కూర్చుని ప్రయాణించాల్సి వస్తోంది. ఇటీవల రహదారి ప్రమాదాలు ఎక్కువ కావడంతో జిల్లా ఎస్పీ బాబూజీ ప్రత్యేక దృష్టి సారించారు. ప్రమాదాలు జరిగే ప్రాంతాలను సూచిస్తూ హెచ్చరిక ఫలకలను ఏర్పాటు చేయించారు. నిద్ర మబ్బు వీడేలా చల్లటి నీళ్లతో ముఖం కడుక్కునేలా చేసి టీ తాగిన తర్వాత వెళ్లేలా చూడాలని పోలీసు సిబ్బందిని అప్రమత్తం చేశారు. కుటుంబ యజమాని ప్రాణాలు కోల్పోతే ఆ కుటుంబం వీధిన పడుతుందనే కారణంతోనే రహదారి ప్రమాదాల నివారణ దిశగా చర్యలు తీసుకున్నారు. ఇన్ని చేస్తున్నా ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి.

ప్రజల్లో చైతన్యం రావాలి



జరుగుతున్న ప్రమాదాలను గుర్తించి ఎవరికివారు చైతన్యం కావాలి. స్వీయ నిబంధనలు పాటించాలి. ఆటోలో డ్రైవర్ పక్కన కూర్చుని ప్రయాణించకూడదని చెబుతున్నాం. ఎక్కువ మందిని తరలించడాన్ని అడ్డుకుంటున్నాం. కేసులు నమోదు చేస్తున్నాం. జరిమానాలు వేస్తున్నాం. అయినా ప్రజల్లో మార్పు రాలేదు. చోదకులు నిబంధనలు పాటించడం లేదు. పోలీసులు ఎందుకు చెబుతున్నారనే విషయాన్ని ప్రజలు గమనించాలి. రోడ్డు ప్రమాదాల్లో ప్రధానంగా యువత మృతి చెందుతున్నారు. ఇది దేశానికి నష్టం. ప్రతిఒక్కరూ చైతన్యవంతులైతే ప్రమాదాలు తగ్గే అవకాశం ఉంటుంది.

- వై.వెంకటేశ్వర్లు, పట్టణ సీఐ, మైదుకూరు

'తెలుగుగంగపై ప్రభుత్వం నిర్లక్ష్యం'



బ్రహ్మంసాగర్‌లో నీటిని పరిశీలిస్తున్న వైకాపా నాయకులు

బ్రహ్మంగారిమఠం(మైదుకూరు), న్యూస్‌టుడే : తెలుగుగంగ ప్రాజెక్టుపై తెదేపా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని వైకాపా రైతు విభాగ జిల్లా అధ్యక్షుడు సంబటూరు ప్రసాదరెడ్డి విమర్శించారు. మంగళవారం పార్టీ నాయకులతో కలిసి బ్రహ్మంసాగర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాయలసీమ ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేస్తున్నారనడానికి తెలుగుగంగ ప్రాజెక్టే నిదర్శనమన్నారు. కర్నూలు జిల్లాలో జీరో కి.మీ నుంచి 18కి.మీ వరకు లైనింగ్ పనులు చేపట్టక పోవడంతో 2వేల క్యూసెక్కులు మించి నీరు తీసుకోలేని పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా తెలుగుగంగపై దృష్టిసారించి కాల్వ లైనింగ్ పనులు పూర్తి చేయించాలని డిమాండు చేశారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక



షబానాను అభినందిస్తున్న ప్రిన్సిపల్స్ పాండురంగన్‌రవి, శ్రీనివాసులురెడ్డి

చాపాడు, న్యూస్‌టుడే : ఒంగోలులో డిసెంబరు 30న డిప్లమో విద్యార్థులకు జరిగిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో సీబీఐటీ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన షబానా ప్రతిభ చూపినట్లు కళాశాల ఛైర్మన్ జయచంద్రారెడ్డి తెలిపారు. డిప్లమో ప్రథమ సంవత్సరం చదువుతున్న షబానా 400 మీటర్ల పరుగుపందెంలో ద్వితీయ, 100 మీటర్ల పరుగులో తృతీయ స్థానం సాధించిందన్నారు. త్వరలో కేరళలో జరగబోయే జాతీయ పోటీలకు అర్హత సాధించిందని ఫిజికల్ డైరెక్టరు సునీల్‌కుమార్ తెలిపారు. షబానాను ప్రిన్సిపల్స్ పాండురంగన్‌రవి, శ్రీనివాసులురెడ్డి అభినందించారు.

మైదుకూరులో మార్కెట్ ధరలు
(నిన్నటివి)



రకాలు	కిలో (రూ॥)
టమోటాలు	10
పచ్చిమిరప	20
బెండకాయలు	30
మటిక్కాయలు	30
వంకాయలు	25
బీట్‌రూట్	25
బంగాళదుంప	30
కాకర	50
క్యాలీఫ్లవర్	40
అల్లం	70
చిక్కుడు	60
క్యారెట్	40
ఎర్రగడ్డలు	60
క్యాబేజీ	50
మునక్కాయలు	120
బీన్స్	30
దొండ	30
ముల్లంగి	40

మాంసం ధరలు



	కిలో (రూ)
మటన్	440
చికెన్	140
100 గుడ్లు	410
డజను	55
చేపలు	100

తెరపై ఈనాడు

విజయ్ : ఎంసీఏ,
భారత్ : హలో
ఖాజీపేట :
రాజ్: ఆక్సిజన్

పెత్తనమంతా జన్మభూమి కమిటీలదే

చాపాడు, న్యూస్‌టుడే : జన్మభూమి కమిటీల పెత్తనంతో ప్రభుత్వం గ్రామ, మండల అధికారుల హక్కులను కాలరాశారని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ఆరోపించారు. మంగళవారం సోమాపురం పంచాయతీలో వైకాపా పల్లెనిద్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ అర్హులకు రేషన్‌కార్డు, పింఛను, ఇళ్లు ఇవ్వలేని, అధికారులను జన్మభూమి సభల్లో ప్రజలచేత తిట్టిస్తున్నారని విమర్శించారు. 2014లో జరిగిన జన్మభూమి వినతులు ఇప్పటికీ పరిష్కారం కాలేదని, పరిష్కరించే అధికారం ఎంపీడీవో, తహసీల్దారు, ప్రజాప్రతినిధికి లేకుండా చేసిన ఘనత ప్రభుత్వానిదేనన్నారు. కేసీకాల్వకు ఫిబ్రవరి వరకు సాగునీరందించాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. వినియోగం తక్కువైనా విద్యుత్తు బిల్లులు ఎక్కువగా వచ్చాయని స్థానిక మహిళలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు బాలనరసింహారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు నరసింహారెడ్డి, సర్పంచి రామాంజనేయులురెడ్డి, నాయకులు లక్షుమయ్య, మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు.



విద్యుత్తు బిల్లులు ఎక్కువ మొత్తంలో వచ్చాయని ఎమ్మెల్యేకి వివరిస్తున్న సోమాపురం దళితవాడ మహిళలు

దైనందిని ఆవిష్కరణ



కాలమానిని, దైనందిని ఆవిష్కరిస్తున్న ఎంఈవో ప్రసాద్

ఖాజీపేట, న్యూస్‌టుడే : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్(యూటీఎఫ్) కృషిచేస్తోందని ఆ సంఘం జిల్లా నాయకురాలు ఉషాతులశమ్మ అన్నారు. స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో మంగళవారం మండల విద్యాశాఖాధికారి సి.వి ప్రసాద్ చేతుల మీదుగా యూటీఎఫ్ దైనందినిని, కాలమానిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. అనంతరం మాజీ మంత్రి డీఎల్ రవీంద్రారెడ్డిని ఆయన నివాసంలో కలిసి కాలమానిని, దైనందిని అందజేశారు. సంఘ నాయకులు సుబ్బారెడ్డి, రవిచంద్రారెడ్డి, బాల ఓబులరెడ్డి, చెన్నారెడ్డి పాల్గొన్నారు.

మైదుకూరు



చాపాడు : మాట్లాడుతున్న పుట్టా సుధాకర్‌యాదవ్

పరిష్కార దిశగా...
సమాధానం చెప్పండి

జన్మభూమి గ్రామసభలో సుధాకర్ యాదవ్

చాపాడు, న్యూస్‌టుడే : ప్రజలు కార్యాలయాలకు, గ్రామసభలకు వచ్చి తమ సమస్యలు చెప్పినప్పుడు వాటి పరిష్కార దిశగా సమాధానమివ్వాలని తెదేపా నియోజకవర్గ బాధ్యుడు పుట్టా సుధాకర్‌యాదవ్ అన్నారు. మంగళవారం అల్లాడుపల్లెలో జన్మభూమి మాఊరు గ్రామసభ నిర్వహించారు. సభలో పలుశాఖలకు సంబంధించి స్థానికులు సమస్యలు లేవనెత్తారు. రుణమాఫీ గురించి అడిగేందుకు మండల కార్యాలయానికి వెళితే మాకు తెలియదని వ్యవసాయశాఖ వారు వెనక్కు పంపినట్లు రైతులు ఆరోపించారు. ఎస్సీకాలనీలో విద్యుత్తు తీగలు కిందకు వేలాడుతున్నాయని చక్కదిద్దాలని రాతపూర్వకంగా చెప్పినా పట్టించుకోలేదున్నారు. ప్రభుత్వం అందించే రాయితీ ఎరువులు దొడ్డిదారిన వెలుతున్నాయని సభ దృష్టికి తెచ్చారు. స్పందించిన పుట్టా సుధాకర్‌యాదవ్ మాట్లాడుతూ గ్రామ, మండలస్థాయి అధికారులున్నా సంబంధిత గ్రామంలో ఏసమస్యలున్నాయని తెలుసుకోకుండా పనిచేయడం ఏమిటని అధికారులను ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రాష్ట్రాభివృద్ధి కోసం నిరంతర కృషి చేస్తుంటే క్షేత్రస్థాయిలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. గర్భిణులకు అంగన్వాడీ కార్యకర్తలు సామూహిక సీమంతాలు చేశారు. నాయకులు గోసుల కృష్ణారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. విశ్వనాథపురం గ్రామసభకు తహసీల్దారు పుల్లారెడ్డి హాజరుకాగా స్థానికుల నుంచి ఎక్కువగా వినతులు వచ్చాయి. సర్పంచి సుధాకర్‌రెడ్డి, అన్నిశాఖల సిబ్బంది పాల్గొన్నారు.

ఖాజీపేట : ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించడానికే జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నిర్వహిస్తోందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెదేపా రాష్ట్రకార్యనిర్వాహక కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి అన్నారు. మంగళవారం చెన్నముక్కపల్లె, భూమాయపల్లె గ్రామాల్లో గ్రామసభ నిర్వహించారు. చెన్నముక్కపల్లెలో సర్పంచి తవ్వా రామిరెడ్డి అధ్యక్షతన జరిగిన గ్రామసభకు రెడ్యం వెంటసుబ్బారెడ్డి, తెదేపా మండలశాఖ అధ్యక్షుడు రెడ్యం చంద్రశేఖర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా కొత్తగా ఐదు లక్షల పింఛన్ల పంపిణీకి శ్రీకారం చుట్టిందన్నారు. వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తోందన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన బియ్యం పత్రాలు, సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరమణ, ఈవో పీఆర్డీ రాధాకృష్ణవేణి, ఏవో నరసింహారెడ్డి, పశువైద్యాధికారి సురేష్‌రెడ్డి, వైద్యురాలు సెల్వియా సాల్మోన్. ఏపీవో ఓబులమ్మ. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కిరణ్‌కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వనిపెంట(మైదుకూరు) : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయశాఖ అడిషనల్ డైరెక్టర్ విజయలక్ష్మి అన్నారు. మంగళవారం వనిపెంట పంచాయతీ కార్యాలయంలో సర్పంచి ఆదం రజియాసుల్తానా అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. రైతులకు రుణ అర్హత పత్రాలను అందజేశారు. అంగన్వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన ప్రదర్శనను తిలకించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ఉత్పత్తులను పరిశీలించారు. బాధ్య ఎంపీడీవో రామానుజం, తహసీల్దారు నాగేశ్వరరావు, వ్యవసాయాధికారి జి.లక్ష్మణ్‌కుమార్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రత్యూష, వైద్యాధికారి మల్లేష్ పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రదర్శన

సంక్షేమం-సంతృప్తి కార్యక్రమంలో భాగంగా సంక్షేమ వసతి గృహాల విద్యార్థులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. బీసీ, ఎస్సీ, గిరిజన వసతి గృహాల విద్యార్థులు పురపాలిక కార్యాలయం నుంచి నాలుగురోడ్ల కూడలి వరకు ప్రదర్శన చేశారు. అంబేడ్కర్ విదేశీ విద్యా పథకం, సంక్షేమం విద్యా వికాసం, ఉపకార వేతనాలు, అత్యాచార నిరోధక చట్టం, సమసమాజ నిర్మాణం, ఉచిత విద్యుత్తు వంటి అంశాలను ప్లకార్డుల ద్వారా ప్రదర్శించారు. గిరిజన పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, వసతి గృహాల సంరక్షకులు నాగకుమార్, బాల ఓబులు, జె.వినోద, నిర్మల, పీవీఎస్ రామగుప్త తదితరులు పాల్గొన్నారు.

శెట్టివారిపల్లె గ్రామసభలో నిరసన

శెట్టివారిపల్లె ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జన్మభూమి-మాఊరు గ్రామసభలో ప్రజల నుంచి నిరసన వ్యక్తమైంది. వార్డు సభ్యురాలు ఎం.శోభారాణి అధ్యక్షతన ప్రారంభమైన కార్యక్రమంలో రహదారులకు ఇరువైపులా కంపచెట్లను తొలగించలేదని, గ్రామ సచివాలయ భవనానికి సున్నం కొట్టించలేదని, విద్యుత్తు మోటార్లకు మరమ్మతులు చేయిస్తే ఇంతవరకు బిల్లులు ఇవ్వలేదని ఆందోళన వ్యక్తం చేశారు. మరుగుదొడ్లు నిర్మించుకున్న వారికి బిల్లులు చెల్లించలేదంటూ విమర్శలు గుప్పించారు. ఎన్నిమార్లు దరఖాస్తు చేసుకున్నా రేషన్‌కార్డులు, పింఛన్లు ఇవ్వలేదంటూ మహిళలు కొందరు వాగ్వాదం చేశారు. నిబంధనల ప్రకారమే రేషన్‌కార్డులు మంజూరు అవుతాయని ఉప తహసీల్దారు నజీర్‌అహ్మద్ వివరణ ఇచ్చారు. జన్మభూమిలో దరఖాస్తు చేసుకుంటే సమస్యలను పరిష్కరిస్తామని కమిషనర్ కె.వి.కృష్ణారెడ్డి తెలిపారు. ఛైర్మన్ రంగసింహ పాల్గొన్నారు.



ఖాజీపేట : ర్యాలీలో పాల్గొన్న ఎంపీడీవో వెంకటరమణ, అధికారులు



మైదుకూరు : ప్రదర్శనలో పాల్గొన్న సంక్షేమ వసతి గృహాల విద్యార్థులు

ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి

కానగూడూరు(దువ్వూరు) : ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించడానికే ప్రభుత్వం జన్మభూమి- మాఊరు గ్రామసభలు నిర్వహిస్తోందని మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం కానగూడూరు, ఇడమడక, నారాయణపల్లె గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి సందేశం చదివి వినిపించారు. బియ్యంకార్డులు, పక్కా గృహాలు, భూసమస్యలు, పింఛన్లు, ఇళ్ల స్థలాల కోసం వినతులు వచ్చినట్లు తహసీల్దారు రవిశంకర్‌రెడ్డి తెలిపారు. ఎంపీడీవో ఎ.వి.రమణారెడ్డి, గృహనిర్మాణశాఖ ఏఈ వీరన్న, ఏవో ప్రవీణ్‌కుమార్, పశువైద్యాధికారి ధనుంజయరెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



దువ్వూరు : చంద్రన్న బీమా మంజూరు పత్రం అందజేస్తున్న మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్లు

ప్రభుత్వానికి చెడ్డపేరు తేవద్దు

మైదుకూరు : ప్రభుత్వానికి చెడ్డపేరు తేకుండా కిందిస్థాయి అధికారులు పనిచేయాలని తెదేపా నియోజకవర్గ బాధ్యుడు పుట్టా సుధాకర్‌యాదవ్ అన్నారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా మంగళవారం పురపాలిక పరిధి కేశలింగాయపల్లెలో వార్డు సభ్యురాలు కేపీ వెంకటలక్షుమ్మ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్‌యాదవ్ మాట్లాడుతూ అర్హులకు పింఛన్లు, రేషన్‌కార్డులు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని పేర్కొన్నారు. తెలుగుగంగ ద్వారా చెరువులకు నీరు ఇచ్చేలా ప్రభుత్వం నుంచి శాశ్వత ఉత్తర్వులు వచ్చాయని దీని వెనుక కృషిని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. కమిషనర్ కె.వి.కృష్ణారెడ్డి, ఏఈ నరసింహులు, ప్రజారోగ్య విభాగ అధికారి శ్రీనివాసులరెడ్డి, నాయకులు ఎరికలయ్య, గుండంరాజు సుబ్బయ్య, బీపీ సుధాకర్‌రెడ్డి, ఏపీ రవీంద్ర, దాసరిబాబు, మారుతి, దండుసుబ్బయ్య పాల్గొన్నారు.

బహ్మంగారిమఠం (మైదుకూరు) : అర్హులను గుర్తించి పేదలకు భూములను పంపిణీ చేయడానికి చర్యలు తీసుకోవాలని తెదేపా బాధ్యుడు పుట్టా సుధాకర్ యాదవ్ రెవెన్యూ అధికారులకు సూచించారు. మంగళవారం బ్రహ్మంగారిమఠం మండలం సోమిరెడ్డిపల్లెలో సర్పంచి శ్రీదేవమ్మ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. సీపీఎం నాయకులు గ్రామసభను అడ్డుకునే ప్రయత్నం చేశారు. ప్రభుత్వ భూముల్లో జరిగిన ఆక్రమణలను తొలగించి పేదలకు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. తహసీల్దారు దామోదర్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు రామగోవిందరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు రామయ్య పాల్గొన్నారు.



బ్రహ్మంగారిమఠం : గ్రామసభలో ప్రతిజ్ఞ చేస్తున్న సుధాకర్‌యాదవ్, జడ్పీటీసీ సభ్యుడు రామగోవిందరెడ్డి

విద్యార్థుల ర్యాలీ...



విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహిస్తున్న వసతిగృహం సంరక్షకుడు మహమ్మద్ బాషిద్

దువ్వూరు : మండల పరిధిలోని పుల్లారెడ్డిపేట ఎస్సీ-1 వసతిగృహ విద్యార్థులు మంగళవారం దువ్వూరులో ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వం పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు, అంబేడ్కర్ విద్యా పథకం, కులాంతర వివాహాలకు ఆర్థిక సాయం, ఏకరూప దుస్తులు, తదితర సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తోందని వసతిగృహ సంరక్షుడు మహమ్మద్ బాషిద్ అన్నారు. ప్రభుత్వ అమలు చేస్తున్న పథకాలను ప్లకార్డులతో ప్రదర్శించారు. సీఆర్పీ అంజాద్‌బాషా పాల్గొన్నారు.

ఇరువర్గాల ఘర్షణ





విచారిస్తున్న పోలీసులు.. గాయపడిన పసలబుజ్జి

మైదుకూరు, న్యూస్‌టుడే : మైదుకూరు సమీప గడ్డమాలవాడలో మంగళవారం రాత్రి ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగింది. కర్రలు, కత్తులతో దాడులు చేసుకున్నారు. ఆరుగురికి గాయాలయ్యాయి. వారిని 108 వాహనంలో ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఓ మహిళ విషయంలో పసల సురేంద్ర, కానుగ చంద్రల మధ్య వివాదం తలెత్తి ఘర్షణకు దారి తీసినట్లు తెలుస్తోంది. సురేంద్ర వర్గానికి చెందిన పసల బుజ్జి, ఇంద్రజ, శ్రీను గాయపడ్డారు. మరో వర్గానికి చెందిన కానుగ చంద్ర, రేణుక, సుబ్బమ్మ గాయపడ్డారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు.



గాయపడిన రేణుక

ఫ్లెక్సీ ఏర్పాటు చేశారని దాడి

మైదుకూరు, న్యూస్‌టుడే : జన్మభూమి కార్యక్రమం సందర్భంగా గ్రామంలోకి పుట్టా సుధాకర్‌యాదవ్‌ను ఆహ్వానిస్తూ ఫ్లెక్సీ ఏర్పాటు చేయగా వైకాపా నాయకులు దాడి చేసి గాయపరిచారని పురపాలిక పరిధి శెట్టివారిపల్లె దళితవాడకు చెందిన నాగిపోగు లక్ష్మీనరసమ్మ మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రిలోని అవుట్‌పోస్టు పోలీసులు కేసు నమోదు చేశారు. బాధితురాలు తెలిపిన వివరాల మేరకు.. తన భర్త చిన్నఓబయ్య గ్రామంలోని అందరితో కలిసి సుధాకర్‌యాదవ్‌ను ఆహ్వానించాలని ఫ్లెక్సీ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. వైకాపాకు చెందిన పందింటి రమేష్, అతని తమ్ముడు రాజశేఖర్, భద్రి, ప్రేమ్‌కుమార్, ధీరజ్, రాజు, రాజేష్, మరికొందరు దాడి చేసి గాయపరిచారన్నారు. అడ్డు వచ్చిన నారు సుబ్బరాయుడు, పెద్ద సుబ్బిగాండ్ల రాంప్రసాద్‌పై కూడా దాడి చేసినట్లు తెలిపారు. గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పుట్టా సుధాకర్‌యాదవ్, గ్రంథాలయ సంస్థ జిల్లా డైరెక్టర్ ఏపీ రవీంద్ర పరామర్శించారు.



గాయపడిన మహిళ

ప్రొద్దుటూరు

మహాలక్ష్మి అమ్మవారి హోమం

మైదుకూరు రోడ్డు (ప్రొద్దుటూరు) : పట్టణంలోని పాతమార్కెట్ వద్దగల శ్రీ లలితా దేవి, రతనాల వేంకటేశ్వరాలయంలో జనవరి 7వతేదీన మహాలక్ష్మి హోమం నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. జనవరి 7న ఉదయం 7-30 గంటలకు విష్వక్సేనపూజ, భగవత్పుణ్యాహ వాచకం, ఆచార్యదివరణం, ప్రధాన కలశారాధన,, నవపద్మామండలారాధనం, లక్ష్మీకుంకుమార్చన, కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు సామగ్రి

గ్రామ పంచాయతీ నిధులు - సమకూరుతున్న సౌకర్యాలు

ఈ చిత్రంలో కనిపిస్తున్నది దొరసానిపల్లె అంగన్వాడీ కేంద్రం. ఇందులో 28 మంది చిన్నారులతోపాటు 16 మంది గర్భిణులు, బాలింతలు లబ్ధి పొందుతున్నారు. ఇక్కడ వీరికి అవసరమైన సదుపాయాలు పూర్తి స్థాయిలో లేవు. వంట చేసేందుకు తగిన సామగ్రి లేక ఇబ్బందులు ఎదురయ్యాయి. ఇటీవల గ్రామ పంచాయతీ నిధులతో ఈ అంగన్వాడీ కేంద్రానికి రూ. 5 వేల విలువైన కుర్చీలు, భోజనం ప్లేట్లు, గ్లాసులు, చాపలు, నీటి క్యాన్ తదితర సామగ్రిని అందించారు. కేంద్రం ఆవరణలో వివిధ రకాల చెట్లతో ఆహ్లాదకరమైన వాతావరణం ఉండటంతో చిన్నారులు సంతోషంగా వస్తున్నారు.



వైఎంఆర్ కాలనీ (ప్రొద్దుటూరు), న్యూస్‌టుడే: దీర్ఘకాలంపాటు నిర్లక్ష్యానికి గురైన అంగన్‌వాడీ కేంద్రాలకు క్రమంగా సౌకర్యాలు సమకూరుతున్నారు. అందమైన ఆట బొమ్మలు.. అబ్బుర పరిచే గోడలపై చిత్రాలు, ఆకట్టుకునే అక్షరాలు, ఆహ్లాదకరమైన వాతావరణం ఇలా అంగన్వాడీ కేంద్రాలు రూపుదిద్దుకుంటున్నాయి. దీంతో చిన్నారులు ఆసక్తిగా కేంద్రాలకు హాజరవుతున్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందించి వారిని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలను నిర్వహిస్తోంది. దీనికోసం వారికి ప్రతినెలా అందించే పౌష్టికాహారానికి కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోంది. దీనికితోడు కేంద్రాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దేలా కృషి సాగుతోంది. ఈ నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలకు గ్రామ పంచాయతీ నిధులతో అవసరమైన సామగ్రిని అందుబాటులోకి తీసుకువస్తున్నారు. పూర్తి స్థాయిలో తగిన సౌకర్యాలు అందుబాటులోకి తెచ్చి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నారు.

● ప్రొద్దుటూరులో రెండు ఐసీడీఎస్ ప్రాజెక్టులు పనిచేస్తున్నాయి. గ్రామీణ ప్రాజెక్టు పరిధిలో మొత్తం 328 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయి. ప్రొద్దుటూరుతోపాటు చాపాడు, మైదుకూరు, దువ్వూరు మండలాలు కూడా ఈ ప్రాజెక్టు పరిధిలోకి వస్తాయి. వీటన్నింటిలో ఆరు నెలల నుంచి ఏడాదిలోపు వయస్సున్న చిన్నారులు 2321, ఏడాది నుంచి మూడేళ్లలోపు బాలలు 6943, మూడు నుంచి ఆరేళ్లలోపు చిన్నారులు 6042 మంది ఉన్నారు. వీరితోపాటు 2035 మంది గర్భిణులు, 1890 మంది బాలింతలున్నారు. వీరందరికీ ప్రభుత్వం కోట్ల రూపాయలు వ్యయం చేసి పౌష్టికాహారం అందిస్తోంది. అయినా చాలాచోట్ల అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు అవసరమైన సదుపాయాలు, సామగ్రి లేక అవస్థ పడుతున్నారు. దీంతో కేంద్రాలకు వచ్చేందుకు అంతగా శ్రద్ధ చూపేవారు కాదు. ఫలితంగా ప్రభుత్వ ఆశయం దెబ్బతింటోంది. దీన్ని గుర్తించి ఆహ్లాదకరమైన వాతావరణం, పిల్లలు, మహిళలకు అవసరమైన సదుపాయాలు, సామగ్రిని అందించేందుకు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో నడుస్తున్న కేంద్రాలకు గ్రామ పంచాయతీ నిధులు రూ.5 వేలు విలువైన సామగ్రిని అందించాలని సంకల్పించారు. దీంతో ఇప్పటి వరకు ప్రొద్దుటూరు గ్రామీణ ప్రాజెక్టు పరిధిలో 129 అంగన్వాడీ కేంద్రాలకు సామగ్రిని అధికారులు, సర్పంచుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. త్వరలో మిగిలిన కేంద్రాలకు కూడా సామగ్రిని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. కుర్చీలు, వంట సామగ్రి, ప్లేట్లు, గ్లాసులు, చాపలు, నీటి డ్రమ్ములు, తదితర వాటిని అందించారు. ఒక్కో సమస్య పరిష్కారం కానుండటంతో సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఫలితంగా గతంలో కంటే ప్రస్తుతం బాలలు, గర్భిణులు, బాలింతలు కేంద్రాలకు బాగా హాజరు అవుతున్నారు. ఇప్పటికే పట్టణ ప్రాజెక్టు పరిధి అంగన్వాడీ కేంద్రాల్లో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులు ఆంగ్ల మాధ్యమంలో నిర్వహిస్తున్నారు.



సామగ్రి పంపిణీ కార్యక్రమంలో అధికారులు, సర్పంచి



ఎంతో ఉపయోగం

అంగన్వాడీ కేంద్రాలకు గ్రామ పంచాయతీ రూ.5 వేలు విలువైన సామగ్రిని అందించటం వల్ల అవి ఎంతగానో ఉపయోగపడతాయి. ఇప్పటి వరకూ ప్రొద్దుటూరు, మైదుకూరు, దువ్వూరు, చాపాడు మండలాల్లో మొత్తం 129 కేంద్రాలకు సామగ్రిని అందించారు. మిగిలిన వాటికి కూడా త్వరలో అందిస్తారు. గతంలో అవసరమైన సామగ్రి లేక చాలా ఇబ్బందులు ఎదురయ్యేవి. ప్రస్తుతం ఈ సామగ్రిని అందిస్తుండటంతో ఇబ్బందులు తగ్గుతున్నాయి. సిబ్బంది కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

- నిర్మలాదేవి, గ్రామీణ సీడీపీవో, ప్రొద్దుటూరు.

అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిందే



వినతి పత్రాన్ని ఇస్తున్న భాజపా నేతలు

ప్రొద్దుటూరు పురపాలిక న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు పురపాలిక పరిధిలోని శివాలయం పక్కన నిర్మించే నందిని క్లాత్ మర్చంట్ భవనాల సముదాయం నిబంధనలకు వ్యతిరేకంగా నిర్మిస్తున్నారని, దీనిపైన చర్యలు తీసుకోవాలని భాజపా మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు పుత్తా లక్ష్మీరెడ్డి డిమాండు చేశారు. ఈ విషయమై ఆయన పురపాలక సంఘం మేనేజరు చండీ దేవసేనను కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. నూరుకు పైగా వ్యాపార గదులను నిర్మిస్తున్నారు. వీటికి సరిపడే వాహనాల నిలుపు స్థలం లేదన్నారు. సెల్లారు, ఉప సెల్లారు నిర్మించాల్సి ఉంటే సెల్లారు ఒక్కటే నిర్మించారన్నారు. సెల్లారులో కూడా గదులను నిర్మిస్తుంటే సంబంధిత అధికారులు పట్టించుకోవటంలేదన్నారు. పక్కనే శివాలయం రోడ్డులో ఇటీవల వంతెనను నిర్మించారు. వంతెన నిర్మించక ముందు తూములు వెడల్పుగా ఉండేవి. నందిని క్లాత్ మర్చంట్ భవనాలకు అనుకూలంగా వంతెన కాల్వను కుదించి నిర్మించారు. పురపాలక సంఘానికి చెందిన స్థలాన్ని కూడా ఆక్రమించినా పురపాలక అధికారులు పట్టించుకోవడం లేదన్నారు.

జాతీయ వైద్య విధాన మండలినే కొనసాగించాలి : ఐఎంఏ

ప్రొద్దుటూరు, న్యూస్‌టుడే : కేంద్ర ప్రభుత్వం జాతీయ వైద్య విధాన మండలి (ఎంసీఐ) నే కొనసాగించాలని, అలా కాకుండా కొత్తగా జాతీయ వైద్య కమిషన్ 2017 (ఎన్‌ఎంసీ) బిల్లును ప్రవేశపెట్టాలని యత్నిస్తోందని, తద్వారా వైద్యరంగాన్ని రాజకీయం చేయాలని చూస్తోందని వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రొద్దుటూరు ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్.నాగార్జున డిమాండు చేశారు. మంగళవారం ఆయన తన ఆసుపత్రిలోని కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. జాతీయ వైద్య కమిషన్ (ఎన్‌ఎంసీ)కి వైద్యులు పూర్తి వ్యతిరేకమని ఉప సంహరించుకోవాలని కోరుతూ మంగళవారం ప్రొద్దుటూరులోని ప్రైవేటు ఆసుపత్రుల్లో రోగులను పరీక్షించకుండా ఓపీ విభాగాన్ని మూసివేసినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమానికి మంచి స్పందన వచ్చిందన్నారు. జాతీయ వైద్యమండలిలో సవరణలుంటే చేయవచ్చని రద్దు చేయకూడదన్నారు. కొత్త విధానం (ఎన్‌ఎంసీ)ని అమలులోకి తెస్తే వైద్య పరిజ్ఞానం లేనివారందరూ వైద్యులవుతారని తద్వారా ప్రజలకు నష్టం తప్ప లాభం జరగదన్నారు. బీఏఎంఎస్, బీహెచ్‌ఎంఎస్ తదితర బ్రిడ్జి కోర్సులను ప్రవేశపెట్టరాదని తద్వారా మూడు నెలల్లో బ్రిడ్జి కోర్సును పూర్తి చేసినవారు ఎంబీబీఎస్ వైద్యులుగా చలామణి అవుతారన్నారు. దీనికితోడు అల్లోపతి మందులు రాసివ్వడానికి అనుమతిచ్చినవారవుతారని ఏఎంఏ ప్రొద్దుటూరు కార్యదర్శి డాక్టర్.రవికుమార్ తెలిపారు. కేంద్రం జాతీయ వైద్య కమిషన్ (ఎన్‌ఎంసీ)ని అమలులోకి తెస్తే రాజకీయ జోక్యం ఎక్కువ అవడంతో పాటు అవినీతి అక్రమాలు ఎక్కువగా జరిగే అవకాశముందని ఎగ్జిక్యూటివ్ సభ్యుడు డాక్టర్ కల్లూరు ప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు పాల్గొన్నారు.

ఆటో, ద్విచక్ర వాహనం ఢీ

- ఇద్దరు విద్యార్థినులు, యువకుడికి గాయాలు




గాయపడిన హసీనా..లక్ష్మీప్రియాంక

బద్వేలు, న్యూస్‌టడే: బద్వేలు పట్టణంలోని మార్కెట్టు యార్డు వద్ద మంగళవారం రాత్రి ఆటో, ద్విచక్ర వాహనం పరస్పరం ఢీ కొన్న ప్రమాదంలో పదో తరగతి విద్యార్థులు లక్ష్మీప్రియాంక, హసీనా అనే విద్యార్థినులతోపాటు శ్రీకాంత్ అనే యువకుడు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని స్థానిక ప్రభుత్వాసుపత్రికి ప్రత్యేక వాహనంలో స్థానికులు తరలించారు. విద్యార్థినులు పాఠశాలలో అధ్యయన తరగతులు ముగించకుని స్వగ్రామమైన చింతలచెరువు బీసీ కాలనీకి ఆటోలో బయలు దేరారు. మార్కెట్ యార్డు వద్దకు రాగానే బద్వేలుకు తన స్నేహితులైన కుమార్, వెంకటేసుతో వస్తున్న శ్రీకాంత్ ద్విచక్ర వాహనం ఆటోను ఢీ కొంది. దీంతో ఆటోలోని లక్ష్మీప్రియ, హసీనాకు తీవ్ర గాయాలయ్యాయి. ద్విచక్రవాహనం నడుపుతున్న శ్రీకాంత్ కాలు ఇరిగింది. మరో ఇద్దరు యువకులైన కుమార్, వెంకటేసు ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడ్డారు. వైద్యులు అత్యవసర చికిత్స అనంతరం వారిని కడప రిమ్స్‌కు తరలించారు. గాయపడిన శ్రీకాంత్, కుమార్, వెంకటేశు బద్వేలు గ్రామీణ పోలీసుస్టేషన్ వలంటీర్లుగా పనిచేస్తున్నారు. ఈ ప్రమాద ఘటనపై బద్వేలు పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు.

పెన్నాలోకి మైలవరం జలాలు

చౌదూరు గ్రామస్థుల వినతి

చౌడూరు (ప్రొద్దుటూరు గ్రామీణ), న్యూస్‌టుడే: గ్రామీణ తాగునీటి పథకాలకు సంబంధించి గొట్టపుబావుల్లో భూగర్భజలాల పెంపునకు వీలుగా పెన్నాలోకి మైలవరం జలాశయం నుంచి నీటిని వదిలిపెట్టాలని చౌడూరు గ్రామస్థులు విన్నవించారు. దీనిపై గ్రామసభ తీర్మానంతోపాటు ప్రజల సంతకాలు చేసి ప్రతిపాదన ఇస్తామని మాజీ సర్పంచి పల్లా లక్ష్మీనారాయణరెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం మండల పరిధిలోని కాకిరేనిపల్లె, చౌడూరులో నోడల్ అధికారి అజయ్‌కుమార్ ఆధ్వర్యంలో జన్మభూమి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచి మాట్లాడుతూ పెన్నా పరీవాహకలో ఆయా రెండు గ్రామ పంచాయతీలకు తాగునీటి పథకాల నుంచి నీటి సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. రానున్న వేసవిలో భూగర్భ జలాలు అడుగంటిపోకుండా ముందస్తుగా పెన్నాలోకి కృష్ణమ్మ నీటిని విడుదల చేయాల్సిన ఆవశ్యకత ఉందని వివరించారు. దీనిపై నోడల్ అధికారి అజయ్‌కుమార్, తహసీల్దారు వెంకటరెడ్డి స్పందించి ఆమేరకు తీర్మానం ఇస్తే కలెక్టర్‌కు పంపుతామన్నారు. కాకిరేనిపల్లె జన్మభూమిలో కిందకు ఒరిగిపోతున్న విద్యుత్తు స్తంభాలకు మధ్యలో కొత్తవాటిని ఆధారంగా ఏర్పాటు చేయించాలని మాజీ సర్పంచి లక్ష్మీనారాయణరెడ్డి కోరారు. దీనిపై ఏఈ రాజబాబు బదులిస్తూ వీధిదీపాల కోసం మూడో తీగలు, అవసరమైన చోట్ల కొత్త స్తంభాలు ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదలకు ఆమోదంరాగానే వాటి పనులు చేపడతామన్నారు. పురపాలక, గ్రామీణ స్థాయిలో మొత్తం 3,927 మంది బియ్యం పత్రాల మంజూరు కోసం అంతర్జాలంలో నమోదు చేసినట్లు తహసీల్దారు తెలిపారు. ప్రస్తుతం 1,972 బియ్యంపత్రాలు అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. జన్మభూమి సభల్లో వాటిని అందజేయకుండా ఐదారుగురు లబ్ధిదారులకు చంద్రన్న సరకుల సంచులను పంపిణీ చేశారు. బియ్యం మినహా చంద్రన్న సంక్రాంతి సరకుల కోసం డీలర్ల వద్దకు వెళ్లి తీసుకుపోవాలని తహసీల్దారు సూచించారు. అంత్యోదయ పథకం కింద బియ్యం కార్డులు ఇవ్వాలని కొందరు మహిళలు కోరారు. కాకిరేనిపల్లెలో సభలో స్థానికుల హాజరుపలుచగా ఉన్నందున తెదేపా జిల్లా మహిళా విభాగం మాజీ అధ్యక్షురాలు మల్లేల లక్ష్మీప్రసన్న విచారం వ్యక్తం చేశారు. ఎంపీడీవో సుబ్రహ్మణ్యం, ఈవోపీఆర్డీ హసీనా, ఎంఈవో సావిత్రి, గృహనిర్మాణ ఏఈ వేంకటేశ్వర్లు, సర్వేయర్ గురివిరెడ్డి, ఏఈలు భాస్కర్‌రెడ్డి, రాజారామ్మోహన్‌రెడ్డి, ఉపాధిహామీ సీపీవో జగదీష్‌రెడ్డి, వెలుగు సీపీఎం సుజాత, ఆర్ఐ నాగమోహన్‌రెడ్డి, వీఆర్వో నరసింహులు, పంచాయతీ కార్యదర్శులు ఆనందరావు, ధనుంజయ, సాక్షర భారత్ ప్రతినిధి శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.



సరకులను పంపిణీ చేస్తున్న నోడల్ అధికారి

కాలమానిని ఆవిష్కరణ

మైదుకూరు రోడ్డు (ప్రొద్దుటూరు) న్యూస్‌టుడే: ఆల్ ఇండియా మజ్లిస్ ఏ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ పార్టీ రాష్ట్ర కార్యాలయం హైదరాబాద్‌లోని దరుస్సలాంలో పార్టీ అధ్యక్షుడు అసదుద్దీన్ ఓవైసీ అధ్వర్యంలో సోమవారం పార్టీ కాలమానిని ఆవిష్కరించినట్లు పట్టణ అధ్యక్షుడు షేక్షావలి, ఉపాధ్యక్షుడు షేక్ షఫి తెలిపారు. ప్రొద్దుటూరులో అభివృద్ధికి కృషి చేయాలని కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో యూత్ ప్రెసిడెంట్ అఫ్జల్, గైబుబాష పాల్గొన్నారని తెలిపారు.



ఓవైసీతో మజ్లిస్ పార్టీ సభ్యులు

ప్రొద్దుటూరు

ఘనంగా యువజనోత్సవాలు

వైఎంఆర్ కాలనీ (ప్రొద్దుటూరు), న్యూస్‌టుడే: స్థానిక వాగ్దేవి ఇంజినీరింగు కళాశాలలో మంగళవారం ఎన్ఎస్ఎస్ 1, 2 యూనిట్ల ఆధ్వర్యంలో యువజనోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 'భారత దేశ నిర్మాణంలో యువత పాత్ర' అనే అంశంపై విద్యార్థులకు వక్తృత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహించారు.



సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యం

- 'జన్మభూమి-మా ఊరు'లో నేతలు
- కుట్టు మిషన్లు, చంద్రన్న కానుకలు పంపిణీ

ప్రొద్దుటూరు పురపాలిక న్యూస్‌టుడే: రాష్ట్రం విడిపోయి లోటు బడ్జెట్‌తో సతమతమవుతున్న తరుణంలో ప్రజలకిచ్చిన హామీ మేరకు సంక్షేమ పథకాల అమలుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని ఏపీ పౌర సరఫరాల సంస్థ ఛైర్మన్ మల్లేల లింగారెడ్డి, తెదేపా నియోజకవర్గ బాధ్యుడు నంద్యాల వరదరాజులురెడ్డి పేర్కొన్నారు. ప్రొద్దుటూరు పట్టణంలో 1, 2, 3, 4వ వార్డుల్లోని ఆయా పాఠశాలలలో కౌన్సిలర్లు గోనా సరస్వతి, ఉండేల గుర్విరెడ్డి, జె.రామాంజనేయులరెడ్డి, కె.ఆనంద్ అధ్యక్షతన, పుర ఛైర్మన్ ఆసం రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం 'జన్మభూమి-మా ఊరు' కార్యక్రమాలు సాఫీగా సాగాయి. కార్యక్రమాలను 'మా తెలుగు తల్లి మల్లె పూదండ' గేయంతో ప్రారంభించారు. బియ్యం పత్రాలు, అన్ని ప్రధాన పండుగలకు చంద్రన్న కానుకలు, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, బీమా, ఉపకార వేతనాలు, స్వయం సహాయ బృంద సభ్యులకు బ్యాంకు లింకేజీ రుణాలు, పెట్టుబడి నిధి, బీసీ, కాపు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వ్యక్తిగత రుణాలు, ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ, కోతల్లేని విద్యుత్తు సరఫరా, పేద విద్యార్థులకు ఉన్నత విద్య, ఉపకార వేతనాలు అందిస్తున్నారని వక్తలు వివరించారు. పుర ఛైర్మన్ ఆసం మాట్లాడుతూ ప్రొద్దుటూరు దాహార్తి తీర్చేందుకు అమృత్ పథకం కింద రూ.130 కోట్లతో మైలవరం జలాశయం నుంచి తాగు నీరు తెచ్చే పథకం మంజూరైందని, త్వరలో పనులు మొదలు పెడ్తారన్నారు. అనంతరం 1, 2వ వార్డుల్లో అపిట్కో సేఫ్, మెప్మా ద్వారా కుట్టు నేర్చుకున్న 81 మంది మహిళలకు ఉచితంగా యంత్రాలు అందజేశారు. చంద్రన్న బీమా బాండ్లు, చంద్రన్న సంక్రాంతి కానుకలు, ఉపకారవేతనాలు, బ్యాంకు లింకేజీ రుణాల చెక్కులను తాజా మాజీ ఛైర్మన్ ఉండేల గుర్విరెడ్డి, ఉప ఛైర్మన్ జబివుల్లా అందజేశారు. మొదట ఎస్సీ సంక్షేమ శాఖ సహాయ అధికారి నిర్మల ఆధ్వర్యంలో వసతి గృహాల విద్యార్థులు(500మంది)తో ర్యాలీ చేపట్టారు. పట్టణ ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. సాయంత్రం టీవీల ద్వారా ముఖ్యమంత్రి సందేశాన్ని విన్నారు. కార్యక్రమంలో పుర కమిషనరు బండి శేషన్న, ఆర్వో మునికృష్ణారెడ్డి, టీపీవో శివగురుమూర్తి, డీఈఈ రాజేష్, కార్యక్రమ ప్రత్యేకాధికారులు ఎం.వి.ఎన్.ఉషారాణి, సి.శివరామారావు, బి.లావణ్య, యు.వైదేవి, తెదేపా నేతలు వి.ఎస్.ముక్తియార్, ఈ.వి.సుధాకర్‌రెడ్డి, వైకాపా నేత గోనా ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజుపాళెం : మండల కేంద్రం రాజుపాళెంలో మంగళవారం జన్మభూమి మాఊరు కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కలిగించటానికి వీలుగా జడ్పీపాఠశాల నుంచి విద్యార్థులు, సర్పంచి సానావెంకటసుబ్బారెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు వెంకటసుబ్బయ్య, వసతి గృహం అధికారి రవీంద్ర, అంగన్వాడీ, ఉపాధి సిబ్బందితో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.


ముఖ్యమంత్రి సందేశం టీవీలో ప్రసారం

గోపాయిపల్లె (రాజుపాళెం) : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను నిరుపేదలకు అందజేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని మాజీ ఎంపీపీ ఎం. ప్రభాకరరెడ్డి తెలిపారు. ఐదో విడత జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా గోపాయిపల్లె, కుమ్మరపల్లె గ్రామాల్లో మంగళవారం సభలను నిర్వహించారు. ఈసభలో మాజీ ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నా అర్హులకు దక్కకపోవటం దారుణమన్నారు. మాజీ ఎంపీపీ మాట్లాడుతూ అధికారులు ప్రజాప్రతినిధుల పట్ల నిర్లక్ష్య ధోరణి చూపటం తగదన్నారు. అనంతరం జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. కుమ్మర పల్లెలో సర్పంచి ఏదిమ్మ్ము దేవి అధ్యక్షతన జరిగింది. మండల ప్రత్యేక అధికారి వెంకటసుబ్బయ్య, జడ్పీటీసీ మంజుల, పగిడాల ఎంపీటీసీ సభ్యురాలు అంజనీకుమారి, ఆలయ ఛైర్మన్ చంద్రశేఖరరెడ్డి, వెంకటరామిరెడ్డి, రామసుబ్బారెడ్డి, సుబ్బిరెడ్డి, కరీముల్లా, ఏవో అమర్‌నాథ్‌రెడ్డి, డాక్టర్లు సురేష్, పాండురంగారెడ్డి పాల్గొన్నారు.




ప్రమాణం చేస్తున్న పుర ఛైర్మన్, కమిషనరు, అధికారులు.. సరకులను అందజేస్తున్న లింగారెడ్డి, కౌన్సిలర్లు.. రాజుపాళెంలో ర్యాలీ

సంక్షేమ పథకాలకు అర్హులం కాదా..?

అధికారిని నిలదీసిన స్థానికుడు


అధికారిని నిలదీస్తున్న స్థానికుడు నరసింహులు

ప్రొద్దుటూరు పురపాలిక : ప్రభుత్వ సంక్షేమ పథకాలకు తాము అర్హులం కాదా అంటూ స్థానికుడైన గడ్డం నరసింహులు జన్మభూమి కార్యక్రమ బృంద నాయకుడు, పురపాలక ఆర్వో మునికృష్ణారెడ్డిని నిలదీశారు. ఒకటో వార్డులోని ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన 'జన్మభూమి-మా ఊరు' కార్యక్రమం జరిగింది. ఇందులో తెదేపా నియోజక వర్గ బాధ్యుడు వరదరాజులురెడ్డి, పౌర సరఫరాల సంస్థ ఛైర్మన్ లింగారెడ్డి, పుర ఛైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, కమిషనరు బండి శేషన్న ప్రసంగించారు. ఆ తరువాత నరసింహులు జన్మభూమి తీరుపై అసహనం వ్యక్తం చేస్తూ.. మాట్లాడారు. ప్రొద్దుటూరులో ప్రజాస్వామ్యం లేదన్నారు. నాలుగేళ్లుగా బియ్యం పత్రం కోసం యత్నిస్తున్నా రాలేదన్నారు. ఇప్పటికే మూడు జన్మభూమి సభల్లో బియ్యం పత్రం కోసం వినతులు ఇచ్చినట్లు తెలిపారు. మరుగు దొడ్డి కూడా లేదన్నారు. కూలిపోయే చౌడు మిద్దెలో జీవిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి కరెంటు బిల్లు రూ.15 వేలు వచ్చింది. ఫ్యాన్, 60 వోల్టుల బల్బు మాత్రమే ఉందన్నారు. పెళ్లై ఏడేళ్లు అవుతున్నా ఒక పథకం కింద ప్రయోజనం దక్కలేదని ఆవేదన చెందారు. పథకాలన్నీ ఎస్సీలకేనని అంటారు.. ప్రజాప్రతినిధులు మైకులు పట్టుకొని ఇళ్లు, మరుగుదొడ్లు, పింఛన్లు, రేషన్ కార్డులు ఇస్తున్నామని ప్రసంగాలు చెప్పారు. ఏదీ ఒక పథకం అందలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వినతిపత్రం ఇస్తే పరిశీలించి మంజూరుకు పంపుతామని ఆర్వో మునికృష్ణారెడ్డి నరసింహులును కోరారు.

అధికారులకు ఘన సన్మానం

గోపాయిపల్లె (రాజుపాళెం): మండలంలోని రైతులకు అన్ని విధాలా ఏడీఏ వి. వెంకటసుబ్బయ్య, ఏవో అమరనాథ్‌రెడ్డి సిబ్బంది అందిస్తున్నారని మాజీ ఎంపీపీ ప్రభాకరరెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని గోపాయిపల్లెలో జన్మభూమి మాఊరు కార్యక్రమంలో ఏడీఏ వి. వెంకటసుబ్బయ్య, ఏవో అమరనాథ్‌రెడ్డిలను మాజీ ఎంపీపీ, ప్రభాకరరెడ్డి, జడ్పీటీసీ మంజుల, ఎంపీటీసీ సభ్యురాలు అంజనీకుమారి, ఆలయ ఛైర్మన్ చంద్రశేఖరరెడ్డి శాలువాకప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

కాల్వలపై వంతెనలు తొలగింపు

అమృతనగర్ (ప్రొద్దుటూరు గ్రామీణ), న్యూస్‌టుడే: మండల పరిధిలోని అమృతనగర్-1లోని ఇందిరమ్మ గృహ సముదాయంలో వీధికాల్వలపై పాతవంతెనలు కొన్నిచోట్ల తొలగించారు. మురుగు కిందకు సక్రమంగా పోకుండా అడ్డుపడుతున్నందున పూడికతీత కోసం ఐదు వంతెనలను పంచాయతీ సిబ్బంది పగులకొట్టారు. ఆ తరువాత కొత్త వంతెనలు నిర్మించకుండా వదిలేశారు. దీంతో స్థానికులు రోడ్డును దాటుకోవడంలో ప్రయాసలకు గురవుతున్నారు. రాత్రివేళ గుర్తించకపోతే అదుపు తప్పి కిందపడిపోయే ప్రమాద పరిస్థితులు ఉన్నాయి. పగులకొట్టిన వంతెనలను దాటుకోవడంలో పిల్లలు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారు. 2008-019లో పురపాలక పరిధిలోని ప్రజలకు అమృతనగర్-1లో పక్కా ఇళ్ల సముదాయాలను ఏర్పాటు చేశారు. అప్పట్లో ప్రజారోగ్య, ఇంజినీరింగుశాఖ ఆధ్వర్యంలో రూ.6 కోట్లతో సీసీరోడ్లు, కాల్వలపై వంతెనలు నిర్మించారు. మురుగు చివరిలో కలిసేందుకు మార్గంలేక కాల్వల్లో ప్రవాహం ఆగిపోయి స్థానికుల ఆరోగ్యానికి ప్రమాదం వాటిల్లింది. చివరకు కొత్తపల్లె పంచాయతీలోకి అమృతనగర్‌ను విలీనం చేశారు. కాల్వలపై ఏర్పాటైన వంతెనల కింద పూడికతీతకు వీలులేని దుస్థితి. ఈ నేపథ్యంలో గత్యంతరం లేక వాటిని పగులకొట్టి కిందకు మురుగును మళ్లిస్తున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి కృష్ణప్రసాదును వివరణ కోరగా త్వరలోనే కాల్వలపై కొత్తగా కాంక్రీటుతో వంతెనలు ఏర్పాటు చేయిస్తామని బదులిచ్చారు.


అమృతనగర్-1లో పాడైన వంతెన


దీక్షలో కూర్చున్న చేనేత పింఛనుదారులు, వైకాపా నేతలు

కలెక్టరు గారూ.. మా గోడు పట్టదా..?

ఆరో రోజుకు చేరిన దీక్షలు

ప్రొద్దుటూరు పురపాలిక న్యూస్‌టుడే: 'జిల్లా సర్వోన్నతాధికారి గారు.. మా సమస్య పట్టదా..మా మొర ఆలకించరా..'అని చేనేత పింఛన్‌దారులు వాపోయారు. అర్హులైన 77 మంది చేనేత పింఛన్‌దారులకు 3 నెలల పింఛన్ డబ్బుల పంపిణీ కోసం ప్రొద్దుటూరు పురపాలక సంఘం కార్యాలయం ఎదుట చేపట్టిన నిరాహార దీక్షలు మంగళవారం ఆరో రోజుకు చేరాయి. మగ్గం నేయగా వచ్చే చాలీచాలని డబ్బులతో బతుకు జీవుడా అని జీవిస్తూ పింఛన్‌కు అర్హత సాధిస్తే స్థానిక తెదేపా నేతలు మోకాళ్లడ్డటం సమంజసం కాదన్నారు. జిల్లా పెద్దగా ఉంటూ అందరికీ న్యాయం చేసే మీరే జాప్యం చేయడం తగదని అభిప్రాయపడ్డారు. పింఛన్ డబ్బులు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. సాయంత్రం వైకాపా నేత బలిమిడి చిన్నరాజా దీక్ష చేసేచేనేతలకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింప జేశారు. బండారు సుబ్రహ్మణ్యం, కాటం ఈశ్వరయ్య, సుబ్బరాయుడు, బలిమిడి బాల కొండయ్య, సాన వేంకటేశ్వర్లు, ఉట్టి చిన్న వేంకటేశ్వర్లు, చింత లక్ష్మీనారాయణ, లక్ష్మీదేవి, సింగినాథం లక్ష్మీదేవి, శిలువేరు అన్నపూర్ణ దీక్షల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో విపక్షనేత వంగనూరు మురళీధర్‌రెడ్డి, వైకాపా కార్మిక జిల్లా నేత షేక్షావలి, 15వ వార్డు కౌన్సిలరు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

చిట్‌ఫండ్ కాలమానిని ఆవిష్కరణ

గాంధీరోడ్డు (ప్రొద్దుటూరు గ్రామీణ), న్యూస్‌టుడే: స్థానిక నెహ్రూరోడ్డులోని తెదేపా కార్యాలయంలో నల్లబోతు బిట్‌ఫండ్‌కు సంబంధించి 2018 కాలమానిని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులురెడ్డి చేతులమీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎండీ నల్లబోతుల నాగరాజు మాట్లాడుతూ గాంధీరోడ్డులోని తమ సంస్థ కార్యాలయం ఏర్పాటు చేసిన నాలుగేళ్లు అయిందన్నారు. చిన్నమొత్తాల పొదుపు కోసం వినియోగదారుల నమ్మకాన్ని నిలబెట్టుకున్నట్లు ఆయన చెప్పారు. కార్యక్రమంలో నల్లబోతుల చిట్‌ఫండ్ సంస్థ బీఎం బద్రి, తదితరులు పాల్గొన్నారు.


కాలమానిని ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే వరదరాజులురెడ్డి

పులివెందుల



జగన్‌కు సీఎం పీఠంపై మక్కువ

శాసనమండలి మాజీ ఉపాధ్యక్షుడు సతీష్‌రెడ్డి విమర్శ



లింగాల, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ప్రజా సమస్యలు పట్టించుకోని వైఎస్ జగన్ ముఖ్యమంత్రి పీఠం మీద మక్కువ పెంచుకున్నారని శాసనమండలి మాజీ ఉపాధ్యక్షుడు సతీష్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం హెలిప్యాడ్, పైలాన్ పనులను పరిశీలించిన అనంతరం ఆయన విలేఖర్లతో మాట్లాడారు. కరవు సీమలో చీనీతోటలు ఎండకుండా ఉండేందుకు ఎన్నో ఇబ్బందులు ఎదర్కొన్నట్టు, ప్రస్తుతం జలయజ్ఞం పనులు పూర్తికావడంతో అవన్నీ అధిగమించామన్నారు. జడ్పీటీసీ సభ్యుడు పోరెడ్డి ప్రభాకరరెడ్డి, తెదేపా నాయకుడు దేవిరెడ్డి వాసుదేవరెడ్డి ఆయన వెంట ఉన్నారు.

'ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయండి'

సింహాద్రిపురం : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పులివెందులలో నిర్వహించే జన్మభూమి సభకు కార్యకర్తలంతా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని తెదేపా మండల అధ్యక్షుడు మారెడ్డి జోగిరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక తెదేపా కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన ప్రసంగించారు. గ్రామాల వారీగా కార్యకర్తలు ప్రజలను తరలించడంతో ఎలాంటి చర్యలు తీసుకోవాలన్న అంశాలపై సూచనలు తెలిపారు. అనంతరం జడ్పీటీసీ సభ్యుడు పోరెడ్డి ప్రభాకరరెడ్డి, తెదేపా సీనియర్ నాయకుడు రఘునాథరెడ్డి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. సభకు వచ్చే సమయంలో ఎక్కడా తోపులాటలు లేకుండా క్రమశిక్షణతో ఉండాలని సూచించారు.

వేముల : పులివెందుల్లోని పాతజూనియర్ కళాశాల సమీపంలోని మైదానంలో బుధవారం నిర్వహించే జన్మభూమి మాఊరు కార్యక్రమంలో సీఎం చంద్రబాబునాయుడు పాల్గొంటారని, ఈసమావేశానికి మహిళలు, ప్రజలు హాజరై విజయవంతం చేయాలని జిల్లా తెదేపా కార్యదర్శి ఓబుళరెడ్డి యాదవ్, మండలమాజీ అధ్యక్షుడు మధుసూధనరెడ్డి, మండల తెలుగు రైతు విభాగం అధ్యక్షుడు సత్యమారెడ్డి కోరారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ పులివెందుల కష్టాలను తీర్చేందుకు సీఎం వస్తున్నారని, దీన్ని దృష్టిలో ఉంచుకొని సమావేశాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

'అవినీతి జరగలేదు..'

గండి(చక్రాయపేట), న్యూస్‌టుడే: తాజాగా జరిగిన గండి ఆంజనేయస్వామి దేవస్థానానికి సంబందించి తలనీలాలు వేలంలో ఎలాంటి అవినీతి జరగలేదని శాసనమండలి మాజీ ఛైర్మన్ ఎస్వీ సతీష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం జరిగే వేలంపాటలో ధర అంతకంటే పెరుగుతుందని కానీ ఈ ఏడాది గత ఏడాది కంటే రూ.5లక్షలు తక్కువ వేలం పాడారని పత్రికల్లో మంగళవారం ప్రముఖంగా వార్తలు ప్రచురితమయ్యాయి. ఈ నేపథ్యంలో మంగళవారం సతీష్‌రెడ్డి గండిదేవస్థానంలో దేవస్థాన అధికారులు, విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను కానీ గండి ఆలయంలో పనిచేసే ఛైర్మన్, పాలకమండలి సభ్యులు, అధికారులు ఎలాంటి అవినీతికి పాల్పడలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈవో గురుప్రసాద్, ఛైర్మన్ రాజారావు, ఆలయప్రధాన అర్చకుడు కేసరిస్వామి, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.









బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి


మాట్లాడుతున్న అడిషనల్ ఎస్పీ శ్రీనివాసులరెడ్డి

పులివెందుల, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి అవాంతరాలు చోటు చేసుకోకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని అడిషనల్ ఎస్పీ శ్రీనివాసులరెడ్డి అన్నారు. బుధవారం పులివెందులలో ముఖ్యమంత్రి పర్యటనకు బందోబస్తుగా నియమించిన పోలీసుయంత్రాంగంతో స్థానిక ధ్యాన్‌చంద్ క్రీడా మైదానంలో మంగళవారం ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి బహిరంగసభకు చేరుకునే క్రమంలో ప్రజలను, నేతలను తనిఖీచేసేందుకు 7 చెక్‌పోస్టులను ఏర్పాటుచేశామని పేర్కొన్నారు. ఈ చెక్‌పోస్టుల దగ్గర ప్రత్యేక నిఘా పెట్టాలని సూచించారు. నిర్లక్ష్యంగా తనిఖీలు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని తెలిపారు. బాంబ్‌స్క్వాడ్‌లు ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తుండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

జీవన ప్రమాణాలను మెరుగుపరచాలి

పులివెందుల, న్యూస్‌టుడే: స్వయం సహాయ శక్తి సంఘంలోని ప్రతి మహిళ జీవన ప్రమాణాలు మెరుగుపరచాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని మెప్మా మిషన్ డైరెక్టర్ చినతదయ అన్నారు. స్థానిక మిస్సమ్మా బంగ్లా ఆవరణలో మంగళవారం ఆర్పీలు, సాధికార మిత్రలతో సమావేశమైన సందర్భంగా మాట్లాడుతూ ఒక్కో ఆర్పీ, సాధికారమిత్రకు 35 స్వయం సహాయ సంఘాలను కేటాయించనున్నట్లు పేర్కొన్నారు. ఆర్పీలు, సాధికార మిత్రలు బాధ్యతాయుతంగా పనిచేయాలని కోరారు.

రాజంపేట

ఉచిత విద్యుత్తును సద్వినియోగం చేసుకోవాలి

సిద్దవటం, న్యూస్‌టుడే : మండలంలోని ఎస్సీ, ఎస్టీల గృహాలకు 75 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును అందించనున్నట్లు విద్యుత్తుశాఖ మండల అధికారి గంగులయ్య తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులు సద్విని యోగం చేసుకోవాలని కోరారు. మండలంలోని కడపాయపల్లె, లింగంపల్లె గ్రామాల్లోని ఎస్సీ, ఎస్టీలకు మంగళవారం ఆయన ఉచిత విద్యుత్తు సరఫరాపై అవగాహన కల్పించారు. గతంలో 50 యూనిట్లలోపు విద్యుత్తు బిల్లులు వచ్చే ఎస్సీ, ఎస్టీ విని యోగదారులకు ఉచిత విద్యుత్తు అందేదన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం 75 యూనిట్లకు పెంచిందన్నారు. మండల వ్యాప్తంగా ఎస్సీలకు 1,609 సర్వీసులు ఉండగా 1,338 మంది పొదుపుగా వినియోగిస్తూ ప్రభుత్వం నుంచి రాయితీ లబ్ధి పొందుతున్నారని చెప్పారు. ఎస్టీలకు 76 సర్వీసులు ఉండగా 73 మంది లబ్ధి పొందుతున్నారని వివరించారు. అందరూ విద్యుత్తును పొదుపుగా వాడి రాయితీ పొందాలని ఆయన కోరారు.

చంద్రన్న కానుకల పంపిణీ

రాజీవ్‌నగర్ (రాజంపేట) : రాజంపేట పట్టణం రాజీవ్‌నగర్‌లోని చౌకదుకాణం వద్ద మంగళవారం తెదేపా నాయకులు చంద్రన్న కానుకలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ప్రతిఒక్కరూ సంక్రాంతి పండుగను సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి ఈ కానుకలను అందజేస్తున్నారని పార్టీ నాయకులు ఎం.రామంద్రయ్యచారి, అంజిబాబు, పీరు, మురళీఆచారులు పేర్కొన్నారు.

పనులు సగం సగం.. రోడ్డెక్కాలంటే భయం!

- ఏడు నెలలుగా సాగుతున్న వీరబల్లి- రాయచోటి రోడ్డు పనులు
- ప్రమాదాల బారిన పడుతున్న వాహన చోదకులు




మట్లి వద్ద రోడ్డుకు ఒకవైపు గుంత తవ్వి వదిలేశారిలా.. దారికి ఇరువైపులా కంకరతోలి రోలింగ్ చేయని దృశ్యం

వీరబల్లి- రాయచోటి రహదారి మండల ప్రజలకు ఎంతో కీలకమైంది. నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఇంత ముఖ్యమైన దారి చాలా ఇరుకుగా.. అధ్వానంగా ఉండటంతో తరచు ప్రమాదాలు జరుగుతున్నాయి. వాహనదారులు ప్రమాదాల బారినపడుతున్నారు. ఈ పరిస్థితుల్లో ఈ రోడ్డు విస్తరణకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. అధికారులు టెండర్లు పిలిచి గుత్తేదారులకు అప్పగించారు. తర్వాత క్షేత్రస్థాయిలో పనుల పర్యవేక్షణను గాలికొదిలేశారు. ఫలితంగా ఏడు నెలలు గడుస్తున్నా.. ఎక్కడి పనులు అక్కడే ఉన్నాయి. అసంపూర్తి పనుల వల్ల వాహనదారుల కష్టాలు రెట్టింపయ్యాయి.

వీరబల్లి, న్యూస్‌టుడే : ఏడు నెలల కిందట చేపట్టిన రాయచోటి- వీరబల్లి రహదారి విస్తరణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. వాహనదారులు, ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు మిగిల్చుతున్నాయి. రూ.4.36 కోట్ల వ్యయంతో ఈ పనులు చేపట్టారు. ఇందులోభాగంగా మాసాపేట నుంచి సంగంవారిపల్లి వరకు రెండు వరుసల రహదారిని ఏర్పాటు చేయాల్సి ఉంది. గ్రామాలున్న ప్రాంతంలో సిమెంటు రోడ్లు వేస్తున్నారు. అవసరమైన చోట వంతెనలు, మోరీలు ఏర్పాటు చేస్తున్నారు. అబ్బవరం, ఇందుకూరుపల్లి, మట్లి వడ్డెపల్లె, ఒంటిల్లు వద్ద మోరీ ఏర్పాటు చేశారు. ఈ పనుల్లో భాగంగా రోడ్డుకు ఇరువైపులా గుంతలు తవ్వి కంకర, రాతిపొడిని వేస్తున్నారు. చాలాచోట్ల గుంతలు తవ్వినా కంకర వేయకపోవడంతో వాహనచోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇటీవలే ఒక ఆటో ప్రమాదం బారినపడటంతో పలువురు తీవ్రంగా గాయపడ్డారు. రోడ్డుపై వేసిన కంకరను సైతం రోలింగ్ చేయకపోవడంతో ద్విచక్రవాహన చోదకులు అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నారు. వాహనాల టైర్లు దెబ్బతిని ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆటోల చోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పనులు కొన్నిరోజులు చేయడం తర్వాత ఆపేస్తుండటంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఈ దుస్థితి తలెత్తిందని విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా రహదారి విస్తరణ పనులు పూర్తి చేయించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ఎదురుగా బస్సులొస్తే ఎటూ వెళ్లలేం..



రహదారికి ఇరువైపులా తవ్వి వదిలేశారు. దీంతో ఎదురుగా బస్సులు వస్తే ఎటూ వెళ్లలేని పరిస్థితి తలెత్తుతోంది. ఏడు నెలలుగా పనులు చేస్తున్నారు. అధికారులు పర్యవేక్షించి పనులు ఆలస్యం కాకుండా చూడాలి. అసంపూర్తి పనుల వల్ల బస్సులు సమయానికి రావడం లేదు. ఆటోల్లో వెళదామంటే ప్రమాదాలు జరుగుతాయేమోనని భయం వేస్తోంది. ఇప్పటికే రెండుమూడు సార్లు ఆటోలు గుంతల్లో పడటంతో ప్రమాదాలు జరిగాయి.

- అమీర్‌బాషా, పెద్దివీడు, వీరబల్లి మండలం

ఏడు నెలలుగా పనులు జరుగుతూనే ఉన్నాయి



ప్రభుత్వం ప్రమాదాల జరగకుండా రోడ్డు విస్తరణకు నిధులు మంజూరు చేసింది. గుత్తేదారులు మాత్రం పనులు సకాలంలో చెయ్యకుండా ఆలస్యం చేస్తున్నారు. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ద్విచక్రవాహనాలు కంకరపై వెళితే అదుపుతప్పి పడిపోతున్నాయి. టైర్లు పంచరవుతున్నాయి. రోడ్డుకు ఇరువైపులా తవ్విన గుంతలను కంకర పొడితో పూడ్చకుండా వదిలేశారు. పనులు త్వరగా పూర్తయ్యేలా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలి.

- సురేంద్రారెడ్డి, ప్రయాణికుడు, వీరబల్లి

త్వరగా పూర్తి చేయిస్తాం

ఇప్పటి వరకు చేసిన పనులకు బిల్లులు సకాలంలో రాలేదు. దీనివల్లే రోడ్డు పనులు ఆలస్యంగా జరుగుతున్నాయి. ఈ విషయమై గుత్తేదారుతో మాట్లాడాం. త్వరగా చేస్తామని చెప్పారు. రోడ్డుకు ఇరువైపులా గుంతలు లేకుండా చూస్తాం. ఇప్పటికే సీసీ రోడ్లు, మోరీల నిర్మాణాలు పూర్తిచేశాం. రెండు వరుసల రోడ్డు కూడా త్వరలో పూర్తవుతుంది. **- జగదీశ్వర్ రెడ్డి, జేఈ, ర.భ.శాఖ**

అభ్యసన సామగ్రి పంపిణీ



పదోతరగతి స్టడీ మెటీరియల్‌ను అందజేస్తున్న యూటీఎఫ్ నాయకులు

నందలూరు, న్యూస్‌టుడే : ఈ ఏడాది మార్చిలో జరుగబోయే పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థుల కోసం యూటీఎఫ్ రూపొందించిన అభ్యసన సామగ్రిని మంగళవారం ఆ సంఘం నాయకులు నందలూరు ఉన్నత పాఠశాలలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ నాయకులు రౌఫ్‌బాషా, ప్రేమ్‌కుమార్, శివప్రసాద్, రమేష్ మాట్లాడుతూ గత 18 ఏళ్లుగా పదో తరగతి విద్యార్థులకు మాదిరి ప్రశ్నావళితో కూడిన ఆల్ ఇన్ వన్ పుస్తకాన్ని యూటీఎఫ్ అందజేస్తున్నట్లు తెలిపారు. ఇది విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, యూటీఎఫ్ నాయకులు పిచ్చయ్య, రామిరెడ్డి, ఎం.శ్రీను, కృపానందం, హరి, శ్యామూల్ తదితరులు పాల్గొన్నారు.

వీఆర్‌ఏ మృతికి సంతాపం

సిద్దవటం, న్యూస్‌టుడే : సిద్దవటం పట్టణానికి చెందిన రెవెన్యూ గ్రామ సేవకుడు రామశెట్టి సుబ్బన్న (70) మంగళవారం మృతిచెందారు. స్థానిక బేల్దారువీధికి చెందిన ఆయన కొంతకాలం నుంచి అనారోగ్యంతో బాధపడుతుండేవారు. మంగళవారం ఆరోగ్య పరిస్థితి విషమించడంతో మృతిచెందారు. సమాచారం తెలుసుకున్న ఆర్ఐ వేణుగోపాల్, పలువురు వీఆర్వోలు, వీఆర్ఏలు, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది వచ్చి ఆయన మృతికి నివాళి అర్పించారు. అంత్యక్రియల కోసం ప్రభుత్వం తరపున రూ.10 వేలు ఆర్థికసాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేసినట్లు ఆర్ఐ తెలిపారు.

రాజంపేటలో మార్కెట్ ధరలు (నిన్నటివి)



రకాలు	కిలో (రూ॥)
టమోటాలు	10
పచ్చిమిర్చి	20
వంకాయలు	20
బీట్రూట్	30
ఉర్లగడ్డ	20
క్యారెట్	60
బీన్స్	40
చిక్కుడు	40
క్యాబేజీ	30
ఎర్రగడ్డలు	40-50
అల్లం	60
బెండకాయలు	32
మటిక్కాయలు	30
కాకర	30
బీరకాయలు	32

మాంసం ధరలు



	కిలో (రూ)
పొట్టేలు మాంసం	420-480
చికెన్	
బాయిలర్(లైవ్)	100
బాయిలర్ స్కిన్	160
బాయిలర్ స్కిన్‌లెస్	180
నాటుకోడి లైవ్	300
నాటుకోడి స్కిన్	350-380

తెరపై ఈనాడు

సుదర్శన్ : హలో, **ఎన్ఎస్ఆర్ :** ఎంసీఏ **పీవై :** 2కంట్రీస్, **బీఎస్ :** ఒక్క క్షణం, **సమద్ :** పైసా వసూల్ **నందలూరులో : విజయ్‌భాస్కర్ :** అదిరింది

క్రీడలతో మానసిక ఉల్లాసం



వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న వైకాపా మండల కన్వీనర్ గోపీనాథరెడ్డి

నందలూరు, న్యూస్‌టుడే : క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యం పెంపొందుతుందని వైకాపా మండల కన్వీనర్ సిద్ధవరం గోపీనాథరెడ్డి పేర్కొన్నారు. స్థానిక నందలూరు ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో స్వర్ణాంధ్ర మదర్‌ల్యాండ్ విక్టరీ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాలీబాల్ పోటీలను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల వల్ల ఆటగాళ్లలో ఆత్మస్థైర్యం పెరగడంతో పాటు పోటీతత్వం అలవడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు అరిగెల దినేష్, గీతాల నరసింహారెడ్డి, గ్రీష్మంతరెడ్డి, ఆనాల మధు, స్వర్ణాంధ్ర సంస్థ అధ్యక్షుడు వేపగుంట సాంరాజ్, సభ్యులు పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో నందలూరు ఉన్నత పాఠశాల ప్రథమ, మంటపంపల్లె ఉన్నత పాఠశాల జట్లు ద్వితీయ బహుమతులను గెలుచుకొన్నాయి.

నేడు బాలికలకు కబడ్డీ పోటీలు : తమ సంస్థ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న ఈ క్రీడాపోటీల్లో భాగంగా బుధవారం రాజంపేట పార్లమెంటు నియోజకవర్గ స్థాయిలోని ఉన్నత పాఠశాలల బాలికలకు కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నట్లు వేపగుంట సాంరాజ్ తెలిపారు.

వాయుపుత్రునికి పౌర్ణమి పూజలు

రాజంపేట, న్యూస్‌టుడే : పట్టణంలోని ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం స్వామివారికి పౌర్ణమి పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పౌర్ణమిని పురస్కరించుకుని దేవాదాయశాఖ ఆధ్వర్యంలో ఉదయం స్వామివారికి శతకలశాభిషేకాలు జరిపించారు. అనంతరం పంచామృతాభిషేకం నిర్వహించారు. పుష్పమాలికలతో అందంగా అలంకరించారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.



ఆంజనేయునికి అభిషేకాలను నిర్వహిస్తున్న పండితులు

డీఎడ్ పరీక్షల తనిఖీ

రాజంపేట, న్యూస్‌టుడే : డీఎడ్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. రాజంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జడ్పీ బాలికోన్నత పాఠశాలలో పరీక్షలు జరిగాయి. చివరిరోజు మంగళవారం డీవైఈవో వసంతకుమారి పరీక్షలను తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎలాంటి సమస్య లేకుండా పరీక్షలు ప్రశాంతంగా జరిగాయన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 180 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా 169 మంది, బాలికోన్నత పాఠశాలలో 166 మందికిగాను 150 మంది హాజరైనట్లు తెలిపారు.

ఏపీజీబీలో ఆధార్ కేంద్రం ప్రారంభం

రాజంపేట, న్యూస్‌టుడే : ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు వివిధ రకాల అవసరాలకు ప్రస్తుతం ఆధార్ అనుసంధానం తప్పనిసరైంది. అందుకే ప్రతి ఒక్కరూ ఆధార్‌కార్డును తీసుకోవాలని ఏపీజీబీ రీజినల్ మేనేజర్ పి.ఓబయ్య తెలిపారు. స్థానిక ఏపీజీబీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు ఆధార్ అవసరం పెరిగిందని, అందుకే ప్రభుత్వ ఆదేశాల మేరకు తమ శాఖలో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కొత్తగా ఆధార్‌కార్డు కోసం, ఇప్పటికే ఆధార్‌కార్డు ఉండి అందులో తప్పులు దొర్లి ఉంటే సరిచేసుకోవచ్చునని చెప్పారు. ఈనెల ఒకటి నుంచి ఫిబ్రవరి 28 వరకు హ్యాపీ హోం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఇందులో గృహనిర్మాణం, కొనుగోలు, మరమ్మతులు వంటివాటికి తక్కువ వడ్డీతో రుణసాయం అందిస్తామన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యాలయ ముఖ్యశాఖాధికారి కె.వి.గోపీనాథ్, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

రాజంపేట

రేపు సాయినాథునికి విశేష పూజలు

రాంనగర్ (రాజంపేట): రాజంపేట పట్టణం రాంనగర్‌లోని సాయిబాబా ఆలయంలో ఈనెల 4న స్వామివారికి విశేష పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఛైర్మన్ డాక్టర్ సి.సుధాకర్, ఆలయ ప్రధాన అర్చకుడు అప్పజోడు విజయస్వామి తెలిపారు. ఉదయం 6 గంటలకు అభిషేకాలు, పుష్పాభిషేకం, 10 గంటలకు సత్యనారాయణస్వామి వ్రతం, సాయంత్రం పల్లకీసేవ ఉంటాయన్నారు.

నవ్యాంధ్రను అగ్రపథాన నిలపాలన్నదే సీఎం ధ్యేయం



రాజంపేట : పట్టణంలో విద్యార్థుల భారీ ర్యాలీ



సుండుపల్లి : కొత్త బియ్యంపత్రం పంపిణీ చేస్తున్న ప్రభుత్వ విప్ మేడా మల్లికార్జునరెడ్డి, కేంద్ర మాజీ మంత్రి సాయిప్రతాప్ తదితరులు



రాజంపేట సభకు హాజరైన ప్రజలు

ఊరూరా జన్మభూమి- మాఊరు గ్రామసభలు ప్రారంభం

చిన్నగొల్లపల్లి (సుండుపల్లి), న్యూస్‌టుడే : విభజన తర్వాత రాజధాని కూడా లేని నవ్యాంధ్రప్రదేశ్‌ను అన్ని రంగాల్లో అగ్రభాగాన నిలపాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యమని ప్రభుత్వ విప్ మేడా మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. అయిదో విడత జన్మభూమి- మాఊరు కార్యక్రమం మంగళవారం నియోజకవర్గ వ్యాప్తంగా ప్రారంభమైంది. ఇందులోభాగంగా మొదటి రోజు సుండుపల్లి మండలం చిన్నగొల్లపల్లిలో జరిగిన గ్రామసభకు ఆయన హాజరయ్యారు. ఈసందర్భంగా మేడా మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా జన్మభూమి కార్యక్రమం ద్వారా అధికారులే గ్రామాలకు వచ్చి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించడంతో పాటు అర్హుల నుంచి అర్జీలు స్వీకరిస్తారని చెప్పారు. అర్హులందరికి రేషన్‌కార్డులు, పక్కాగృహాలు, పింఛన్లు ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఝురికోన జలాశయ కాలువల నిర్మాణ ప్రతిపాదనలు చివరి దశలో ఉన్నాయని రానున్న బడ్జెట్‌లో నిధులు కేటాయించేలా కృషి చేస్తామన్నారు. కేంద్ర మాజీ మంత్రి సాయిప్రతాప్ మాట్లాడుతూ వచ్చే జన్మభూమి నాటికి సమస్యలన్నీ పరిష్కారమై చిరునవ్వుల మధ్య సభ జరిగే వాతావరణం ఉండాలన్నారు. ఈ సభలో నూతనంగా మంజూరైన రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుక, చంద్రన్న బీమా లబ్ధిదారుల పిల్లలకు మంజూరైన ఉపకారవేతనాన్ని పంపిణీ చేశారు. ఈ సభలో కేజీబీవీ పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. సమావేశంలో సర్పంచి వెంకట్రమణనాయుడు, మండల నోడల్ అధికారి రంగయ్య, గ్రామీణ రక్షిత నీటిసరఫరా విభాగం రాయచోటి డీఈ శ్రీనివాసులురెడ్డి, తహసీల్దారు ఎం.వి.సుబ్రహ్మణ్యంరెడ్డి, వివిధ శాఖల అధికారులు, తెదేపా మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు మల్లెల శ్రీవాణి, మండల పార్టీ అధ్యక్షుడు టి.శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ తులశమ్మ పర్యవేక్షణలో అంగన్వాడీ కార్యకర్తలు పౌష్టికాహార ప్రదర్శన నిర్వహించారు. మాచిరెడ్డిగారిపల్లిలో ఎంపీడీవో సుధాకరరెడ్డి ఆధ్వర్యంలో జన్మభూమి- మాఊరు గ్రామసభ నిర్వహించారు.

సమస్యల పరిష్కార వేదిక జన్మభూమి

రాజంపేట: ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకునే మంచి వేదిక జన్మభూమి అని ప్రభుత్వ విప్ మేడా మల్లికార్జునరెడ్డి తెలిపారు. రాజంపేట పట్టణం ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాలలో మంగళవారం నిర్వహించిన జన్మభూమి-మాఊరు సభలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే నియోజకవర్గంలో చాలా వరకు పింఛన్లను పంపిణీ చేశామని, ఇంకా మిగిలినవారికి ఇప్పుడు అందజేస్తున్నట్లు చెప్పారు. కేంద్ర మాజీ సహాయ మంత్రి ఎ.సాయిప్రతాప్ మాట్లాడుతూ జన్మభూమి పేరుతో అధికారులంతా మీ వద్దకే వచ్చారని, గ్రామంలో ఎలాంటి సమస్య ఉన్నా సభ దృష్టికి తేవాలని ప్రజలకు సూచించారు. ఈసందర్భంగా చంద్రన్నకానుకలు, కొత్త పింఛన్లు, కొత్త బియ్యం పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పురపాలిక కమిషనర్ ఎన్.వి.రమణారెడ్డి, తెదేపా రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

ఆడపూరు (నందలూరు) : నిరుపేద కుటుంబాల వారు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని రాజంపేట ఆర్డీవో వీరబ్రహ్మం పేర్కొన్నారు. మండలంలోని ఆడపూరులో మంగళవారం సర్పంచి నాగిరెడ్డి సుబ్బారెడ్డి అధ్యక్షతన జన్మభూమి- మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం అనేక సంక్షేమ పథకాల ద్వారా రాష్ట్రాభివృద్ధికి పాటుపడుతోందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మేడా పద్మజ, సహకార సంఘం అధ్యక్షుడు మేడా విజయభాస్కరరెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు శివరామరాజు, సర్పంచుల జిల్లా శిక్షణ మండలి సభ్యుడు సమ్మెట శివప్రసాద్, మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసులు, తహసీల్దారు చంద్రశేఖర్, ఎంపీడీవో మల్లీశ్వరి తదితర అధికారులు, జన్మభూమి కమిటీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులు చైతన్యవంతులు కావాలి

రాజంపేట : ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాల గురించి విద్యార్థులు తెలుసుకోవాలని ప్రభుత్వ విప్ మేడా మల్లికార్జునరెడ్డి సూచించారు. జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో భాగంగా మంగళవారం సాంఘిక సంక్షేమశాఖ అమలు చేస్తున్న పథకాలపై ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చే నిమిత్తం స్థానిక ఆర్డీవో కార్యాలయం నుంచి విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్డీవో వి.వీరబ్రహ్మం, పురపాలిక కమిషనర్ ఎన్.వి.రమణారెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఎం.రామయ్య, తెదేపా పట్టణాధ్యక్షుడు టి.సంజీవరావు, తెదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ సి.సుధాకర్, పార్టీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు మల్లెల శ్రీవాణి, ప్రభుత్వ న్యాయవాది టి.లక్ష్మీనారాయణ, పార్టీ నాయకులు మనుబోలు వెంకటసుబ్బయ్య, షేక్ అబ్దుల్లా, బాపనయ్యానాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల వద్దకే అధికారులు

సిద్దవటం : తల్లి బిడ్డ ఆరోగ్యాన్ని కోరుకుంటే.. ఆ తల్లీ బిడ్డలంతా ఆరోగ్యంగా ఉండాలని సీఎం చంద్రబాబునాయుడు పలు సంక్షేమ పథకాలు అమలుచేశారని మాజీ మంత్రి పసుపులేటి బ్రహ్మయ్య తెలిపారు. గర్భిణి నుంచి ప్రసవం వరకు ఆమె ఆరోగ్యకరంగా ఉండడానికి ఐసీడీఎస్, ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా అన్ని సేవలు ఉచితంగా కల్పిస్తూ క్షేమంగా ఇంటికి చేరేందుకు తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్‌ను సైతం అమలుచేస్తున్నారని కొనియాడారు. సిద్దవటం మండలంలోని కడపాయపల్లె, లింగంపల్లె గ్రామాల్లో మంగళవారం ఎంపీడీవో, తహసీల్దారు ఆధ్వర్యంలో అధికారుల బృందాలు వేర్వేరుగా జన్మభూమి- మాఊరు గ్రామసభలు నిర్వహించారు. నోడల్ అధికారి వెంకటసుబ్బారావు ఆధ్వర్యంలో ఈ సభలు జరిగాయి. ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ మంత్రి బ్రహ్మయ్య మాట్లాడారు. లింగంపల్లె, మాధవరం-1లోని వెంకటేశ్వరపురం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల, పటాలంలోని పాఠశాలకు చెందిన విద్యార్థులు స్వచ్ఛభారత్‌పై ప్రదర్శించిన నాటికలు, జన్మభూమిపై ఆలపించిన గేయాలు, నృత్యా, కోలాట ప్రదర్శనలు ప్రజలను ఆకట్టుకున్నాయి. మండలాధ్యక్షుడు నరసింహారెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు నాగమునిరెడ్డి, సర్పంచి లక్ష్మీదేవి, ఎంపీడీవో జయసింహ, తహసీల్దారు చంద్రశేఖర్‌రెడ్డి, ఎంఈవో హేమలత, వ్యవసాయాధికారి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

పండుగలా జన్మభూమి కార్యక్రమం

వీరబల్లి : జన్మభూమి- మాఊరు కార్యక్రమాన్ని పండుగలా జరుపుకోవాలని సీఎం చంద్రబాబునాయుడు సంక్రాంతి ముందుగా ప్రారంభించారని ప్రభుత్వ విప్ మేడా మల్లికార్జునరెడ్డి తెలిపారు. సానిపాయిలో మంగళవారం జరిగిన జన్మభూమి గ్రామసభకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు వ్యవసాయాన్ని సులభతరం చేసేందుకు రాయితీతో ట్రాక్టర్లు అందజేస్తున్నట్లు చెప్పారు. ముందుగా ప్రత్యేకాధికారి మురళీధర్‌రెడ్డి, ఎంపీడీవో జనార్దనరావుల సీఎం సందేశం వినిపించారు. ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఎంపీపీ స్వప్న, సర్పంచి జనార్ధనరావు, ఎంపీటీసీ కీర్తిపాటి సుశీల, హౌసింగ్ ఈఈ పద్మనాబయ్య, ఏడీ ప్రతాప్, తహసీల్దార్ ఎం.వి.నారాయణరెడ్డి, తెదేపా మండలశాఖ అధ్యక్షుడు గాలివీటి వీరనాగిరెడ్డి, తెదేపా నాయకులు సీతారామరాజు, గుగ్గిళ్ల రమణ, ఎస్పీ రమణ, జయరామయాదవ్ పాల్గొన్నారు.

కుటుంబ సంక్షేమమే లక్ష్యం



ఒంటిమిట్టలో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు

ఒంటిమిట్ట : సామాజిక ప్రగతి, కుటుంబ సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని రాజంపేట ఆర్డీవో వి.వీరబ్రహ్మం పేర్కొన్నారు. మండలంలోని పెన్నపేరూరు, గొల్లపల్లి పంచాయతీల్లో మంగళవారం సర్పంచులు జి.స్వర్ణలత, ఎస్.నరసింహులు అధ్యక్షతన జన్మభూమి- మాఊరు గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్డీవో మాట్లాడుతూ అర్హులందరికీ ఇంటి స్థలాలు, పింఛన్లు, రేషన్‌కార్డులు, పక్కాగృహాలు మంజూరు చేస్తున్నామని వివరించారు. ఇంకా ఎవర్కైనా రాకపోతే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ప్రతి ఇంట్లో మరుగు వసతి కచ్చితంగా ఉండాలని తెలిపారు. గ్రామసభల నిర్వహణపై అశ్రద్ధ చూపితే బాధ్యులైన అధికారులపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు. ప్రజల నుంచి అందే ప్రతి ఫిర్యాదుకు రశీదు ఇవ్వాలని ఆదేశించారు. మాతా శిశు సంరక్షణ, తల్లీబిడ్డల మరణాలపై ప్రత్యేక దృష్టిసారించాలని తెలిపారు. మరుగుదొడ్ల నిర్మాణ పనులు చేపట్టిన వారికి బిల్లుల మంజూరులో జాప్యం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి ఎం.సి.కృష్ణయ్య, తహసీల్దారు జె.శిరీష, ఎంపీడీవో ఎ.వెంకటప్రసాద్, ఏఈలు గురివిరెడ్డి, విజయకుమార్‌రెడ్డి, విద్య, వెంకటేశ్వరరావు, వైద్యాధికారి రాజశేఖర్, పశువైద్యాధికారులు వెంకటరమణ, శిరీష, చంద్రశేఖర్, ఎంపీటీసీ సభ్యుడు మాబుసుభాన్, ఎంపీటీసీ మాజీ సభ్యుడు గజ్జల నరసింహారెడ్డి, మాజీ సర్పంచి జి.వెంకటసుబ్బారెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

పేదలపై ప్రభుత్వ కరుణ లేదా : అర్హులైన పేదలకు సంక్షేమ, రాయితీ పథకాలను మంజూరు చేస్తామని పాలకులు పదేపదే చెబుతున్నారు. మాలాంటి పేదలపై మాత్రం ప్రభుత్వం కరుణ చూపలేదు. ఏమిటీ అన్యాయం అని పెన్నపేరూరులో కొంతమంది ఆర్డీవో వీరబ్రహ్మంను ప్రశ్నించారు. బియ్యం పత్రాలు ఇవ్వాలని, పింఛన్లు కావాలని దరఖాస్తు చేస్తే ఉలుకూపలుకు లేదన్నారు. మరుగుదొడ్లు నిర్మించుకున్నా బిల్లులు ఇవ్వడం లేదని వాపోయారు. డీకేటీ పట్టాలు, పట్టాదారు పాసుపుస్తకాలను ఎందుకివ్వలేదని నిలదీశారు. ఈ సమస్యలకు దశలవారీగా పరిష్కారం చూపుతామని ఆర్డీవో వివరించారు.



ఆడపూరు జన్మభూమి మాఊరు కార్యక్రమంలో మాట్లాడుతున్న రాజంపేట ఆర్డీవో వీరబ్రహ్మం



సిద్దవటం : లబ్ధిదారుకు సంక్రాంతి కానుకను అందిస్తున్న మాజీ మంత్రి బ్రహ్మయ్య



వీరబల్లిలో ట్రాక్టర్‌ను లబ్ధిదారుకు పంపిణీ చేస్తున్న మేడా

పీఆర్టీయూ కాలమానిని ఆవిష్కరణ

గాలివీడు, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ సంఘం పీఆర్టీయూ కాలమానిని, డైనందినిని స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో మంగళవారం ఎంఈవో డీసీ పెంచలయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం మండల ప్రధాన కార్యదర్శి సీవీ రమణ ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మిఠాయిగిరి హాఫీజుల్లా, ఉపేంద్ర, ఎం.రమణయ్య, సుబ్బరాయుడు, నాగరాజునాయక్, కోందడపాణి, మదన్‌కుమార్, సుబ్బరాయుడు, బీమ్లానాయక్, శ్రీనివాసులు గౌస్‌మోహద్దీన్, లక్ష్మమయ్య పాల్గొన్నారు.

కళాకారులను ఆదుకోవాలి



గాలివీడు కళాకారుల బృందం

గాలివీడు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని కళాకారులకు తగిన గురింపు ఇవ్వాలని విజయ భారతి నాట్య మండలి అధ్యక్షుడు మలసాని రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. స్థానిక కార్యాలయంలో మంగళవారం మండలి సభ్యుల సమావేశం జరిగింది. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని హరికథా కలక్షేపం ఏర్పాటు చేశారు. అర్హులైన కళాకారులకు పింఛన్లు మంజూరు చేయాలని రామచంద్రారెడ్డి కోరారు. మండల కేంద్రంలో కళాభవనానికి అవసరమైన స్థలం కేటాయించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు పుటక వెంకటరమణ, అములు (భాగవతారిణి), సభ్యులు యర్రనాగు రామచంద్రారెడ్డి, వై.నాగయ్య, తంగాల నాగరాజు, టీవీఆర్ దాసు, పకృద్దీన్, పి.చిన్నయ్య, మోడెం రామక్రిష్ణ, భూషణం, ఎం.బసయ్య పాల్గొన్నారు.

సుప్రీంలో వైద్యమిత్రల కేసు వెనక్కి తీసుకోవాలి

రాయచోటి, న్యూస్‌టుడే: సుప్రీం కోర్టులో వైద్యమిత్రల కేసును ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు జిల్లాలోని ఎన్టీఆర్ వైద్య సేవ మిత్రలు, ఇతర వైద్య సిబ్బంది బహిరంగ లేఖలో విన్నవించారు. చిత్తశుద్ధితో పని చేస్తూ పథకం విజయవంతం కోసం కృషి సాగిస్తున్నామన్నారు. ఈ పథకం విజయవంతం వల్లనే జాతీయ స్థాయిలో ప్రభుత్వానికి పేరొచ్చిందన్నారు. ప్రారంభంలోనే మిత్రలను ఔట్ సోర్సింగ్ పద్ధతిలో కలెక్టరు అధ్యక్షతన జిల్లా ఎంపిక కమిటీ ద్వారా ఉద్యోగ నియామకాలు జరిగాయన్నారు. డిగ్రీ, ఆపై స్థాయి విద్యార్హతలు ఉన్న వారమేనని పేర్కొన్నారు. ప్రభుత్వం తమ స్థానంలో నర్సింగ్ విద్యార్హతలు ఉన్న వారు కావాలని 2016 జనవరిలో జీవో 28ని విడుదల చేసిందన్నారు. జీవో రద్దు కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనకు గురై విధిలేని పరిస్థితుల్లోనే హైకోర్టును ఆశ్రయించామని పేర్కొన్నారు. సుప్రీం కోర్టులో కేసును వాదించుకునే శక్తి తమకు లేదని ఆరోగ్యమిత్రల సంఘం జిల్లా అధ్యక్షుడు కొండేటి ప్రసాద్ పేర్కొన్నారు.

పోలీసు విధులపై అవగాహన

రాయచోటి, న్యూస్‌టుడే: పోలీసులు నిర్వహించే విధులపై మంగళవారం ఎస్సై మహమ్మద్‌రఫీ మంగళవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. పట్టణంలోని ఐకె ఒలింపియాడ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు స్థానిక పోలీసు స్టేషన్‌ను సందర్శించారు. కేసుల నమోదు(ఎఫ్ఐఆర్), బెయిల్, పట్టణ, గ్రామీణ, ట్రాఫిక్ పోలీసు స్టేషన్ల నిర్వహణపై వివరించారు. నేరాలపై విచారణ, పరిశోధన అంశాలపై అవగాహన కల్పించారు. పాఠశాల కరస్పాండెంట్ ఇసాల్ అలీఖాన్ మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులకు సాంఘిక శాస్త్రం అవగాహన కార్యక్రమాలలో భాగంగా విద్యార్థులకు పోలీసు విధులు తెలియజేశారన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రియాజ్, హబీబ్, నజీవుల్లా, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై

అభ్యంతరాలకు అవకాశం

రాయచోటి, న్యూస్‌టుడే: రాయచోటి నియోజకవర్గంలోని వివిధ ఆలయాల భూములు ప్రైవేటు వ్యక్తుల పేరుతో రిజిస్ట్రేషన్ కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామని వీరభద్రస్వామి ఆలయ పాలనాధికారిణి టి.మంజుల పేర్కొన్నారు. మంగళవారం ఈ మేరకు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 11లోపు తమ అభ్యంతరాలను గ్రామసభల్లో తెలపవచ్చన్నారు.

పథకం అద్భుతం.. ఆచరణ అధ్వానం

- లబ్ధిదారుల్లో కొరవడిన ఆసక్తి
- మరుగుదొడ్లనిర్మాణం మూడగులు ముందుకు ఆరడగులు వెనక్కు



రాయచోటి మండలంలో మాధవరం లబ్ధిదారులతో మాట్లాడుతున్న జిల్లాకలెక్టర్‌బాబురావు(దాచినచిత్రం)

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: పథకం ఎంతమంచిదైనా దానిని ఆచరించకపోతే ఫలితాలు నామమాత్రంగానే ఉంటాయి. స్వచ్ఛభారత్‌లో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ఆరుబయట మల విసర్జనలేకుండా చేసి ప్రజల ఆరోగ్యాన్ని అత్యున్నత ఆశయంతో వ్యక్తిగత మరుగుదొడ్ల పథకాన్ని ప్రవేశపెడితే అవి మూడగులు ముందుకు ఆరగుడులు వెనక్కి అన్న చందంగా తయారైంది. అధికారులు గ్రామాల్లోకి వెళ్లి అయ్యా, అమ్మ, మరుగుదొడ్లు నిర్మించుకోండని సెలవు రోజుల్లో తిరుగుతున్నా లబ్ధిదారులు పలు సాకులు చెప్పి నిర్మాణాలను వాయిదా వేస్తున్నారు. పథక ఫలితాలు ఆశించిన స్థాయిలో లేవని చెప్పవచ్చు. జనవరి నెఖారులోగా వంద శాంతం మరుగుదొడ్ల నిర్మాణాలు చేయించాలని జిల్లా కలెక్టర్ బాబూరావు నాయుడు కింది స్థాయి సిబ్బందికి సూచనలిస్తున్నారు. దీనికి తోడు కలెక్టర్ జిల్లాలోని పలుగ్రామాల్లో పర్యటించి వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నేరుగా లబ్ధిదారులతో మాట్లాడుతున్నారు. ఇదంతా బాగున్న అసలు నిర్మాణాలు చేసుకోనే లబ్ధిదారుల్లోనే స్పందన కరవైంది.

ఆలస్యానికి కారణాలివే.. : నమ్మకాలు కొంతకారణమైతే కూలీపనులు చేసుకొని జీవించేచాలమందికి మరుగుదొడ్డి మంజూరుచేశారు. వారి ఆర్థిక స్తోమత అంతంతమాత్రంగానే ఉంది. వారు పెట్టుబడి పెట్టడం భారమవుతోంది. గతం కంటే ఇటుక ధరలు పెరిగాయి. సిమెంటు ఇటుక ధర రూ. 9 ఉండగా ప్రస్తుతం రూ.15కు చేరుకుంది. లబ్ధిదారులకు ఇవి అందుబాటులో లేవు. వంద ఇటుకలు తీసుకురావడానికి రవాణా వ్యయం అదనంగా చెల్లించాల్సివస్తోంది.



గుంతలు తవ్వుకుంటున్న లబ్ధిదారులు

పునాదిరాళ్ల కొరత : పునాది రాళ్లకు బయానాలు చెల్లించినా వారంరోజులు కూడా రాళ్లు అందించడం లేదని లబ్ధిదారులు వాపోతున్నారు. గ్రామాల్లో బేల్దారికి రోజుకు రూ.500 కూలి ఉండగా ప్రస్తుతం రూ.650లు చెల్లించినా దొరకడంలేదు. కూలీకి రూ.300లు రోజుకు చెల్లించాలి. స్థలాలున్నవారికి పొక్లైన్ యంత్రంతో గుంత తవ్వడం సులభం. అయితే ఇళ్ల మధ్యఇరుకు స్థలాల్లో కూలీలతో గుంత తవ్వించడనాకి రూ. 1500 లు చెల్లించాలని చెబుతున్నారు.

- రాళ్ల కొరత ఉండటంతో అధికారులు సిమెంటు రింగులు వాడమంటున్నారు. ఆరు రింగులు అవసరమవుతాయి. వాటి పైమూతవేయడానికి రెండు పైకప్పు సిమెంట్ పలకలు కావాలి. గతంలో సిమెంటు రింగు రూ.250 నుంచి రూ. 300లు విక్రయించేవారు. ప్రస్తుతం డిమాండును బట్టి రింగు ధర రూ.350నుంచి రూ.400లు విక్రయిస్తున్నారు సిమెంటు రింగులు కనీసం వారంరోజులపాటు నీటితో క్యూరింగ్ ఉండాలి. అయితే రెండురోజులు మించి క్యూరింగ్ చేపట్టడం లేదు. ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వం ఇచ్చే మొత్తానికి అదనపు భారం పడుతోంది. సిమెంటు రింగులు వేయమని అధికారులు చెబుతున్నారు. కొంత వ్యయం తగ్గినా నాణ్యత పెద్ద లేవని చెప్పవచ్చు. ప్రతి లబ్ధిదారునికి రూ.10 వేలు భారమే. దళితవాడలు, ఎస్టీతండాల్లో నిర్మాణాలు మందకొడిగా కొనసాగుతున్నారు. ఐకేపీ అధికారులు లబ్ధిదారులకు రుణాలివ్వవచ్చు .చాలా గ్రామాల్లో స్వయంసహాయక సంఘ సభ్యులు లబ్ధిదారులున్నారు. బ్యాంకులు రుణాలివ్వచ్చు. కొన్ని గ్రామాల్లో గుత్తేదారుల నుంచి నిర్మాణాలు చేపడుతున్నారు.
- జియోట్యాగింగ్ ఆలస్యమవుతోంది. ప్రభుత్వం ఇస్తున్న మొత్తం సరిపోలేదని లబ్ధిదారులు చెబుతున్నారు.

నెలాఖరుకు కష్టమే..

అధికారులు హైరాన పడుతున్నా లబ్ధిదారుల్లో పెద్దగా స్పందించడంలేదు. జనవరి నెలాఖరుకు పూర్తయ్యే పరిస్థితులు కనిపించడం లేదు. మూడు నెలల్లో పూర్తవుతాయన్నదే సందేహమే. మరుగుదొడ్డికి కేంద్ర ప్రభుత్వం రూ.12 వేలు, రాష్ట్రప్రభుత్వం రూ.3వేలు ఇస్తోంది. రేట్లు పెరగడంతో నిర్మాణాలు ఆలస్యానికి ఓకారణంగా చెప్పవచ్చు.

రాళ్లకొరత ఉంది



రాళ్లకొరత అధికంగాఉంది. లబ్ధిదారులను త్వరగా మరుగుదొడ్లు నిర్మించుకోమని చెబుతున్నాం. జియోట్యాగింగ్ పూర్తయినా 8 రోజుల్లోనే బిల్లు అందిస్తున్నాం. చాలా మంది గుంతలు తీసుకున్నా నిర్మాణాలు వేగవంతం చేయలేదు. మరికొందరు గుంతలు తీయడంలో ఆలస్యం చేస్తున్నారు. లబ్ధిదారుల్లో చైతన్యం తెస్తున్నాం. ఉన్న ఫలంగా రేట్లు పెంచారు. దీంతో లబ్ధిదారులు వెనకడుగు వేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ నిత్యంఉంది. వ్యక్తిగత మరుగుదొడ్ల పథకం చాలమంచిది.

-శ్రీరాములరెడ్డి,యానిమేటర్, కుర్నూతల అగ్రహారం

గుత్తేదారు ద్వారానే నిర్మాణాలు



లక్కిరెడ్డిపల్లె మండలం పందిళ్లపల్లెలో గుత్తేదారు ద్వారానే మరుగుదొడ్ల నిర్మాణాలు చేపడుతున్నారు. పనులు వేగవంతమవుతున్నాయి. లబ్ధిదారులు ఆలోచించాలి. ఉన్నత ఆశయంతో మరగుదొడ్లను చేపడుతున్నారు. స్వయం సహాయక సభ్యులు గ్రామాల్లో తిరిగి చైతన్యం తెస్తున్నారు. వీలైనంత త్వరగా నిర్మించుకుంటే మంచిది. అధికారులు ప్రతి లబ్ధిదారుని నేరుగా కలుస్తున్నారు.

-వెంకట్రమణ, యానిమేటర్, పందిళ్లపల్లె



సిమెంట్ రింగులు తయారీ ఇలా..

దారి లేదు..బస్సు రాదు

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: మండల పరిధిలోని కోతులగుట్ట పల్లెకు సరైన దారిలేక ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డు ఏర్పాటు చేయకపోవడంతో సంబంధిత అధికారులు బస్సు సదుపాయం కల్పిండం లేదని వారు పేర్కొంటున్నారు. ఆయా గ్రామాలకు వెళ్లే ప్రయాణికులకు ఈ దారిని ఏర్పాటు చేసి బస్సు సౌకర్యం కల్పిస్తే కోతులగుట్టపల్లె, నల్లగుండుపల్లె, జంకల వడ్డెపల్లె, కోక్కంటివారిపల్లె, శ్రీరాంపురం, కొర్లకుంటవాండ్లపల్లెలోని ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగుల వెతలు తీరుతాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు రోడ్డును వేయించి, బస్సు సౌకర్యం కల్పించాలని వారు కోరుతున్నారు.



కంపచెట్లు, గుంతలతో ఉన్న కోతులగుట్టపల్లె రహదారి.

సంక్షేమ వసతి గృహ విద్యార్థుల ర్యాలీ

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: అయిదో విడతలో జన్మభూమి కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని అన్ని వసతి గృహాలలోని విద్యార్థులతో కలిసి సంక్షేమం, సంతృప్తిపై ర్యాలీ నిర్వహించినట్లు ఎస్సీ వసతి గృహ సంరక్షకురాలు మాధవీలత పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ. ర్యాలీలో ప్రధానంగా పేద విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ఉపకార వేతనాలు, పరీక్షలకు శిక్షణపై ఆమె వివరించారు. ప్రతి విద్యార్థి అవగాహనను కలిగి ఉండాలనే లక్ష్యంతో ఈ ర్యాలీని నిర్వహించామన్నారు. అనంతరం మండల కేంద్రంలోని అన్ని బాలుర, బాలికల వసతి గృహాల వద్ద, తహసీల్దారు కార్యాలయం వరకు ర్యాలీని నిర్వహించామన్నారు. కార్యక్రమంలో వసతి గృహ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నలుగురు జూదరుల అరెస్టు

సంబేపల్లె, న్యూస్‌టుడే: మండల పరిధిలోని శెట్టిపల్లె గ్రామం బుర్రావాండ్లపల్లెకు సమీపంలో కొడి పందెం ఆడుతున్న నలుగురిని మంగళవారం ఏఎస్సై నాగేశ్వర్‌రావు తమ సిబ్బందితో వెళ్లి పట్టుకున్నారు. ముద్దాయిలతో పాటు రెండు కోడిపుంజులు, రూ.2,300 నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు. వీరిపై కేసు నమోదు చేసి బుదవారం హాజరుపరుస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ చంద్రనారాయణ, కానిస్టేబుల్‌లు చంద్రశేఖర్, చంద్ర పాల్గొన్నారు.

సాగుభళా..

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: గతేడాది చివరలో కురిసిన వర్షాలకు వాగులు, కుంటలు, చెరువులు నిండడంతో రైతాంగం పంటల సాగుకు ఆసక్తి చూపుతున్నారు. ఖరీఫ్ సీజన్‌లో వేరుసెనగ సాగుచేసిన రైతులకు సరైన దిగుబడి రాలేదు. ఫలితంగా తీవ్రంగా నష్టపోయారు. రబీలో నీరు సమృద్ధిగా ఉండడంతో వరిని సాగు చేసుకుంటున్నారు. మండల పరిధిలోని కుర్నోత్తల పంచాయతీలోని ఎగువవడ్డెపల్లెలకు సమీపంలోని నరహరిబట్లచెరువు కింద రైతులు వరి పంటలకు సాగు చేశారు. వెంకట్రాజుపల్లెకు సమీపంలో సాగుచేసిన వరిపంట కళకళలాడుతోంది. వర్షాలు సకాలంలో కురిస్తే మండలంలోని రైతాంగం కరవుకు గురికాకుండా ఉంటారు. ఈ ఏడాదైనా తమకు కలిసి వస్తుందని రైతులు ఎదురు చూస్తున్నారు.



వెంకట్రాజుగారిపల్లెకు సమీపంలో వరిమడి కళకళలాడుతూ...

నేడు మూడు సబ్‌స్టేషన్ల పరిధిలో కరెంటు కోత

చిన్నమండెం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని చిన్నమండెం, పడమటికోన, బోనమల విద్యుత్తు ఉపకేంద్రాల పరిధిలో బుధవారం విద్యుత్తు కోత ఉంటుందని ఏఈ రామక్రిష్ణ తెలిపారు. దేవపట్ల సమీపంలో విద్యుత్తు పనుల కారణంగా ఈ కోత ఉంటుందన్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు కోత ఉంటుందని వివరించారు.

రాయచోటి

పథకాలు అర్హులకు దక్కాలన్నదే ప్రభుత్వ లక్ష్యం



రాయచోటి : చంద్రన్న కానుకలను లబ్ధిదారులకు అందచేస్తున్న మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి, తెదేపా నేత ప్రసాద్‌బాబులు



సంబేపల్లె : తహసీల్దారుపై తిరగబడ్డ ప్రజలు



గాలివీడు మండలం వెలిగల్లు సభలో లబ్ధిదారులకు ఫలాలు పంపిణీ చేస్తున్న తహసీల్దారు భవాని

మాసాపేట(రాయచోటి), న్యూస్‌టుడే: ప్రజా సమస్యలను సత్వరం పరిష్కరించేందుకే ప్రభుత్వం జన్మభూమి-మాఊరు గ్రామ సభలు నిర్వహిస్తోందని మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. మాసాపేటలోని మార్కెట్‌యార్డులో మంగళవారం జరిగిన జన్మభూమి సభలో ఆయన మాట్లాడారు. రాయచోటి పురపాలికలో నెలకొన్న సమస్యలను అధికారులు పరిష్కరించడంలో ముందు ఉంటున్నారన్నారు. పారిశుద్ధ్యం మెరుగు పరిచేందుకు అవసరమైన అదనపు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. గత జన్మభూమి గ్రామ సభలలో ఇచ్చిన వినతులకు 90 శాతం పరిష్కారాలు లభించాయన్నారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. పింఛన్లు అయిదు రెట్లు పెంచడం, రైతు, డ్వాక్రా రుణ మాఫీని చేయడం తెదేపా ఘనతేనన్నారు. పేదలకు నివాసస్థలాలు కేటాయించి ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకొంటోందని తెదేపా నాయకుడు సుగవాసి ప్రసాద్‌బాబు పేర్కొన్నారు. పురపాలికలో సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని పురపాలిక ఛైర్మన్ నసీబూన్ ఖానం పేర్కొన్నారు. మార్కెట్‌కమిటీ ఛైర్మన్ గాజుల ఖాదర్‌బాషా, పురపాలిక కమిషనర్ బి.ప్రసాద్‌రాజు, వైస్ ఛైర్మన్ ఇదాయతుల్లా, కో-ఆప్షన్ సభ్యుడు సలావుద్దీన్, కౌన్సిలర్లు రాజమనోహర్, వెంకటరమణ, ప్యారీ, ఆనందరెడ్డి, సహదేవ, డీఈ సుబ్రహ్మణ్యం, మెప్మా అధికారి వి.బాబా, ఇతర శాఖల అధికారులు అమర్‌నాథ్ పాల్గొన్నారు.

రాయచోటి గ్రామీణ : పేదలకు సంక్షేమ పథకాలందించడానికే జన్మభూమి-మాఊరు సభలను ఏర్పాటు చేస్తున్నట్లు జన్మభూమి పరిశీలకుడు వినయ్‌చంద్ర పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని శిబ్యాలలో చేపట్టిన జన్మభూమి-మాఊరు సదస్సులో ఆయన మాట్లాడారు. మౌలిక వసతులు కల్పించడానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మండల ప్రత్యేకాధికారి లక్ష్మీకాంతమ్మ ప్రసంగిస్తూ ఎస్సీల సంక్షేమం కోసం పలు పథకాలను అందుబాటులోకి తెచ్చిందన్నారు. విద్యార్థులకు ఉపకార వేతనాలు ఇస్తున్నామన్నారు. అనంతరం నూతనంగా మంజూరైన రేషన్‌కార్డులను పంపిణీచేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు సరోజమ్మ, గ్రామసర్పంచి చంద్రమ్మ, మాజీ మండల ఉపాధ్యక్షుడు అనుంపల్లె రాంప్రసాద్‌రెడ్డి, మండల తెదేపా అధ్యక్షుడు మురికినాటి వెంకటసుబ్బారెడ్డి, జిల్లాకోశాధికారి సుబ్బయ్యనాయుడు, తహసీల్దారు మధుసూదన్‌రెడ్డి, ఎంపీడీవో సోమశేఖర్, ఎంఈవో రామకృష్ణమూర్తి, ఏపీవో పార్వతమ్మ, ఏపీఎం లక్ష్మీ, హెచ్‌వో వనితాబాయి, ఏఈలు వసంతరామిరెడ్డి, గంగరాజు, చెన్నకేశవరెడ్డి, ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు శివసుబ్బమ్మ, పశువైద్యాధికారి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ఆదర్శపాఠశాల ప్రిన్సిపల్ హేమలత, మార్కెట్ కమిటీ డైరక్టర్ జ.యరామరాజు పాల్గొన్నారు. వైద్యుడు సునీల్‌కుమార్‌నాయక్ వైద్యశిబిరంలో పలువురి రోగులను పరీక్షించి వైద్యసేవలందించారు.

రేషన్‌కార్డులపై లబోదిబో

సంబేపల్లె : రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన కుటుంబాలకు రేషన్‌కార్డులు, పింఛన్లను అందిస్తామని ఒక వైపు చెబుతుంటే మరోవైపు అధికారులు వాటిని సక్రమంగా పాటించక పోవడంతో పేదలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నారాయణరెడ్డిపల్లె గ్రామంలో మంగళవారం జన్మభూమి-మాఊరు కార్యక్రమం ఎంపీడీవో రమేష్‌బాబు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో అర్హతగల కుటుంబాల వివరాలను చదువుతుండగా అర్హత ఉండీ రాని కుటుంబాలు వారు వేదిక వద్దకు వచ్చి గట్టిగా అరవసాగారు. గత నాలుగు జన్మభూముల్లో అర్హత ఉండి దరఖాస్తు చేస్తూ ఉన్న కుటుంబాలకు రేషన్‌కార్డులు రాకపోవడంతో తహసీల్దారు చంద్రమ్మను సభలో గట్టిగా నిలదీశారు. సుమారు 63 కుటుంబాల వారు రేషన్‌కార్డులకు కోసం దరఖాస్తులు చేసుకోగా కేవలం 11కుటుంబాలకు మాత్రమే మంజూరు చేయడమేమిటని తహసీల్దారును నిలదీశారు. నారాయణరెడ్డిపల్లె గ్రామసభలో అధికారులను నిలదీశారు. అనంతరం జడ్పీటీసీ మల్లు నరసారెడ్డి మాట్లాడారు. ఎర్రగుంట్ల, దేవపట్ల, ఎస్సీ వసతి గృహం, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలకు చెందిన విద్యార్థులు గ్రామంలో జన్మభూమి కార్యక్రమంపై ర్యాలీ చేశారు. ప్రత్యేకాధికారిణి సావిత్రి, సర్పంచి భాగ్యమ్మ, ఎంపీటీసీ పూజల అలివేలమ్మ, తెదేపా మండలశాఖ అధ్యక్షుడు చిన్నరెడ్డెయ్య యాదవ్, ఏవో రమేష్‌బాబురావ్, ఏఈలు రఘురాములు, జయప్రకాశ్‌నాయక్, రాజన్న, ఏపీఎం శ్రీనివాసులు, వైద్యాధికారిణి సునిత, పశువైద్యాధికారి మురళీధర్‌రెడ్డి, గ్రామ నాయకులు నూరెకరాల రంగారెడ్డి, సహదేవరెడ్డి, రంగస్వామి, నాగరాజు యాదవ్, శ్రీనివాసలురెడ్డి పాల్గొన్నారు.



లక్కిరెడ్డిపల్లె : సమావేశంలో మాట్లాడుతున్న కార్యాలయ అధికారి హైదర్‌వలి

గాలివీడు : ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న జన్మభూమి- మా ఊరు సభల్లో వచ్చిన అర్జీలకు న్యాయం చేస్తామని మండల ప్రత్యేకాధికారి నాగేంద్ర, తహసీల్దారు పి.భవాని, ఎంపీడీవో వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు. మండల పరిధిలో మంగళవారం వెలిగల్లు, కొర్లకుంట గ్రామాల్లో జన్మభూమి- మా ఊరు గ్రామ సబలు నిర్వహించారు. వెలిగల్లు గ్రామ సభలో తహసీల్దారు మాట్లాడారు. కొర్లకుంట సభలో గ్రామస్థులు ఇచ్చిన అర్జీలు స్వీకరించారు. సర్పంచులు వి.చంద్రారెడ్డి, ఎం.ప్రసాద్‌రెడ్డి, మండల విద్యాశాఖాధికారి డీసీ పెంచలయ్య, నాయకులు మాజీ సర్పంచి వీరభద్రనాయుడు, కాల్వపల్లి రాంమ్మోహన్‌నాయుడు, రీడ్స్ సంస్థ అధ్యక్షుడు ముదిగుబ్బ శ్రీనివాసులు పాల్గొన్నారు.

లక్కిరెడ్డిపల్లె : రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించినట్లు ఎంపీడీవో రవికుమార్‌రెడ్డి, తహసీల్దారు వెంకటరమణ పేర్కొన్నారు. మండల పరిధిలోని పందిళ్లపల్లె పంచాయతీ ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో గ్రామ సర్పంచి చెన్నమ్మ ఆధ్వర్యంలో మంగళవారం మండల స్థాయి అధికారులు, వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు రాచమ్మ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతం కార్యక్రమం నిర్వహించారు. ఏపీడీ శివప్రసాద్, మండల స్థాయి అధికారులు, వైద్య సిబ్బంది, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రామాపురం : రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను సత్వరం పరిష్కరించడానికే జన్మభూమి- మా ఊరు గ్రామ సభలు ఏర్పాటు చేస్తుందని రాయచోటి నియోజకవర్గ బాధ్యుడు ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక కుమ్మరపల్లిలో మంగళవారం జన్మభూమి- మా ఊరు గ్రామ సభను నిర్వహించారు. తహసీల్దారు దేవలానాయక్, ఎంపీడీవో అబ్దుల్ రహిం, ఎంఈవో రామక్రిష్ణుడు, లక్కిరెడ్డిపల్లి మార్కెటింగు కమిటీ అధ్యక్షుడు రమేష్‌రెడ్డి, సర్పంచి లక్ష్మిదేవి. ఎంపీటీసీ సభ్యురాలు శ్రీదేవి, తెదేపా మండలశాఖ అధ్యక్షుడు యర్రబోలు శేఖర్, రాంబసిరెడ్డి, రాజారెడ్డి పాల్గొన్నారు.

కలిబండ(చిన్నమండెం) : సమస్యల పరిష్కారానికే జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రవేశపెట్టారని మండల ప్రత్యేకాధికారి గుణశేఖరపిళ్లై, తహసీల్దారు మల్లికార్జున, ఎంపీడీవో జీవీ రమణారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని కలిబండ గ్రామంలో మంగళవారం ఐదో విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని సర్పంచి వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. చంద్రన్న సంక్రాంతి కానుకలు, వెలుగు ఉపకార వేతనాల ధ్రువీకరణ పత్రాలు, నాలుగు కొత్త రేషను కార్డులు పంపిణీ చేశారు.

గ్రామ సభల సమాచారం ఇవ్వలేదు

తూముకుంట(గాలివీడు) : జన్మభూమి- మా ఊరు గ్రామ సభల వివరాల సమాచారం ఇవ్వలేదని తూముకుంట ఎంపీటీసీ సభ్యురాలు కవిత మంగళవాం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వెలిగల్లు, తూముకుంట గ్రామాలకు ప్రజాప్రతినిధిగా ఉన్న తనకు సంబంధిత శాఖ అధికారులు గ్రామ సభల సమాచారం ఇవ్వలేదన్నారు. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు.





రామాపురం మండలం కుమ్మరపల్లి సభలో చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున్న రమేష్‌రెడ్డి...
చిన్నమండెం : వెలుగు ఉపకార వేతనాల ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేస్తున్న అధికారులు

వీరభద్రాలయంలో దర్శించుకున్న వజ్రకరూరు భక్తులు

రాయచోటి : రాయచోటి పట్టణంలో వెలసిన భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయాన్ని మంగళవారం రాత్రి అనంతపురం జిల్లా వజ్రకరూరు మండల భక్తులు వీరభద్రాయలానికి చేరుకున్నారు. ఆలయ మర్యాదలతో భక్తులను ఆహ్వానించి స్వామివారి చెంత ప్రత్యేక పూజలు, దర్శనం చేయించారు. అర్చకులు స్వామివారి స్థల పురాణం చెప్పి భక్తులకు స్వామివారి ఆశీర్వచనాలు అందించారు. వీరభద్రాలయం నుంచి తిరుమల, సింగరాయకొండ, పెద్దకాకాని, విజయవాడ దుర్గమ్మ గుడి, అమరేశ్వరస్వామి ఆలయం, తిరుపురాంతకం, శ్రీశైలం, మహానంది క్షేత్రాలను దర్శించుకుని నాలుగు రోజుల యాత్ర తర్వాత స్వగ్రామాలకు చేరుకొంటారని ఈవో టి.మంజుల తెలియచేశారు.



పూజలలో పాల్గొన్న వజ్రకరూరు దివ్యదర్శన భక్తులు

హెచ్‌ఎం సైరాభానుకు సన్మానం




హెచ్‌ఎం సైరాభానును సన్మానించి స్వీటు తినిపిస్తున్న పాఠశాల ఉపాధ్యాయ బృందం

చిన్నమండెం, న్యూస్‌టుడే: స్థానిక బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సైరాభాను రాష్ట్ర స్థాయి సావిత్రిబాయి పూలే పురస్కారానికి ఎంపికవడంతో పాఠశాల ఉపాధ్యాయ బృందం మంగళవారం ఆమెను ఘనంగా సన్మానించింది. శాలువా కప్పి పూలమాల వేసి సన్మానించి మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఇలాంటి అరుదైన పురస్కారానికి ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. హెచ్‌ఎం ఆధ్వర్యంలో పాఠశాలను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తామని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

ఘనంగా ఆరాధనోత్సవాలు

రామాపురం : ఆధ్యాత్మిక గురువు కేవలానంద లక్ష్మణార్య స్వామీజీ ఆరాధన ఉత్సవాలను భక్తులు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆశ్రమంలో మంగళవారం విశేషపూజలు జరిగాయి. ఈ సందర్భంగా స్వామీజీ సమాధి వద్ద ప్రత్యేక పూజలు జరిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో అన్నమాచార్య ప్రాజెక్టు, ధర్మప్రచార పరిషత్తు సభ్యులు భక్తి సంగీత, కచేరి, భజనలు, హరికథలు ఏర్పాటు చేశారు. ఆధ్యాత్మిక ఉపన్యాసాలు విన్పించారు. కడప, అనంతపురం, విజయవాడ, నెల్లూరు, చిత్తూరు జల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు గడికోట మోహన్‌రెడ్డి, ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి, లక్కిరెడ్డిపల్లె మార్కెటింగు కమిటీ అధ్యక్షుడు రమేష్‌రెడ్డి, మాజీ మార్కెటింగు అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ఉమాపతిరెడ్డి, తెదేపా మండల శాఖ అధ్యక్షుడు యర్రబోలు శేఖర్, భక్తులు పాల్గొన్నారు.



హాజరైన భక్తులు